సమాజంలో ఆర్థిక, రాజకీయ, సామాజిక అన్ని
వర్గాల అంశాలను నిష్పక్షపాతంగా సమన్వయం
చేస్తూ.. మంచి, చెడులను ఎత్తి చూపి, ఏ స్వార్థం
లేకుండా సమాజ శ్రేయస్సు కోరుకునే
పాత్రికేయ మిత్రులందరికీ
జాతీయ పత్రికా దినోత్సవ
శుభాకాంక్షలు
NATIONAL PRESS DAY
KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS
డా. కంచర్ల అచ్యుతరావు
మేనేజింగ్ డైరెక్టర్
కంచర్ల మీడియా గ్రూప్



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక



ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక
ప్రజలను చైతన్య పరచడంలోనూ.. ప్రభుత్వానికి
ప్రజలకు వారధిగా పని చేయడంలోనూ
జర్నలిస్టుల సేవలు మరువలేనివి
తెలుగు జర్నలిస్టులు అందరికీ
జాతీయ పత్రికా దినోత్సవం సందర్భంగా
శుభాకాంక్షలు
NATIONAL PRESS DAY
KANCHARLA MEDIA GROUP
BEYOND MEDIA, INTO HEARTS
కంచర్ల ఉపేంద్ర బాబు
(సినీ హీరో)
డైరెక్టర్, కంచర్ల మీడియా గ్రూప్



ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:92:- ఆదివారం 16 నవంబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు24:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్


# విశాఖ సమ్మిట్.. బిగ్ హిట్

## సాగర తీరాన పెట్టుబడుల పండుగ

## 12 రంగాలు.. రూ.13 లక్షల కోట్లు



### అంచనాలకు మించి విశాఖకు తరలి వచ్చిన పారిశ్రామిక వేత్తలు

**3 రోజుల్లో రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు, 16,13,188 ఉద్యోగాలు, 613 ఎంఓయూలు**

- 1 గిగా వాట్ డేటా సెంటర్ ఏర్పాటుకు ముందుకు వచ్చిన రిలయెన్స్
- పెట్టుబడులను రాబట్టడంలో ముందంజలో ఉన్న "పవర్"
- ఫలించిన చంద్రబాబు కృషి... భారీ పెట్టుబడులతో ప్రభుత్వం ఖుషి
- సీఎం సమక్షంలో రూ. 7,63,210 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు
- మంత్రుల సమక్షంలో రూ. 5,62,506 కోట్ల పెట్టుబడులకు ఎంఓయూలు




**విశాఖపట్నం, నవంబర్ 15 (మనసులో మాట):**

విశాఖ సాగర తీరానికి పెట్టుబడుల సునామీ వచ్చింది. సీఐఐ భాగస్వామ్య సదస్సుకు అంచనాలకు మించిన స్థాయిలో పెట్టుబడులపై ఎంఓయూలు కుదిరాయి. ఒకటి కాదు.. రెండు కాదు.. వందల సంఖ్యలో ఎంఓయూలు కుదిరాయి. లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. అదే స్థాయిలో ఉద్యోగాల కల్పనపై కంపెనీల నుంచి హామీలు వచ్చాయి. రెండు రోజుల పాటు జరిగే 30వ భాగస్వామ్య సదస్సులో ఎంఓయూలు కుదుర్చుకోవాలని భావిస్తే... పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామిక వేత్తలు పెద్ద ఎత్తున ముందుకు రావడంతో మూజు రోజుల పాటు ఎంఓయూలు కుదుర్చుకోక తప్పని సరైంది ప్రభుత్వానికి. మూడు రోజుల పాటు కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13,25,716 కోట్ల పెట్టుబడులు కాగా వీటి ద్వారా 16,31,188 ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశాలు కన్పిస్తున్నాయి. వాస్తవానికి భాగస్వామ్య సదస్సులో భారీగా పెట్టుబడులు వస్తాయని ప్రభుత్వం ముందుగానే అంచనా వేసింది. రెండు రోజుల్లో సుమారుగా రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయని భావిస్తే... పారిశ్రామిక తగ్గేదెలే అన్నట్టుగా విశాఖ నగరానికి పోటెత్తారు. ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరింది. దీంతో ప్రభుత్వ వర్గాల్లో సంతృప్తి వ్యక్తమవుతోంది.

**అంచనాలకు మించి 30 శాతానికి మించి అదనంగా పెట్టుబడులు**

కూటమి ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచే చంద్రబాబు నేతృత్వంలోని సర్కార్... పారిశ్రామికాభివృద్ధి మీద ఫోకస్ పెట్టింది. ప్రతి 15 రోజులకోసారి కెబినెట్ సమావేశాలు పెట్టుకున్న తరహాలో ఎస్ఐపీబీ సమావేశాలు పెట్టుకుంది. వివిధ సంస్థలకు పెద్ద ఎత్తున అనుమతులు ఇచ్చింది. ఈ క్రమంలో విశాఖ భాగస్వామ్య సదస్సు నాటికే సుమారుగా రూ. 10 లక్ష కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏపీపై పారిశ్రామిక వర్గాల్లో నమ్మకం కలగడానికి ఇదే నిదర్శనం అని ప్రభుత్వం వివిధ సందర్భాల్లో చెబుతూనే ఉంది. దీన్ని మరింతగా కొనసాగించాలని... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో పెద్ద ఎత్తున పరిశ్రమలు

మిగతా 2 లో

## శ్రీకాకుళం నుంచి కుప్పం వరకూ అభివృద్ధి వికేంద్రీకరణ

**రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు**

**సీఎం చంద్రబాబు నాయుడు**

"రెండు రోజుల పాటు నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ద్వారా మొత్తం రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీఐఐ సదస్సు కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే కాదు. మేధోపరమైన చర్చలకు, వినూత్న ఆవిష్కరణల్ని పంచుకునేందుకు కూడా దేశవిదేశాల నుంచి పారిశ్రామికవేత్తల్ని, మేధావుల్ని, విదేశీ ప్రతినిధుల్ని కూడా ఆహ్వానించాం. 500 మంది విద్యార్థులను సెలెక్ట్ చేసి ఈ సీఐఐ సదస్సుకు ఆహ్వానించాం..ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా వారిని మార్చాలన్నదే మా ఉద్దేశం."

సీఐఐ సదస్సులో సీఎం చంద్రబాబు నాయుడు



.. వివరాలు 2లో



## జపాన్ నోట.. తెలుగు మాట

- భాగస్వామ్య సదస్సులో జపాన్ రాయబారి తెలుగు ప్రసంగం
- తెలుగులో ఇదే నా మొదటి తెలుగు ప్రసంగం
- ట్విట్టర్ వేదికగా భావోద్వేగాన్ని పంచుకున్న జపాన్ రాయబారి ఓనో కీచ్చి

2

## కృత్రిమ మేధతో ఉద్యోగాలకు ముప్పులేదు



- కొత్త ఉద్యోగాలను సృష్టిస్తుంది
- ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్

2



## 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

11 కోట్ల రైతు కుటుంబాలకు లబ్ధి

కేంద్ర మంత్రి చౌహాన్ వెల్లడి

.. వివరాలు 3లో

## ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

మొత్తం 9మంది మృత్యువాత

- పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం





## మన చిన్న కమ్మ ఎక్కడ?

విశాఖ సదస్సులో కనిపించడలేదు


వైసీపీ నేత అంబటి రాంబాబు ఎద్దేవా

4

## ప్రపంచవ్యాప్తంగా బీహార్ నేడు ప్రసిద్ధి

సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

4



## పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్ర కుట్ర కాదు

అనుకోకుండా జరిగిన ప్రమాదమే

జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి

03

## ఎవరున్నా.. వదలొద్దు

గో మాంసం అక్రమ రవాణా మూలాల మూలాలు గుర్తించండి

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



వివరాలు 2వ పేజీలో..

## ఐ బొమ్మకు 'బొమ్మ' పడింది

4

అడ్మిన్‌కు బొమ్మ చూపించిన భార్య



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఎవరున్నా.. వదలొద్దు

## గో మాంసం అక్రమ రవాణా ముఠాల మూలాలు గుర్తించండి

## మిత్ర గోడౌన్ లో గో మాంసం పట్టుబడిన కేసుపై విశాఖ పోలీస్ కమిషనర్ ని ఆరా తీసిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**అమరావతి (మనసులో మాట) :**



విశాఖ గో మాంసం అక్రమ నిల్వ చేసిన ముఠాల అసలు మూలాలు గుర్తించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ విశాఖ పోలీసులకు సూచించారు. గో మాంసం నిల్వల వెనుక ఎవరున్నా ఉపేక్షించవద్దని తెలిపారు. విశాఖలో భారీగా గో మాంసం నిల్వలు పట్టుబడిన వ్యవహారంపై పవన్ ఆరా తీశారు. విశాఖ పోలీస్ కమిషర్ నుంచి కేసుకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అంత పెద్ద ఎత్తున గో మాంసం ఒకే చోట ఎలా నిల్వ చేయగలిగారు? ఎక్కడి నుంచి తెచ్చారు.. నిల్వ ఉంచిన మాంసాన్ని ఎక్కడికి తరలిస్తున్నారు? దీని వెనుక ఎవరు ఉన్నారు? అనే అంశాలపై పవన్ కళ్యాణ్ విచారించారు. డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డి.ఆర్.ఐ) అధికారులు మిత్ర కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచిన 1.89 లక్షల కేజీల గో మాంసాన్ని పట్టుకుని, కేసును పోలీస్ శాఖకు అప్పగించినట్టు కమిషనర్ పవన్ కళ్యాణ్ కి తెలిపారు. డి.ఆర్.ఐ అధికారులు దాడులు జరిపిన సందర్భంలో అక్కడ ఉన్న నిర్వాహకులను అదుపులోకి తీసుకున్నట్టు, కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్టు కమిషనర్ చెప్పారు. ప్రస్తుతం మాంసం ఎక్కడి నుంచి వచ్చింది? అక్రమ రవాణా నెట్ వర్క్ ఎంత మేర విస్తరించి ఉంది? అనుమతుల ఉల్లంఘనలు తదితర అంశాలపై విచారణ కొనసాగుతున్నట్టు కమిషనర్ తెలిపారు. విచారణ పూర్తయిన వెంటనే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

# జపాన్ నోట.. తెలుగు మాట

## తెలుగు వారికి కృతజ్ఞతలు

## భాగస్వామ్య సదస్సులో జపాన్ రాయబారి తెలుగు ప్రసంగం

## తెలుగులో ఇదే నా మొదటి తెలుగు ప్రసంగం

## ట్విట్టర్ వేదికగా భావోద్వేగాన్ని పంచుకున్న జపాన్ రాయభారి ఓనో కీచ్చి




**విశాఖపట్నం, నవంబర్ 15 (మనసులో మాట):**

విశాఖపట్నంలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సు వివిధ దేశాల్లోని పెట్టుబడిదారులను ఆకట్టుకోవడమే కాదు. మన తెలుగు భాష కూడా వారిని ఆకట్టుకుంటోంది. పరాయి దేశస్తులైనా కష్టమైనా కొంతమంది తెలుగు భాష మాధుర్యాన్ని చవిచూస్తూ సంబరపడిపోతున్నారు. తమకు కష్టమైనా తమ నోట నుంచి కొన్ని తెలుగు పలుకులు పలికి పరమానంధభరితులవుతున్నారు. ఇక జాపన్ దేశ రాయభాఇఇ ఓనో కిచ్చీ అయితే ఏకంగా తెలుగోలనే ప్రసంగం ప్రారంభించి అందర్నీ ఆశ్చర్య చకితుల్ని చేశారు. జపాన్ దేశతో వాణిజ్య సంబంధాలపైన ఆయన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ప్రసంగిస్తూ తెలుగులో ప్రసంసగించి అందర్నీ ఆశ్చర్య చకితుల్ని చేశారు. 'ఈ రోజు సీఐఐ భాగస్వామ్య సదస్సులో పాల్గొన్నందుకు నేను చాలా గౌరవంగా భావిస్తున్నాను. ఈ అద్భుతమైన కార్యక్రమం ద్వారా జపాన్ మరియు భారతదేశం కంపెనీల మధ్య పరస్పర సహకారం అందిపుచ్చుకోవడంపై నేను సంతోషిస్తున్నాను' అంటూ తెలుగులో మాట్లాడి అందర్నీ ఆశ్చర్య చకితులను చేశారు. అంతే కాదు తెలుగు భాషపై తనకున్న అభిమానాన్ని ఆయన భావోద్వేగభరితంగా తన ట్విట్టర్ ఖాతా ద్వారా కూడా పంచుకున్నారు. నన్ను ఆహ్వానించినందుకు మీకు కృతజ్ఞతలు అంటూ తెలుగులో ట్వీట్ చేసి, తెలుగులో ఇదే నా మొదటి ప్రసంగమని తెలిపారు. జపాన్ ఏపీల మధ్య వాణిజ్య సంబంధాలు ఈ సదస్సు ద్వారా మరింత బలోపేతమవుతాయని తెలిపారు. స్టీలు, ఫార్మా, రిన్యూవబుల్ ఎనర్జీ, శ్రీసిటీ ,టయోమా ప్రీఫెక్చ్యూర్ లాంటి రంగాల్లో వాణిజ్య సహకరం కొనసాగిస్తున్నామని, ఈ సదస్సు ద్వారా జపాన్ ఆంధ్రప్రదేశ్ ల మధ్య ఈ సహకారం మరింత బలోపేతమై మరింతగా కొనసాగుతుందని తెలిపారు.

# కృత్రిమ మేధతో ఉద్యోగాలకు ముప్పులేదు



**విశాఖపట్నం :** కృత్రిమ మేధ (ఏఐ) మానవాళికి ముప్పు కాదని, అది మానవత్వాన్ని మరింతగా తీర్చిదిద్దుతుందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రతి పారిశ్రామిక విప్లవం మరిన్ని ఉద్యోగాలను సృష్టిస్తుందని తాను బలంగా నమ్ముతున్నానని ఆయన తెలిపారు. విశాఖలో జరుగుతున్న సీఐఐ సదస్సులో రెండో రోజు 'ఏఐ-భవిష్యత్తులో ఉద్యోగాలు' అనే అంశంపై జరిగిన చర్చలో లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ఏఐని అందిపుచ్చుకోవడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు విధాలుగా ముందుకెళ్తోంది. పునఃనైపుణ్యం, పునర్నిర్వచించడం , పునఃఊహించడం ( అనే త్రిముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నాం. ఇందుకోసం ప్రత్యేకంగా 'నైపుణ్యం' అనే ప్లాట్‌ఫామ్‌ను కూడా రూపొందించాం" అని వివరించారు. ఐటీ రంగం ద్వారానే పారిశ్రామికవేత్తలు వేగంగా అభివృద్ధి సాధిస్తారని లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని వ్యాపారవేత్తల ఆదాయాన్ని గణనీయంగా పెంచడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. "నెలకు రూ.50 వేలు సంపాదించే వ్యాపారవేత్త రూ.లక్ష సంపాదించేలా, రూ.5 లక్షలు సంపాదిస్తుంటే దానిని రూ.25 లక్షలకు పెంచేలా ప్రోత్సహిస్తాం. ఇలా చేసినప్పుడే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లకు చేర్చగలుగుతాం" అని ఆయన అన్నారు. రాష్ట్రంలోని వ్యాపారవేత్తలతో కలిసి పనిచేసేందుకు ప్రభుత్వం ఉత్సాహంగా ఉందని, అవసరమైన నిర్మాణాత్మక సంస్కరణలు తీసుకువచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని లోకేశ్ హామీ ఇచ్చారు.

# శ్రీకాకుళం నుంచి కుప్పం వరకూ అభివృద్ధి వికేంద్రీకరణ

- రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు
- సీఎం చంద్రబాబు నాయుడు



**విశాఖపట్నం, నవంబర్ 15 (మనసులో మాట):**

రెండు రోజుల పాటు నిర్వహించిన భాగస్వామ్య సదస్సు ద్వారా మొత్తం రూ.13,25,716 కోట్ల పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. ఈ సీఐఐ సదస్సు కేవలం పెట్టుబడుల కోసం మాత్రమే కాదని, మేధోపరమైన చర్చలకు, వినూత్న ఆవిష్కరణల్ని పంచుకునేందుకు కూడా దేశ విదేశాల నుంచి పారిశ్రామికవేత్తల్ని, మేధావుల్ని, విదేశీ ప్రతినిధుల్ని ఆహ్వానించినట్టు తెలిపారు. విశాఖపట్నం: సీఐఐ భాగస్వామ్య సదస్సు ముగింపు సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.

### యువతను ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మార్చడమే లక్ష్యం

500 మంది విద్యార్థులను సెలెక్ట్ చేసి ఈ సీఐఐ సదస్సుకు ఆహ్వానించామని, వారిని ఔత్సాహిక పారిశ్రామికవేత్తలుగా మార్చాలన్నదే తమ ఉద్దేశమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఆర్టీజీహెచ్ ద్వారా వినూత్న ఆవిష్కరణలు, ఆలోచనల్ని, స్టార్టప్‌లను పెంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, యువత, విద్యార్థుల ఆలోచనలకు ఇదో వేదిక కావాలన్నదే తమ ఉద్దేశమని వివరించారు. 175 నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులు ఏర్పాటు చేసి పరిశ్రమలకు కేటాయిస్తున్నామని, ప్రైవేటు, ప్రభుత్వ పారిశ్రామిక పార్కుల్ని కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మెడ్ టెక్ పార్కులో 'ప్లగ్ అండ్ ప్లే' విధానంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తల్ని ప్రోత్సహిస్తామని, అక్కడ వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ సెంటర్ కూడా ఏర్పాటు అవుతోందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

### గ్లోబల్ టార్గెట్, క్వాంటం వ్యాలీ

శ్రీసిటీలో ప్రస్తుతం 240 యూనిట్లు ఉన్నాయని, మరో 4 వేల ఎకరాలను అందుబాటులోకి తెస్తున్నామని తెలిపారు. 1.5 లక్షల మందికి అక్కడ ఉద్యోగాలు కల్పించడంతో పాటు 50 దేశాలకు చెందిన కంపెనీలు తేవాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇదొక వినూత్నమైన పారిశ్రామిక అభివృద్ధి మోడల్‌గా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం క్వాంటం మిషన్ తీసుకువచ్చిందని, దాన్ని అందిపుచ్చుకుని క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేశామని, ఇది 2026 జనవరికి ఏర్పాటు అవుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. క్వాంటం కంప్యూటర్ల తయారీకి కూడా పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారని వెల్లడించారు. ఈ స్థాయిలో పెట్టుబడులు తీసుకువచ్చిన మంత్రులు, అధికారులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.

### గతం నుంచి గుణపాఠం.. విశ్వాస కల్పన

పోటీపడి రాష్ట్రంలో పెట్టుబడి పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారని, అయితే 2019–24 మధ్యకాలం ఆంధ్రప్రదేశ్‌కు ఒక 'బ్యాడ్ పీరియడ్' అని ఆయన అన్నారు. ఆ సమయంలో పరిశ్రమల్ని మూయించడం, ఏపీ నుంచి తరిమేయడం, విద్యుత్ పీపీఏలను రద్దు చేసి ఏపీ బ్రాండ్‌ను దెబ్బ తీయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా దీనిపై నిరసనలు తెలియజేసిన పరిస్థితి ఏర్పడిందని, అనవసరంగా కరెంటు వాడుకోకుండానే 9 వేల కోట్లు చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని వివరించారు. ఈ వ్యవహారాలన్నిటినీ 18 నెలల్లోనే సరిచేయగలిగామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ లేకపోతే గూగుల్ డేటా సెంటర్ రాదని, ఏకోసిస్టం తయారైంది కాబట్టే మరో నాలుగైదు డేటా సెంటర్లు ఏర్పాటుకు ముందుకు వచ్చారని తెలిపారు.

### స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్

'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' నుంచి గేర్ మార్చి 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానానికి వచ్చామని సీఎం స్పష్టం చేశారు. సింగపూర్‌ను ఒప్పించి మళ్లీ రాష్ట్రానికి తీసుకువచ్చామని, అమరావతిలో భాగస్వామి కాకపోయినా ఇతర ప్రాంతాల్లో కలిసి పనిచేసేలా ఒప్పించామని తెలిపారు. బ్రాండ్ దెబ్బతిన్నప్పటికీ, ఈ 18 నెలల్లో రూ.21 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, దీని ద్వారా 17 లక్షల ఉద్యోగాలు కూడా వస్తాయని ఆయన ప్రకటించారు. పరిశ్రమలకు విశ్వాసం కల్పించాలనే ఉద్దేశంతో దేశంలో ఎక్కడా లేనట్లుగా ఎస్క్రో ఖాతాను ఏర్పాటు చేస్తున్నామని, దీనికి సావరిన్ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. బిడ్లెట్ పాటు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, దీనిని మళ్లీ పునరుద్ధరించుకోవాలని అన్నారు. గుడ్ గవర్నెన్స్, డెవలప్‌మెంట్ పై శ్రద్ధ పెడతామని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. 10 ఏళ్లలో 1 ట్రిలియన్ డాలర్లు, కోటి మందికి ఉద్యోగాలు తీసుకురావటమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

### వికేంద్రీకరణ, సాంకేతిక అభివృద్ధి

శ్రీకాకుళం నుంచి కుప్పం వరకూ అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతోందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఎంఎస్ఎంఈ పార్కులు, పోర్టులు, రైలు, రోడ్ లాంటి ఇన్‌ఫ్రా అభివృద్ధి చేస్తున్నామని, ఈస్ట్ టు వెస్ట్ లాజిస్టిక్స్ డెవలప్ చేయాలని నిర్ణయించామని అన్నారు. కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ లాంటి ప్రాంతాల నుంచి కార్గో ఎగుమతికి ఆస్కారం ఉందని వివరించారు. డీప్ టెక్నాలజీలను (ఏరోస్పేస్, క్వాంటం, ఏఐ) అభివృద్ధి చేయాలని నిర్ణయించామని తెలిపారు.

### పెట్టుబడుల వాస్తవికత, పర్యవేక్షణ

తాము కేవలం ఊహాజనిత లెక్కలు చెప్పడం లేదని, సీరియస్ ఇన్వెస్టర్లతోనే మాట్లాడి ఒప్పందాలు చేసుకున్నామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. 8.8 లక్షల కోట్ల పెట్టుబడులు ఇప్పటికే కేబినెట్‌లో క్లియర్ చేసి ఉత్పత్తి దశకు వస్తాయని ఆయన వెల్లడించారు. మొత్తంగా రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను మెటీరియలైజ్ అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి 15 రోజులకూ ఎస్ఐపీబీ (%ాూజజ%), ఎస్ఐపీబీ (%ాూాడీ%) సమావేశాలు, విజన్ డాక్యుమెంట్, 25 పాలసీలు పెట్టుకుని పరిశ్రమలను ప్రోత్సహిస్తున్నామని వివరించారు. గతంలో బకాయిలు పెట్టిన పరిశ్రమలకు కూడా ఇన్సెంటివ్‌లు ఇచ్చామని, బ్రాండ్‌ను రివైజ్ చేసుకుని 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ పెట్టుబడులు అన్నీ 3 ఏళ్లలోనే ఉత్పత్తి దశకు వస్తాయని, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ దీనిని పర్యవేక్షిస్తుందని తెలిపారు. పరిశ్రమలు వచ్చేందుకు ఇప్పటికే మౌలిక సదుపాయాలు ఉన్నాయని, అలాగే వాటికి ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు కూడా తమ వద్ద విధానం ఉందని ఆయన అన్నారు. మొత్తంగా ఎకనామిక్ యాక్టివిటీ రివైవ్ అవుతుందని, జీఎస్టీ ఆదాయం కూడా పెరుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.




# విశాఖ సమ్మిట్.. బిగ్ హిట్



### మొదటి పేజీ తరువాయి..

తీసుకువచ్చేలా చూడాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం విశాఖ తీరాన భాగస్వామ్య సదస్సును చేపట్టాలని ప్లాన్ చేసింది. దీనికి అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్, యూఏఈ, లండన్ వంటి దేశాల్లో పర్యటించారు. అక్కడి పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించారు. పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. దీంతో భాగస్వామ్య సదస్సు నిర్వహించిన రెండు రోజుల్లోనే భారీగా పెట్టుబడులు వచ్చేలా ఉన్నాయని ప్రభుత్వం కూడా అంచనాతో ఉంది. అయితే మూడు రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ. 13 లక్షల కోట్లకు పైగా చేరడంతో అంచనాలు 100 శాతం చేరుకోవడంతోపాటు... అదనంగా మరో 30 శాతం మేర పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చేలా మార్గం సుగమం అయింది.

### ముఖ్యమంత్రి సమక్షంలోనే సగానికి పైగా పెట్టుబడుల ఒప్పందాలు

మూడు రోజుల పాటు జరిగిన ఒప్పందాల్లో మొత్తంగా రూ. 13,25,716 కోట్ల ఒప్పందాలు జరిగాయి... అందులో సగానికి పైగా ఒప్పందాలను ముఖ్యమంత్రి సమక్షంలోనే జరిగాయి. మూడు రోజుల పాటు చంద్రబాబు సమక్షంలో కుదుర్చుకున్న ఒప్పందాల విలువ రూ.7,63,210 పెట్టుబడులు. 123 ఎంఓయూల ద్వారా ఈ పెట్టుబడులు వచ్చాయి. మూడు రోజుల పాటు జరిగిన ఎంఓయూల మేళాలో తొలి రోజున రూ. 3,65,304 కోట్ల మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. రెండో రోజున రూ. 3,49,476 కోట్లు... ఇక చివరి రోజున రూ.48,430 కోట్ల మేర ఎంఓయూలు కుదిరాయి. ఇక ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖలకు చెందిన మంత్రులు కూడా భారీ ఎత్తునే పెట్టుబడులపై ఒప్పందాలు కుదుర్చుకున్నారు. మొత్తంగా మంత్రులందరూ కలిసి 490 ఎంఓయూల ద్వారా రూ. 5,62,506 కోట్ల మేర పెట్టుబడులు కుదుర్చుకున్నారు.

### 12 రంగాలు... రూ. 13 లక్షల కోట్లు

మూడు రోజుల పెట్టుబడులపై జరిగిన వరుస సమావేశాలు.. భేటీల్లో అటు ముఖ్యమంత్రి.. ఇటు మంత్రులంతా కలిసి చేసుకున్న ఒప్పందాల ద్వారా 12 రంగాలకు పెట్టుబడులు వచ్చాయి. పెట్టుబడుల్లో టాప్-3లో ఇంధన రంగం, పరిశ్రమలు, మౌలిక వసతుల రంగాలు నిలిచాయి. మొత్తంగా రూ. 13.25 లక్షల కోట్ల మేర పెట్టుబడుల్లో అధిక భాగం ఇంధన రంగానికి వచ్చాయి. ఈ రంగంలో రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఆ తర్వాత పరిశ్రమల రంగానికి రూ. 2,80,384 కోట్లు, మౌలిక వసతుల రంగానికి రూ. 2,01,758 కోట్లు వచ్చాయి. ఇక ఉద్యోగాల కల్పనకు సంబంధించి టాప్-3లో పరిశ్రమలు, మౌలిక వసతులు, ఐటీఈ అండ్ సీ రంగాలున్నాయి.

### మూడు రోజుల పెట్టుబడులు

**విద్యుత్ రంగం - రూ. 5,33,351 కోట్ల పెట్టుబడులు - 2,66,722 మందికి ఉద్యోగాలు**

**పరిశ్రమలు - రూ. 2,80,384 కోట్ల పెట్టుబడులు - 5,19,083 మందికి ఉద్యోగాలు**

**మౌళిక వసతులు - రూ. 2,01,758 కోట్ల పెట్టుబడులు - 3,06,649 మందికి ఉద్యోగాలు**

**ఐటీఈ అండ్ సీ - రూ. 1,59,467 కోట్ల పెట్టుబడులు - 2,96,315 మందికి ఉద్యోగాలు**

**ఏపీ సీఆర్డీఏ - రూ. 48,711 కోట్ల పెట్టుబడులు - 41,625 మందికి ఉద్యోగాలు**

**టూరిజం - రూ. 21,036 కోట్ల పెట్టుబడులు - 1,05,804 మందికి ఉద్యోగాలు**

**ఫుడ్ ప్రాసెసింగ్ - రూ. 13,008 కోట్ల పెట్టుబడులు - 47,390 మందికి ఉద్యోగాలు**


**పట్టణాభివృద్ధి - రూ. 4,944 కోట్ల పెట్టుబడులు - 12,150 మందికి ఉద్యోగాలు**

**టెక్స్‌టైల్స్ - రూ. 4,490 కోట్ల పెట్టుబడులు - 8,450 మందికి ఉద్యోగాలు**

**వైద్యారోగం - 4,208 కోట్ల పెట్టుబడులు - 24000 మందికి ఉద్యోగాలు**

**విద్యా రంగం - రూ. 4,359 కోట్ల పెట్టుబడులు - 3,000 మందికి ఉద్యోగాలు**

**ఇతర శాఖలు - రూ. 50,000 కోట్ల పెట్టుబడులు**



# ఫరీదాబాద్‌లో అర్ధరాత్రి పేలుడు

పేలుడు పదార్థాలు పరిశీలిస్తుండగా ప్రమాదం

మొత్తం 9మంది మృత్యువాత



**శ్రీనగర్, నవంబర్ 15:** జమ్మూకశ్మీర్ ఫరీదాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మొత్తం 9మంది మృతి చెందగా, 27 మందికి తీవ్రగాయాలయ్యాయి. పేలుడు దాటికి పోలీస్ స్టేషన్‌లో పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి, క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఫరీదాబాద్‌లో ఇటీవల స్వాధీనం చేసుకున్న అమ్మోనియం నైట్రేట్ నిల్వల శాంపిల్స్‌ను పరిశీలిస్తుండగా పేలుడు జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ ఉగ్రదాడిపై దేశవ్యాప్తంగా జరుగుతున్న దర్యాప్తులో నౌగామ్ పోలీసులు అనుమానిత ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఈ క్రమంలో ఫరీదాబాద్‌లోని ఓ ఇంట్లో ఇటీవల సోదాలు నిర్వహించిన పోలీసులు.. 360 కిలోల పేలుడు పదార్థాలను గుర్తించారు. అలాగే పలు ఆయుధాలు కూడా బయటపడడంతో అన్నింటినీ స్వాధీనం చేసుకుని, నౌగామ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే శుక్రవారం అర్ధరాత్రి పేలుడు పదార్థాల నుంచి నమూనాలను సేకరిస్తుండగా.. ప్రమాదవశాత్తు పేలుడు సంభవించింది. పేలుడు దాటికి మృతదేహాల విడిభాగాలు. సుమారు 300 మీటర్ల దూరం వరకూ ఎగిరి పడ్డాయి. చనిపోయిన వారి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు చెబుతున్నారు. ఈ ఘటనలో మొత్తం 24 మంది పోలీసులు, ముగ్గురు స్థానికులు గాయపడినట్లు తెలిపారు. వారంతా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేస్తున్నట్లు ఉన్నతాధికారులు చెబుతున్నారు.

# పోలీస్ స్టేషన్ పేలుడు ఉగ్ర కుట్ర కాదు

**అనుకోకుండా జరిగిన ప్రమాదమే**

**జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ వెల్లడి**

**ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ**



**శ్రీనగర్, నవంబర్ 15:** శ్రీనగర్‌లోని నౌగామ్ పోలీస్ స్టేషన్‌లో జరిగిన భారీ పేలుడు ఉగ్రవాదుల దాడి కాదని.. ఇది పూర్తిగా ప్రమాదవశాత్తూ జరిగిందని జమ్మూ కాశ్మీర్ డీజీపీ నలిన్ ప్రభావత్ స్పష్టం చేశారు. ఫోరెన్సిక్ పరీక్షల కోసం పేలుడు పదార్థాల నుంచి నమూనాలు తీస్తుండగా ఈ విస్ఫోటనం సంభవించిందని.. ఈ ఘటనలో తొమ్మిది మంది మరణించగా, 29 మంది గాయపడ్డారని తెలిపారు. మరోవైపు పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ ఈ దాడికి తామే బాధ్యులమని ప్రకటించింది. కానీ డీజీపీ మాత్రం ఇది అబద్ధం అని వెల్లడించారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్ శివార్లలో ఉన్న నౌగామ్ పోలీస్ స్టేషన్ వద్ద శుక్రవారం రాత్రి జరిగిన భారీ పేలుడు తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ఘోర దుర్ఘటనలో ఇప్పటి వరకు తొమ్మిది మంది మరణించగా.. 29 మంది గాయపడ్డారు. భారీ పేలుడు కారణంగా ఈ ఘటన వెనుక ఉగ్రకుట్ర ఉండవచ్చు అనే ఊహాగానాలు వ్యాపించాయి. అయితే ఈ ఊహాగానాలను జమ్మూ కాశ్మీర్ డీజీపీ (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) నలిన్ ప్రభావత్ పూర్తిగా తోసిపుచ్చారు. డీజీపీ నలిన్ ప్రభావత్ మీడియాతో మాట్లాడుతూ.. "నౌగామ్ పోలీస్ స్టేషన్‌లోని అధికారులు ఇటీవల హర్యానాలోని ఫరీదాబాద్‌లో ఛేదించిన ఉగ్ర మాడ్యూల్‌కు సంబంధించిన కీలకమైన పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. పెద్ద మొత్తంలో ఉన్న ఈ పేలుడు పదార్థాల నుంచి ఫోరెన్సిక్ పరీక్షల కోసం శాంపిల్స్ (నమూనాలు) తీస్తున్న సమయంలోనే ఊహించని విధంగా భారీ విస్ఫోటనం జరిగింది. ఈ ప్రమాదంలో పోలీస్ స్టేషన్ భవనం దెబ్బతినడమే కాకుండా అక్కడే విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, ఫోరెన్సిక్ సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ప్రమాద తీవ్రత ఎంత ఎక్కువగా ఉందంటే.. చుట్టుపక్కల ప్రాంతాల్లో కూడా ప్రకంపనలు అనుభవించినట్లు స్థానికులు తెలిపారు. అంతేకాకుండా పేలుడు ధాటికి శిథిలాలు, శరీర భాగాలు వందల మీటర్ల దూరం వరకు ఎగిరి పడ్డాయి. పీపుల్స్-యాంటీ ఫాసిస్ట్ ఫోర్స్ అనే ఉగ్రవాద సంస్థ కేవలం గందరగోళం సృష్టించడానికి, భయాందోళనలు రేకెత్తించడానికి మాత్రమే ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. తమ దర్యాప్తులో స్పష్టంగా ఇది సాంకేతిక కారణాల వల్ల జరిగిన ప్రమాదంగా తేలిందని ఆయన బలంగా చెప్పారు. ఉగ్రకుట్ర కోణంలోనూ దర్యాప్తు చేసినప్పటి కీ.. ఈ పేలుడు ప్రమాదవశాత్తే జరిగినట్లు తేలిందని వెల్లడించారు.

**ఊహాగానాలు వద్దు: కేంద్ర హోంశాఖ**

పేలుడుపై కేంద్ర హోంమంత్రిత్వశాఖ శనివారం స్పందించింది. ఈ ఘటనలో ఉగ్రకోణం ఉందనే ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో ఎంహెచ్ఏ వివరణ ఇచ్చింది. ఈ ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, దీనిపై ఊహాగానాలు అనవసరమని కేంద్ర హోం మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రటరీ ప్రశాంత్ లోఖండే స్పష్టం చేశారు. పేలుడుకు గల కారణాలను పరిశీలిస్తున్నారు. దీనిపై ఊహాగానాలు అనవసరమని అన్నారు.


# పౌరులకు బలమైన ఈసీ అవసరం

**బీహార్ ఎన్నికలపై స్టాలిన్ సంచలన వ్యాఖ్యలు**



చెన్నై, నవంబర్ 15: బీహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు దేశ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపాయి. ముఖ్యంగా 202 సీట్లతో ఎన్డీఏ ఘన విజయాన్ని దక్కించుకోగా.. మహాగఠ్‌బంధన్ ఘోర పరాభవం పాలైంది. ఈ నేపథ్యంలో.. తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె.స్టాలిన్ తన ప్రత్యేక విశ్లేషణను ట్విట్టర్ ద్వారా పంచుకున్నారు. ఈ ప్రకటనలో ఆయన విజయం సాధించిన నితీష్ కుమార్‌కు అభినందనలు తెలుపుతూనే.. ఎన్నికల్లో గెలిచేందుకు తీవ్రంగా కష్టపడిన తేజస్వీ యాదవ్‌పై ప్రశంసలు కురిపించారు. మరోవైపు భారత ఎన్నికల సంఘం పని తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. దీంతో ఈ విషయం కాస్తా జాతీయ స్థాయిలో చర్చనీయాంశంగా మారింది. "బీహార్ ఎన్నికల్లో నిర్ణయాత్మక విజయం సాధించిన సీనియర్ నాయకులు నితీష్ కుమార్ గారికి నా అభినందనలు. బీహార్ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షిస్తున్నాను. అదే విధంగా అలసిపోకుండా ప్రచారం చేసిన యువ నాయకులు తేజస్వి యాదవ్‌ను కూడా అభినందిస్తున్నాను" అని స్టాలిన్ మొదట పేర్కొన్నారు. ఆ తర్వాత ఫలితాలు ఈసీఐ దుశ్చర్యలను కడిగిపారేయవని చెప్పారు. ఈసీఐ ప్రతిష్ట ప్రస్తుతం పాతాళానికి చేరిందని చెప్పారు. ఈ దేశ పౌరులు ఒక బలమైన, నిష్పక్షపాతమైన ఎన్నికల సంఘాన్ని కోరుకుంటున్నారని వివరించారు. ఓడిపోయిన వారిలో కూడా విశ్వాసాన్ని నింపే విధంగా ఎన్నికల నిర్వహణ ఉండాలని స్టాలిన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. బీహార్ ఎన్నికల ఫలితాల ద్వారా అందరూ నేర్చుకోవాల్సిన కొన్ని ముఖ్యమైన పాఠాలు ఉన్నాయని చెప్పిన సీఎం స్టాలిన్.. వాటిని విశ్లేషించారు. ఎన్నికల ఫలితాలు నాలుగు ప్రధాన అంశాలను ప్రతిబింబిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో ఒకటి సంక్షేమ పథకాల అమలని, రెండోది సామాజిక, సైద్ధాంతిక కూటములని తెలిపారు. ఇక మూడోది స్పష్టమైన రాజకీయ సందేశమని, నాలుగోది చివరి ఓటు పడే వరకు అంకిత భావంతో కూడిన నిర్వహణ ఉండాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ఫలితాల నుంచి నేర్చుకోవాల్సిన పాఠాలను ఇండియా కూటమి నాయకులు అర్థం చేసుకోగల సమర్థులు అని.. రాబోయే సవాళ్లను ఎదుర్కోవడానికి వ్యూహాత్మకంగా ప్రణాళికలు రూపొందించగలరని స్టాలిన్ విశ్వాసం వ్యక్తం చేశారు.ఒకవైపు విజేతను అభినందిస్తూనే.. మరోవైపు ఎన్నికల ప్రక్రియ యొక్క అత్యున్నత సంస్థ పని తీరుపై ఇంత తీవ్రంగా వ్యాఖ్యానించడం ద్వారా స్టాలిన్ దేశంలో ఎన్నికల సంస్కరణల ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఈ వ్యాఖ్యలు రాబోయే ఎన్నికల్లో విపక్షాల ఉమ్మడి వ్యూహం, ఈసీఐ పారదర్శకతపై దృష్టి పెట్టే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# రాజకీయాలకు లాలూ కుమార్తె గుడ్‌బై



పాట్నా: ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమార్తె రోహిణి ఆచార్య సంచలన ప్రకటన చేశారు. తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్టు శనివారం ప్రకటించారు. దీనితో పాటు తన కుటుంబంతో సంబంధాలను కూడా తెంచుకుంటున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో ప్రకటించారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో మహాకూటమి పరాజయం పాలైన మరుసటి రోజే రోహిణి ఆచార్య ఈ ప్రకటన చేయడం సంచలనమైంది. దీంతో ఆర్జేడీ కుటుంబంలో అంతర్గత కలహాలే ఇందుకు దారితీసుండవచ్చనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. 'నేను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నారు. నా కుటుంబాన్ని కూడా వదులుకుంటున్నాను. సంజయ్ యాదవ్, రమీజ్ అడిగింది కూడా ఇదే. నేను ఈ నిందనంతా స్వీకరిస్తున్నాను' అని ఆ ట్వీట్‌లో రోహిణి ఆచార్య పేర్కొన్నారు.



# బిహార్ బీజేపీలో కలకలం

**పార్టీ నుంచి కేంద్ర మాజీమంత్రి సహా ముగ్గురు సస్పెండ్**

**పాట్నా, నవంబర్ 15:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఘన విజయం సాధించిన తర్వాతి రోజే.. బీజేపీ సంచలన నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన ముగ్గురు సీనియర్ నేతలను సస్పెండ్ చేయడం అలజడి రేపింది. ఇక సస్పెన్షన్ వేటు పడిన ముగ్గురిలో కేంద్ర మాజీ మంత్రి, సీనియర్ నేత ఆర్‌కే సింగ్ కూడా ఉండటం గమనార్హం. ఆర్‌కే సింగ్‌తోపాటు.. ఎమ్మెల్సీ అశోక్ అగర్వాల్, కతిహార్ మేయర్ ఉషా అగర్వాల్‌లపై వేటు పడింది.ఇక బిహార్ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయ ఇంఛార్జ్ అరవింద్ శర్మ ఈ ముగ్గురు నేతలకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. పార్టీకి నష్టం కలిగించినందుకు గాను.. వారిని ఎందుకు బహిష్కరిం చకూడదో వారం రోజుల్లోగా వివరణ ఇవ్వాలని నోటీసుల్లో ఆదేశాలు జారీ చేశారు. ఆరా నియోజకవర్గం నుంచి గెలిచిన మాజీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ఆర్‌కే సింగ్ .. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలైనప్పటి నుంచి బీజేపీ నాయకత్వంపై, బిహార్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేస్తూనే ఉన్నారు. ఇక మరీ ముఖ్యంగా బిహార్ బీజేపీలో కీలక నేత, బిహార్ ఉప ముఖ్య మంత్రిగా ఉన్న సామ్రాట్ చౌదరి టార్గెట్‌గా విమర్శలు గుప్పించారు. ఎన్నికల వ్యూహకర్త, జన సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిషోర్ చేసిన అవినీతి ఆరోపణలకు తోడు.. ఆర్‌కే సింగ్ కూడా సామ్రాట్ చౌదరిపై తీవ్ర విమర్శలు చేయడంతో ఈ చర్యలు తీసుకున్నారు. సామ్రాట్ చౌదరి, బిహార్ బీజేపీ చీఫ్ దిలీప్ జైస్వాల్‌ను.. హత్య నిందితులు అంటూ ఆర్‌కే సింగ్ అభివర్ణించడం తీవ్ర దుమారానికి కారణం అయింది. ఇలాంటి నాయకులకు ఓటు వేయడం కంటే.. నీళ్లలో మునిగి చావడం మంచిదని బిహార్ ఎన్నికలకు ముందు ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.ఈ సందర్భంగా సామ్రాట్ చౌదరి.. చదువుకున్న చదువుపై వచ్చిన అనుమానాలను ఆయన నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా.. జేడీయూకు చెందిన గ్యాంగ్‌స్టర్, రాజకీయ నాయకుడు అనంత్ సింగ్‌ను టార్గెట్ చేస్తూ కూడా తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్‌కే సింగ్ తీవ్ర విమర్శలు చేసిన.. సామ్రాట్ చౌదరి, ఆర్‌కే సింగ్ కూడా తమ నియోజకవర్గాల్లో ఈ ఎన్నికల్లో విజయం సాధించారు.బిహార్ కేడర్‌కు చెందిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అయిన ఆర్‌కే సింగ్.. మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా పనిచేశారు. 2013లో బీజేపీలో చేరిన ఆర్‌కే సింగ్.. 2014, 2019లో ఆరా నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా గెలిచారు. 2014 నరేంద్ర మోదీ కేబినెట్‌లో.. కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. బీజేపీ తీసుకున్న ఈ సస్పెన్షన్ నిర్ణయం కేవలం తాత్కాలిక ప్రక్రియ మాత్రమేనని.. త్వరలోనే ఈ ముగ్గురినీ పార్టీ నుంచి బహిష్కరించనున్నట్లు బిహార్ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది.

# ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదే

**మంత్రులతో మంత్రి నారా లోకేష్**

**అమరావతి :** టీడీపీలో నెలకొన్న వివాదాలకు అంతుదరి లేకుండా పోయిందన్నది వాస్తవం. ఎమ్మెల్యేలను కట్టడి చేసే బాధ్యతను మంత్రులకు, ఇంచార్జ్ మంత్రులకు చంద్రబాబు అప్పగించారు. అయితే.. ఇది సాధ్యమేనా? అనే ప్రశ్నలు తెరమీదికి వచ్చాయి. వాస్తవానికి ఇంచార్జ్ మంత్రుల మాటను కూడా ఎమ్మెల్యేలు పెద్దగా లక్ష్యం చేయడం లేదన్నది పార్టీలో అంతర్గతంగా జరుగుతున్న చర్చ. ఇంచార్జ్ మంత్రులు వస్తున్నారంటేనే ఎమ్మెల్యేలు వారికి అందుబాటులో ఉండడం లేదు. ఒకవేళ నియోజకవర్గంలోనే ఉన్నా.. ఆరోగ్య కారణాలు చూపించి సమావేశానికి డుమ్మా కొడుతున్నారు. ఇలా.. ఇంచార్జ్ మంత్రుల మాట కూడా.. నాయకులు వినిపించుకోవడం లేదు. ఈ విషయాన్ని సదరు మంత్రులు ఇటీవల మంత్రి నారా లోకేష్ దృష్టికితీసుకువెళ్లారు. "మేం ప్రయత్నం చేస్తున్నాం. కానీ, వారు మాట వినడం లేదు." అని తేల్చి చెప్పారు. దీనికి నారా లోకేష్ తనదైన శైలిలో మంత్రం వేశారు. ఎమ్మెల్యేలను గాడిలో పెట్టాల్సిన బాధ్యత మంత్రులదేనని ఆయన కూడా తేల్చి చెప్పారు. ఈ క్రమంలో ఎవరైతే.. ఎమ్మెల్యేలు మాట వినడం లేదో వారి వివరాలను రహస్యంగా తన డ్యాష్ బోర్డుకు ఎప్పటికప్పుడు అందించాలని సూచించారు. వారి విషయాన్ని తాను చూసుకుంటానన్నారు. అంతేకాదు.. ఏయే విషయాల్లో ఎమ్మెల్యేలు వినిపించుకోవడం లేదు? ఎక్కడ దారి తప్పుతున్నారన్న విషయాన్ని స్పష్టంగా పాయింట్ల వారీగా చెప్పాలని సూచించారు. వాటికి సంబంధించి ఆధారాలను కూడా మంత్రులు ప్రొవైడ్ చేయాలని తెలిపారు. అంతేకాదు.. మంత్రులు పర్యవేక్షిస్తున్న తీరును కూడా తనకు వివరించాలని సూచించారు. "మీరు ఏర్పాటు చేసే సమావేశానికి సంబంధించిన అజెండా.. ఎవరెవరిని ఆహ్వానించారు? ఎవరు రావడం లేదు. ఎందుకు రాలేదు.. వంటి వివరాలను స్పష్టంగా పేర్కొనాలి." అని తేల్చి చెప్పారు. దీంతో మంత్రులకు కొంత ఊపిరి పీల్చుకున్నట్టు అయింది. ఇప్పటి వరకు సూత్రం లేని గాలిపటంగా ఉన్న వ్యవస్థను గాడిలో పెట్టేందుకు ఈ ఫార్ములా ఉప యోగ పడుతుందని భావిస్తున్నారు. మరి ఎమ్మెల్యేలు ఇకనైనా దారిలోకి వస్తారో లేదో చూడాలి.

# జెరెమీ జుర్గెన్స్‌తో మంత్రి లోకేశ్ భేటీ

ఆంధ్రప్రదేశ్‌ను గ్రీన్ ఎనర్జీ, సైబర్‌సెక్యూరిటీ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళుతున్నామని, ఈ లక్ష్య సాధనలో ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనమిక్ ఫోరం – డబ్ల్యూఈఎఫ్) సహకారం అందించాలని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ కోరారు. విశాఖపట్నంలో వరల్డ్ ఎకనమిక్ ఫోరం సెంటర్ ఫర్ ఫ్రాంటియర్ టెక్నాలజీస్ మేనేజింగ్ డైరెక్టర్ జెరెమీ జుర్గెన్స్‌తో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలను, భవిష్యత్ ప్రణాళికలను ఆయన వివరించారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "2070 నాటికి కర్బన ఉద్గార రహిత దేశంగా మారాలన్న భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ చిత్తశుద్ధితో పనిచేస్తోంది. 2040 నాటికి దేశంలో విద్యుత్ అవసరాలు రెట్టింపు కానున్న నేపథ్యంలో, పునరుత్పాదక ఇంధన వనరులపై ఆధారపడటం అత్యవసరం. మేము మార్పు కోసం వేచి చూడటం లేదు, మార్పును ముందుండి నడిపిస్తున్నాం. రాష్ట్రాన్ని ప్రపంచ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మార్చాలన్నదే మా సంకల్పం" అని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పునరుత్పాదక ఇంధన రంగంలో 115 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశ గ్రీన్ హైడ్రోజన్ లక్ష్యంలో 30 శాతం వాటాను ఏపీ నుంచే అందించాలని ధ్యేయంగా పెట్టుకున్నామని తెలిపారు. ఇవి కేవలం గణాంకాలు కావని, రాష్ట్ర విద్యుత్ భద్రతకు, ఆర్థిక ప్రగతికి, పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆయన వివరించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సైబర్‌సెక్యూరిటీ జాతీయ భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని మంత్రి లోకేశ్ అన్నారు. "అక్టోబర్ 2023 నుంచి సెప్టెంబర్ 2024 మధ్య కాలంలోనే భారతదేశంలో 369 మిలియన్లకు పైగా సైబర్ దాడులు నమోదయ్యాయి. 2033 నాటికి ప్రపంచవ్యాప్తంగా సైబర్ దాడుల వల్ల కలిగే నష్టం 1 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఇది అత్యంత ఆందోళనకరమైన విషయం. ఈ దాడులు కీలక మౌలిక సదుపాయాలకు, ఆర్థిక వ్యవస్థకు పెను ముప్పుగా మారతాయి" అని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ వేగంగా ఐటీ హబ్‌గా అభివృద్ధి చెందుతున్న తరుణంలో పరిశ్రమలు, రవాణా, విద్యుత్ వంటి కీలక రంగాలకు పటిష్టమైన సైబర్ భద్రత కల్పించడం అత్యంత ప్రాధాన్యతాంశమని లోకేశ్ పేర్కొన్నారు. "ఈ సవాలును అధిగమించడానికి మాకు ఒక గొప్ప అవకాశం ఉంది. రాష్ట్రంలోని విద్యార్థుల్లో 70 శాతం మంది సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (%యుజువీ%) కోర్సుల్లోనే ఉన్నారు. ఈ మానవ వనరులను సద్వినియోగం చేసుకొని, స్వదేశీ సైబర్‌సెక్యూరిటీ నిపుణులను తయారుచేస్తాం. తద్వారా ప్రపంచవ్యాప్తంగా ఉన్న 40 లక్షల సైబర్ నిపుణుల కొరతను తీర్చడంలో మా వంతు పాత్ర పోషిస్తాం" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. చమురు, విద్యుత్, సప్లయ్ చెయిన్ వంటి కీలక రంగాల్లో సైబర్‌సెక్యూరిటీ మూల్యాంకన నమూనాలను అమలు చేయడంలో సహకరించాలని, ముఖ్యంగా డబ్ల్యూఈఎఫ్ అభివృద్ధి చేసిన 'స్ట్రాటజిక్ సైబర్‌సెక్యూరిటీ టాలెంట్ ఫ్రేమ్‌వర్క్'ను ప్రయోగాత్మకంగా అమలు చేసి, నిపుణులైన మానవ వనరులను ప్రోత్సహించాలని కోరారు. సెంటర్ ఫర్ ఫోర్త్ ఇండస్ట్రియల్ రెవల్యూషన్ ఏర్పాటులో ఆంధ్రప్రదేశ్ కీలక పాత్ర పోషిస్తోందని, దీని విజయానికి భాగస్వాముల సహకారం అత్యంత కీలకమని లోకేశ్ అన్నారు. ఈ ప్రయాణంలో కేవలం ఆర్థికంగానే కాకుండా, మేధోపరంగా, కార్యనిర్వహణ పరంగా కూడా సంస్థాపక భాగస్వాములుగా చేరాలని జెరెమీని ఆహ్వానించారు. మంత్రి లోకేశ్ విజ్ఞప్తిపై జెరెమీ జుర్గెన్స్ సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో క్లీన్ ఎనర్జీ పెట్టుబడులను ప్రోత్సహించేందుకు తమ 'మొబిలైజింగ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫర్ క్లిన్ ఎనర్జీ ఇన్ ఇమర్జింగ్ ఎకానమీస్ ' కార్యక్రమం ద్వారా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, 'ఎనర్జీ లెర్నింగ్ ప్రోగ్రాం' ద్వారా యువతలో నైపుణ్యాలను పెంచుతామని తెలిపారు

# 19న పీఎం కిసాన్ నిధుల విడుదల

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకం కింద 21వ విడత నిధులను ఈ నెల 19న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ ఈ నిధులను రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా బదిలీ చేస్తారని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ఓ ప్రకటనలో తెలిపారు. అన్నదాతలకు పెట్టుబడి సాయం అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం 2019 ఫిబ్రవరి 24న పీఎం-కిసాన్ పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏటా మూడు విడతల్లో రూ.6,000 ఆర్థిక సాయం అందుతోంది. ఇప్పటివరకు 20 విడతల్లో దేశవ్యాప్తంగా 11 కోట్లకు పైగా రైతు కుటుంబాలకు రూ.3.70 లక్షల కోట్లకు పైగా నిధులను పంపిణీ చేసినట్లు కేంద్రం వెల్లడించింది. ఈ పథకం ప్రయోజనాలు పొందాలంటే రైతుల భూమి వివరాలు తప్పనిసరిగా పీఎం-కిసాన్ పోర్టల్‌లో నమోదై ఉండాలి. అలాగే, బ్యాంకు ఖాతాకు ఆధార్ అనుసంధానం కూడా తప్పనిసరి. ఈ నిబంధనలు పాటించిన రైతులకే 21వ విడత నిధులు వారి ఖాతాల్లో జమ అవుతాయి.

# రెచ్చిపోయిన అమ్మాయిలు

**జలంధర్:** దేశంలో అమ్మాయిల భద్రతకే కాదు.. ఇక మీదట అబ్బాయిల భద్రత కూడా పెనుసవాల్ గా మారిందని చెప్పుకొవచ్చు. మనం డైలీ అమ్మాయిలపై అఘాయిత్యాలకు పాల్పడుతున్న ఘటనలు వార్తలలో ఉంటున్నాయి. కామంధులు పసిపాపనుంచి పండు ముసలి వరకు ఏ ఒక్కర్ని వదలడంలేదు. మొత్తంగా ఇటవల ఇంటి నుంచి బైటకు వెళ్లిన వారు తిరిగి ఇంటికి వచ్చే వరకు కూడా పెద్ద టెన్షన్ గా మారింది. ఈ క్రమంలో ప్రతిరోజు కూడా మహిళలు, అమ్మాయిలపై అఘాయిత్యాలు వార్తలలో ఉంటున్నాయి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తీసుకొచ్చిన, ఎన్ని కఠిన చర్యలు తీసుకున్న కూడా కామంధులు మారడంలేదు. అయితే.. ఇక్కడ మరో ట్విస్ట్ ఏంటంటే.. ఇప్పటి వరకు అమ్మాయిలపై అత్యాచారాలు వార్తలలో నిలిచాయి. ఇక తాజాగా.. అబ్బాయిల్ని .. అమ్మాయిల్ని అత్యాచారం చేసిన ఘటన పంజాబ్ లోని జలంధర్ లో వెలుగులోకి వచ్చింది. ఈ ఘటన ప్రస్తుతం దేశంలో సంచలనంగా మారింది. పంజాబ్ లోని జలంధర్ లో షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. ఇటీవల నలుగురు యువతులు తప్పతాగి రాత్రిపూట ఒక టీనేజ్ అబ్బాయిని కారులో ఎక్కించుకుని అత్యాచారం చేశారు. రాత్రంతా కారులో తిప్పుతూ అతనిపై అత్యాచారం చేశారు. ఆ తర్వాత అతను అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయాక.. నగర శివార్లలో పొద్దలోకి తీసుకెళ్లి అతనిపై అత్యాచారంకు పాల్పడ్డారు. ఆ తర్వాత అతడిని వదిలేసి పారిపోయారు. మరుసటి రోజు అతను పోలీసుల దగ్గరకు వెళ్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఈ ఘటన వెలుగులోకి వచ్చింది.



సంపాదకీయం


## అది మామూలు కుట్ర కాదు

# అమలై ఉంటే బీభత్సమే..!

భారత్ తన చిరకాల శత్రువులు పాకిస్తాన్, చైనాతో పాటు ఇప్పుడు అమెరికా కూడా! ఎక్కడ మొదలైన కథ.. అలా తేలింది. ఇదే ఢిల్లీ నగరంలో డిసెంబర్ 6 న (బాబ్రీ మసీదు కూల్చి వేసిన రోజు) వరుస పేలుళ్లు జరపాలన్నది అసలు పథకం. ఒక్క ఆధారం..కొండను తవ్వితే పెద్ద బండలే బయటపడ్డాయి. మొన్న నవంబర్ 10 పేలుళ్లకు పదిహేను రోజుల ముందు మొదలైన దర్యాప్తు ఇంకా ఇంకా సాగుతూనే ఉంది. మరింత లోతుగా..అలా లోతుకు వెళ్తున్న కొద్దీ ఎన్నెన్నో దారుణమైన కుట్రలు వెలుగు చూస్తున్నాయి. అమ్మో.. ఇది మామూలు వ్యవహారం కాదు. ప్రపంచంలోనే అతి పెద్ద తీవ్రవాద ఘటనల్లో ఒకటిగా ఉండిపోయేదేమో. తెలుస్తున్న సమాచారం మేరకు ఇప్పుడు జరిగిన, మన బలగాల అప్రమత్తత వల్ల ఆగిపోయిన విధ్వంస ప్రణాళికల వెనక పాకిస్తాన్ ఐఎస్ఐతో పాటు జమాతే ఇ ఇస్లాం ప్రమేయం ఉంది. మొన్న ఆపరేషన్ సింధూర్లో జమాతే ప్రధాన కార్యాలయంలో జరిగిన దాడిలో ఆ సంస్థ చీఫ్ మసూద్ సమీప బంధువులు పదహారు మంది ఒక్కసారే బలైపోయారు. దానికి ప్రతీకారంగానే ఈ కుట్ర ఢిల్లీలో పెద్ద ఎత్తున విధ్వంసం సృష్టించాలన్నది పథకం. చాలా పటిష్టంగా ప్లాన్ చేసారు. ఇందుకోసం దేశంలోనే ఉన్న వ్యక్తులను మాత్రమే ఎన్నుకున్నారు..వారిలో ఒకరి గురించి ఇంకొకరికి కనీస సమాచారం కూడా ఉండదు. ఒకరు పట్టుబడినా వేరొకరి గురించి తెలియకుండా ఉండేందుకు ఈ ఏర్పాటు. ఈ ఆపరేషన్లలో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఒక్కొక్కరు ఆదేశాలు ఇస్తుంటారు. వారెవరనేది వీరికి తెలియదు. సరికదా ఆదేశాలు ఇచ్చేవారికి కూడా ఒకరితో ఇంకొకరికి పరిచయం ఉండదు. ఇదంతా మిడిల్ ఈస్ట్ లో అమలు చేసే ఐసిస్ తరహా ఆపరేషన్ ఇది. నిధులు కతార్ నుంచి సమకూరుతాయట. సమాచార, సాంకేతిక నైపుణ్యత అంతా టర్కీ నుంచి అందుతుంది. ఆయుధాలు కూడా అక్కడి నుంచే. పేలుళ్లు అన్నీ బొంబాయి తరహాలోనే.. అప్పుడు ఆర్థిక రాజధాని..ఇప్పుడు దేశ రాజధాని..అదే తేడా..! ఎప్పుడైతే ఎన్ఐఏ తదితర సంస్థలకు ఉప్పందిందో అప్పటి నుంచి పేలుడు పదార్థాలు దాచి ఉంచిన స్థావరాలను మారుస్తూ వచ్చారు..ఒక కారు ఆచూకీ లభించినా ఇంకో రెండు కార్లు ఎక్కడున్నాయో తెలియాల్సి ఉంది..వాటి నంబర్లు..ఓనర్ల వివరాలైతే తెలిసాయి. నవంబర్ 10 పేలుళ్లలో వాడిన కారులో డ్రైవర్ తో సహా ముగ్గురు జిహాదీలు ఉన్నారు. ఆ ముగ్గురూ ఆత్మాహుతికి సిద్ధపడిన వారే. అయితే సంఘటన స్థలం వద్ద కారు బారికేడ్ దాటుతుండగా పోలీసులకు రొటీన్ గా ఆపారు. దాంతో గాభరా పడిన జీహాదీలు కారులో వేరు వేరుగా ఉన్న పేలుడు సామగ్రిని కనెక్ట్ చేసే ప్రయత్నంలో అంత తీవ్రం కాని పేలుడు సంభవించింది. ఈ జోహాదీల్లో ఒకరు ఇటీవలే టర్కీ వెళ్లి శిక్షణ తీసుకుని వచ్చినట్టు సమాచారం. ఈ అనుకోని పేలుడు కారణంగా మరో చిత్రమైన పరిణామం చోటు చేసుకుంది. అమెరికా మన దేశానికి పంపుతున్న మూడు అపాచీ హెలికాప్టర్లను వెంటనే వెనక్కి రప్పించేసుకుంది. మరి అమెరికాకి డిసెంబర్ 6 పేలుళ్ల కుట్ర గురించి ముందే తెలుసో ఏమో..ఈ తరహా హెలికాప్టర్లనే మన దేశం శత్రువుల రాడార్ గుట్లను, తీవ్రవాదుల కదలికలను కనిపెట్టేందుకు వాడుతుంది. అంటే.. అంటే.. ఇప్పుడు భారత్ తన చిరకాల శత్రువులు పాకిస్తాన్.. చైనాతో పాటు ఇంకా కొత్త ప్రత్యర్థుల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఏర్పడుతున్నట్టే.!



డాక్టర్ కంచర్ల అచ్యుత రావు
ఎడిటర్, మనసులో మాట దినపత్రిక





## జర్నలిస్టు బ్రతుకు 'చిత్రం'!

సురేష్ కుమార్ ఎలిశెట్టి, 9948546286, 7995666286





చేత పెన్ను..
కెమెరా కన్ను..
గట్టిగా రాసే వెన్ను..
దంచి కొట్టే గుండె దన్ను..
అవినీతిపై ఎక్కుపెట్టే గన్ను
సెటైర్ అయితే ఫన్ను..
యాజమాన్యాల నోట్లో జున్ను
రాసేవాడి నోట్లో
నిత్యం మన్ను..

జీవితాన లేదు తీరుతెన్ను
కష్టాలకూ ఉండదు దరీతెన్ను..
జిందగీకే లేని దారీతెన్నూ..!

మంచి వార్త రాస్తే
గుండె నిండు
అక్రమం చూస్తే
కడుపు మండు
వార్తే పుడ్డు..పేపరే బెడ్డు..
ఎవరినైనా ఏదైనా
అడగడానికి అహం అడ్డు..
బ్రతుకు సాగరంలో
ఈదులాటకు

ఆత్మాభిమానమే తెడ్డు..!

ముంచేసే హుదూద్ అయినా
కాటేసే కరోనా అయినా..
ఇళ్లు కాలుతున్నా..
ఎండ పేలుతున్నా..
అందరికంటే ముందు కెమెరా
జర్నలిస్టుగా పహారా..
బాధితులతో వాయిస్ ఓవర్
నీ చానల్ కు నీ వార్తే టర్నోవర్
ఓ కితాబైనా ఇవ్వడు ఓనర్..
నీ కవరేజే
నిన్ను చేస్తుంది విన్నర్..!

బాగా రాసావు..
ఈ ఒక్క మాటతో
పొంగిపోయే అల్పసంతోషి..
అది చాలు ఆ రోజల్లా ఖుషి..
అన్నం లేకపోయినా
బ్రతికేస్తాడు
నీలోని మనిషి..
వార్తను బ్రతికించి
తాను ఆకలితో
చచ్చిపోయే అక్షర రుషి..
రాత్రంతా కడుపులో
కాలు పెట్టి పడుకుని

మళ్లీ ఉదయాన్నే
వార్తల కోసం
పరుగులు తీసే
నిత్య అన్వేషి..!

జాతీయ పత్రికా దినోత్సవం
సందర్భంగా
జర్నలిస్టు సోదరులకు
జోహార్లు అర్పిస్తూ..

# ఐ బొమ్మకు 'బొమ్మ' పడింది

- ఐ బొమ్మకు 'బొమ్మ' పడింది
- అడ్మిన్ కు బొమ్మ చూపెంచిన భార్య.
- పెళ్లానికి చుక్కలు చూపిద్దామంటే పక్కా స్కెచ్తో అతడి జీవితాన్నే క్లోజ్ చేసేసిందిగా..





హైదరాబాదు, నవంబరు 15 (మనసులో మాట):

ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి అలియాస్ ఐబొమ్మ రాజును అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. భార్యతో విడాకులు తీసుకుని కరేబియన్ దీవుల్లోని సెయింట్ కీట్స్ కేంద్రంగా ఈ వ్యవహారం సాగిస్తున్న అతను.. సినిమా ఇండస్ట్రీకి నిద్రలేకుండా చేశాడు. ఏకంగా మూడు వేల కోట్ల నష్టం కలిగించాడని అంచనా. కాగా ఓ సందర్భంలో పోలీసులకే సవాల్ విసిరాడు. నన్ను పట్టుకోలేరని డైలాగులు వేశాడు.. కానీ ఇండియాకు వచ్చి అడ్డంగా దొరికిపోయాడు. భార్య నుంచి విడాకులు కోరుతూ ఇండియాకు వచ్చిన ఐ బొమ్మ అడ్మిన్ ను ఆమెనే పట్టించిందని సోషల్ మీడియా టాక్. అతనిపై రివేంజ్ తీసుకునేందుకు పోలీసులకు పక్కా సమాచారం అందించి.. రెడ్ హ్యాండెడ్ గా పట్టుకునేలా చేసిందని తెలుస్తోంది. పెళ్లానికి చుక్కలు చూపిద్దామనుకుంటే.. ఆమెనే రివర్స్లో ఐ బొమ్మ అడ్మిన్ కు బొమ్మ చూపించింది. అతని అకౌంట్ నంచి మూడు కోట్లు సీజ్ చేయడంతో పాటు జైలులో ఊచలు లెక్కపెట్టాల్సి వస్తోంది. మొత్తానికి బిజినెస్ తోపాటు జీవితాన్ని క్లోజ్ చేసేసిందని పోస్టులు వస్తున్నాయి. సెప్టెంబర్లో పైరసీ ముఠా అరెస్టుతో డొంక కదిలింది. పాట్నాలో ప్రధాన నిందితుడు అశ్వనీకుమార్ ని అరెస్టు చేశారు తెలంగాణ సైబర్ క్రైమ్ పోలీసులు. అశ్వనీకుమార్ సహా ఇతర నిందితులు ఇచ్చిన సమాచారంతో.. ఐ బొమ్మ నిర్వాహకుడు ఇమ్మడి రవి కూపీ లాగారు పోలీసులు. పదేళ్లుగా విచ్చలవిడిగా సాగుతున్న పైరసీకి అడ్డుకట్ట వేయాలని కఠిన నిర్ణయం తీసుకున్నారు. ఈ పైరసీలో కీలకంగా వ్యవహరించాడు ఐ బొమ్మ నిర్వాహకుడు రవి. ఇది వరకు థియేటర్లకు వెళ్లి షూట్ చేసి అప్లోడ్ చేసిన పైరసీగాళ్లు.. ఐ బొమ్మ యాక్టివ్ కావడంతో సీన్ మారింది. మంచి క్వాలిటీ లను అప్లోడ్ చేస్తోన్న ఐ బొమ్మ... పైరసీ చేసే హ్యాకర్ల కు రూ. లక్ష చొప్పున ఇచ్చాడు రవి. ఇమ్మడి రవి అరెస్ట్ లో సంచలనాలు బయటకు వచ్చే అవకాశాలున్నాయి. రెండేళ్ల క్రితం దమ్ముంటే పట్టుకోవాలంటూ పోలీసులకు వెబ్ సైట్ ద్వారానే సవాల్ విసిరాడు నిర్వాహకుడు. అప్పటి నుంచి ఇమ్మడి రవి కోసం గాలిస్తున్నారు. ఇన్నాళ్లూ ఐ బొమ్మ వెనక ఉన్నది ఎవరనేది మిస్టరీగా ఉన్నా.. ఈ రోజుతో క్లారిటీ వచ్చింది. ఐ బొమ్మలో.. ఐ ఫర్ ఇమ్మడి అనేది తేలిపోయింది. ఇమ్మడి రవే ఈ పైరసీ కుంభకోణం వెనుక ఉన్నట్లు తెలుస్తోంది. అతడి దగ్గర వందల సంఖ్యలో పైరసీ లు కనిపెట్టారు. ఓటీటీలోకి వచ్చిన ప్రతిదీ ను క్షణాల్లో కాపీ చేసి.. తన వెబ్ సైట్లో పెట్టి నిర్మాతలకు కోట్లాది రూపాయల నష్టాన్ని తీసుకొచ్చాడు. దీంతో సినీ నిర్మాతలంతా ఐ బొమ్మపై ఫిర్యాదు చేశారు. మమ్మల్ని ఆపలేరు... మమ్మల్ని వెతకలేరు అంటూ సవాల్ విసిరాడు ఈ ఐ బొమ్మ నిర్వాహకుడు. మేము ఒక్క దేశానికి పరిమితం కాదు.. మాది గ్లోబల్ నెట్ వర్క్ అంటూ గతంలో ఐ బొమ్మ వెబ్ సైట్ లోనే పోస్ట్ పెట్టాడు. పోలీసుల చర్యలతో బిగ్ స్టార్ల ఇమేజ్ ప్రమాదంలో పడుతుందన్నాడు. హీరోలు కూడా తమ సైట్కి సబైబ్ అయ్యారని.. ఎవరనేది బయటపెడతామన్నాడు. 5 కోట్ల యూజర్లను ఒకేసారి రివీల్ చేయగలమని హెచ్చరికలు జారీ చేశాడు. మమ్మల్ని అడ్డుకోవడం కష్టమే – మమ్మల్ని ఆపడం అసాధ్యం అంటూ గతంలో పోస్ట్ చేశాడు. ఏ హీరోనైనా ఎక్స్పోజ్ చేస్తాం – ఎవరికీ మినహాయింపు లేదంటూ రాసుకొచ్చాడు. భయపడని మనిషి కంటే ప్రమాదకరుడు లేడని వార్నింగ్ ఇచ్చాడు ఐ బొమ్మ నిర్వాహకుడు. ఆ పోస్ట్ పెట్టింది ఇమ్మడి రవే అన్న క్లారిటీ వచ్చింది. రవి అరెస్ట్ లో సంచలనాలు బయటకు వచ్చే అవకాశాలున్నాయి. హైదరాబాద్ సీసీఎస్ నుంచి నాంపల్లి కోర్టుకు ఇమ్మడి రవి తరలింపు. ఇమ్మడి రవి నుంచి కీలక సమాచారం సేకరించిన సైబర్ క్రైమ్ పోలీసులు. ఐ-బొమ్మ వెబ్సైట్స్కి కీలకంగా పనిచేసిన ఇమ్మడి రవి. ఇమ్మడి రవి నెట్వర్క్పై ఆరా తీసిన సీసీఎస్ పోలీసులు. త్వరలో మరికొన్ని అరెస్టులు ఉండే అవకాశం ఉంది.

## మన చిన్న కమ్మ ఎక్కడ?

- విశాఖ సదస్సులో కనిపించడంలేదు
- వైసీపీ నేత అంబటి రాంబాబు ఎద్దేవా



**అమరావతి :** ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ను లక్ష్యంగా చేసుకుని వైసీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మరోసారి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. విశాఖపట్నంలో జరిగిన సీఐఐ (భారత పరిశ్రమల సమాఖ్య) భాగస్వామ్య సదస్సును ప్రస్తావిస్తూ ఆయనపై సోషల్ మీడియా వేదికగా సెటైర్లు వేశారు. తన అధికారిక ఎక్స్ ఖాతాలో అంబటి రాంబాబు ఓ పోస్ట్ పెట్టారు. "విశాఖపట్నంలో ఆర్భాటంగా జరిగిన సమ్మిట్లో మన చిన్న కమ్మ కల్యాణ్ గారు కనిపించలేదేంటబ్బా! అని ఆయన ప్రశ్నించారు. ఈ ట్వీట్కు సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్తో పాటు పవన్ కల్యాణ్ను కూడా ఆయన ట్యాగ్ చేశారు. ప్రస్తుతం అంబటి చేసిన ఈ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్గా మారింది. మరోవైపు కూటమి ప్రభుత్వంపై వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి యాంకర్ శ్యామల తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో తమ అధినేత జగన్మోహన్ రెడ్డి విశాఖను బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్తో పోటీపడే నగరం గా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారని గుర్తుచేశారు. కానీ కూటమి నేతలు అధోగతి పాలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. "బెంగుళూరు, చెన్నై, హైదరాబాద్ తో పోటీపడే విధంగా విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తానని జగన్ గారు చెప్పారు. పిల్లలకు మనం ఇచ్చే నిజమైన ఆస్తి విద్య మాత్రమే... అని భావించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు. విద్య , వైద్యం పేద మధ్యతరగతి ప్రజలకు అందించడమే లక్ష్యంగా పనిచేశారు. కట్ చేస్తే.. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఒకవైపు కల్తీ మద్యాన్ని విస్తరించి, విద్య, వైద్యాన్ని పేద మధ్యతరగతి ప్రజలకు దూరం చేశారు. దీనికి తోడుగా విశాఖ బీచ్ లో భార్యాభర్తలు రెండు పెగ్గులు వేసుకునే సౌకర్యాన్ని కల్పించి , గోవాతో పోటీ పడే విధంగా విశాఖ బీచ్ ఉండాలని అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు అంటున్నారు! రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది ఎవరు? అధోగతి పాలు చేస్తున్నది ఎవరు? మీరే గమనించండి!" అంటూ శ్యామల సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.

## ప్రపంచవ్యాప్తంగా బీహార్ నేడు ప్రసిద్ధి

- బీహారీలు మత విషాన్ని తిరస్కరించారు
- అభివృద్ధి ఎజెండాను ఆమోదించారు
- కుల రాజకీయాలను తిరస్కరించింది
- సూరత్ బహిరంగ సభలో ప్రధాని మోదీ

**నర్మదా :** వేల సంవత్సరాలుగా భారతదేశ చైతన్యంలో గిరిజనులు అంతర్భాగంగా ఉన్నారని స్వాతంత్ర్య ఉద్యమంలో ఆదివాసీలు అందించిన సహకారాన్ని దేశం మరచిపోదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఆరు దశాబ్దాలుగా కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనవర్గాల్ని గాలికి వదిలేసిందని విమర్శించారు. గిరిజనుల ఆరాధ్యదైవం బిర్సాముండా పుట్టినరోజు సందర్భంగా గుజరాత్లోని నర్మదాలో జన్జాతీయ గౌరవ్దివస్ వేడుకల్లో ప్రధాని పాల్గొన్నారు. ఈ మేరకు మాట్లాడారు.'గతంలో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు గిరిజనులను వదిలేశారు. ఆ కారణంగా విద్య, పోషకాహార లోపం కొనసాగి, ఆ ప్రాంతాలు దురదృష్టానికి గుర్తింపుగా మారాయి. ఆదివాసీ ప్రాంతంలో సికిల్సెల్ వ్యాధి ప్రమాదకరంగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు గిరిజనప్రాంతాల్లో డిస్పెన్సరీలు, మెడికల్ సెంటర్లు, ఆస్పత్రుల సంఖ్యను పెంచాం. దేశంలో 6కోట్ల మంది ఆదివాసీలకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాం. కొత్త జాతీయ విద్యావిధానం కింద స్థానిక భాషల్లో చదువుకునే సౌకర్యం కల్పించాం. గిరిజన సమాజానికి చెందిన పిల్లలు కేవలం భాష కారణంగా పేదవారిగా మారేవారు. ఇప్పుడు స్థానిక భాషల్లో చదువుకుని ముందుకు సాగుతున్నారు. దేశాభివృద్ధిలో వీళ్లెనంత ఎక్కువగా పాల్గొంటున్నారు.గిరిజన సమాజం నుంచి అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉద్భవించారు. వారు స్వేచ్ఛా జ్యోతిని ముందుకు తీసుకెళ్లారు. గిరిజన సమాజం స్వేచ్ఛ కోసం తన రక్తాన్ని చిందించింది. కానీ వారి సహకారాన్ని విస్మరించిన ఘనత కొన్ని కుటుంబాలకే దక్కుతుంది. ఈ వైఖరి కారణంగా, 2014 కి ముందు భగవాన్ బిర్సా ముండాను ఎవరూ గుర్తుంచుకోలేదు. స్వాతంత్ర్య ఉద్యమంలో గిరిజన సమాజాల సహకారాన్ని మనం మరచిపోలేం. గిరిజనల సంక్షేమానికి బీజేపీ ప్రభుత్వం పెద్ద పీట వేస్తోంది. మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. రాష్ట్రపతి ద్రౌపదిముర్ము, ఛత్తీస్గఢ్, ఒడిశా, అరుణాచల్ప్రదేశ్, నాగాలాండ్ సీఎంలు సహా పలువురు కేంద్రమంత్రులు, గవర్నర్లు ఆదివాసీలే. ఇటీవల క్రికెట్ ప్రపంచ కప్ గెలిచిన మహిళా జట్టులో ఒక గిరిజన క్రీడాకారిణి ఉంది' అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. అంతకుముందు, ఆ తర్వాత దేశంలో నిర్మితమవుతున్న తొలి బుల్లెట్ రైల్వే కారిడార్ ప్రాజెక్టును ప్రధాని నరేంద్రమోదీ పరిశీలించారు. సూరత్లోని అంత్రోలి ప్రాంతం దగ్గర నిర్మాణంలో బుల్లెట్ రైల్వే ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించారు. 508కిలోమీటర్ల ఈ కారిడర్ను త్వరలో అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. ఇది అందుబాటులోకి వస్తే ముంబయి- అహ్మదాబాద్? మధ్య ప్రయాణాన్ని దాదాపు రెండు గంటల పాటు తగ్గించనుంది. అనంతరం ప్రధాని మోదీ నర్మదా జిల్లాలోని దేదియాపాడాలో పర్యటించారు. గిరిజన స్వాతంత్ర్య సమరయోధుడు బీర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళు లర్పించారు. సగ్బరాలోని దేవ్మోగ్రా గ్రామంలో గిరిజనుల కుల దేవత పందోరి మాత ఆలయంలో మోదీ పూజలు నిర్వహించారు. అనంతరం రూ.9,700 కోట్ల వ్యయంతో కూడిన పలు మౌలిక సదుపాయాలు, అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపన చేశారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం







## టీం వర్క్ తోనే సమ్మిట్ సూపర్ హిట్

**- ఐదేళ్లలో రూ.50 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యం - ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**

**- మంత్రులు, అధికారులు, ఉద్యోగులకు అవార్డులు అందించి... అభినందించిన సీఎం**

విశాఖ సీఐఐ భాగస్వామ్య సదస్సు అనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులతో కలిసి మీడియాతో మాట్లాడారు. సదస్సు కోసం చేసిన కృషి, వచ్చిన పెట్టుబడులు, నెలకొల్పబోయే సంస్థల వివరాలు, రాబోయే ఉద్యోగాలు గురించి వివరాలు చంద్రబాబు మాటల్లోనే.. సీఐఐ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా విశాఖలో నిర్వహించిన భాగస్వామ్య సదస్సును జయప్రదం చేసిన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. 45 దేశాల్లో మన సమ్మిట్ చర్చనీయాంశమైందంటే, విశాఖ పేరు మార్మోగుతోందంటే టీం వర్క్ తోనే ఇది సాధ్యమైంది. ఈ సదస్సులో అర్ధవంతమైన, విజ్ఞానవంతమైన చర్చలు జరిపాం. దావోస్ లో ఎంవోయూలు బయట జరుగుతాయి. ప్రపంచం ఏ దిశగా ముందుకు వెళుతోంది, భవిష్యత్ ఏ విధంగా ఉంటుంది, ఎదురయ్యే సవాళ్లు, అందివచ్చే అవకాశాలపై మెయిన్ వెన్యూలో చర్చిస్తారు. కానీ వినూత్న పద్ధతిలో విశాఖ సమ్మిట్ కు మనం శ్రీకారం చుట్టాం. ఎవరికి ఏ సబ్జెక్ట్ పైన ఆసక్తి ఉంటే ఆ సెమినార్ కు వెళ్లే అవకాశం కల్పించాం. సమ్మిట్ లో వెన్యూ మొదలుకొని మెనూ వరకూ అంతా ప్లానింగ్ తో నిర్వహించారు. విదేశీ ప్రతినిధులను ఎయిర్ పోర్టులో రిసీవ్ చేసుకున్నప్పటి నుంచి సెండ్ ఆఫ్ ఇచ్చే వరకూ ఎక్కడ ఇబ్బంది కలగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో వ్యవహరించింది. ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నాం. మోదీ బలమైన నాయకుడు అనే భావన ప్రపంచమంతా ఉంది. దేశంలో సుస్థిర ప్రభుత్వం ఉంది, పెట్టుబడులు పెట్టొచ్చనే ధైర్యాన్ని పారిశ్రామికవేత్తల్లో కలిగించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు చారిత్రాత్మక తీర్పు ఇచ్చారు. విధ్వంస పాలనకు చరమగీతం పలికారు. 94 శాతం స్ట్రైక్ రేట్ తో కూటమి ప్రభుత్వాన్ని గెలిపించారు. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నాం. రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ముందుకెళ్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ ను సూపర్ హిట్ చేశాం అన్నారు.



## ఉత్తమ ప్రతిభ కనబర్చిన నాతవరం ఎస్సై వై తార్కేశ్వరరావు ప్రశంసాపత్రం

**నాతవరం, నవంబర్ 15(మనసులో మాట)..** ఉత్తమ ప్రతిభ కనబర్చిన నాతవరం ఎస్సై వై. తారకేశ్వరరావుకు జిల్లా ఎస్పీ తుహిన్సిన్హా ప్రశంసాపత్రంతో పాటు అభినందించారు. అనకాపల్లిలో జరిగిన నేర సమీక్షా సమావేశంలో అక్టోబర్ నెలలో శాంతి భద్రతల పరిరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబర్చినం దుకు గాను ఈ ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సైను పలువురు అభినందించారు.



## అయ్యప్ప ఆలయం కి లక్ష విరాళం అప్పాన ప్రసాద్ దంపతులు

**వి మాడుగుల నవంబర్ 15 (మనసులో మాట)..** మాడుగుల మండలంలోని ఎం కోడూరు గ్రామంలో నూతనంగా నిర్మాణం అవుతున్న శ్రీ అయ్యప్ప స్వామి ఆలయానికి గ్రామానికి చెందిన అప్పాన ప్రసాద్ ఉషారాణి దంపతులు స్వర్గస్తులైన తమ తల్లి లక్ష్మి తమ్ముడు కుసుకుమార్ జ్ఞాపకార్థం లక్ష రూపాయల నగదు ఆలయ కమిటీ నిర్వాహకులకు శనివారం అందించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం పూర్తి అయ్యేవరకు తన సంపాదించిన ఆదాయంలో రెండు శాతం ఇవ్వడానికి తమ కుటుంబం నిర్ణయించుకుందన్నారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ దాతలకు కృతజ్ఞతలు తెలియజేసింది.

## బాబోయ్... గంజాయి గ్యాంగ్

**నగరంలో హడలెత్తిస్తున్న ముఠా - గంజాయి ముఠాను కట్టడిచేస్తాం..సిఐ శ్రీనివాసరావు**





**విజయనగరం: (మనసులో మాట) నవంబర్ 15:** ఎంతగస్తీ కాసినా నగరంలో గంజాయి రవాణా కానీ, గంజాయి సేవకులను కానీ కట్టడి చేయలేకపోతున్నారని మరొకసారి రుజువు అయింది. పట్టణంలో కలిసి ఉన్న బాబామెట్ట..పూల్‌బాగ్ కాలనీ, డబుల్‌కాలనీ వాసులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. సరిగ్గా రెండురోజుల క్రితం జిల్లా కోర్టు ప్రక్కనే పూల్‌బాగ్ రోడ్డు వెళ్ళేదారిలో వీరి ఆగడాలు శృతిమించాయి. అక్కడ ఉన్న లింగేశ్వర ఆలయంలోకి ప్రవేశించారు. పూజాదికాలు నిర్వహిస్తున్న పూజారి చూసి వారిని ప్రశ్నించాడు. అంతే అతనిమీదకు ఉరికారు. అతని బట్టలు పట్టుకుని బెదిరింపులకు దిగారు. గట్టిగా మాట్లాడవంటే చంపేస్తామని అనకూడదని బూతు పదాలతో బెంబేలు ఎత్తించారు. అది చూసిన కొందరు మహిళలు అక్కడివచ్చారు. వారిని కూడా ఏకపదజాలంతో పిలుస్తూ వారిమీద కూడా ఉరికారు. రానురాను జనం పోగు అవ్వటంతో అదొక గొడవగా మారింది. దాంతో ఎవరికి వారు నెమ్మదిగా జారుకున్నారు. వారిదగ్గర చిన్నచిన్న కత్తులు ఉంటాయని అందుకే దగ్గరకు వెళ్ళే సాహసం చేయలేదని స్థానికులు తెలిపారు. కాగా ఆ తోవ వెంట వెళ్ళుతున్న ఒక శివమాలదారుడు ఏంటని అడిగారు. దాంతో అతనిమీద కూడా చేయి చూపుతూ ఎక్కువ మాట్లాడాతే లేపేస్తాం అని బెదిరించారు. మాల ఉందికదా అందులో ఒకడు కాస్త వెసులుబాటు ఇచ్చాడుట. దాంతో ఆ వీధిలోనే ఉంటున్న మహంతి శ్రీరవి అనే తెలుగుదేశం నాయకుడు స్థానిక రెండవ పట్టణ పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడు. దాంతో రంగంలోకి దిగిన పోలీసులు వేట మొదలుపెట్టారు. కానీ ఆ బ్యాచ్‌లో ఎంతమంది ఉన్నారో తెలియలేదు. ఒక్కడిని మాత్రం పట్టుకుని కేసుకట్టారు. ప్రతినిత్యం అక్కడ ధూపం వేసే ముసాఫర్లు కొందరు అదే పనిమీద చిన్నచిన్న ప్యాకెట్లు అమ్ముతుంటారని కొందరు ఆరోపిస్తున్నారు. అలాగే కోర్టు ప్రాంగణంలో ప్రక్కనున్న పార్కులో అర్ధరాత్రి కూడా వారి అలికిడే ఉంటున్నాదని...భయటకు స్థానికులు రావడానికి భయపడుతున్నారని తెలిపారు. శుక్రవారం రాత్రి టూటౌన్ సిఐ శ్రీనివాసరావు ఆ శివాలయంలో అవగాహన సదస్సు పెట్టారు. ఈ సదస్సుకుకాలనీలో మహిళలు, పెద్దలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా మన పిల్లల ప్రవర్తన మీద దృష్టి సారించాలని వారిని లోబరుచుకుని అలవాటు చేస్తుంటారని...అలాగే సిసికెమెరాలు పెట్టామని అవి నేరుగా పోలీస్‌స్టేషన్‌కు అనుసంధానం చేస్తామని... వాట్‌షాప్ నెంబరు కూడా వినియోగించుకుని స్థానికులు వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు. ముఖ్యంగా స్థానికుల ..పెద్దల తల్లిదండ్రుల మద్ధతుతో గంజాయి లాంటి మాదకద్రవ్యాల ముఠాలను అరికట్టగలమని భరోసా ఇచ్చారు. వారి స్థావరాలు ..లేదా అనుమానిత వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో అనేక అంశాలను స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో విభీషణరావు, నాగరాజు, మహంతి శ్రీరవి, సంతోష్, రావురమేష్, వేణుగోపాలస్వామి, భూషణం మాష్టారు, రాజు తదితర వీధిపెద్దలు పాల్గొన్నారు.



## ఆలయాల్లో ఏకాదశీ ప్రత్యేక పూజలు

**ఎస్. రాయవరం, నవంబర్ 15,(మనసులో మాట):** కార్తీక బహుళ ఏకాదశీ సందర్భంగా ఎస్. రాయవరం మండలంలోని పలుగ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏకాదశీ, శనివారం కావటంతో పలుగ్రామాల్లోని వేంకటేశ్వరస్వామి ఆలయాలుకు తెల్లవారుజామునుండి భక్తులు క్యూకట్టారు. దార్ల పూడి, ఎస్. రాయవరం, గుడివాడ, వొమ్మవరం, కొత్తపోలవరం గ్రామాల్లో వేంకటేశ్వరస్వామి ఆలయాలకు వివిధ గ్రామాలుకు చెందినభక్తులు తరలివచ్చి దీపాలు వెలిగించి ,వెంకన్న కు పూజలు చేసారు. దార్లపూడి ఉమారామలింగేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశీ పర్వదినం సందర్భంగా సహస్ర దీపార్చన నిర్వహించారు.



## ఇక మనకి మంచిరోజులు వచ్చాయి

**ఎమ్మెల్యే అధితి గజపతి**

విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 15:: విశాఖపట్నంలో భారత పరిశ్రమల సమాఖ్య (సీ ఐ ఐ) తో కలిసి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 30 వ భాగస్వామ్య సదస్సులో రెండవ మరియు చివరి రోజున పాల్గొనడం జరిగింది. మొదటి రోజేకే 11.92 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీనిద్వారా 13.32 లక్షల మందికి ఉపాధి అవకాశాలు పొందవచ్చని, రెండవ మరియు చివరి రోజున పాల్గొన్న విజయనగరం శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇక ఉత్తరాంధ్రవాసు లకు ముఖ్యంగా నిరుద్యోగులకు మంచి రోజులు వచ్చాయని అన్నారు.

## బిపిఎస్ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి..

**జోన్ 8 ఏసీపీ రామలింగేశ్వర రెడ్డి**

పెందుర్తి (మనసులోమాట) నవంబరు 15 : మున్సిపాలిటీలలో బిల్డింగ్ క్రమబద్ధీకరణకు (బిపిఎస్) స్కీమ్ జీవోను ప్రభుత్వం విడుదల చేసిందని, అనుమతి లేకుండా కట్టిన బిల్డింగ్స్, ప్లాన్ కి డివియేషన్ ఉన్న బిల్డింగ్స్ - ఒకేసారి రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం కల్పించిందని జీవిఎంసీ జోన్ 8 ఏసీపీ రామలింగేశ్వరరెడ్డి తెలిపారు. ఈ అవకాశాన్ని సంభందిత వ్యక్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. 1985 నుండి 31-08-2025 మధ్య కట్టిన బిల్డింగ్స్. మున్సిపాలిటీ, కార్పొరేషన్, యుడిఏ, సిఆర్డీఏ, విఎంఆర్డీఏ,ఐఏఎల్ఏ పరిధిలో ఉన్నవారికి అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వ భూములు / ఎండోమెంట్స్ / సాగర్ / నది / వాగు / ట్యాంక్ బెడ్, మాస్టర్ ప్లాన్‌లో రోడ్ / ఓపెన్ స్పేస్ / పార్క్‌కు వినియోగించే భూములు, 31-08-2025 తర్వాత కట్టిన నిర్మాణాలు, ల్యాండ్ డిస్ప్యూట్ ఉన్నవాటికి అవకాశం లేదని తెలిపారు. వెబ్సైట్ www.bps.ap.gov.in ద్వారా రిజిస్టర్డ్ సేల్ డీడ్ కాపీ, ఈసీ, మార్కెట్ వాల్యూ సర్టిఫికేట్, ప్లాన్, బిల్డింగ్ ఫోటోలు, స్ట్రక్చర్ స్టెబిలిటీ సర్టిఫికేట్, ఇండెమ్నిటీ బాండ్ తదితర పత్రాలు అప్ లోడ్ చేయాలన్నారు. ప్లాట్ సైజ్ = డివియేషన్ + ల్యాండ్ విలువ ఆధారంగా చార్జీలు ఉంటాయని, అప్లై సమయంలో రూ.10,000 ముందస్తు చెల్లింపు తప్పనిసరి అని ఏసీపీ తెలిపారు. 31-12-1997 లోపల ఉన్న భవనాలకు 25% , స్లమ్ ప్రాంతాల నిర్మాణాలకు 50% తగ్గింపు ఉటుందని చెప్పారు. నోటిఫికేషన్ వచ్చిన తేదీ నుంచి 120 రోజుల్లోగా ధరఖాస్తుచేసుకోవచ్చునని తెలిపారు. ఇది తుది అవకాశమని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొందని ఆయన వెల్లడించారు.



## చినబాబు ఆధ్వర్యంలో వనభోజనాలు

**నాతవరం, నవంబర్ 15, (మనసులో మాట)..** నాతవరం మండలం వెదురుపల్లి గ్రామం చెందిన పారుపల్లి చినబాబు ఆధ్వర్యంలో వనభోజనం కార్యక్రమం జరిగింది శ్రీ శ్రీ రేగట్లమ్మ తల్లి గుడి దగ్గర ఈ కార్యక్రమం జరిగింది ముందుగా రేగట్లమ్మ తల్లి నీ దర్శించుకొని ఉసిరి చెట్టు కింద పూజ చేసి అనంతరం వనభోజనా కార్యక్రమం చేపట్టారు ఈ వన భోజనానికి కార్యక్రమాలు గ్రామానికి చెందిన పిల్లలు పెద్దలు ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమం లో ఆడవారు ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు ఈ కార్యక్రమం అనంతరం పారుపల్లి చిన్నబాబు గారు మాట్లాడుతూ వెదురుపల్లి గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని రేగట్లమ్మ తల్లిని కోరుకున్నారు అని తెలియజేశారు ఈ కార్తీకమాసం ఏకాదశి రోజున ఈ కార్యక్రమం జరగడం ఎంతో శుభసూచకమని తెలియజేశారు.



## మంత్రి పీయూష్ గోయల్ సందర్శన

గాజువాక (మనసులోమాట)నవంబర్ 15 జీవీఎంసీ 77వ వార్డ్ నడుపూరు గ్రామం ఆంధ్రప్రదేశ్ మెడ్ టెక్ జోన్(ఏ పి టి జెడ్ ) పరిశీలనకు విచ్చేసిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రివర్యులు పీయూష్ గోయల్ కు స్వాగతం పలికిన జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ సభ్యులు పంచకర్ల రమేష్ బాబు పర్యటనలో కేంద్ర మంత్రి తోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గనులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర , అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పంచకర్ల ప్రసాదరావు, భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గొర్లి రామునాయుడు ,వార్డు కార్పొరేటర్ బట్టు సూర్య కుమారి , వార్డు అధ్యక్షులు కాకి బాబు , పాల అచ్చులు నాయుడు , వార్డు ఉపాధ్యక్షులు నక్క శ్రీనివాస్ రావు , అప్ప కొండ శివాలయం చైర్మన్ పరదేశి , సరస్వతి ,పరవాడ మండల పార్టీ అధ్యక్షులు బొడ్డపు శ్రీనివాసరావు , మండల ఉపాధ్యక్షులు వెన్నెల నరసింహారావు , సీనియర్ నాయకులు ఇందల రమణ , చింతకాయల ముత్యాలు , జిల్లా కార్యవర్గ సభ్యులు బిగిడి రామ గోవింద్ , నాగిరెడ్డి చిన్నారావు ,79 వార్డు అధ్యక్షులు పిల్లా శివ కృష్ణ , కోమటి సూరిబాబు , గొంతిన రాము ,వెలుగుల అనిల్ , పావని , సతివాడ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**నా ఇల్లు,నా గ్రామం,నా రాష్ట్రం, నాదేశం పరిశుభ్రతగా ఉంచి**

## సంపూర్ణ ఆరోగ్య గ్రామంగా ఉంచడమే నాధ్యేయం



**వి మాడుగుల నవంబర్ 15 (మనసులో మాట)** మాడుగుల నియోజకవర్గం దేవరాపల్లి మండలం బోయిలకింతాడ గ్రామం లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి నెల,మూడువ శనివారం ప్రత్యేక పారిశుధ్యంగా పరిశుభ్రత తో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర అనే కార్యక్రమంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంతో పాటు పల్లెలు అన్ని పరిశుభ్రంగా ఉండాలి అని తద్వారా ప్రజలు అందరూ మంచి ఆరోగ్యం కలిగి ఉంటారు అని అందరూ ఆరోగ్యంగా ఉంటే ఆరోగ్యమే మహాభాగ్యంగాఆయొక్క కుటుంబాలు జీవన ప్రమాణాలుతో మెరుగు పడతాయిఅని అటువంటి ప్రామాణాలుతో గ్రామంలో ప్రతి ఇల్లు,ప్రతి కుటుంబం ముందుకువచ్చి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి తడిచెత్తను, పొడి చెత్తను వేరు చేసి ప్లాస్టిక్ ని నిషేధం చేస్తూ గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు (హరిత రాయబారులు)కు మీ యొక్క సహకారం అందించి మన ఇల్లు, మన కుటుంబంతో పాటు,మన వీధి,మన గ్రామాన్ని స్వచ్ఛందంగా తీర్చిదిద్దుకోవాలి అని తద్వారా సమాజానికి మంచి సంకేతం ఇవ్వాలి అని అందులో మన గ్రామం ముందు ఉండాలి అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛమైన ఆంధ్రప్రదేశ్ గాతీర్చిదిద్దాలి అని స్వచ్ఛ ప్రతిజ్ఞ చేసి గ్రామ ప్రజలుకు అవగహన ద్వారా తెలియజేసి ప్రజలు అందరూ సహకరించాలీ అని గ్రామ ప్రజలును కోరడమైనది లిఅలాగే గ్రామం లో ప్రజలు వద్ద నుండి పాడుబడిన ఎలక్ట్రానిక్,ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరించి %హాపొూజ% షెడ్డు వద్దకు తరలించడం జరిగింది అలాగే గ్రామంలో పాటు ఎంపీపీ పాఠశాలలో దోమలు అరికట్టాలి అని ఎటువంటి విష జ్వరాలు గాని, అనారోగ్యం లేకుండా ఎప్పటికప్పుడు చూసుకోవాలి అని కోరారు ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు గ్రామ సర్పంచ్ శ్రీ బూరె బాబురావు గారు, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ కిల్లో అర్జున్ గారు,గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు,గ్రామ పెద్దలు,గ్రామ సచివాలయం సిబ్బంది,గ్రామ స్వచ్ఛత సేవా సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది,వెలుగు సిబ్బంది,స్వయం సహాయక సంఘాలు సభ్యులు,గ్రామ పెద్దలు,ప్రజలు అందరూ పాల్గొని గ్రామం లో ఉన్న అన్ని వీధుల్లో,ముఖ్యమైన కూడల్లో పరిశుభ్రత చేసి ప్రజలు అందరూ మన గ్రామాన్ని మనమే స్వచ్ఛందా గా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని ప్రతిజ్ఞ చేయడం జరిగింది

## గ్రంధాలయవారోత్సవాలలో బాలానందం




విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 15:: జాతీయగ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి విజయభావన 555వసభ బాలానందం అందరినీఆకట్టుకుంది.సంస్థ అధ్యక్షులు దామరాజుశంకరం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సహాయకార్యదర్శి డా.పి.శిరీష రఘురాం.బాలానందం నిర్వహణ చేసిన రచయిత్రి కొంకేపూడి అనూరాధ.ప్రధానకార్యదర్శి .డా.ఏ.గోపాలరావు పాల్గొని విద్యార్థులకు బాలలదినోత్సవశు భాకాంక్షలు తెలిపి ,గ్రంధాలయ ఆవశ్యకత తెలిపారు ,విద్యార్థులలో పఠనాసక్తిపెంపొందాలని సూచించారు. పదవతరగతి విద్యార్థి ఎం.రాజేష్, పి.ఆర్.పవన్ కుమార్, పిఆర్.హర్షవర్ధన్, వి.శివశంకర్,ఎం.నంజన,వై.మాధురి,జి.దీప్సిక,పి.భావనాచార్యులు,ఏ.పరిణిత,జి.విశాల్,ఇ.అమిత్ సాయిశంశాంక్ తమప్రతిభలను కవిత,పద్య,పఠన రూపంలోతెలిపారు.వీరికి సంస్థ తరపున పుస్తకాలుఅందజేసారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## లక్ష్మీపేట పంచాయతీని గోమంగిలో

# కలప వద్దు...

### లక్ష్మిపేట నాయకులు తాసిల్దార్ కు వినతి...

పెదబయలు నవంబర్ 15( మనసులో మాట ): అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం లక్ష్మీపేట పంచాయతీ 14 గ్రామాల కలిగిన లక్ష్మీపేట పంచాయితీ అన్ని గ్రామాల ప్రజానీకంతో మారుమూల గ్రామం గోమంగిని కలపవద్దని అడుగులు పుట్టు లక్ష్మీపేట కలిపి ఒక ఎంపీటీసీ సెగ్మెంట్లు ఉన్న ఈ పంచాయతీని గ్రామ సచివాలయం నుండి మండల కేంద్రానికి మధ్య దూరం ఐదు కిలోమీటర్లు మాత్రమే లక్ష్మీపేట పంచాయితీలో గ్రామాలన్నీ పెదబయలు మండలం అన్ని విధాలుగా అందుబాటులో ఉన్నాయని విద్యార్థులు యొక్క చదువును దృష్టి సారించి పాఠశాల ప్రజలు ఆరోగ్యం వైద్యం ప్రభుత్వ కార్యాలయాలు మాకు పెదబయలు మండల కేంద్రంలోని సులభతరమని లక్ష్మీపేట పంచాయితీ అన్ని గ్రామ పెద్దలు కొంతమంది ప్రజలు పూర్తిగా స్థిరపడి ఉన్నామని చిన్న చిన్న వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నామని కావున లక్ష్మీపేట పంచాయితీని పెదబయలు లో నే కొనసాగించాలని తాసిల్దార్ కు వినతి ఈ కార్యక్రమంలో లక్ష్మీపేట సర్పంచ్ లకే.అశోక్ వైస్ ఎంపీపీ.సోనే.జేఏసీ నాయకులు పోతురాజు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోమంగి సచివాలయంలో

## ఘనంగా బిర్సా ముండా జయంతి వేడుకలు...



**పెదబయలు నవంబర్ 15 (మనసులో మాట) :** అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం గోమంగి పంచాయతీలో బిర్సా ముండా జయంతి వేడుకలు పంచాయతీ సెక్రటరీ గుణశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది. లిగోమంగి పంచాయతీ టీడీపీ అధ్యక్షులు గంపరాయుధనుంజయ్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో మన ఆదివాసి నాయకుడు ధర్మ గురువు, భగవాన్ బిర్సాముండ ఆదివాసి హక్కుల కోసం ఆదివాసి భూముల కోసం కాపాడుకొనేందుకు నాటి బ్రిటిష్ పాలకులతో జమీందారులతో పోరాడి ప్రాణాలర్పించినటువంటి ఒక మహా వీరుని పోరాట చరిత్రను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచ్ (జెట్టో ) సత్తిబాబు ఉప సర్పంచ్ మత్స్యకొండ బాబు పంచాయతీ సెక్రటరీ సచివాలయం సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రేవుపోలవరంలో వైభవంగా విగ్రహా ప్రతిష్ఠా మహొత్సవం




**ఎస్. రాయవరం, నవంబర్ 15,(మనసులో మాట):** ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం సముద్ర తీరంలో ఉన్న షిర్డీ సాయిబాబా ఆలయ ప్రాగణంలో నూతనంగా నిర్మించిన శ్రీ విఘ్నేశ్వర, శ్రీ దత్తాత్రేయ స్వామివారి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం శనివారం వైభవంగా నిర్వహించారు. గుడివాడ గ్రామానికిచెందిన మందపాటి సత్యనారాయణ రాజు, రమాదేవి దంపతులుచేనిర్మించిన ఆలయంలో వారికుటుంబసభ్యులు అధ్వర్యంలో విగ్రహా ప్రతిష్ఠ నిర్వహించారు. నూతన ఆలయం ప్రారంభోత్సవం అనంతరం భక్తులు పెద్ద సంఖ్యలో స్వామివార్లను దర్శించుకున్నారు. సముద్ర తీరంలో ఈ ఆలయాలు నిర్మాణం తో సాగరతీరమంతా పూర్తిగా ఆధ్యాత్మిక కేంద్రంగా మారనుంది.

## మదర్ థెరిసా వేషదారణిలో చిన్నారి సాన్విక



**విశాఖపట్నం (మనసులో మాట) నవంబరు 15..** నగరంలోని మద్దిలపాలెం న్యూ జనరేషన్ స్కూల్లో జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకల్లో చిన్నారి కిలపర్తి సాన్విక అద్భుత ప్రతిభ కనబరిచింది. పిట్టకొంచెం కూత ఘనం అన్నట్లుగా యుకేజీ చదువుతున్న సాన్విక మథర్ థెరిసా వేషదారణలో పలికిన పలుకులు సభికులను మంత్రముగ్దులను చేసాయి. ముద్దుముద్దు మాటలతో మదర్ థెరిసా జీవిత చరిత్రను కళ్లకుగట్టినట్లుగా వివరించింది. ఆమె పత్రిభను ఉపాద్యాయులు, తల్లిదండ్రులు, సహచర విద్యార్థులు ఎంతగానో ప్రశంసించారు.

# ఉత్తరాంధ్రలో బాలసాహిత్యం విస్తరించాలి




**విజయనగరం (మనసులో మాట) నవంబర్ 15 :** బాలసాహిత్యం ఉత్తరాంధ్రలో ఇంకా విస్తరించాలని బాలబాట బాలలమాసపత్రిక సంపాదకులు, ప్రచురణకర్త స్వరాజ్యం రమణమ్మ అన్నారు. జాతీయ గ్రంధాలయ వారోత్సవాలలో భాగంగా విశాఖపట్నం పౌరగ్రంధాలయంలో గ్రంధాలయవారోత్సవాలు ప్రారంభమ యాయి. ఈకార్యక్రమంలో వక్తగాపాల్గొన్న ఆమె మాట్లాడుతూ బాలసాహిత్యం బాలలవరకు చేరడంవలన పిల్లలు సాహిత్యరంగంవైపు ఆసక్తి చూపుతూ పయనించగలరని అభిప్రాయం వ్యక్తంచేసారు. అతిథులుగా పాల్గొన్న రచయితలు, సాహితీవేత్తలు డి.వి.సూర్యారావు, చల్లా రాంబాబు, దామరాజు విశాలాక్షి, తెలుగు పండితులు అన్నపూర్ణలు ఉత్తరాంధ్రలో బాలసాహిత్యం,పిల్లలలో సాహిత్యాభిలాష కలిగించడంఎలా?
బాలలు-బాలసాహిత్యం నాడు-నేడు అంశాలపై ప్రసంగించారు. సభకు ముందు ఈకార్యక్రమాలకు గౌరవ అతిధిగావిచ్చేసిన బుల్లయ్య కళాశాల ప్రెసిడెంట్ విసిరెడ్డి తదితరులు జ్యోతి ప్రకాశనం చేసారు. బాలబాట సంపాదకులు స్వరాజ్యం వెంకటరమణమ్మ ఆధ్వర్యంలో జరిగిన బాలసాహిత్య సదస్సు,సాంస్కృతిక కార్యక్రమాల లో బాలలు త్రిభాషలలో గీతాలాపనలుచేసారు. తెలుగు, హిందీ,ఆంగ్ల ప్రసంగాలుచేసారు. 20మందిబాలబాలికలు ఛత్రపతి శివాజి, సర్దార్ వల్లభాయ్ పటేల్, సిస్టర్ నివేదిత వంటి వేషధారణ లలో ఆకట్టుకున్నారు. సభకుముందు చిరంజీవి. దాకూరు ప్రీష్టిక వేణుగానంతో రారవేణు గోపాబాల స్వరజతి నృత్యప్రదర్శన చేసి ఆహుతులనుఅలరించింది. గౌరవ అతిథి బుల్లెయ్యకళాశాల అధ్యక్షులు విసి రెడ్డి ఉచితరీతిని సత్కరించారు. పాల్గొన్న వారికి పుస్తకాలు అందజేసారు. గ్రంధాలయ సిబ్బంది, పాఠకులు, సభ్యులు హాజరయ్యారు.

# ఎస్.కార్పోరేషన్ చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టండి

### ఎ.పి.మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్పర్సన్ డా.ఉండవల్లి శ్రీదేవి




**విజయనగరం: (మనసులో మాట) నవంబర్ 15:** ఉమ్మడి విజయనగరం జిల్లాలో ఎస్.సి. కార్పోరేషనుకు చెందిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా ఎస్.సి. కార్పోరేషను అధికారులు చర్యలు చేపట్టాలని ఎ.పి.మాదిగ వేల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్పర్సన్ డా.ఉండవల్లి శ్రీదేవి ఆదేశించారు. శుక్రవారం ఎస్.సి. కార్పోరేషనుకు చెందిన పూల్ బాగ్ లోని షాపులను, ఆర్టిసియన్ కాంప్లెక్స్ కు 1995లో వేణుగోపాలపురం కేటాయించిన స్థలంను ఆకస్మిక తనీఖీ చేసి, ఆస్తులను ఆమె పరిశీలించారు. ఎస్.సి. కార్పోరేషను ద్వారా రుణాలు తీసుకున్న లబ్దిదారులు సకాలంలో చెల్లిచేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ఎ.పి.మాదిగ వెల్ఫేర్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పోరేషన్ డైరక్టర్లు డోక్కా నాగభుషణం, ఈతులపాక సుజాత, ఎస్.సి. కార్పోరేషను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు రాధకుమారి, ఎస్.సి. కార్పోరేషను అధికారులు, సిబ్బంది, అభిమానులు, నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# పరిశుభ్రత పై పిల్లలే పెద్దలకు అవగాహన కలిగించాలి




**విజయనగరం: (మనసులో మాట) నవంబర్ 15:** పరిశుభ్రత పై విద్యార్థులే వారి కుటుంబ సభ్యులకు అవగాహన కలిగించాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాం సుందర్ రెడ్డి తెలిపారు. స్వరా?ంధ్ర-స్వచ్ఛాంధ్రా లో భాగంగా వ్యక్తిగత పరిశుభ్రత- సామాజిక పరిశుభ్రత పై శనివారం బాబామెట్టలో బాలికల ఉన్నత పాఠశాలలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక వ్యక్తి పరిశుభ్రంగా ఉంటే వారి కుటుంబం పరిశుభ్రంగా ఉంటుందని, తద్వారా సమాజమంతా పరిశు భ్రంగా, ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడేయడం వలన దోమ లు, ఈగలు పెరిగి వ్యాధులు కలిగిస్తాయని, తడి, పొడి చెత్తలను వేరు చేసి డస్ట్ బిన్స్ లో వేయాలని తెలిపారు. వీధులు పరిశుభ్రంగా ఉండేలా చూడడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ఈ విషయంలో సామూహికంగా కృషి చేయాలన్నారు. వీధులు, మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వాతావరణం, గాలి కూడా పరిశు భ్రంగా ఉంటాయని అన్నారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని, టాయిలెట్ కి వెళ్ళిన తర్వాత చేతులు సబ్బుతో కడుక్కోవాలి, తినే ఆహారం కూడా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు. కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి మాణిక్యం నాయుడు, ఎం.ఈ.ఓ సత్యవతి, మున్సిపల్ అదనపు కమీషనర్, హెల్త్ ఆఫీసర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లాలో 71 వరకట్న వేధింపు కేసులకు

# రూ.20 లక్షలు నష్టపరిహారం చెల్లింపు

**- జిల్లాలో 171 కేసులు వివిధ కోర్టులలో పెండిరగు**

**- వరకట్నం కేసులపై సంబంధిత అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలి - జిల్లా రెవెన్యు అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి**



**విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 15:** జిల్లాలో వరకట్న నిషేధ చట్టం-1961 మరియు గ ృహ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం-2005 చట్టం పక్కాగా అమలు జరగాలని జిల్లా రెవెన్యు అధికారి ఎస్.శ్రీనివాసమూర్తి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం జిల్లా రెవెన్యు అదికారి చాంబరులో వరకట్న నిషేధ చట్టం-1961 జిల్లా అడ్వయిజరీ బోర్డు కమీటీ మెంబర్లుతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందఠరేగా ఆయన మాట్లాడుతు వరకట్నం ఇవ్వడం లేదా తీసుకోవడం నేరమని, వరకట్న నిషేధ చట్టంపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టంపై కలక్టరు కార్యాలయం, ఆర్.డి.ఒ., ఎం.ఆర్.ఒ. కార్యాలయం, ప్రభుత్వ కార్యాలయాలలో బోర్డులను పెట్టి ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించడానికి చర్యలు చేపట్టాలని అదికారులను ఆదేశించారు. జిల్లా సమఖ్యా, మోప్మా, స్థానిక ఎస్.హెచ్.ఒ.లతో సమావేశంలు నిర్వహించి వరకట్న నిషేద చట్టం పై అవగాహన కల్పించి విస్త ృత ప్రచారం అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని వరకట్న నిషేధ చట్టంపై నమోద్కైన కేసుల వివరాలను పోలీసు అధికారులు, గ ృహహింస నుండి మహిళలకు రక్షణ చట్టం-2005 అధికారులను సభ్యులను ఆరా తీసి వారితో చర్చించారు. జిల్లాలో గల గ ృహ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం 2005 ద్వారా ఇప్పటివరకు 1051 కేసులలో 880 కేసులను పరిష్కరించగా 171 కేసులు వివిధ కోర్టులలో విచారణ కొరకు పెండిరగులో వున్నాయన్నారు. అదేవిధంగా జి.ఒ.ఎం.ఎస్.నెం.28, తేది.13.06.2011 ద్వారా 2015 నుండి ఇప్పటివరకు 71 వరకట్న వేధింపు కేసులకుగాను రూ.20 లక్షలు నష్టపరిహరంగా చెల్లించడం జరిగిందన్నారు. ఐ.సి.డి.ఎస్. పి.డి. మరియు జిల్లా గ ృహహింస మహిళ రక్షణాధికారి టి.విమలరాణి మాట్లాడుతు వరకట్న కేసులపై గ్రామాలలో పెద్ద ఎత్తున కౌన్సిలింగులు నిర్వహిస్తున్నామని, క్రైమ్ రేటు తగ్గిందని డి.ఆర్.ఒ. వారికి వివరించారు. పోలీసు అధికారులు, జిల్లా గ ృహహింస కార్యాలయం అధికారులు, సిబ్బంది, సోషల్ వర్కర్సు సమన్వయంతో జిల్లాలో వరకట్న నిషేధ చట్టంపై కౌన్సిలింగులు నిర్వహించి కేసులు త్వరితగతిన పెండిరగు కేసులు పరిష్కారానికి చొరవ తీసుకొని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వరకట్న నిషేధ చట్టం-1961 ప్రకారం కట్నం తీసుకున్నారని కోర్టు నిర్ధారిస్తే ఐ.పి.సి. సెక్షను 4 ప్రకారం 6 నెలలు నుండి 5 సంవత్సరాలు జైలు శిక్ష లేదా పదిహేను వేలరూపాయల జరిమానా, అదేవిధంగా కట్నం కావాలని డిమాండ్ చేస్తే ఆరు నెలలు లేదా రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా పదివేలురూపాయలు జరిమానా లేదా ఏమైనా ప్రత్యేక కారణాలుంటే ఆరు నెలల కంటే తక్కువ జైలు శిక్ష విధించవచ్చన్నారు. భారతీయ న్యాయ సంహిత చట్టం ప్రకారం సెక్షన్ 80 ప్రకారం కట్నం తీసుకురమ్మని భర్త కాని అతని తరపు బంధువులు ఎవరైన హింసకు గురిచేస్తే 7 సంవత్సరాలు జైలు శిక్ష విధించవచ్చన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ ృహహింస రక్షణాధికారి మరియు ఐ.సి.డి.స్. పి.డి. టి.విమలరాణి, పోలీస్ అదికారి టి.శ్రీనివాసరావు, జిల్లా గ ృహ హింస నుండి మహిళలకు రక్షణ చట్టం-2005 లీగల్ కౌన్సిలర్లు జి.మాధవి, జె.రజని,నేచర్ వాలంటరీ అర్గనైజెషను ఎన్.జి.ఒ. తరపున జి.దుర్గ, సి.ఇ.ఒ. దీక్షా మహిళ వెల్ఫేర్ సొసైటి ఎన్.జి.ఒ. ఎల్.సాహితి, చైతన్య భారతి ఎన్.జి.ఒ తరపున ఎం.రవికుమార్, ఎ.ఎ.ఎం.ఎం. జామి ఎన్.జి.ఒ. తరపున పి.సత్యప్రసాద్, వివిధ ఎన్.జి.ఓలు, సోషల్ వర్కర్స్ తదితరులు పాల్గోన్నారు.



## వెంకటాద్రిపై సామూహిక సత్యన్నారాయణ వ్రతాలు

పెందుర్తి (మనసులోమాట) నవంబరు 15బీ ఉత్తరాంధ్ర తిరుపతి పెందుర్తి వేంకటాద్రిపై కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఘనంగా నిర్వహించినట్లు ఆలయ ప్రదానార్చకులు మహర్తి రామానుజాచార్యులు తెలిపారు. శనివారం స్వామివారికి ఉదయమే మేల్కొలిపి, సుప్రభాత సేవ, తోమాల సేవ చేశారు. అనంతరం సహస్ర నామార్చన, అష్టోత్తరం, దూపసేవ,దీపోస్తవం జరిపించినట్లు చెప్పారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేసామన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేశామని, కొండ దిగువ నుండి స్వామి సన్నిధి వరకు ఉచిత వాహన సదుపాయం కల్పించినట్లు రామానుజాచార్యులు తెలియచేసారు.

## కర్ణికపాలెంలో భారత కమ్యూనిస్టు పార్టీ మండల సమితి సమావేశం



కొయ్యూరు, నవంబర్ 15 (మనసులో మాట): కర్ణికపాలెం గ్రామంలో ఈరోజు మండల సమితి సమావేశం పొట్టుకూరి దారమల్లేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సిద్ధం కావాలని, గ్రామస్థాయి నుండి కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. గిరిజన సమైక్య జిల్లా మహాసభ ద్వితీయ జిల్లా మహాసభ ఈనెల 18 వ తేదీన మారేడుమిల్లిలో జరగనుందని, జిల్లా మహాసభను అందరూ జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు వంతల లక్ష్మి,గిరిజన సమైక్య జిల్లా అధ్యక్షుడు దర్సి సతీష్,జిల్లా కార్యవర్గ సభ్యులు ఇరవాడ దేవుడు,మండల కార్యదర్శి ఉల్లి సూరిబాబు,జిల్లా వ్యవసాయ కార్మిక అధ్యక్షులు వియ్యపు నానాజీ,మాజీ ఎంపిటిసి సీదరి నాగరాజు,మాజీ సర్పంచులు గుమ్మా రాంబాబు,కుడుముల రాజు,పొట్టిక మల్లేష్,అల్లం పైడితల్లి,నీలాపు నాయుడు,సుర్ల కొండమ్మ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు పరిశీలించిన కార్పొరేటర్ ముమ్మన




**పెందుర్తి (మనసులోమాట) నవంబరు15..** జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం నియర్ బాలాజీ నగర్ లో జీవీఎంసీ నిధులు రూపాయలు 39.40 లక్షలతో జరుతున్న తారురోడ్డు పనులను శనివారం పెందుర్తి బిజెపి నాయకులు, స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు పరిశీలించారు. జీవిఎంసీ అధికారులు, కూటమి నాయకులతో కలిసి పనులు పరిశీలించిన కార్పొరేటర్ సిబ్బందికి పలు సూచనలు చేసారు. నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. కార్యక్రమంలో ఏఈ శాంతి కుమారి, వర్క్ ఇన్స్పెక్టర్ రాజా, మాజీ సర్పంచ్ పిల్లల అప్పలనాయుడు, టిడిపి 94వ వార్డు అధ్యక్షులు చీర అప్పలరాజు, కూటమి నాయకులు పినిశెట్టి జగన్నాథం,ఎమ్. సూర్యనారాయణ,జొన్నాడ త్రినాథ్,బొబ్బర రాజు, దొరబాబు, వై.అప్పలరాజు, పిల్లల శ్రీను, పిల్లల రాజు, బాలాజీ నగర్ కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జీడి పిక్కల ఫ్యాక్టరీ కార్మికులు కు

# చట్టాలు అవగాహన



**ఎస్. రాయవరం, నవంబర్15, (మనసులో మాట):** న్యాయ శాస్త్ర అవగాహనా సదస్సు లో భాగంగా శనివారం మండలంలో ని తిమ్మాపురంగ్రామంలో ని జీడిపిక్కల పరిశ్రమలో పనిచేస్తున్న మహిళాకార్మికులు తోపాటు స్థానిక విశ్వశాంతి పాఠశాల విద్యార్థులుకు చట్టాలుపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మండల లీగల్ సర్వీసుఆథారిటీ చైర్మన్, యలమంచిలి సివిల్ జడ్జి ఆదేశాలు మేరుకు యలమంచిలి కోర్ట్ ప్యానల్ లాయర్ టి. నూకరాజు మండల రివెన్యూ ఇన్ స్పెక్టర్ అధ్వర్యంలో మహిళాకార్మికులు కు పలుచట్టాలు పై అవగాహన కల్పించారు. కనీసవేతన చట్టం, మౌళిక సదుపాయాలు కల్పన తదితర ఆంశాలుపై అవగాహన కల్పించారు. విశ్వశాంతి పాఠశాల విద్యార్థులుకు విద్యాహక్కు చట్టం తదితర ఆంశాలను వివరించారు .ఈ కార్యక్రమం లో విఆర్ ఓ నూకరాజు పంచాయితీ కార్యదర్శి ప్రసాద్, యలమంచిలి కోర్ట్ పారాలీగల్ వాలంటీర్లు చేపల రాజు, కుమారి, ప్రసాద్, శివ, లక్ష్మి, రత్నం, వెంకట లక్ష్మి, శ్రీను, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




ఎం కోడూరులో ప్రారంభమైన

# శిశు ఆధార్ సెంటర్

**ప్రత్యేకత లు-ఆధార్. మీసేవ. ఆర్ టి ఓ. ఏటీఎం. టికెట్ బుకింగ్**

వి మాడుగుల నవంబరం 15 (మనసులో మాట) మాడుగుల మండ లంలోని ఎం కోడూరు గ్రామంలో శనివారం సి ఎస్ సి డిజిటల్ సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకుడు కోలా రాము మాట్లాడుతూ తమ ఆర్ కె సి ఎస్ సి కామన్ సెంటర్ ద్వారా ఆధార్, ఆర్టీవో, ట్రావెల్స్, రెవెన్యూ వంటి పలు సేవలను అందించడం జరుగుతుందన్నారు. గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల వారు ఈ సేవలను ఉపయోగించుకోవాలని రాము కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అప్పన్న వెంకటరమణ భాస్కరరావు గెంజి కృష్ణ మింది వరహా మూర్తి పడాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారుమ్మ

## మరుగుదొడ్లను పరిశీలించిన అధికారులు



కోటవురట్ల(మనసులో మాట) నవంబర్ 15:కోటవురట్ల మండలం బీ.కే.పల్లి, చౌడువాడ, స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలను ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో అధికారులు శనివారం పరిశీలించారు. పారిశుధ్య సిబ్బందితో దగ్గరుండి శుభ్రం చేయించారు. మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచే విధంగా చూడాలని ఆదేశించారు. అలాగే పాఠశాలల ఆవరణలో చెత్తాచెదారం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యానికి దోహదపడుతుందన్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను తనిఖీ చేసామన్నారు. ముందుగా బీకే పల్లిలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ప్రారంభించారు.ఏపీఓ నాగరాజు మాట్లాడుతూ గ్రామానికి 15 ఇంకుడు గుంతలో మంజూరైనట్లు తెలిపారు వీటిలో ఈరోజు మూడు ఇంకుడు గుంతల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. ఒక్కొక్క మరుగుదొడ్డికి రూ.6,000 మంజూరైనట్లు తెలిపారు. ఇంకుడు గుంతలు భూగర్భ జలాల పెంపుకు దోహదపడతాయన్నారు. అవసరమైన చోట వీటిని నిర్మించడం జరుగుతుందన్నారు.

ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి

## పర్యటన ఏర్పాట్లు

**- భద్రతా ఏర్పాట్లు ప్రత్యేక దృష్టి సాధించాలి**
**- జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్**



**పాడేరు, నవంబర్ 15 ( మనసులో మాట ):** నవంబర్ 16వ తేదీన ఒడిస్సా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ జిల్లాలో పర్యటించనున్నారని, ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బిర్సా ముండా విగ్రహావిష్కరణ మరియు బహిరంగ సభ ప్రాంతాలలో కట్టుదిట్టమైన భద్రతా తదితర ఏర్పాట్లపై శనివారం జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఒడిషా నుంచి హెలిపాడ్ లో ఉదయం12 గంటల ప్రాంతంలో లెగిసిపల్లి లో దిగనున్నారు అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన భోజన సత్కారాల స్వీకరించి మధ్యాహ్నం ఒంటిగంట ప్రాంతంలో చింతలవీధిలో స్వాతంత్ర్య సమరయోధుడు బిర్సా ముండా విగ్రహ ప్రారంభోత్సవానికి హాజరుకానున్నారని, విగ్రహావిష్కరణ అనంతరం, స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించే బహిరంగ సభలో పాల్గొంటారు. అక్కడ నుంచి మధ్యాహ్నం 3.30 గంటలకి లెగిసిపల్లి వద్ద తిరిగి హెలిపాడ్ లో ఒడిస్సా కు బయల్దేరునున్నారు. ఈ కార్యక్రమం ఎన్జీవో ఆదివాసి కళ్యాణ్ ఆశ్రమం వాళ్ళ ఆధ్వర్యంలో జరుగుతుందని పేర్కొన్నారు.ఈ పర్యటన నేపథ్యంలో పాడేరులోని కొన్ని విద్యా సంస్థలకు శనివారం సెలవు ప్రకటించారు. అధికారులు, సిబ్బంది ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, సభా ప్రాంగణం, వీవీఐపీలు ప్రయాణించే మార్గంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు.

సీఎం పర్యటన నేపథ్యంలో స్పెషల్ పోలీసు బలగాలను మోహరింపు, పర్యటించే ప్రదేశాలలో 24/7 డ్రోన్స్‌తో నిఘా ఏర్పాట్లు, పాడేరు పట్టణంలోకి వచ్చే అన్ని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చెప్పాట్టాలన్నారు.

విద్యుత్తు, త్రాగునీరు, పారిశుద్ధ్యం నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, వైద్య ఆరోగ్యశాఖ అంబులెన్స్ సిద్ధం చేయాలని, అలాగే అగ్నిమాపక వాహనాన్ని సిద్ధం చేయాలన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లు సిద్ధం చేయాలన్నారు.

నిత్య శ్రామికుడు, అభివృద్ధి సాధకుడు ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పై

# తప్పుడు వార్తలు మానుకోవాలి

**జనసేన పార్టీ మండల శాఖ అధ్యక్షుడు టెక్కలి పరశురాం**



**మునగపాక, నవంబర్ 15, మనసులో మాట...** ఎలమంచిలి నియోజకవర్గంలో ప్రజలకు నిత్యం అందుబాటులో వుంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ అలాగే అభివృధివిషయంలో సిమ్మెంట్ రోడ్ లు గాని, చెరువుల్ గాని, ఈ ఎస్ ఐ హాస్పిటల్ గాని, సెజ్ లో లక్షలాది రుపాయలతో వచ్చే పరిశ్రమలకు అధికారులచే తక్షణమే అనుమతులు ఇప్పిస్తూ నియోజక వర్గాన్ని గతంలో ఎ ఒక్క శాసనసభ్యుడు చేయలేని విధంగా ప్రతి సమస్యను పరిష్కరిస్తూ, ముంతా తుఫాన్ లో అర్ధరాత్రులు సైతం దగ్గర వుంది చేసిన ఘనత సుందరపు విజయకుమార్ కు చెందుతుంది. ఇలా అనేక సమస్యలు పరిష్కరించడం సుందరపు ఎదగడం ఓర్వలేని కొంతమంది కుట్రలలో భాగమే ఒక దినపత్రికలో, మనసులో మాట కాదు,వచ్చిన వార్తలను మండల జనసేన పార్టీ అధ్యక్షులు టెక్కలి పరశురాం మీడియా సమావేశంలో ఖండించారు.ఆ భూమి యొక్క పూర్వపరాలు పూర్తిగా పరిశీలించి అసలు ఆ భూమిలో ఎవరెవరు వున్నారు పూర్తిగా తెలుసుకొని, వారినుంచి వివరణ తెలుసుకొని వార్తలు ప్రచురించాలి. అంతేగాని నియోజకవర్గంలో ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ను ఏదురోకోవాలంటే అంటే మచ్చ వేస్తేనే ఎదురుకోగలం అనే దురుద్దేశంతో కొంతమంది కుట్రలు పన్నిన భాగమే ఈ వార్తలకు కారణం అని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు మల్ల కాళేశ్వరరావు, పిఏసిఎస్ అధ్యక్షులు ఎల్లపు భాస్కరావు, ముంగపాక గ్రామ ఉపసర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు, అల్లవరపు రాంబాబు, సూరిశెట్టి అప్పలనాయుడు, పల్లె నరసింగరావు, కారుకొండ కాశీ, వెంకటి,ఎలక రవి, కె రాజు, వాసు పాల్గున్నారు

# బివికే హైస్కూల్లో ఘణంగా సప్త శక్తి సంఘం




**గాజువాక (మనసులోమాట)నవంబర్ 15..** గాజువాక విజ్ఞాన భారతి హైస్కూల్ నందు 210 మాతృమూర్తుల ద్వారా విద్యా భారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్ వారిచే యోజన చేయబడిన సప్త శక్తి సంగం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్త్రీ మూర్తి కీర్తి, శ్రీ, వాక్కు, స్మృతి, మేధా, దృతి, క్షమా మొదలైన ఏడు గుణాల వికసింప చేసుకొని సప్తశక్తి రూపంలో మాతృత్వం యొక్క సింహాసనం మీద అధిరోహించి సమస్త మానవజాతి కళ్యాణం చేయడంలో సమర్థురాలు అయి సంపూర్ణ ప్రపంచానికి దిశా నిర్దేశం చేయగలుగుతుంది అని పాఠశాల ప్రబంధకారిణి సభ్యురాలు ఓలేటి భాస్కర శ్రీదేవి అన్నారు. ప్రకటనలు, పుకార్లు, అందవిశ్వాసాలు, సమాజ విద్రోహ శక్తుల కథనాలలో ఇరుక్కుపోకుండా వివేకపూర్వకమైన వ్యవహారంలో మాతృమూర్తులు జాగ్రత్తగా ఉండి ఈ సంస్కారాలను తర్వాతి తరానికి నేర్పించాలని ప్రధాన వక్త మోల్లేటి వీర్రాజు అన్నారు. హిందుత్వ సిద్ధాంతము, జీవన వ్యవహారము, జీవన దర్శనము, పండుగలు సాంప్రదాయాలు, జీవనశైలిని అనుసరించి పర్యావరణ అనుకూల శైలిని అనుసరించి గ్లోబల్ వార్మింగ్ వంటి సవాళ్లను ఎదుర్కొనడంలో సమర్థుల సమర్థవంతులయ్యే దిశలో మాతృమూర్తులు ముందుకు వెళ్లాలని పాఠశాల ప్రిన్సిపల్, మహాలక్ష్మి వాడ్రేవు అన్నారు. ఈ సందర్భంగా విశిష్ట మహిళలకు సన్మానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సంయోజక్ ఏ స్వాతి, పాఠశాల ఇంచార్జ్ బి కృష్ణవేణి, సంఘ సేవకురాలు శ్రీమతి ఈగలపాటి యువశ్రీ, మాతృమూర్తులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీలు



**గాజువాక (మనసులోమాట)నవంబర్ 15..** జివిఎంసి గాజువాక జోన్ 65, 70, 76వ వార్డు శానిటరి వర్కర్లకు నూతన వస్త్రాల పంపిణీ కార్యక్రమం జివిఎంసి ద్వారా జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్స్ బొడ్డు నరసింహ పాత్రుడు, ఉరుకూటి రామచంద్రరావు (చందు), గంధం శ్రీనివాసు రావు మాట్లాడుతూ, పకృతి విపత్తుల్లో శానిటరీ వర్కర్ల పని వెలకట్టలేన దని అన్నారు, నాడు హుదూద్ తుఫాన్ టైం లోను, కరోనా వైరస్ విజృంభిస్తున్న టైం లోను, ప్రజలందరూ ఇంటికే పరిమితమైన పారిశుద్యం కార్మికులు ప్రజల ఆరోగ్యం కోసం రోడ్డుపైకి వచ్చారు. మంచినీళ్లు కోసం కూడా చాలా ఇబ్బంది పడేవారు. అలాగే విజయవాడ వరద బాధితుల సహాయార్థము అక్కడికి వెళ్లి సేవా కార్యక్రమం చేశారు. స్వచ్ఛ సర్వేక్షన్ పోటీలో మంచిర్యాంకులు వస్తున్నాయి. అందుకు పారిశుద్యం కార్మికులే కారణం అన్నారు. అలాంటి వాళ్ళ రుణం తీర్చుకోవాలి అంటే మరో జన్మ ఎత్తాలి అని అన్నారు. కూటమి ప్రభుత్వం మరిన్ని మెరుగైన సదుపాయములకు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించే ప్రయత్నం చేసుటకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్స్ గండ్రెటి శ్రీనివాస్ రావు, ఓదురి అప్పారావు, తాతారావు, సచివాలయం సెక్రటరీలు, మేస్త్రులు, సూపర్వైజర్లు, జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ సిఐటియు నేతలు గొలగాని అప్పారావు, నక్క నాగరాజు, లక్ష్మణ, సావిత్రి, మీనాక్షి, మంగ, కుమారి, బాలరాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బిర్సాముండా ఆశయాలు నెరవేరుద్దాం




**గూడెం/సీలేరు నవంబర్ 15(మనసు లో మాట).** భగవాన్ బిర్సాముండా ఆశయాలు నెరవేర్చాద్దామని భారత్ ఆదివాసీపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మొట్టడం రాజబాబు అన్నారు. భగవాన్ బిర్సాముండా జయంతి సందర్భంగా విశాఖపట్నం గిరిజన భవన్ లో జరిగిన జాతీయ సదస్సులో బిర్సాముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాజబాబు మాట్లాడుతూ భగవాన్ బిర్సాముండా పోరాట స్ఫూర్తితో ఆదివాసీలు పోరాటాలు చేయాలని, ఆదివాసీలు ఏ హక్కులు,చట్టాలు కోసం పోరాటం చేస్తున్నారో, వారి సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకునేందుకు కూడా సాంస్కృతిక ఉద్యమాలు కూడా చేయాలని, ఆదివాసీ భాషలను రక్షించేందుకు కృషి చేయాలని,పరాయి పాలనకు వ్యతిరేకంగా బిర్సాముండా పోరాటం జరిగిందని,ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీ హక్కులు, చట్టాలు రక్షించుకొనేందుకు ఆదివాసీలు, ఆదివాసి శ్రేయోభిలాషిలు పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎబిపిస్పీ నేషనల్ కో ఆర్డినేటర్ పూర్ణచంద్ర రావు, మాజీ శాసనసభ్యులు లకే రాజరావు, చందా లింగయ్యదొర,ఆదివాసీ సంక్షేమ పరిషత్తు ఉపాధ్యక్షుడు వాబాయోగిలతో ప్రొఫెసర్స్, న్యాయవాదులు,ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జర్రెల బాలురు ఆశ్రమ పాఠశాలను సందర్శించిన జనసేన పార్టీ నాయకులు



**గూడెం/సీలేరు (మనసులో మాట) నవంబర్ 15:** జీకే వీధి మండలం.జర్రెల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో బుధవారం రాత్రి కలుషితమైన ఆహారం తినడం వల్ల సుమారు 57 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ పాడేరు జనసేన పార్టీ ఇంచార్జ్. డా..వంపూరు. గంగులయ్య గారి ఆదేశాల మేరకు జీకే వీధి మండల జనసేన పార్టీ నాయకులు జర్రెల పాఠశాలకు చేరుకొని పాఠశాలలో వాస్తవ పరిస్థితిని పరిశీలించి విద్యార్థులకు జరిగినటువంటి సంఘటనను విషయమై పాఠశాల యాజమాన్యానికి అడిగి తెలుసుకోవడం జరిగింది.

అనంతరం అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించి వారికి బ్రెడ్స్ ఫ్రూట్స్ అందించడం జరిగిందని జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ బాలుర వసతి గృహ తనికి చేసి వార్డెన్ తో సంబంధిత సంఘటన పై పూర్వాపరాలు తెలుసుకోవడం జరిగింది.అతను సమాధానమిస్తూ మాటిమ్.నాగలి)దుంపల కూర తో పాటు పెరుగు మాత్రం మెనూలో ఉన్నట్టు పెట్టడం జరిగిందని కానీ కేవలం నాగలి దుంపల కూర తీసుకుని పెరుగు తీసుకోకుండా ఉన్న విద్యార్థులు మాత్రం సేఫ్ గానీ ఉన్నారని ఆయన అన్నారు. నాగలిదుంపల కూర తీసుకుని పెరుగు కూడా తీసుకున్న విద్యార్థులు మాత్రం అస్వస్థతకు గురైనట్టు ఆయన తెలిపారన్నారు. కిచెన్ పరిస్థితి పరిశీలించి ఆహారం వేడిగా ఉన్నప్పుడే వడ్డించలని వంట చేసే వారికి తెలిపడం జరిగిందన్నారు. విద్యార్థుల ఆరోగ్య విషయాన్ని వైద్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది ప్రస్తుతం అందరూ క్షేమంగా ఉన్నారని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం లో జనసేన పార్టీ మండల. అధ్యక్షులు. కొయ్యం. బాలరాజు.అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్. గొర్లె వీర వెంకట్. కొయ్యం. ఇమ్మానుయేల్.(సిద్దు)సుర్ల. వీరేంద్ర. చింతపల్లి. మం. సీనియర్ నాయకులు. గుంట. కోటి. రింతాడ పంచాయతీ. యువనాయ కులు. చిక్కుడు. అశోక్.జర్రెల. పంచాయతీ. ఉపాధ్యక్షులు, వనపల. ఈశ్వర్.వంచుల( పంచాయితీ) యువనాయకులు. వీరేంద్ర. మొండిగెడ్డ. పంచాయతీ అధ్యక్షులు మరియు తదితరులు పాల్గొన్నారు.



## కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించే ఆటో ప్రచార రధం

విజయనగరం: (మనసులో మాట):నవంబర్ 15:: జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగముగా ఇంటింటి సర్వే బృందాలు ఆశ కార్యకర్త మరియు మేల్ వాలంటీర్ల ద్వారా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే "లెప్రసీ కేస్ డిటెక్షన్ కాంపెయిన్" ఈ నెల 17వ తేది నుండి 30వ తేది వరకు జిల్లా వ్యాపంగా జరుగుచున్నది. కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డాక్టర్. జీవన రాణి గారు స్థానిక జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయము వద్ద కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించే ఆటో ప్రచార రధాన్ని జెండా ఊపి ప్రారంబించారు. ఈ "లెప్రసీ కేస్ డిటెక్షన్ కాంపెయిన్" లో జిల్లాలో గల అన్ని గ్రామాలలో ప్రజలందరూ తప్పని సరిగా ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి తనిఖీలు చేయించుకోవాలని కోరారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ మరియు టిబి అధికారి డాక్టర్ కె.రాణి మరియు వివిధ ఆరోగ్యశాఖ అదికారులవారు పాల్గోన్నారు..

## గ్రామస్తులుచే స్వచ్ఛత ప్రతిజ్ఞ




**ఎస్. రాయవరం, నవంబర్ 15,(మనసులోమాట):** స్వర్ణాంధ్ర-స్వచ్ఛంద్రా కార్యక్రమం లో భాగంగా శనివారం వ్యక్తిగత పరిశుభ్రత, సామాజిక పరిశుభ్రత పై ప్రజలుకు అవగాహన కల్పిస్తూ పలుగ్రామాల్లో ర్యాలీలు, ప్రతిజ్ఞ లు నిర్వహించారు. మండలంలోని ఎస్. రాయవరం, సైతారుపేట గ్రామాల్లో నిర్వహించిన స్వర్ణాంధ్ర, స్వచ్ఛంద్రా కార్యక్రమం లో ఎంపిడిఓ పి. మీనాకుమారి పాల్గొని సంపంద కేంద్రం వద్ద మొక్కలు నాటారు. చిన్నగుమ్ములూరు, రామయ్యపట్నం, పెట్టుగోళ్ళపల్లి గ్రామాల్లో డిప్యూటీ ఎంపిడిఓ బి. సత్యనారాయణ అధ్వర్యంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులుచే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రమేష్ బాబు, సర్పంచ్ అల్లు ప్రశాంతి నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంతో పేద ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు

**మూలపేట సర్పంచ్ బిశెట్టి గంగప్పలనాయుడు**




**మునగపాక, నవంబర్ 15, మనసులో మాట..** మండలంలోని మూలపేట గ్రామంలో ఉపాధి హామీ నిధులతో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని సర్పంచ్ బి శెట్టి గంగా అప్పల నాయుడు తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం గ్రామ సభ 2026-27 సంవత్సరానికి పలు పనులకు గ్రామసభలో ఆమోదించడం జరిగింది. పనిచేసే ప్రతి ఒక్క శ్రామికుడు తప్పనిసరిగా ఈ కేవైసీచేయించుకోవాలని ఏపీవో శివ తెలిపారు. ఉపాధి హామీ పథకం తో గ్రామాల్లో పేద ప్రజల జీవితాల్లో నూతన వెలుగులు సంతరించుకుంటున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ మొల్లేటి గంగాధర్ తో పాటు కూటమి నాయకులు ఆడారి జనార్దన్ రావు, గ్రామ పెద్దలు కాంగ్రేగులు నాగేశ్వరరావు, ఆడారి సత్యనారాయణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఆడారి జ్యోతి మెట్లు పనిచేసే శ్రామికులు పాల్గొన్నారు.

## మునగపాక దళిత కాలనీలో పీఎం జీవై గృహ నిర్మాణాలకు శంకుస్థాపన

**శంకుస్థాపన చేసిన శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బీలా స్రవంతి**



**మునగపాక, నవంబర్ 15, మనసులో మాట..** రాష్ట్రంలోని ప్రజలంతా సుఖ జీవనం సాగించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు భారీ స్థాయిలో ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రాష్ట్ర శ్రీకాళహస్తి దేవస్థానం బోర్డు డైరెక్టర్ బీల స్రవంతి గుర్తు చేశారు. ఈ మేరకు మునగపాక లో శనివారం దళిత కాలనీలో పీఎంజి వై పథకంకింద మంజూరైన గృహ నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఇటీవల రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలో పేద ప్రజలకు మూడున్నర లక్షలు ఇల్లు నిర్మాణాలు పూర్తి చేసి పేద ప్రజలకు అంకితం చేయడం జరిగిందని ఆమె అన్నారు. మునగపాక అంబేద్కర్ కాలనీ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంజూరు చేసిన పి ఎన్ జి వై గృహ పథకం ఇల్లు ను శ్రీ కాళహస్తి దేవస్థానం బోర్డ్ డైరెక్టర్ బీలా స్రవంతి చేతులు మీదుగా శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇల్లు లబ్ధి దారుల పాల్గొన్నారు

## ఏడి ఆనంద్ ఆకస్మిక తనిఖీలు

**జి మాడుగుల( మనసులో మాట ) నవంబర్ 15..** జి మాడుగుల మండలంలో గల సింగర్భ పంచాయితీ కంబాల బైలు గ్రామంలో నల్ల రాయి క్వారీ నీ మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడి) ఆనంద్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు పలు రికార్డులను పరిశీలించి అనంతరం క్వారీ హద్దులను పూర్తిస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి హద్దులను దాటవద్దని సూచించారు, రికార్డులను తనిఖీ చేసి అన్ని సక్రమంగా ఉన్నాయంటూ వారి కి అనుమతులు ఇచ్చిన హద్దుల్లోనే క్వారీని నిర్వహిస్తున్నారు అన్నారు , వారికి అనుమతులు ఇచ్చిన హద్దులు దాటవద్దని సూచించి దాటితే చట్టపరమైన చర్యలు ఉంటాయి అన్నారు, ఇక్కడ క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ఈ క్వారీ వల్ల ఎవరికి ఎటువంటి ఇబ్బందులు కలగలేదని ఈ నివేదిక జిల్లా కలెక్టర్ వారికి అందజేయడం జరుగుతుందన్నారు



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక
కోస్తాంధ్ర
తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా
గుంటూరు | ప్రకాశం | నెల్లూరు




# ఏమమ్మా పురందేశ్వరి..
## కాలక్షేపం అక్కడ.. జీతం ఇక్కడ

- తగునా..మీకిది తగునా?
- రాజమహేంద్రవరానికి ప్రాజెక్టులు తీసుకురావడం పురందేశ్వరి చొదరికి ఇష్టం లేదు
- నీతి అయోగ్ దృష్టిలో రాజమహేంద్రవరం కనిపించదా?..
- ఇది డబుల్ ఇంజన్ సర్కారు కాదు.. సింగిల్ సర్కారు మాత్రమే ?
- అమెరికా, హైదరాబాదు, ఒంగోలు, చెన్నై లలో కాలక్షేపం..
- ఎంపీగా జీతం మాత్రం రాజమండ్రిలో !?
- ఇన్వెస్టర్స్ సమ్మిట్ రాజమహేంద్రవరంలో ఏర్పాటు చెయ్యలేరా కూటమి నాయకులూ ?
- సీనియర్ కాంగ్రెస్ నేత జేటీ రామారావు



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** అమ్మా ఎంపీ పురందేశ్వరీ.. మీరు రాజమహేంద్రవరం ఎంపీ అన్న విషయాన్ని మరిచిపోయి ఎక్కడెక్కడికో టూర్లు వేస్తే మా నగరం ఎప్పుడు అభివృద్ధి చెందుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జేటీ రామారావు సూటిగా ప్రశ్నించారు. అమెరికా, హైదరాబాదు, ఒంగోలు, చెన్నైలలో కాలక్షేపం చేస్తూ..జీతం మాత్రం రాజమహేంద్రవరంలో తీసుకోవడం దారుణమని అన్నారు. విశాఖపట్నంలో లక్షల కోట్ల పెట్టుబడుల సదస్సులు ఘనంగా నిర్వహిస్తున్నామని ప్రభుత్వ నాయకులు గర్వంగా చెబుతున్నారని, కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండవ ప్రధాన నగరమైన రాజమహేంద్రవరం మాత్రం ఈ పథకాల, పెట్టుబడుల చార్ట్‌లో కనిపించకపోవడం ఆందోళనకరమని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత జేటీ రామారావు వ్యాఖ్యానించారు.

రాష్ట్రానికి సమానమైన అభివృద్ధి కావాలంటే గోదావరి జిల్లాలకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం విశాఖకు మాత్రమే మద్దతు ఇస్తూ, రాజమహేంద్రవరం సహా గోదావరి ప్రాంతాన్ని పూర్తిగా పక్కన పెట్టడం దారుణం అన్నారు. ఎంపీ పురందేశ్వరి కేంద్ర మంత్రి స్థాయిలో ఉన్నా రాజమహేంద్రవరం తన నియోజకవర్గానికి పెట్టుబడులు తేవడంలో పూర్తిగా విఫలమయ్యారని, నీతి అయోగ్ -కేంద్ర ప్రభుత్వానికి దగ్గరగా ఉండే అవకాశాలు ఉన్నప్పటికీ, రాజమహేంద్రవరం కోసం ఒక్క ప్రాజెక్టు కూడా ఎంపీ ఎందుకు సాధించలేకపోయారని ప్రశ్నించారు. నీతిఅయోగ్ అనే సంస్థ దేశ ఆర్థిక రూపకల్పనలో కీలకమైన సలహా సంస్థ అని, ఇది రాష్ట్రాల అభివృద్ధికి దిశానిర్దేశం చేయాలి..

కానీ ఆంధ్రప్రదేశ్ విషయంలో నీతిఅయోగ్ పత్రికల్లోనే ఉండి, ప్రాక్టికల్ ఫలితాలు ఇవ్వడంలో విఫలమవుతోందని విమర్శించారు. విశాఖలో జరుగుతున్న పెట్టుబడుల సదస్సులు మాత్రమే మీడియా షోగా మిగిలిపోతున్నాయని, అక్కడి పెట్టుబడులు వాస్తవంగా అమలవుతాయా లేదా అన్నది ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాజమహేంద్రవరం, గోదావరి ప్రాంతాలు పెట్టుబడుల దారిలో దూరంగా ఉంచబడితే, రాష్ట్ర అభివృద్ధి అసమానతలు మరింత పెరుగుతాయని జేటీ రామారావు అభిప్రాయపడ్డారు.

**రాజమహేంద్రవరం ప్రజల తరఫున డిమాండ్లు..**

రాజమహేంద్రవరం- గోదావరి ప్రాంతానికి ప్రత్యేక ఇండస్ట్రియల్ ఇన్వెస్ట్‌మెంట్ జోన్ ప్రకటించాలన్నారు. నీతిఅయోగ్ ద్వారా పాలసీ ఫోకస్ రాజమహేంద్రవరం మీద పెట్టాలని డిమాండు చేశారు. స్థానిక ఎంపీ పురందేశ్వరి కేంద్ర స్థాయిలో తన ప్రతిష్ఠను వినియోగించి, గోదావరి జిల్లాలకు నిధులు తెప్పించాలన్నారు. విశాఖలో జరిగే సదస్సుల మాదిరిగా రాజమహేంద్రవరంలో కూడా పెట్టుబడుల సమ్మిట్ నిర్వహించాలని కోరారు.



## చేతుల పరిశుభ్రతే ఆరోగ్య రక్ష

**- స్వచ్ఛత ప్రతిజ్ఞను అనుసరించాలి - సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** 'స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర' కార్యక్రమంలో భాగంగా రాజమహేంద్రవరం జీ అండ్ టీ రోడ్డులోని ఈట్ స్ట్రీట్ వద్ద శనివారం నిర్వహించిన పరిశుభ్రత ఫొటో ఎగ్జిబిషన్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిశుభ్రతను ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఆరోగ్య సంరక్షణలో చేతుల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని, నిత్యం చేతులు శుభ్రం చేసుకోవడం ద్వారా 80 శాతం వ్యాధులను నివారించవచ్చని ఎమ్మెల్యే వాసు చెప్పారు. ప్రతి నెల మూడవ శనివారాన్ని 'స్వచ్ఛాంధ్ర%-%స్వర్ణాంధ్ర' దినోత్సవంగా నిర్వహిస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా మార్చే దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో రాజమహేంద్రవరం నగరంలో చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో శుభ్రత కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వం-ప్రజలు చేతులు కలిపితే స్వచ్ఛత ఉద్యమం విజయవంతం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా వ్యాసరచన, క్విజ్, వక్తృత్వం, చిత్రలేఖన పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. అడిషనల్ కమిషనర్ పీవీ రామలింగేశ్వర్, సెక్రటరీ శైలజవల్లి, ఎంహెచ్ఓ వినూత్న, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఈఈ మాధవి, సీఎంఎం రామలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.



### భీమేశ్వరస్వామివారిని దర్శించుకున్న ఫ్రాన్స్ ఎంబాసిడిర్ మాథ్యూ

**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 15..** ద్రాక్షారామ మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామివారిని ఇండియాలోని ఫ్రాన్స్ ఎంబాసిడర్ థెయిర్ మాథ్యూ దంపతులు శనివారం దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వహణ అధికారిణి అల్లు వెంకట దుర్గాభవాని ఆలయ మర్యాదలతో వారికి స్వాగతం పలికారు. అనంతరం వారు అమ్మవారిని, స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ మండపంలో వేదపండితులు వేద ఆశ్వీరచనం చేసి తీర్థప్రసాదాలను ఈవో దుర్గాభవానీ చేతుల మీదుగా అందజేశారు.

## ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు కోసం చర్యలు

**- ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి**

**- గిరిజనుల అభివృద్ధి కోసం 9 శాఖల్లో 23 పథకాలు : ఇన్‌ఛార్జ్ కలెక్టర్ వై మేఘా స్వరూప్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** భగవాన్ బిర్సాముండా 150వ జయంతి సందర్భంగా నిర్వహించిన 'గిరిజన స్వాభిమాన ఉత్సవాలు- 2025' జాతీయ గౌరవ దినోత్సవ ముగింపు కార్యక్రమం శనివారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ వై మేఘా స్వరూప్, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారిత అధికారిణి కేవన్ జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా మొక్కలు నాటడం, జ్యోతిప్రజ్వలన అనంతరం స్వర్ణాంధ్ర -స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ముఖ్య అతిథి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడుతూ మన రాష్ట్రంలోనే ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని తెలిపారు. గిరిజనుల సంక్షేమం కోసం కేంద్రంలోని 9 మంత్రిత్వ శాఖలు కలిపి 23 ముఖ్య పథకాలు రూపొందించాయని తెలిపారు. గిరిజన విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణతో చేసిన నృత్య ప్రదర్శనలు అభినందనీయం అన్నారు. బ్రిటీష్ వలసవాదానికి వ్యతిరేకంగా గిరిజనుల హక్కుల కోసం పోరాడిన బిర్సాముండా భారత స్వాతంత్ర్య చరిత్రలో చిర స్థాయిగా నిలిచిన యోధుడని అన్నారు. తక్కువ వనరులు ఉన్నా పట్టుదలతో ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని యువతకు ప్రేరణనిచ్చే వ్యక్తిత్వం ''బిర్సాముండా''దని సూచించారు. గిరిజన యోధుల త్యాగాలను గుర్తించేందుకు ప్రధాన మంత్రి తీసుకొస్తున్న చర్యలను వెల్లడిస్తూ, రాంచీ విమానాశ్రయానికి బిర్సాముండా పేరు పెట్టడం వంటి నిర్ణయాలు వారి గౌరవాన్ని మరింత పెంచుతున్నాయన్నారు. గిరిజనులకు విద్య, వైద్యం, త్రాగునీరు, విద్యుత్తు సౌకర్యాల వైపు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ నవంబరు 1 నుంచి 15 వరకు బిర్సా ముండా జాతీయ గౌరవ దినోత్సవాలు అన్ని మండలాల్లో విజయవంతంగా జరిపినట్లు తెలిపారు. విద్యార్థుల్లో చైతన్యం పెంపొందించేందుకు పెయింటింగ్, సాంస్కృతిక పోటీలను నిర్వహించినట్లు వివరించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ దేశ సాంస్కృతిక పరిరక్షణలో గిరిజనులు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. వాజపేయి నుండి మోదీ వరకు గిరిజనులకు అత్యున్నత గౌరవం లభించిందని, ఎస్టీ కమిషన్ల ఏర్పాటు, నేరుగా రుణాలు, సబ్సిడీలు వంటి అనేక చారిత్రక నిర్ణయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని గుర్తుచేశారు.



విద్యార్థులు ఆలపించిన 'జాతీయ గీతం' 'వందే మాతరం' కార్యక్రమానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎస్సీ, ఎస్టీ కమిషన్ సభ్యుడు కొండారెడ్డి హరహర వరప్రసాద్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ కే భాస్కర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కేవన్ జ్యోతి, వివిధ సంఘాల ప్రతినిధులు తాళ్లూరి బాబు, రాజేంద్ర ప్రసాద్, రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు ఎస్ గన్నయ్య, గిరిజన సంఘ నాయకులు గరికిపాటి సురేష్, నారాయణ, ఏకలవ్య ఎరుకల సంఘ నాయకులు డాక్టర్ ఎం భాస్కర్, (అసిస్టెంట్ ప్రొఫెసర్ %-% నన్నయ యూనివర్సిటీ) ఎం రామకృష్ణ, (జిల్లా ఎరుకల సంఘ అధ్యక్షుడు), హౌసింగ్. పీడీ ఎన్ బుజ్జి, జిల్లా పంచాయతీ అధికారి వీ శాంతామణి, డీఎల్‌డీఓ పీ వీణా దేవి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి బీ శశాంక, గిరిజన వసతి గృహాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మొక్కలు నాటే కార్యక్రమాల్లో
## భాగస్వామ్యం అవుదాం
## పర్యావరణాన్ని కాపాడుకుందాం..

**- కార్తీక వన సమారాధనలో అధికారులు ఉత్సాహంగా పాల్గొనడం అభినందనీయం - జేసీ వై మేఘా స్వరూప్**

**- సామూహిక వనభోజనాలు పని వత్తిడిని తగ్గిస్తాయి - డీఎఫ్ఓ ప్రభాకర్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** స్థానిక పుష్కర వనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో తూర్పు గోదావరి జిల్లా అధికారుల కార్తీక వనమ హోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్య క్రమంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ "ఉద్యోగులపై నిత్య వత్తిడిని తగ్గించేందుకు, వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు కార్తీక వన సమారాధన ఎంతో దోహదం చేస్తుంది. అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొనడం ఎంతో ఆనందదాయకం," అని తెలిపారు. అలాగే వన సమారాధన వంటి కార్యక్రమాలు సామూహికత, బృందాత్మకతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు. "ఇటువంటి కలయికల వల్ల అందరిలో మనమంతా ఒకటే అనే భావన బలపడుతుంది" అన్నారు. జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల జాయింట్ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లా అటవీ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ "ఈ కార్యక్రమం విజయవంతం కావడం అటవీ శాఖ అధికారులు, సిబ్బంది కృషి ఫలితం" అని తెలిపారు. మొదట ఉసిరి చెట్టు వద్ద పూజలు చేశారు. జాయింట్ కలెక్టర్ మొక్కని నాటారు. అనంతరం నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన చిన్నారులు, ఆర్కెస్ట్రా బృంద సభ్యులను కూడా సత్కరించారు. వన సమారాధన, మొక్కలు నాటడం, వన సంరక్షణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బీ సుబ్బరాజు, ఆర్డీవో ఆర్ కృష్ణనాయక్, కేఆర్ఆర్సీ ఎస్డీసీ ఎస్ భాస్కర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, అధికారులు ఎస్ సుభాషిణి, వీ శాంతామణి, జెడ్ఎన్ బుజ్జి, కేవన్ జ్యోతి, పీ వీణాదేవి, సీపీవో ఎల్ అప్పలకొండ, ఎం వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా లో గల కోర్టు కానిస్టేబుళ్ళతో
## ఎస్పీ సమీక్షా సమావేశం



**అమలాపురం (మనసులోమాట) నవంబరు 15:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలో గల కోర్టు కానిస్టేబుల్ కు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేసుల విచారణ పురోగతి, విచారణ సందర్భంగా కానిస్టేబుల్స్ ఎదుర్కొంటున్న సమస్యలు మరియు సీసీ నంబర్స్, ఎస్సీ నంబర్స్ నిర్వహణపై కూలంకషంగా చర్చించారు. విచారణ ప్రక్రియలో ఉన్న క్లిష్టతలను, వాటిని అధిగమించేందుకు తీసుకోవాల్సిన చర్యల గురించి కానిస్టేబుల్ లను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమర్థవంతమైన విచారణ కోర్టు కేసులలో ఆలస్యం జరగకుండా, వేగవంతంగా న్యాయం జరిగేలా కానిస్టేబుళ్ళు తమ బాధ్యతలను మరింత నిబద్ధతతో నిర్వహించాలని సూచించారు. రికార్డుల నిర్వహణ కోర్టు కేసులు, చార్జ్ షీట్లకు సంబంధించిన సీసీ నంబర్స్, ఎస్సీ నంబర్ల వివరాలను, సాక్ష్యాధారాల సమర్పణ విషయంలో పాటించాల్సిన నియమాలను గురించి కానిస్టేబుళ్ళను ప్రశ్నించారు. ఈ రికార్డుల నిర్వహణలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ?సమస్యల పరిష్కారం కోర్టు డ్యూటీల నిర్వహణలో కానిస్టేబుల్స్ ఎదుర్కొంటున్న వ్యక్తిగత మరియు వృత్తిపరమైన సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకుని, వాటిని పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకుంటానని ఎస్పీ హామీ ఇచ్చారు.?ఈ సమావేశంలో జిల్లాలోని పలు కోర్టులకు చెందిన కానిస్టేబుల్స్, ఎస్ బి సిఐ పుల్లారావు డిసిఆర్బి సిఐ మురలీకృష్ణ మరియు సోషల్ మీడియా సీఐ తమ్మి నాయుడు కోర్టు మానిటరింగ్ ఎస్ఐ వెంకటేశ్వరరావు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మెప్మా ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం




**పిఠాపురం, (మనసులో మాట) నవంబరు 15.** పిఠాపురం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర కార్యక్రమము సీఎంఎం కె వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద గల మెప్మా కార్యాలయం నందు ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. సామూహిక పరిశుభ్రత కొరకు, బహిరంగ మలమూత్ర విసర్జన నివారించడం, వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహనను సంఘ సభ్యులకు కల్పించడం జరిగింది. అనంతరం మెప్మాఆఫీస్ నుండి ర్యాలీ నిర్వహించారు. మానవహారం గా ఏర్పడి సంఘ సభ్యులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిఓ ఎ.డి.యం శైలజ,ఎండి ఉమే సల్మా, డి.వీరలక్ష్మి డిఇఓ నూకరాజు,హెచ్ఆర్పీలు వై రాధా మహాలక్ష్మి, ఎన్.అనంత, టి ఎల్ ఎఫ్ ఆర్ పి వెంకటలక్ష్మి, ఎస్ఎల్ఎఫ్ ఆర్పీలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

**కళ్యాణ మహోత్సవానికి కంబాల రెండు లక్షలు విరాళం**



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 15 :** కోరుకొండ గ్రామం శ్రీరంగపట్నం వెళ్లే రహదారిలో కోనేరు గట్టు వద్ద ఉన్న శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శనివారం నిర్వహించిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవ, అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. తొలిత కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగత పలికారు. ఆలయంలో స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పలకం శెట్టి శ్రీను, దంపతులు కంబాల శ్రీనివాసరావుకి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. స్వామివారి లడ్డు ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం స్వామి కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు స్వామి వారి కండువాలు కప్పి, మహిళలకు జాకెట్లు ముక్కలు అందజేశారు. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని, స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి, భక్తులకు వడ్డించారు. ఈ కళ్యాణ మహోత్సవం, అన్నసమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు రెండు లక్షలు రూపాయలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, కమిటీ సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

### వైభవంగా శ్రీవారి ఆలయంలో
## కార్తీక దీపోత్సవం



**పాల్గొన్న రౌతు దంపతులు, కుటుంబ సభ్యులు**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** కార్తిక ఏకాదశి ని పురస్కరించుకుని శ్రీ వెంకటేశ్వర ఆనం కళా కేంద్రం ఆవరణలో వేంచేసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రాత్రి మాజీ ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు, రుడా మాజీ చైర్మన్ రౌతు సూర్యప్రకాశరావు సౌభాగ్యలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో కార్తీక దీపోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు వాడపల్లి శ్రీనివాసాచార్యుల పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్తీక దీపోత్సవంలో పెద్ద సంఖ్యలో భక్తులు, మహిళలు పాల్గొని దీపాలు వెలిగించి అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. తొలుత రౌతు సూర్యప్రకాశరావు సౌభాగ్యలక్ష్మి దంపతులు స్వామి వారికి పూజలు చేసి అనంతరం దీపోత్సవంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, రొక్కం త్రినాధ్, పెదిరెడ్ల శ్రీనివాస్, నీలం గణపతి, గాడాల శ్రీను, తలుపూరి ప్రసాద్, యతిరాజ్ సంపత్ కుమార్, వీ సూర్యకుమారి,అనంత, ఆషా, సుమ, కుమారి, కుసుమ, సరస్వతి, హారిక, కుసుమ, రేణుక తదితరులు పాల్గొన్నారు.



## పల్లిపాలెం అరుణాచలేశ్వర ఆలయం లో గిరి ప్రదక్షణలు

**ముమ్మిడివరం (మనసులో మాట) నవంబరు 15:** ముమ్మిడివరం నగర పంచాయతీ పల్లెపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పద్మావతి సమేత వేంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక నాలుగువ శనివారం సందర్భంగా స్వామి వారికి తెల్లవారుజామున నుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు వచ్చి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ అన్న సమారాధనలో పాల్గొని ప్రసాదాలు స్వీకరించి సంస్కృతి కార్యక్రమాలు తిలకించారు. నూతనంగా నిర్మించబడిన అరుణాచలేశ్వర ఆలయంలో భక్తులు గిరిప్రదక్షిణ చేసి అరుణాచలేశ్వరుని దర్శించుకున్నారు. భారీ సంఖ్యలో భక్తులు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది.

## 400/132 కెవి విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణ పనులు పరిశీలించిన కలెక్టర్



**అమలాపురం (మనసులోమాట) నవంబరు15..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం అయినవిల్లిలో 400/132 కె.వి విద్యుత్ ఉపకేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ శనివారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి నాటికి ఇక్కడ పనులు పూర్తి చేసి లోవో ల్టేజ్ లేని విద్యుత్తును నిరంత రాయంగా సరఫరా చేయాలని విద్యుత్ ఇంజనీర్లను ఆదేశిం చారు. విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణాన్ని రికార్డులు మ్యాపులు ఆధారంగా తనిఖీ చేసి, చేపట్టిన పనుల పురోగతిని అధికారులతో సమీక్షిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవి నాటికి జిల్లా వ్యాప్తంగా లోవోల్టేజ్ కు విద్యుత్ అంత రాయాలకు ఆస్కారం లేకుండా నిరంత రాయంగా విద్యుత్తును సరఫరా చేసే దిశగా పనులను వేగవంతం చేయాలన్నారు. అవసరమైతే జిల్లా యంత్రాంగం తరుపున తగిన సహకారం పనులకు సంబంధించి అం దించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యుత్ అధికారులు అవసరమైన మానవ వనరులను సమకూర్చుకొని ఉప కేంద్రానికి వచ్చే మెయిన్ లైన్ 400 కె.వి టవర్ల బేస్మెంట్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలన్నారు. నిర్మా ణ పనులలో ఎటువంటి జాప్యాలకు తావులేకుండా వ్యవహరించాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ప్రాజెక్ట్స్ పర్యేక్షక ఇంజనీర్ టీ మనోహర్రావు కార్యనిర్వాహక ఇంజనీర్ వై పుల్లయ్య స్థానిక తాసిల్దార్ సిహెచ్ విద్యాపతి రావుల పాలెం, కొత్తపేట అంబాజీపేట తాసిల్దార్లు పి.ఎం ముక్తేశ్వరరావు, బి చిన్నబాబు రాంబాబు వ్యవసాయ శాఖ ఏడి వెంకట రామారావు ఉప తాసిల్దార్లు ట్రాన్స్కో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బ్లెసన్ సోదరుడికి ప్రభుత్వ ఉద్యోగం




**ఆలమూరు (మనసులో మాట) నవంబర్ 15..** విధి నిర్వహణలో మృతి చెందిన కానిస్టేబుల్ బ్లెసెన్ జీవన్, సోదరుడు సుంకర అలెక్స్ జీవన్ కు ప్రభుత్వ ఉద్యోగ నియమాక పత్రాన్ని శనివారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అందజేశారు. విధి నిర్వహణ లో భాగంగా హైదరాబాద్ వెళ్తున్న సందర్భంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో అప్పటి ఆలమూరు ఎస్సై అశోక్ తో పాటు ఆత్రేయపురం స్టేషన్లో కానిస్టేబుల్ గాపనిచేస్తున్న బ్లెసెన్ మృతి చెందిన విషయం తెలిసిందే. బ్లెసెన్ మృతితో కారుణ్య నియమాకలలో భాగంగా అలెక్స్ జీవన్ కు రామచంద్రపురం జూనియర్ కాలేజీలో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు కాపీని ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఈదల సత్తిబాబు, సలాది నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భరత్ ప్రమాణం చేయాలి..

- రామశర్మ అభియోగాలు భరత్ కు పెద్ద సవాల్
- అతని వద్ద నుంచి ఏ విధమైన డబ్బులూ తీసుకోలేదని భరత్ ప్రమాణం చేయాలి
- ఉమా మార్కండేయ స్వామి సన్నిధిలో భరత్ తన పిల్లలిద్దరిపై..
- అప్పుడే ప్రజలు భరత్ ను విశ్వసిస్తారు.. -జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ సన్నిహిత మిత్రుడు రామశర్మ ఎంతో ధైర్యంగా భరత్ పై కొన్ని ఆరోపణలు, అభియోగాలు చేశాడు..అవి వాస్తవం కాదని ధైర్యంగా చెప్పగలడా అని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ టీకే విశ్వేశ్వర రెడ్డి ప్రశ్నించారు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. భరత్ ఎంపీగా ఉన్న సమయంలో ఆయన ఆర్థిక వ్యవహారాలన్నీ రామశర్మే చూసేవాడని, అటువంటి వ్యక్తి చాలా దారుణమైన ఆరోపణలు చేశాడన్నారు. పేపర్ మిల్లు కార్మిక నేత ప్రవీణ్ చౌదరి నుంచి 'పరంపర' కార్మికుల ఉద్యోగాల నిమిత్తం మూడు దఫాలుగా కోటీ, 50 లక్షలు తానే భరత్ కు ఇచ్చానని రామశర్మ చెబుతున్నాడని, అలాగే గ్రావెల్ కు సంబంధించి కోటీ, పాతిక లక్షలు, గాయత్రీ ఇసుక ర్యాంపు ఆర్కే నుంచి నెలకు రూ.10లక్షలు, బుర్రిలంక ఇసుక ర్యాంపు నిమిత్తం రూ.25 లక్షలు..ఇలా చాలానే భరత్ కు ఇచ్చినట్లు రామశర్మ మీడియా సాక్షిగా ఆరోపణలు చేశాడన్నారు. దీంట్లో ఎంత వాస్తవమనేది భరత్ పెదవి విప్పి చెప్పాలన్నారు. భరత్ ఏమీ తీసుకోలేదని ఆయన తరపున మజ్జి అప్పారావు, బిల్డర్ చిన్న చెబితే సరిపోదన్నారు. అలాగే రామశర్మ చెప్పింది ఎంత వరకూ వాస్తవమో తెలియదన్నారు. భరత్ స్థానిక గోదావరి గట్టున కొలువైన శ్రీ ఉమా మార్కండేయ స్వామి భక్తుడని, ఆ స్వామి సన్నిధిలో ఆయన పిల్లలిద్దరిపై ప్రమాణం చేసి రామశర్మ వద్ద నుంచి ఎటువంటి సొమ్ము తాను తీసుకోలేదని ప్రమాణం చేస్తే ప్రజలు నమ్ముతారని విశ్వేశ్వర రెడ్డి అన్నారు. రాముడు అనుమానిస్తే సీతాదేవే అగ్నిపరీక్షకు సిద్ధపడిందని.. అటువంటిది భరత్ తన నిజాయితీని నిరూపించుకోవడానికి స్వామి



సన్నిధి లో ప్రమాణం చేసి తన నిజాయితీని నిరూపించుకు నేందుకు ఇదొక చక్కని అవకాశమని డాక్టర్ టీకే అన్నారు. కాగా రామశర్మ చేసిన అభియోగాలు అవాస్తవమని, తన పరువు ప్రతిష్టలకు భంగం వాటిల్లేలా అభియోగాలు చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని మాజీ ఎంపీ భరత్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేసిన విషయం విదితమే. రామశర్మ మాజీ ఎంపీ భరత్ పై చేసిన ఆరోపణలు ప్రస్తుతం నగరంలో తీవ్ర కలకలాన్ని సృష్టిస్తున్నాయి.

# పెదపూడి రెవెన్యూ కార్యాలయం నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన

**పెదపూడి (మనసులో మాట) నవంబర్ 15..** కాకినాడ జిల్లా పెదపూడి మండల రెవెన్యూ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. రాజమండ్రి అర్బన్ అథారిటీ చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తహశీల్దార్ సీతాపతి రావు అధ్యక్షతన మేళ తాళాలు, మంగళ వాయిద్యాలు వేదమంత్రాలతో శంకుస్థాపన వేడుకలు జరిగాయి. అభివృద్ధి సంక్షేమాలకే కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తెలిపారు. స్థానిక ప్రజలు, ప్రజా ప్రతినిధులు, నేతలు అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి నూతన కార్యాలయం భవనాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిద్దామని ఎమ్మెల్యే



రామకృష్ణారెడ్డి తెలిపారు. కార్యాలయం ఎదురుగా ఉన్న చెరువును అమృతభారత్ సరోవర్ పథకంలో ఆధునీకరిస్తామన్నారు. తహశీల్దార్ సీతాపతి రావు ఆధ్వర్యంలో నూతన కార్యాలయ నిర్మాణం ప్రారంభించడం అభినందనీయమని కొనియాడారు. కార్యాలయ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ ఎస్ ఎస్. మోహన్ 50 లక్షల రూపాయల నిధులు అందిస్తున్నట్లు తహశీల్దార్ సీతాపతి రావు తెలిపారు. సమగ్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు విశేషంగా కృషి చేస్తున్నట్లు వెంకటరమణ చౌదరి తెలిపారు. ఏఎంసీ చైర్ పర్సన్ జుట్టుకు సూర్యకుమారి, ఆత్మ కమిటీ చైర్మన్ ఆర్. నాగు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చిట్టితల్లి, వీఆర్వోలు, జనసేన అధ్యక్షుడు నాగిరెడ్డి వీరస్వామి, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిబిరి శెట్టి గణేష్, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ కరకుదురు దత్తుడు, నీటి సంఘాల చైర్మన్ సానా శ్రీనివాసరావు, కూటమి కన్వీనర్ పుట్ట గంగాధర్ చౌదరి, ఆసుపత్రి కమిటీ యూత్ నేత ఆరుముల్లి అమ్మన్న చౌదరి, కోరా రామన్న చౌదరి కూటమి నేతలు పాల్గొన్నారు

### వినవా బాబాయ్ వర్ధంతి సందర్భంగా..

# గాంధేయవాది వినోబాభావే

### విశ్రాంతి ఉపాధ్యాయుడు నిమ్మకాయల వెంకటేశ్వరరావు

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 15..** బాల్యంలో భగవద్గీత చదివి స్ఫూర్తి పొంది మహాత్మా గాంధీతో స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని గాంధీయవాదిగా వినోబా భావే గుర్తింపు పొందారని విశ్రాంతి ఉపాధ్యాయులు నిమ్మకాయల వెంకటే శ్వరరావు పేర్కొన్నారు. రమణయ్య పేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో వినోబాభావే వర్ధంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూదానోద్యమ ప్రచా రంలో భాగంగా దేశం నలుమూలల ఆయన పాదయాత్ర చేశారన్నారు. భూస్వాములను కలిసి భూమిని ఇవ్వాలని ఆయన ప్రార్థించేవారని



అన్నారు. అలా సేకరించిన భూమిని పేదలకు దానం ద్వారా పంచిపెట్టే వారని అన్నారు. అహింస ప్రేమలను మేళవించిన విధానం ఆయనదని అన్నారు. సమాజ సేవ అహింసా మార్గం ఆధ్యాత్మిక ధోరణి గోరక్షణ భూదానోద్యమం ఇలా ఎన్నో సేవలను అందించిన వినోబాభావే వివాదం లేని పరమాచార్యులు అని అన్నారు. రామన్ మెగసెసే పురస్కారాన్ని ఆయన అందుకున్నారని అన్నారు. ఆయన మరణానంతరం భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న పురస్కారాన్ని ప్రకటించిందని వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్ రాంజీ ప్రసాద్ నాయుడు ఎస్. శ్రీ నగేష పి. ధర్మచంద్ర రాజు రాజా తదితరులు పాల్గొన్నారు.

### ఏలేశ్వరం యూనిట్ ఏపీ ఎన్ జి జి ఓ అధ్యక్షుడిగా

# డిప్యూటీ ఎంపిడిఓ రామరాజు వర్మ

**ఏలేశ్వరం (మనసులో మాట ) నవంబర్ 15..** కాకినాడ జిల్లా ఏలేశ్వరం తాలుకా యూనిట్ ఏ పి యన్ జి జి ఓ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఏలేశ్వరం ఎంపిడిఓ కార్యాలయంలో ఈ రోజు ఉదయం ఎన్నికల అధికారి శ్రీ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు.



ఒకొక్క పదవికి ఒకొక్క నామినేషన్ దాఖలు కావడంతో కార్యవర్గం ఏకగ్రీవమయింది. ఏలేశ్వరం తాలూకా యూనిట్ అధ్యక్షులుగా మండల పరిషత్ డిప్యూటీ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ఎం.వి.రామరాజు వర్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షులు(2) గా స్థానిక వీఆర్వో అవసరాల తిరుమలరావు (కిషోర్) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా 1 ఎస్ శేషు రాజు (సీనియర్ అసిస్టెంట్ నగర పంచాయతీ)2 బి శ్రీహరి యాదవ్ (సీనియర్ అసిస్టెంట్ ఇరిగేషన్)3 ఎస్ పొన్నాలు (రెవిన్యూ ఇన్స్పెక్టర్ తాసిల్దార్ కార్యాలయం) ఎన్నిక కాబడ్డారు. కార్యదర్శిగా సిహెచ్ కిరణ్ కుమార్ (సీనియర్ అసిస్టెంట్ ఎంపిడిఓ) సహాయ కార్యదర్శిలుగా 1 బీ జీ కే బాలాజీ (సీనియర్ అసిస్టెంట్ ఇరిగేషన్) 2 సి హెచ్ కుమార్ రాజు (సానిటరీ ఇన్స్పెక్టర్ నగర పంచాయతీ) 3 పి సురేష్ కుమార్. (జూనియర్



అసిస్టెంట్ ఎంపీడీవో) లు, మహిళా జాయింట్ సెక్రటరీగా ఎస్ విజయలక్ష్మి (ఎం పి హెచ్ ఎస్) ట్రెజరర్ డాక్టర్ ఆర్ సత్యనారాయణ మూర్తి (డబ్ల్యు ఈ ఏ పంచాయతీరాజ్) లు ఏకగ్రీవం గా ఎన్నుకోబడ్డారు. ఎన్నికల అధికారిగా పిఠాపురం యూనిటీ అధ్యక్షులు ఏ శ్రీ కృష్ణ వ్యవహరించగా అసిస్టెంట్ ఎన్నికల అధికారిగా పి సురేష్ వ్యవహరించారు. ఎన్నికల పర్యవేక్షణ అధికారిగా టీ చార్లెస్ పాల్ వ్యవహరించారు. ఎన్నికైన నూతన కమిటీని జోయ్ కాకినాడ జిల్లా అధ్యక్షులు గూదేటి రామ్ మోహన్ జిల్లా కార్యదర్శి పాలపర్తి మూర్తి బాబు జిల్లా ఉపాధ్యక్షులు నరేళ్ళ చంద్రరావు మట్టపర్తి వెంకటేశ్వరరావు జిల్లా సంయుక్త కార్యదర్శి కే ప్రసాద్ కార్య నిర్వహణ కార్యదర్శి వై రామకృష్ణ లు శుభాకాంక్షలు తెలిపారు. సంఘ అభివృద్ధికి పాటుపడాలని ఈ సందర్భంగా వారు కోరారు.



### చట్ట సభల్లో బీసీలకు 33 శాతం

# రిజర్వేషన్లు కల్పించాలి

- స్థానిక సంస్థల్లో 34 శాతం ఇవ్వాలి
- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్న, జిల్లా ఇంచ్చార్జి ముచ్చకర్ల సత్యనారాయణ

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** చట్ట సభల్లో 33 శాతం, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాజమండ్రి రూరల్, సిటీ అధ్యక్షుడు బిల్డర్ చిన్న, జిల్లా ఇచ్చార్జి ముచ్చకర్ల సత్యనారాయణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శనివారం స్థానిక మంగళవారపుపేట జిల్లా కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో బిల్డర్ చిన్న మాట్లాడుతూ తమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానం మేరకు బీసీలకు 33 శాతం, స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు చేయాలన్నా ముందుగా డెడికేటడ్ కమిషన్ ద్వారా సరైన ఎంపరికల్ డేటాను సేకరించేందుకు సమగ్ర బీసీ కులాల జనగణన జరిపించాలని కోరారు. జిల్లా ఇన్చార్జి ముచ్చకర్ల సత్యనారాయణ మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు మరో అడ్డంకిగా ఉన్న 50 శాతం సుప్రీం కోర్టు పరిమితిని అధిగమించేలా పార్లమెంటులో మరో చట్టం చేయించాల్సిఉందన్నారు. స్థానిక సంసల ఎన్నికలు నిర్వహించడానికి గడువు ఉన్నందున మొత్తం ప్రక్రియను 2026 ఏప్రిల్ కల్లా పూర్తి చేసి చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లు అమలు జరపాలని ఆయన కోరారు. సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెన్నా సత్యనారాయణ, బొక్కా సింహాచలం, వల్లూరి వీర వెంకట్రావు, బూర కనకలింగేశ్వరరావు, దువ్వాడ గౌరీ శంకర్, సానబోయిన మునేశ్వరరావు, సంకు సత్తి రాజు, తులే పుల్లయ్య, బొబ్బాస్ వెంకటేష్, కొప్పిశెట్టి శివ, కడియాల శ్రీను, కటకం చిన్న, కోసన అర్జునరావు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటి నేరాలకు పాల్పడుతున్న

# 5 గురు ముద్దాయిలు అరెస్టు

### రూ.42.6 లక్షలు విలువైన బంగారు, వెండి ఆభరణాలు రికవరీ - ఎస్పీ జి.బిందుమాధవ్



**కాకినాడ(మనసులో మాట), నవంబరు 15:** కాకినాడ రూరల్ పరిధి లో ఇంటి నేరాలకు పాల్పడుతున్న ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసి సుమారు రూ.41 లక్షల విలువగల 331 గ్రాముల బంగారంను, 1,60,000/- విలువగల కేజీ వెండిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ జి.బిందుమాధవ్ వెల్లడించారు.శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పైకేసులో సుంకర తేజ, సుంకర అచ్యుత వర ప్రసాద్, బండి హారిక, కర్రి నాని,మోది కార్తీక్ అను ముద్దాయిలను అరెస్ట్ చేసి చోరీ సొత్తు స్వాధీనం చేసుకుని ముద్దాయిలను రిమాండ్ కు పంపడమైనదన్నారు.సుంకర తేజ (పాత నేరస్తుడు) తాళాలు వేసిన ఇళ్ళను గుర్తించి, బయట కిటికీల వద్ద, షూ స్టాండుల వద్ద దాచి పెట్టిన తాళాలను వెతికి వాటితో ఇంటిలోనికి ప్రవేశించి, మరియు వెనుక తలుపులను బలవంతంగా గెంటి ఇంటిలోనికి ప్రవేశించి దొంగతనాలను చేస్తూ దొంగిలించిన సొత్తును సుంకర అచ్యుత వర ప్రసాద్ వరుసకు అన్న, బండి హారిక వరుసకు వదిన ల ద్వారా కటకం పద్మ రాజుకు దఫ దఫాలుగా అమ్ముతూ వచ్చిన సొమ్ముతో జల్సాలు చేస్తున్నారని అన్నారు.ఇంటి నుండి బయటకు వెళ్ళినపుడు తాళాలు బయటకు కనబడేలా వేసి ఉంచవద్దని,ఇంటి తాళాలను కిటికీ వద్ద, షూ స్టాండ్లలోదాచిఉంచవద్దని, ఇళ్ళకుఇన్నర్ లాకింగ్, ఉచిత పోలీసు సర్వీసును ఉపయోగించుకుని నేరాలు జరగకుండా చూసుకోవాలని సూచించారు. విలువైన వస్తువులను లాకర్ లలో భద్రపరుచుకోవడం ఉత్తమమన్నారు.అవకాసం ఉన్న వరకు సీసీ కెమెరాలను ఏర్పరుచుకోవాలని ఎస్పీసూచించారు.నిందితులను పట్టుకొని రికవరీ చేయడంలో ప్రత్యేక కృషి చేసిన కాకినాడ సబ్-డివిజినల్ పోలీస్ ఆఫీసర్ దేవరాజ్ మనిష్ పాటిల్,సీసీఎస్ ఇన్స్పెక్టర్ వి. కృష్ణ, పోర్ట్ ఇన్స్పెక్టర్ పి.సునీల్ కుమార్, కాకినాడ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ చైతన్య, క్రైమ్ ఎస్సై బి.వినయ్ ప్రతాప్, ఇంద్రపాలెం ఎస్సై ఎమ్. వీరబాబు, పోర్ట్ ఎస్సై ఎస్.నరేంద్ర సతీష్ బాబు, మరియు సిబ్బంది ఏఎస్సైలు కె.గోవిందరావు, నివాస్, హెచ్సీలు. వర్మ, నరసింగరావు, ప్రసాద్, పీసీలు. బంగార్రాజు, ఆంజనేయస్వామి,వెంటరత్నం, సత్యనారాయణ,మురళి కృష్ణ, లక్ష్మిపతిలను ప్రత్యేకంగా అబినందించినారు.

### స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర లో వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రత

# అంశాలపై అవగాహన



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 15:** ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర పేరుతో ఒక్కో అంశంపై ప్రజలను చైతన్యవంతులను చేయడం, పరిశుభ్రత కార్యక్రమాలను ప్రభుత్వం చేపడుతున్న విషయం విదితమే. అందులోభాగంగా ఈ శనివారం ముమ్మిడివరం మండలం పళ్ళవారిపాలెం గ్రామం లో వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతకు సంబంధించిన కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ చిక్కం పద్మజా శ్రీనివాస్ గ్రామ ప్రజలకు, విద్యార్థుల కు అవగాహన కల్పించారు. ప్రధానంగా బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన నిషేధం, చేతులు శుభ్రపర్చుకోవడంపై విస్తృతంగా ప్రజలకు, విద్యార్థుల కు అవగాహన కల్పించారు. గ్రామం లో టాయిలెట్ల పరిశుభ్రతపై దృష్టిపెట్టడం, బహిరంగ మల, మూత్ర విసర్జన వలన అనర్థాలపై అవగాహన, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో సచివాలయం కార్యదర్శి రాజ్ కుమార్,ఉప సర్పంచ్ కడలి నాగమణి పంచాయతీ పాలక వర్గ సభ్యులు జక్కంపూడి కిరణ్, వల్లభరెడ్డి లక్ష్మి నారాయణ, పెదపూడి రామకృష్ణ లతో పాటు పలువురు పాల్గొన్నారు

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# పవన్ చొరవతో.. పిఠాపురం ఆలయాలకు మహర్దశ

- 20 కోట్ల రూపాయలతో 19 ఆలయాల అభివృద్ధి పనులకు దేవాదాయ శాఖ సిజిఎఫ్ నిధులు.
- శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి ఆరు కోట్లు కేటాయింపు.
- శిథిలావస్థకు చేరిన ఆలయాలకు పూర్వ వైభవం.
- పిఠాపురం నియోజకవర్గంలో పలు ఆలయాల అభివృద్ధికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషి
- శ్రీ కుంతీ మాధవ స్వామి వారి ఆలయ కోనేరును అభివృద్ధి పరచండని భక్తుల వినతి

**పిఠాపురం, ( మనసులో మాట నవంబరు 15:** ఆధ్యాత్మిక పట్టణంగా అభివృద్ధి చెందుతున్న పిఠాపురంలో అనేక పురాతన ఆలయాలు నిర్మింపబడి ఉన్నాయి. శ్రీ రాజరాజేశ్వరీ సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి ఆలయం (పాదగయ క్షేత్రం), అష్టాదశ శక్తి పీఠాలలో పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతిక అమ్మవారు, శ్రీపాద శ్రీ వల్లభ మహా సంస్థానం. ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా పిఠాపురాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికలు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్నారు. అందులో భాగంగా శుక్రవారం పిఠాపురం ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(పాడా) ప్రాజెక్టు డైరెక్టర్ చైత్ర వర్షిని సహా అధికారులతోను, దేవాదాయ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. పిఠాపురంలో గల ప్రముఖ ఆలయాలతో పాటు నియోజకవర్గంలో శిథిలావస్థకు చేరిన ఆలయాలను ఇప్పటికే గుర్తించామని వాటికి పునర్జీవం కల్పించే పనులకు అవసరమైన నిధులు దేవాదాయశాఖ సమకూరుస్తుందని పవన్ కళ్యాణ్ తెలిపారు. దేవాదాయశాఖ సహకారంతో ఆలయాల సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధమయ్యాయన్నారు. ప్రధాన ఆలయాలైన శ్రీ పురుహూతిక అమ్మవారు శ్రీ కుక్కుటేశ్వర స్వామి శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయాలతో పాటు 19 ఆలయాల అభివృద్ధి నిమిత్తం కామన్ గుడ్ ఫండ్ నుంచి రూపాయలు 20 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. ఇప్పుడు మ్యాచింగ్ గ్రాంట్ తో నిధులు మంజూరు చేస్తారన్నారు. ఇందులో 6 కోట్లు శ్రీ పురుహూతిక అమ్మవారు శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. మరో నాలుగు ఆలయాలను ధూప దీప నైవేద్యం పరిధిలోకి తీసుకునేందుకు ముందుకు వచ్చిన దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఆలయాల అభివృద్ధి పరిరక్షణకు కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులతో కార్తీకమాసంలో ఆలయాల్లో భక్తులకు కల్పించిన సౌకర్యాలపై ఆరా తీశారు. చివరి కార్తీక సోమవారం సందర్భంగా కార్తీక మాసం ముగిసే రోజున ఆలయాల్లో భక్తులు తాకిడి ఎక్కువగా ఉండవచ్చునని అందుకు అనుగుణంగా ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. మహిళా భక్తులకు దర్శనాలు పూజల దగ్గర ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు ఆలయాల దగ్గర బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

**మోడల్ నియోజకవర్గంగా పిఠాపురం**

దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే చర్యల్లో భాగంగా ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. అందులో భాగంగా దేవాలయాల అభివృద్ధి, టెంపుల్ టూరిజం లో భాగంగా ఈ ప్రాంతాన్ని తీర్చిదిద్దే దిశగా ప్రణాళికలు రూపుదిద్దుకుంటున్నాయి అన్నారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తో చర్చించి పిఠాపురం పరిధిలోని ఆలయాల అభివృద్ధికి సహకరించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ప్రధాన ఆలయాలతో పాటు మొత్తం 19 ఆలయాలను అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరు కి సూత్రప్రాయంగా దేవాదాయ శాఖ నుండి ఆమోదం పొందినట్లు తెలిపారు. పాదగయ క్షేత్ర అభివృద్ధికి ఆరు కోట్లు కేటాయింపు. అష్టాదశ శక్తి పీఠాలలో పదవ శక్తి పీఠం శ్రీ పురుహూతిక అమ్మవారి ఆలయం శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి ఆలయం శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయాలకు సంబంధించి డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. శ్రీ కుక్కుటేశ్వర స్వామి ఆలయ సమగ్రాభివృద్ధి ప్రణాళికలో భాగంగా సుమారు 6 కోట్లు వెచ్చించి పిండ ప్రధాన మండపం, అన్నదాన మండప నిర్మాణంతో పాటు కోనేరు మరమ్మతులు చేపట్టేందుకు కామన్ గుడ్ ఫండ్ నుంచి ఇప్పటికే నిధులు మంజూరి చేసేందుకు దేవాదాయ శాఖ ఆమోదం లభించిందని తెలిపారు. శ్రీపాద శ్రీ వల్లభ స్వామి ఆలయ అభివృద్ధికి రెండు కోట్లు కామన్ గుడ్ ఫండ్ ద్వారా మ్యాచింగ్ గ్రాంట్ తో మంజూరి అయిందన్నారు. శ్రీ పురుహూతిక అమ్మవారి ఆలయ అభివృద్ధికి డిపిఆర్ సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.. పట్టణంలోని అతి పురాతనమైన రామాలయంగా పేరుందిన ఆలయం శ్రీ సీతారామాంజనేయ ఆశ్రమం అభివృద్ధికి 60 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు తెలిపారు. కోటగుమ్మం సెంటర్ లో వేంచేసియున్న జై గణేష్ స్వామి ఆలయ అభివృద్ధికి 65 లక్షలు.. చిత్రాడ వెంకటేశ్వర స్వామి ఆలయానికి 70 లక్షలు మంజూరి. చిత్రాడ గ్రామంలో అతి పురాతన ఆలయం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి 70 లక్షలు కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు ఇచ్చేందుకు దేవాదాయ శాఖ అంగీకరించినట్లు తెలిపారు. వీటితోపాటు శిథిలావస్థకు చేరిన పలు ఆలయాలను అభివృద్ధి చేసేందుకు దేవాదాయ శాఖ ముందుకు వచ్చింది అన్నారు. ధూప దీప నైవేద్యం పథకంలోకి పలు ఆలయాలు, పిఠాపురం మండలం నవఖండ్రవాడ లో గల శ్రీనక్కులమ్మ అమ్మవారి ఆలయం తో పాటు అదే గ్రామంలోని శ్రీరామాలయం. గొల్లప్రోలు శ్రీ సిరితల్లి ఆలయం. తాటిపర్తి లోని శ్రీ మార్కండేయ సహిత భద్రావతి భావన ఋషి స్వామి వారి ఆలయాలను ధూప దీప నైవేద్యం పథకం పరిధిలోకి తీసుకునేందుకు దేవాదాయశాఖ అంగీకారం తెలిపిందన్నారు. సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలిచే ఆలయాల పరిరక్షణ అందరి బాధ్యత ఆలయాల పరిరక్షణ భద్రత అధికారులు బాధ్యతల నిర్వహణతో పాటు ప్రజల భాగ్యస్వామ్యం కూడా కీలకం అన్నారు. పిఠాపురం నియోజకవర్గంలోని పలు ఆలయాలను అభివృద్ధి పరిచేందుకు ప్రణాళికలు రచిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి పలువురు ఆధ్యాత్మికవేత్తలు, భక్తులు ధన్యవాదాలు తెలిపారు..

**శ్రీ కుంతీ మాధవ స్వామి వారి కోనేరును అభివృద్ధి పరచండి..**

పంచ మాధవ దివ్య క్షేత్రాలలో ఒకటిగా పేరుందిన పిఠాపురం శ్రీ కుంతి మాధవ స్వామి వారి ఆలయ కోనేరును అభివృద్ధి పరచాలని పలువురు భక్తులు ఆధ్యాత్మికవేత్తలు కోరుతున్నారు. ఎంతో చరిత్ర కలిగిన కుంతీ మాధవ స్వామి ఆలయం లో స్వామివారికి ప్రతినిత్యం జరిగే అభిషేకానికి ఉపయోగించే జలం కోనేరు నుండి తీసుకు వచ్చే వారిని, అయితే కోనేరు అపరిశుభ్రంగా ఉండడం వల్ల సాలగ్రామాలకు మరియు కుంతి మాధవస్వామి మూర్తికి బావినీటితో అభిషేకం జరుపుతున్నట్లు సమాచారం. కుంతీ మాధవస్వామి వారి ఆలయ కోనేరు లోకి నీరు రావడానికి మరియు బయటకు పోవడానికి మార్గం ఉండేదని కాలక్రమంలో అది ఆక్రమణలకు గురవడం మూలంగా కోనేరు నుండి నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేక నీరు మురికిగా మారిందని భక్తులు వాపోతున్నారు. ఆలయ అధికారులు ఇప్పటికే ఉపముఖ్యమంత్రి కార్యాలయానికి కోనేరును అభివృద్ధి పరిచేందుకు కోటి 80 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు. మాధవ స్వామి కోనేరు లో పవిత్ర కార్తీకమాసంలో క్షీరాబ్ది ద్వాదశి ఉత్సవాలు ఘనంగా జరిగేవని అయితే కోనేరు ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండడం వల్ల ఉత్సవాలు నామమాత్రంగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. కోనేరును అభివృద్ధి పరిస్తే కళ్యాణం అనంతరం స్వామి అమ్మవార్లు తెప్పోత్సవం కూడా నిర్వహించుకునేందుకు వీలుగా ఉంటుందని అలాగే ఎంతో చరిత్ర కలిగిన కుంతీ మాధవ స్వామి ఆలయ కోనేరు అభివృద్ధి పిఠాపురం పట్టణానికి శుభదాయకమని పలువురు ఆశా భంగం వ్యక్తం చేస్తున్నారు. పిఠాపురం నియోజక వర్గంలో పలు ఆలయాల అభివృద్ధికి 20 కోట్ల రూపాయల నిధులు కేటాయిం చిన ఉప ముఖ్య మంత్రి మాధవ స్వామి ఆలయ అభివృద్ధికి, కోనేరు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

**శ్రీ కుంతీ మాధవ స్వామి వారి కోనేరును అభివృద్ధి పరచండి..**

పంచ మాధవ దివ్య క్షేత్రాలలో ఒకటిగా పేరుందిన పిఠాపురం శ్రీ కుంతి మాధవ స్వామి వారి ఆలయ కోనేరును అభివృద్ధి పరచాలని పలువురు భక్తులు ఆధ్యాత్మికవేత్తలు కోరుతున్నారు.

ఎంతో చరిత్ర కలిగిన కుంతీ మాధవ స్వామి ఆలయం లో స్వామివారికి ప్రతినిత్యం జరిగే అభిషేకానికి ఉపయోగించే జలం కోనేరు నుండి తీసుకు వచ్చే వారిని, అయితే కోనేరు అపరిశుభ్రంగా ఉండడం వల్ల సాలగ్రామాలకు మరియు కుంతి మాధవస్వామి మూర్తికి బావినీటితో అభిషేకం జరుపుతున్నట్లు సమాచారం.

కుంతీ మాధవస్వామి వారి ఆలయ కోనేరు లోకి నీరు రావడానికి మరియు బయటకు పోవడానికి మార్గం ఉండేదని కాలక్రమంలో అది ఆక్రమణలకు గురవడం మూలంగా కోనేరు నుండి నీరు బయటకు వెళ్లేందుకు మార్గం లేక నీరు మురికిగా మారిందని భక్తులు వాపోతున్నారు. ఆలయ అధికారులు ఇప్పటికే ఉపముఖ్యమంత్రి కార్యాలయానికి కోనేరును అభివృద్ధి పరిచేందుకు కోటి 80 లక్షల రూపాయలతో ప్రతిపాదనలు అందజేశామని తెలిపారు.

మాధవ స్వామి కోనేరు లో పవిత్ర కార్తీకమాసంలో క్షీరాబ్ది ద్వాదశి ఉత్సవాలు ఘనంగా జరిగేవని అయితే కోనేరు ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండడం వల్ల ఉత్సవాలు నామమాత్రంగా నిర్వహిస్తున్నట్లు సమాచారం. కోనేరును అభివృద్ధి పరిస్తే కళ్యాణం అనంతరం స్వామి అమ్మవార్లు తెప్పోత్సవం కూడా నిర్వహించుకునేందుకు వీలుగా ఉంటుందని అలాగే ఎంతో చరిత్ర కలిగిన కుంతీ మాధవస్వామి ఆలయ కోనేరు అభివృద్ధి పిఠాపురం పట్టణానికి శుభదాయకమని పలువురు ఆశాభంగం వ్యక్తం చేస్తున్నారు.

పిఠాపురం నియోజకవర్గంలో పలు ఆలయాల అభివృద్ధికి 20 కోట్ల రూపాయల నిధులు కేటాయించిన ఉప ముఖ్యమంత్రి మాధవస్వామి ఆలయ అభివృద్ధికి మరియు కోనేరు అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.



## మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జ్ గోపీనాథ్ సబ్ జైలు తనిఖీ



**ప్రత్తిపాడు ( మనసులోమాట) నవంబర్ 15..** మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ ప్రత్తిపాడు మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి ఎల్ గోపీనాథ్ శనివారం ప్రత్తిపాడు సబ్ జైలు ను సందర్శించారు సబ్ జైలు లోని ఖైదీలకు అందుతున్న వసతులను వారికి అందిస్తున్న తినుబండారాల్లో నాణ్యతను గోపీనాథ్ పరిశీలించారు ఖైదీలకు అవసరమైన సౌకర్యాలు అన్ని సకాలంలో అందుతున్నాయా అని ఖైదీలను ఆయన అడిగి తెలుసుకున్నారు వంటశాల ను ఖైదీలు ఉండే గదులు తనిఖీ చేశారు ఖైదీలకు న్యాయ సేవాధికార సంస్థ ఏ విధంగా సహాయపడుతుంది అనే విషయాలను న్యాయ సేవా అధికార సంస్థ చైర్మన్ గోపీనాథ్ ఖైదీలకు వివరంగా వివరించారు సబ్ జైలు లో ఉన్న పిర్యాదుల పెట్టి తెరిపించి చూశారు పిర్యాదులు ఏమీ లేవని సంతృప్తి చెందారు ఈ కార్యక్రమంలోప్యానెల్ అడ్వకేట్ వెంకట శివన్నారాయణ సబ్ జైలు సిబ్బంది పాల్గొన్నారు.

## రాజా ది గ్రేట్

- అతడు "స్నేక్ మ్యాన్ "
- పాములు పట్టడం లో ఎవరైనా అతని తర్వాతే!



**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 15:** ఎవరికైనా చిన్న పురుగు కనిపించినా, ఎలుక కనిపించినా ఆమడ దూరం పరుగెడతారు. డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి గ్రామానికి చెందిన స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ తన 12 సంవత్సరా కెరీర్ లో సుమారుగా 15వేల పాములను పట్టుకున్నాడు. కోనసీమ లో ఇంట్లో గాని ఆఫీస్ లో గాని, పొలంలో గాని వ్యాపార సముదాయం లో గాని ఎక్కడ పాము కనిపించినా ఫోన్ గణేష్ వర్మకి రావాల్సిందే అనడం లో అతిశయం లేదు.కోనసీమ జిల్లా ముమ్మిడివరం, ఐ. పోలవరం, కాట్రేనికోన, తాళ్లరేవు, ఉప్పలగుప్తం, అమలాపురం, కొత్తపేట, రాజోలు వంటి మండలాల్లో స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ తెలియని వారు ఉండరు. చలి కాలం కావడం తో చలి కి తట్టుకోలేని పాములు వెచ్చటి ప్రదేశాలు వెతుక్కునే క్రమంలో ఈ శీతకాలం లో బయటకు ఎక్కువ వస్తాయని గణేష్ వర్మ పేర్కొన్నారు. రోజుకి దాదాపు 3 నుండి 5 పాములు పట్టుకుంటున్నాను అన్నారు. ముమ్మిడివరం మండలం లో ఈ వారం రోజుల్లో 6 పాములకి పైగా పట్టుకుని సురక్షిత ప్రాంతం లో విడిచిపెట్టినట్టు తెలిపారు



**ప్రపంచ వ్యాప్తంగా 1800 రకాల పాములు :**
పామును చూడగానే ఎవరైనా భయం తో వణికిపోతారు. అది విషపూరితమైనా, ప్రమాధికారి కాకపోయినా భయం అనేది అందరిలో కామన్. ఒక నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 1800 రకాల పాములు ఉన్నాయి. వీటిలో 60 జాతుల పాములు అత్యంత విషపూరితం. ఆ పాము కి సంబంధించిన ఒక్క చుక్క విషమైనా మనిషిని ఇట్టే బలిగొంటుంది. అయితే పాముల రక్షణ కోసం పాటు పడుతున్న కొందరిని మనం చూసే ఉంటాం. వీరు పాములు ఎక్కడ కనిపించినా వాటిని జాగ్రత్తగా పట్టుకొని ఊరికి దూరంగా అడవులలో సురక్షితంగా విడిచిపెడతారు.

**విషపూరిత పాములు పట్టుకొని :**
కోనసీమ జిల్లాలో స్వచ్ఛదంగా పనిచేస్తున్న స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ గత పుష్కర కాలంగా పాములను పట్టుకోవడం లో విశేష అనుభవం సంపాదించాడు. ఇప్పటి వరకూ విషపూరిత సర్పాలు నాగు పాము, రక్త పింజరి, గోధుమ త్రాచు, పరుగుడు పాము, కట్ల పాము, ఎర్ర కట్ల పాము, నల్ల కట్ల పాము, పొడ పాము వంటి పాములను సుమారుగా 15 వేలకి పైగా పట్టుకొని సురక్షితంగా తాళ్లరేవు మండలం కోరంగి అభయారణ్యం లో విడిచిపెడుతున్నాడు. 2013 నుంచి కోనసీమ నలు వైపులా ఎక్కడ పాము ఉందని ఫోన్ చేసినా స్వచ్ఛందంగా వెళ్లి పామును పట్టుకొని అక్కడ జంతువులకి, పక్షులకి, మనుషులకి ఎటువంటి ప్రమాదం రాకుండా రక్షణ కల్పిస్తాడు. అతను పాములను పట్టుకునే తీరును చూసిన అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు అతనిని " స్నేక్ మ్యాన్ " అని ముద్దుగా పిలుస్తారు.

**నదులు నుంచి విషపూరిత పాములు:**
కోనసీమ చుట్టూ గోదావరి, సముద్రం పరివాహక ప్రాంతం ఉండడం చేత నదులు నుంచి గ్రామాల్లోకి విషపూరిత పాములు వస్తుంటాయి. స్థానికంగా ఎవరికి పాము కనిపించినా వారు ఆ విషయాన్నీ స్నేక్ క్యాచర్ గణేష్ వర్మ కి తెలియజేస్తారు. ఈ సమాచారం అందుకోగానే పాము ఎక్కడ ఉంటే అక్కడికి వెళ్లి పామును ఎంతో చాక చక్యంగా ఒక డబ్బాలో బంధించి సురక్షిత ప్రాంతం లో వదిలిపెడతాడు.






**ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు ప్రశంసలు:**
ఈ జిల్లాలో విషపూరితమైన పాములను చంపకుండా చాక చక్యంగా ప్రాణాలకు తెగించి పట్టుకుని ఆ పాములను సూదూర ప్రాంతాలలో వొదిలి పెడుతున్న గణేష్ వర్మను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ మరియు ఉన్నతాధికారులు, జిల్లాలో ఉన్న రాజకీయ నాయకులు ప్రశంసలతో పాటు అవార్డులు కూడా ఎన్నో ఎన్నెన్నో వరించాయి

**నాకు వన్య ప్రాణులు అంటే ఇష్టం:**
గత 12 ఏళ్లుగా స్వచ్ఛదంగా ఈ సేవా కార్యక్రమం చేస్తున్నాను. అధికారులు గుర్తించి నాకు గౌరవ భృతి ఇప్పించవలసింది గా కోరుకుంటున్నాను.

పాములు కారణం గా పర్యావరణం కి ఎంతో మేలు జరుగుతుంది. పాములు సంచరించే ప్రదేశాల్లో మనం ఇల్లులు నిర్మాణం చేసుకోవడం కారణం గా అవి జనావాసల్లోకి వస్తున్నాయి. అవి ఉండే ప్రాంతాలను మనిషి నాశనం చేస్తున్నాడు. కావున అధికారులు అటవీ ప్రాంతాలను సంరక్షణ చేసి మూగ ప్రాణాలను కాపాడాలి.



మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



ఎంపీ పురందేశ్వరికి మోడరన్ ఫౌండేషన్

## ప్రజా బంధు పురస్కారం

**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 15..** రాజమహేంద్రవరం ఎంపీ, దగ్గుపాటి పురందేశ్వరికి రామచంద్రపురం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి.రావు శనివారం మోడరన్ ఫౌండేషన్ తరపున అనకాపల్లి బిజెపి ఇంచార్జ్ కర్రి చిట్టిబాబు సమక్షంలో ప్రజాబంధు పురస్కారాన్ని అందజేసారు. ఈ సందర్భంగా జి.వి రావు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్.టి.రామారావు కుమార్తెగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తన వాణి వినిపించిన ఎంపీ పురందేశ్వరి తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. మోడరన్ ఫౌండేషన్ తరపున ఎంపీ పురందేశ్వరికి పురస్కారం అందజేయడం ఆనందంగా ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా జి. వి. రావుతో ఎన్టీఆర్ ట్రస్టుకు గల అనుబంధాన్ని ఎంపీ పురందేశ్వరి గుర్తుతెచ్చుకున్నారు. అనంతరం ఎంపీ పురందేశ్వరి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యాప్తికి విశేషమైన కృషి చేస్తున్న మోడరన్ విద్యాసంస్థల అధినేత జి.వి. రావు పలువురికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు . విద్యారంగంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో జి.వి రావు మోడరన్ ఫౌండేషన్ తరపున పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా మోడరన్ ఫౌండేషన్ తరపున త్వరలో ప్రారంభించనున్న యూనివర్సల్ సింగిల్ ఫ్యామిలీ హ్యూమానిటీ క్లబ్ వివరాలను జి.వి.రావు ఎంపీ పురందేశ్వరికి వివరించారు. హ్యూమానిటీ క్లబ్ కు సంబంధించి ప్రతి విషయాన్ని ఎంపీ పురందేశ్వరి ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారని రావు తెలిపారు. మంచి సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని జి. వి.రావును ఎంపీ పురందేశ్వరి ఈ సందర్భంగా అభినందించారన్నారు. అలాగే గత నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యేకించి బాలిక విద్యా వ్యాప్తికి మోడరన్ విద్యాసంస్థలు చేస్తున్న కృషి హర్షణీయమని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు.

## ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ అభినందనీయుడు



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 15..** రోడ్డు ప్రమాద సమయంలో క్షతగాత్రులకు తక్షణ వైద్య చికిత్స అందించే లక్ష్యంతో ట్రామా కేర్ సెంటర్ లను ఏర్పాటు చేయనున్న కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ అభినందనీయులని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ శనివారం పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల్లో మంచి రోడ్ల నిర్మాణం జరిగి విశాలంగా ఉండటంతో హద్దు మీరి వేగంతో ప్రయాణించడం, మత్తు పానీయాలు స్వీకరించడం, అలసట, సెల్ఫోన్ లో మాట్లాడుతూ వాహనాలను నడపడంతో నిత్యం ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అదీగాక జాతీయ రహదారులపై పాదచారి వంతెనలు, అండర్ పాస్ లు, సర్వీస్ రోడ్లు తగినంత లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణాలన్నారు .మొత్తం రోడ్లలో జాతీయ రహదారిపైనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఈ ప్రమాదాల్లో గాయాలపాలై వారికీ సకాలంలో వైద్య చికిత్స అందక పలువురు విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని అన్నారు. దేశంలో వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతుండడం తో సుప్రీంకోర్టు కూడా తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిందన్నారు. మైనర్లు ఇష్టారాజ్యంగా వాహనాలు నడుపుతూ తమతో పాటు ఇతరులను కూడా ప్రమాదాలకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత గోల్డెన్ అవర్ కాలం లో బాధితులకు వైద్య చికిత్స అందించి విలువైన ప్రాణాలు కాపాడవచ్చు అన్నారు. ఆ దిశగా కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ పార్లమెంటు పరిధిలో జాతీయ రహదారుల వెంబడి ట్రామా కేర్ సెంటర్లు ఏర్పాటు చేయడానికి సంకల్పించడం అభినందనీయ మన్నారు. తీవ్రమైన గాయాలు లేదా ప్రమాదాలకు గురైన రోగులకు అత్యవసర వైద్య సేవలు అందించే వైద్య సంరక్షణ కేంద్రాలే ట్రామా కేర్ సెంటర్లు అని అన్నారు. గాయపడిన రోగుల సంరక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన అత్యవసర విభాగాలే ఈ సెంటర్లు అన్నారు. ప్రత్యేక వైద్య సేవలతో ఈ సెంటర్లు అత్యవసర వైద్యం అందిస్తాయని అడబాల తెలిపారు.

# ఆదుకోడానికి మంచి మనసుంటే చాలు అని నిరూపించిన ఘటన

- అరుదైన వ్యాధికి గురైన చిన్నారి నిహార్ ఆరోగ్యం కుదుట పడాలి
- దాతల దృష్టికి తీసుకెళ్లిన సుభానికి, స్పందించిన నక్కా దేవికి అభినందనలు
- దాతృత్వం చాటుకున్న దాతలకు ధన్యవాదాలు
- చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే వాసు
- వైద్య ఖర్చులతో పాటు రెండు లక్షలు ఫిక్స్డ్ డిపాజిట్ పత్రం అందజేత
- సదరన్ సర్టిఫికెట్ వచ్చాక పెన్షన్ అందే ఏర్పాటు చేస్తానని హామీ



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి త్వరగా కోలుకోవాలని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆకాంక్షించారు. చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పారు. ఆదుకోవడానికి చొరవ చూపిన స్వచ్ఛంద సేవకుడు సుభానిని, దాతృత్వం చూపిన దాతలను ఎమ్మెల్యే వాసు అభినందించారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే వాసు తెలియజేస్తూ.. నిహార్ అనే చిన్నారి బ్రెయిన్ లో నీరు చేరడం (హైడ్రో సీఫెలిస్) అనే అరుదైన వ్యాధి బారిన పడ్డాడని తెలిపారు. చిన్నారి తండ్రి డ్రైవర్ గా పనిచేస్తున్నాడని, వైద్యం చేయించే ఆర్థిక స్తోమత లేకపోవడాన్ని గమనించిన స్వచ్ఛంద సేవకుడు సుభాని ఈ నెల 6న సమస్య పూర్వాపరాలు వివరిస్తూ సాయం అందించాలని కోరుతూ సామాజిక మాధ్యమాల్లో వీడియో అప్లోడ్ చేశాడని, దాంతో వదాన్యులు స్పందించటంతో మూడు లక్షల రూపాయలు సమకూరిందని వివరించారు. హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి ట్రీట్మెంట్ కి సొమ్ము తగ్గించేలా చూడాలని యువ నాయకుడు నక్కా దేవి వరప్రసాద్ ద్వారా తన దగ్గరకు రావటంతో హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడితే పెద్ద మనసుతో తగ్గించి వైద్యం అందించడానికి అంగీకరించారని తెలిపారు. వైద్యానికి ఒన్ టైం సెటిల్ మెంట్ కింద ట్రీట్మెంట్ ఛార్జీల కోసం లక్ష రూపాయలు జమ చేసి, మిగిలిన రెండు లక్షల రూపాయలు చిన్నారి పేరున ఫిక్స్డ్ డిపాజిట్ చేశారని తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారి తల్లిదండ్రులకు ఫిక్స్డ్ డిపాజిట్ సర్టిఫికెట్ ని ఎమ్మెల్యే వాసు అందజేశారు. ఇది గర్వపడే, సంతోషించే విషయమని ఎమ్మెల్యే వాసు అన్నారు. పెద్ద పెద్ద సంపనులున్నా సమస్య వస్తే స్పందించే గుణం ఉండదని అన్నారు. అయితే స్పందించడానికి చేతిలో ఏమీ ఉండనక్కర్లేదు.. మంచి మనసు ఉంటే, మంచి ఆలోచన ఉంటే ఎలాంటి వారినైనా ఆదుకోగలమని ఈ సంఘటన నిరూపించిందని ఆయన అన్నారు. సుభాని ఇప్పటికే పలు సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు కాలినడక విజయవాడ వెళ్లే భవానీ స్వాముల ఆకలి దప్పులు కూడా తీర్చడం చూశానని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఈ విధంగా మత సామరస్యాన్ని కాపాడే విధంగా కృషి చేస్తున్న సుభాని ఈ చిన్నారి విషయంలో స్పందించిన తీరు ఇందుకు సహకరించిన దాతలకు, అలాగే ఈ సమస్యను తన దగ్గరికి తెచ్చిన నక్కా దేవి వరప్రసాద్ ని అభినందిస్తున్నట్టు తెలిపారు. భవాని ఛారిటబుల్ ట్రస్టు ద్వారా విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే వాసు తెలిపారు. గతంలో ప్రతి రెండు నెలలకు ఒకసారి సాయం అందించేవాడినని, ఇప్పుడు ప్రతి 15 రోజులకు ఒక సారి ఇస్తున్నానని అన్నారు. నిహార్ కి మెరుగైన వైద్యం అంది, త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే వాసు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. సదరన్ సర్టిఫికెట్ వచ్చాక పెన్షన్ కూడా అందే ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. త్వరగా రికవరీ అవ్వాలని భగవంతుడిని ప్రార్థిద్దామని అన్నారు.

# ఆకట్టుకున్న గిరిజన బాలికల సాంస్కృతిక ప్రదర్శనలు

- వక్తృత్వ పోటీల్లో విజేతలకు కలెక్టరేట్‌లో బహుమతి ప్రదానోత్సవం
- ముగిసిన బిర్సాముండా 150వ జయంతి వేడుకలు





**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** భగవాన్ బిర్సాముండా 150వ జయంతి వేడుకల ముగింపు కార్యక్రమం శనివారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినులు, బాలికల కళాశాల వసతి గృహం -1, 2 విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. గిరిజన సంప్రదాయ నృత్యాలు, గీతాలు, కళారూపాలు కార్యక్రమానికి ప్రత్యేకమైన చైతన్యం తీసుకొచ్చాయి. జిల్లా కలెక్టరేట్‌లో 15 రోజుల పాటు నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను కైవసం చేసుకున్న ఆర్ రుచిత కుమారి, ప్రణిత, బీ దీప్తి ప్రియాలను సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా పీఎంఎస్ గర్ల్స్ హాస్టల్ - 2, రాజమహేంద్రవరం విద్యార్థినులు "మా గూడెం దింసా" 14 మంది కలసి చేసిన నృత్యం ఆకట్టుకుంది. గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాల, బొమ్మూరు విద్యార్థినులు "చెంచుబుడ్డి సాంగ్"ను 16 మంది, "తూర్పు కొండల సూర్యుడు" పాటను 12 మంది బృంద నాట్యాలు అలరించాయి. అలాగే పోస్ట్ మెట్రిక్ బాలికల వసతి గృహం-1, రాజమహేం ద్రవరం విద్యార్థినులు వివిధ ప్రాంతాల గిరిజన సంప్రదాయ వస్త్రధారణతో ఫ్యాషన్ షో, ర్యాంప్ వాక్‌తో పాటు నృత్య ప్రదర్శనలను ఆరుగురు విద్యార్థినులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ముఖ్య అతిథులు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు. గిరిజన విద్యార్థినుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక వేదికగా నిలుస్తున్నాయని ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి అన్నారు.

### కోనసీమ ను కబలిస్తున్న "ఆక్వా "సాగు

# భూగర్భ జలాలు కలుషితం

సీ ఆర్ జెడ్ పరిధిలో అక్రమ తవ్వకాలు - బీడులు గా మారిన పచ్చని పొలాలు





**ముమ్మిడివరం(మనసులో మాట) నవంబరు 15:** పచ్చని పంటలతో కళ కళలాడిన కోనసీమ లోని గ్రామాలు కళాహీనంగా మారుతున్నాయి. కోనసీమ లో సాగర తీరం వెంట దాదాపు 55 గ్రామాలున్నాయి. ఒక్కప్పుడు ఏ గ్రామానికి వెళ్లినా అక్కడ బావుల్లో చల్లని తాగునీరు దొరికేది. ఊరుమ్మడి చెరువులు, బావుల్లో స్వచ్ఛమైన తాగునీరు వొచ్చేది. ఇప్పుడు మానవ తప్పిదాలు కారణం గా ముమ్మిడివరం, ఐ. పోలవరం, కాట్రేనికోన, అయినవిల్లి, ఉప్పలగుప్తం, పి. గన్నవరం, అల్లవరం, రాజోలు, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లి మండలాల్లో సుమారుగా 130 గ్రామాలు ఉప్పు నీటి బారిన పడ్డాయి. కోనసీమ విస్తీర్ణం 1550.60 చదరపు కిలోమీటర్లలో దాదాపు 890 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కి ముప్పు వాటిల్లుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో 72 వేల ఆక్వా సాగు జరుగుతుంది. డా. బీ. ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా లో 48:ఎకరాలు ఆక్వా సాగు చేస్తున్నారు. పచ్చని పొలాలను, ఏటిగట్టు వెంబడి ఆక్వా చెరువులకు తప్పుడు ధ్రువీకరణ పత్రాలతో కొందరు వీటికి విధ్యుత్ రాయితీలు పొందుతున్నారు. ఆక్వా రంగాన్ని గాడిన పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చేపలు, రొయ్యల చెరువులకు లైసెన్స్ లు తీసుకోవడం తప్పనిసరి చేసింది. ఈ మేరకు శాసన సభ లో బిల్లును కూడా సభ్యులు ఆమోదం తెలిపారు.

**ఉప్పు నీటి లోనా:**

మంచి నీటి చెరువులు పేరిట అనుమతులు తీసుకొని ఉప్పు నీటిలో రొయ్యలు సాగు సాధారణమైపోయింది. తీర ప్రాంతాల్లో సుమారు 15-20 శాతం లవణ సాంద్రత, వరి చేలను చెరువులు గా మార్చిన చోట 4-8 శాతం నీటి లవణీయత ఉండేలా బోర్ల ద్వారా భూగర్భ జలాలను వెలికితీసి సాగు చేస్తున్నారు. రికార్డు లలో ఎక్కువ శాతం మంచి నీటి చెరువులు గా చూపిస్తున్నారు

**అనుమతులు లేకుండానే:**

మండల, జిల్లా స్థాయి కమిటీలు అనుమతి లేకుండానే నాయకులు అధికారుల అండతో చెరువులు తవ్వకాలు జరిగిపోయాయి. నాన్ ఆక్వా జోన్ ల పరిధిలోనూ అధికంగా ఉన్నాయి. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో సుమారుగా 25 వేలు ఎకరాల్లో రిజిస్ట్రేషన్ కాని చెరువులు ఉన్నాయి. ప్రస్తుత బిల్లు ప్రకారం వీటికి రాయితీలు పొందలేరు.

**సీ.ఆర్.జెడ్ నిబంధనలకు తూట్లు:**

జిల్లా ఆక్వా సాగులో సీ. ఆర్. జడ్ నిబంధనలకు పూర్తిగా తూట్లు పడ్డాయి. ఈ నిబంధనలు ప్రకారం ఏటిగట్ల మధ్య సాగు చేయకూడదు. కానీ చాలా చెరువులు ఏటి గట్లు పక్కనే ఉన్నాయి. ముమ్మిడివరం, అయినవిల్లి, మండలం లో ఏటిగట్లు ఆనుకొని వేల ఎకరాల్లో అక్రమ ఆక్వా చెరువులు ఉన్నాయి. ఐ. పోలవరం, అల్లవరం, మామిడికుదురు, కాట్రేనికోన, మలికిపురం, సఖినేటిపల్లి తదితర మండలాల్లోని గోదావరి రక్షణ గట్టు మధ్య లంక భూములు రొయ్యల చెరువులు గా మారిపోయాయి. వీటి వల్ల వరదలు సమయంలో ఏటి గట్టు కోతకు గురై రక్షణ గట్టుకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంది.సీ ఆర్ జడ్ లోపల తవ్వకాలకు నిబంధనలు ఒప్పుకోవు. తుని నుంచి అంతర్వేది వరకూ వేల ఎకరాల్లో ఈ తంతు సాగుతోంది



## దువ్వూరి త్యాగం నేటి తరానికి తెలియాలి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు దువ్వూరి సుబ్బమ్మ త్యాగం నేటి తరానికి తెలియాలని కడియం ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్ అన్నారు. శనివారం రాజమహేంద్రవరం రూరల్ కడియంలో దువ్వూరి సుబ్బమ్మ 145వ జయంతి మహోత్సవం కమిటీ అధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దువ్వూరి సుబ్బమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ వీవీఎస్ ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో జైలుకు వెళ్లిన తొలి తెలుగు మహిళ దువ్వూరి కడియం గ్రామస్థురాలు కావటం మనందరికీ ఎంతో గర్వకారణమని అన్నారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తన యావదాస్తిని స్వాతంత్ర్య ఉద్యమం కోసం వెచ్చించి సుబ్బమ్మ అనేక సార్లు జైలుకెళ్లారన్నారు. బ్రిటీష్ బలగాకు ఎదురొడ్డి పోరాడిన ధీశాలి సుబ్బమ్మ అని..అందుకే ఆమెను గాంధీ దేశ బాంధవిగా కొనియాడారని అన్నారు. ప్రముఖ న్యాయవాది తోరాటి వసంతరావు మాట్లాడుతూ సుబ్బమ్మ ఉద్యమ స్ఫూర్తిని నేటి తరం మహిళలు అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు చిక్కాల ఈశ్వరరావు, రైతు నాయకుడు బోణం సత్యనారాయణ, తెలుగు పండితుడు దేవవరపు నీలకంఠరావు, బొర్రా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జాంపేట శివాలయంలో ఏకాదశ రుద్రాభిషేకం

- లక్ష బిల్వార్చన, సహస్ర కుంకుమార్చన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** :కార్తీక మాసాన్ని పురస్కరించుకుని జాంపేట శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి రుద్రాభిషేకం, లక్షబిల్వార్చన, సహస్ర కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ శిష్య బృందం పెండ్యాల చంద్రశేఖర్, చావలి రామ్మూర్తిశర్మతో పాటు ఇందుకూరి రామరాజు, పారుపూడి సత్యనారాయణ ఈ కార్యక్రమం జరిపించగా, కొంతమూరులోని ప్రసిద్ధ వల్లభ గణపతి ఆస్థాన పురోహితులు, రాజేశ్వరశర్మ, మల్లేశ్వరశర్మ బృందం, జాంపేట శివాలయం ప్రధాన అర్చకులు కొడమంచిలి కామేశ్వరరావు, ఆదిత్య శర్మ పూజా కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మేయరు ఆదిరెడ్డి వీర రాఘవమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవస్థానం కమిటీ చైర్మన్ దాసరి గురునాధరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వీ సత్యనారాయణ మూర్తి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పెండ్యాల చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్తీక మాసంలో శివాభిషేకం గొప్పదని వివరించారు. ఈ నెల 27 నుంచి జనవరి 25 వరకు ఋషి పీఠం ఆధ్వర్యంలో నగరంలోని హిందూ సమాజంలో సామవేదం షణ్ముఖశర్మ మహాభరత ప్రవచన యజ్ఞం నిర్వహిస్తారని తెలిపారు.

## గోవింద నామస్మరణతో మారుమరోగిన వాడపల్లి





**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 15..** కోనసీమ తిరుమల గా పేరుగాంచిన వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయం శనివారం భక్తుల గోవింద నామ స్మరణతో మారు మ్రోగింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనానికి వేకువజాము నుండి భక్తులు తన ఏడు ప్రదక్షిణాల మొక్కులు తీర్చుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ సహాయ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు భక్తులకు సౌకర్యార్థం ఏర్పాట్లు పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సులచే కొత్త వంతు దగ్గర నుండి వృద్ధులు వికలాంగులను వాహనాలపై ఆలయ వద్దకు తరలించారు. ప్రముఖ ఛానల్ లో మేనేజింగ్ ఎడిటర్ గా పనిచేస్తున్న వెల్లలచెరువు రజినీకాంత్ తన కుటుంబ సభ్యులతో స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఉచితంగా ప్రసాదాన్ని ఆలయ సిబ్బంది అందజేశారు. వాహనాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా స్థానిక ఎస్సై రాము ఆధ్వర్యంలో ట్రాఫిక్కును క్రమబద్ధీకరించారు. సాయంత్రం ఆలయంలో పలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు.

## అగ్ని ప్రమాదం వల్ల దగ్ధమైన ఇంటిని పరిశీలించి, బాధితులను పరామర్శించిన వైసిపి జిల్లా అధ్యక్షుడు చిర్ల జగ్గిరెడ్డి



**ఆత్రేయపురం (మనసులో మాట) నవంబర్ 15..** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం మెర్లపాలెం గ్రామంలో తెల్లవారుజామున ములగలేటి వెంకన్న,ములగలేటి సంతోషం, కొమ్మరసుబ్బలక్ష్మి ఇల్లు అగ్ని ప్రమాదంలో దగ్ధమైన ఇళ్లను వైసీపీ జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి బాధితులను పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబానికి మానవతా దృక్పథంతో సహాయం చేస్తూ ఇరువురి కుటుంబాలకు మొత్తం 50 కేజీల బియ్యం , రూ10 వేలు నగదు అందజేశారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పుతూ, చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ తరఫున ఎల్లవేళలా అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## ఘనంగా టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గంగినేని చిన్న జన్మదిన వేడుక

**పల్నాడు, (మనసులో మాట) నవంబర్ 15 :** పెదకూరపాడు నియోజకవర్గ తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షులు, పెదకూరపాడు మండల తెలుగు యువత క్రియాశీలక నాయకులు లింగంగుంట్ల గ్రామానికి చెందిన గంగినేని వెంకటేశ్వర్లు(చిన్న) జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా చిన్న పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు... పెదకూరపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రిలో రోగులకు వైద్య సేవలు, మందులు పంపిణికి వీలుగా ఓపి చీటీలు, స్టేషనరీ ని సమకూర్చారు. వైద్య సేవలు పొందెందుకు వచ్చిన రోగులు, ఇన్ పేషెంట్లకు పండ్లు, రొట్టె పంపిణీ చేశారు. లింగంగుంట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్యా సామగ్రి ని పంపిణీ చేశారు. ఆసుపత్రిలో స్టేషనరీ అందించిన గంగినేని చిన్నాకు వైద్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ అంద్ర ప్రసాద్ శాలువాతో సత్కరించారు... కేకును ఏర్పాటు చేసి చిన్నా చేత కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు... కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు వడ్లమూడి చిన్న, తెలుగు యువత నాయకులు మేదరమెట్ల సౌమిత్ చౌదరి, పెదకూరపాడు మండల తెలుగు యువత నాయకులు గల్లా శివ, ఏటుకూరి అరవింద్, బోడపాటి నాని తదితరులు ఉన్నారు...

## మతసామరస్యాన్ని నిలబెట్టిన నగర పాలక సంస్థ అధికారులకు ధన్యవాదాలు..

**- దేశభక్తి పేరుతో కొంత మంది నాయకుల ఆగడాలను వ్యతిరేకించండి..**
**- నగర ప్రజలకు సిపిఎం విజ్ఞప్తి**



**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 15..** దేశభక్తి పేరుతో ప్రజలను విభజించే ఎత్తుగడలు వేస్తున్న కొంతమంది బీజేపీ నాయకుల ఆగడాలను నగర ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం కాకినాడ నగర కమిటీ విజ్ఞప్తి చేసింది. మత సామరస్యాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించిన నగరపాలక సంస్థ అధికారులకు సిపిఎం నగర నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు శనివారం మధ్యాహ్నం గాంధీనగర్ పార్క్ వద్ద మీడియాతో మాట్లాడారు. 1923 లో కాకినాడ లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహాసభలకు అధ్యక్షతన వహించిన మహ్మద్ అలీ పేరు మీద గాంధీ నగర్ పార్క్ దక్షిణం రోడ్ గత చాలా కాలంగా వాడుకలో ఉందన్నారు. ఇటీవల వందేమాతరం పేరుతో కొంతమంది బిజెపి నాయకులు మహ్మద్ అలీ పేరుతో ఉన్న బోర్డ్ ను తొలగించి వందేమాతరం మార్గ్ అనే బోర్డు ఏర్పాటు చేయడం సమంజసంగా లేదని సిపిఎం నగర పాలక సంస్థ అధికారులకు విన్నవించడం జరిగిందన్నారు. బిజెపి ని నడిపిస్తున్న ఆర్ఎస్ఎస్ పుట్టక ముందే కాకినాడ లో జాతీయ కాంగ్రెస్ మహాసభలు జరిగాయన్నారు. దేశభక్తి కి స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తికి కాకినాడ కీలకంగా ఉందన్నారు. నాడు కాంగ్రెస్ మహాసభల సందర్భంగా జరిగిన ర్యాలీలో జగన్నాథపురం ఏసు వారి వీధిలో కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ అలీ నమాజ్ చేసుకోవడానికి ఆ వీధిలో ఒక హిందూ కుటుంబం ఆశ్రయం కల్పించి మత సామరస్యాన్ని చాటారని చరిత్ర చెబుతోందన్నారు. అదే విధంగా వందేమాతరం జాతీయ గేయమని జనగణమన జాతీయ గీతమని అందరికీ తెలిసిందేనన్నారు. నగర పాలక సంస్థ కౌన్సిల్ తీర్మానం లేకుండా ఎవరిష్టం వచ్చినట్లు వారు వీధుల పేర్లు మార్చే అవకాశం లేదన్నారు. సేవలకు దాతలకు నిలయమైన కాకినాడ దేశభక్తి మతసామరస్యం లో కూడా ముందు వరుసలో ఉందన్నారు. బిజెపి నాయకులు ఏర్పాటు చేసిన బోర్డు ను తొలగించి మత సామరస్యానికి విఘాతం కలిగించే చర్యలను అరికట్టిన నగర పాలక సంస్థ అధికారులకు సిపిఎం నగర కమిటీ ధన్యవాదాలు తెలియ చేస్తోందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రజలను విభజించే విధంగా వ్యవహరిస్తున్న కొంత మంది బిజెపి నాయకుల ఎత్తుగడలను నగర ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం విజ్ఞప్తి చేస్తోందన్నారు. పలివెల వీరబాబు తో పాటు మలక వెంకటరమణ, మేడిశెట్టి వెంకటరమణ లు కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## శ్రీబాణేశ్వర స్వామి వారికి లక్ష బిల్వార్చన, భారీ వనసమారాధన



**ఐ.పోలవరం (మనసులో మాట) నవంబర్ 15..** ఐలాండ్ శైవక్షేత్రాల్లో పురాణాల్లో సైతం ప్రసిద్ధిగాంచిన బాణాపురంలో సాక్షాత్తు శ్రీరాముడుచే ప్రతిష్టించబడి నట్టుగా పిలవబడే శ్రీ పార్వతీ సమేత శ్రీ బాణేశ్వర స్వామి వారికి కార్తీక మాసం ఏకాదశి శనివారం మహా పర్వదినం కావడంతో మండల టిడిపి మాజీ అధ్యక్షులు రాయపురెడ్డి నీలకంఠేశ్వరరావు కుటుంబ సభ్యులచే లక్ష బిల్వార్చన, భక్తులకు భారీ అన్న సమారాధన కార్యక్రమం వేలాదిమంది భక్తుల సమక్షంలో వైభవంగా జరిగింది. నీలకంటేశ్వరావు, శ్రీమతి సావిత్రి దంపతులతో పాటు నీలకంఠేశ్వరరావు సోదరుడు ధనబాబు, శ్రీమతి భానుమతి దంపతుల పీటలపై కూర్చుని శ్రీ బాణేశ్వర స్వామి వారికి లక్ష పత్రి పూజ మహోత్సవం కార్యక్రమం%శ్రీశీ% పాల్గొని వైభవంగా జరిపారు. అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని శివనామ స్మరణలతో తన్మయత్వం పొందారు. బాధిస్థాయిలో కార్తీక వన సమారాధనను పెద్దపెట్టిన భక్తులకు ఏర్పాటు చేశారు. శ్రీ బాణేశ్వర స్వామి వారికి ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ ఉమా గౌరీశంకర్ ఆధ్వర్యంలో పలువురు పురోహితులు పండితులు పాల్గొని శైవ శాస్త్ర ప్రకారం సాంప్రదాయంగా శ్రీ బాణేశ్వర స్వామి వారికి పలు ద్రవ్యాలతో పాటు అభిషేకాలు, యాగాలు, లక్షపత్రి పూజ, ఆవుపాలతో అభిషేకాలు విశేష అర్చనలు పూజా మహోత్సవం జరిపారు. శ్రీపార్వతి అమ్మవారికి విశేష కుంకుమార్చన చేశారు. ప్రభుత్వ శాసనసభ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు), మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గుత్తుల సాయి, రాష్ట్ర తెలుగు యువత నేత దాట్ల పృథ్వీరాజ్, ముమ్మిడివరం నియోజకవర్గ తెలుగులో అధ్యక్షులు కాకర్లపూడి రాజేష్ వర్మ, మండల టి.డి.పి అధ్యక్షులు సాగిరాజుసూరిబాబు రాజు పలువురు శ్రీ బాణేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు జరిపారు. నీలకంతేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగే లక్ష బిల్వార్చన మహోత్సవాన్ని తిలకించారు. కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొని సంహభక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమానికి ఐలాండ్ పరిసర ప్రాంతాలు ఉండే కాకుండా కోనసీమ జిల్లా నలుమూలల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అన్న సమారాధనలో పాల్గొన్నారు. టిడిపి నాయకుడు నీలకంటేశ్వరరావు బావగారు అయిన ప్రముఖ పారిశ్రామికవేత్త నల్లా సూర్యప్రకాశరావు, హైమావతి, మాజీ సర్పంచ్ శ్రీమతి రాయపురెడ్డి సావిత్రి, రాయిపు రెడ్డి ధన బాబు గురు స్వామి, శ్రీమతి భానుమతి తోబాటు ఐ. పోలవరం నీటి సంఘం అధ్యక్షులు రాయపురెడ్డి స్వామి నాయుడు, శ్రీ బాణేశ్వర స్వామి ఆలయ మాజీ చైర్మన్ పిల్లా గోపాలకృష్ణ, జనసేన నాయకులు దేవు రాంబాబు, అధికారులు, అనధికారులు, ప్రముఖులు పలువురు మహిళా భక్తులు విశేషంగా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా సహకార బ్యాంకులు పనిచేయాలి

**విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్ మానం ఆంజనేయులు**



**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 15..** ప్రజాస్వామ్య సూత్రాలకు అనుగుణంగా సమాజంలో జరుగుతున్న మంచి చెడులను పరిశీలిస్తూ సహకార బ్యాంకులు ముందుకు సాగాలని సహకార వేత్త, విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే మానం అంజనేయులు అన్నారు. పట్టణంలోని చెలికాని రామారావు స్మారకభవనంలో శనివారం జాతీయ సహకార వారోత్సవాలు సందర్భంగా విశాఖపట్నం కో ఆపరేటివ్ బ్యాంకు ఆధ్వర్యంలో సహకార సదస్సును నిర్వహించారు. బ్యాంకు డైరెక్టర్ చెలికాని కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు ముఖ్యతిథిగా హాజరైన ఆంజనేయులు మాట్లాడుతూ కో ఆపరేటివ్ బ్యాంకులకన్న మందు సమాజంలో ప్రజల మధ్య సహకారం ఉందన్నారు. సహకార సంఘ సభ్యులే యజమానులని, పాలకవర్గం నీతిగా ఉండాలని సూచించారు. డిపాజిట్ దారుల కంటే అప్పు తీసుకున్న వారు బ్యాంకుకు ముఖ్యమన్నారు. బ్యాంకు లీగల్ అడ్వైజర్ వి గోపాలరావు, బ్యాంకు జోనల్ మేనేజర్ ఠాగూర్, సీపీఐ నాయకులు పి రాము వివిధ సహకార సం ఘాల అధ్యక్షులు, సభ్యులు బ్యాంకు ఖాతాదారులు, పాల్గొన్నారు.

## డీఎంహెచ్ఓ కార్యాలయంలో సా.సా. కార్యక్రమం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే 'స్వచ్ఛ ఆంధ్ర %-% స్వచ్ఛ భారత్' (సాసా) పరిశుభ్రత కార్యక్రమాన్ని శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో విస్తృతంగా నిర్వహించినట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కే వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్యాలయ పరిసరాల్లోని చెత్త, వ్యర్థాలను సేకరించి నిర్విరామంగా తొలగించడం, మొక్కల సంరక్షణ, మరుగుదొడ్ల శుభ్రత, ఆవరణ పరిశుభ్రత వంటి పనులను సిబ్బంది సహకారంతో చేపట్టినట్లు ఆయన వివరించారు. జిల్లాలోని 31 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,15 పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో కూడా ఇదే కార్యక్రమాన్ని సమగ్రంగా అమలు చేసి, పారిశుధ్యానికి సంబంధించిన పనులన్నింటినీ సంబంధిత యాప్‌లో అప్‌లోడ్ చేసినట్టు డాక్టర్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల థీమ్‌గా సామూహిక పరిశుభ్రత, బహిరంగ మల -మూత్ర విసర్జన నిర్మూలన, అలాగే వ్యక్తిగత పరిశుభ్రత-ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ముఖ్య లక్ష్యంగా తీసుకుని అన్ని కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహించామన్నారు. సిబ్బందితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడంతో పాటు, విభాగాల వారీగా నిర్దిష్ట ప్రాంతాలను అప్పగించి పర్యవేక్షణ కొనసాగించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. తరువాత కార్యాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలతో కలిసి సాసా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ జే సంధ్య, డీపీఎంఓ డాక్టర్ శ్రీవల్లి, డాక్టర్ షమ్మి, యూఐపీ ప్రోగ్రామ్ ఆఫీసర్, జిల్లా ఏపీడీ మాలజిస్ట్ బీ సుదీర్ బాబు, డిప్యూటీ డీఈఎంఓ పీ సత్యవతి, సిబ్బంది పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ నిర్వహించిన పల్నాడు జిల్లా పోలీసులు



**పల్నాడు, నవంబర్ 15,(మనసులో మాట):** జిల్లా వ్యాప్తంగా "స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్" కార్యక్రమం పల్నాడు పోలీసులు అధికారులు సిబ్బంది నిర్వహించారు.పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు, పర్యావరణ పరిరక్షణ కోసం నిర్వహించబడుతున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం నందు.. పోలీసు అధికారులు సిబ్బంది కలిసి శ్రమదానం చేసి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోపల , ఆవరణల లోనూ పరిసరాలను పరిశుభ్రం చేసి పిచ్చి మొక్కలను తొలగించారు.మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు పోలీసు అధికారులకు, సిబ్బంది కి సూచించారు.పోలీసు ప్రధాన కార్యాలయం నందు జరిగిన ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ ఆర్.ఐ ఎల్.గోపీనాథ్, పోలీస్ స్టేషన్ అధికారులు, ఏ.ఆర్ సిబ్బంది,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడ 44 వ డివిజన్ లో కోటి సంతకాల సేకరణ

**కార్యక్రమంలో పాల్గొన్న వై ఎస్ ఆర్ పార్టీ బి సి సెల్ జిల్లా అధ్యక్షుడు అల్లి రాజబాబు**



**కాకినాడ (మనసులో మాట )నవంబర్ 15..** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాల మేరకు కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి సూచన తో స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నుండి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చేవరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో 12 మెడికల్ కాలేజీలు మాత్రమే ఉండేవి. గత ఏ ప్రభుత్వం వైద్య విద్యపై దృష్టి పెట్టలేదు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత రెండు సంవత్సరాలు కరోనాలో పోయినా వారు పేద బడుగు బలహీన వర్గాలకు వైద్యం వారి పిల్లలకు వైద్య విద్య అందాలనే విషయం పై దృష్టి పెట్టి 17 మెడికల్ కాలేజీలు కట్టిస్తే రాష్ట్రం లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా వ్యతిరేక పాలనలో భాగంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎంతో ముందు చూపుతో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీలను కమీషన్లకి కక్కుర్తి తో వారి అనుయాయులకు లబ్ధి చేకూర్చే ఉద్దేశంతో పి.పి.పి విధానంలో ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ బడుగు బలహీన వర్గాల పిల్లల వైద్య విద్య కలను వీటికి అనుబంధంగా ఏర్పడే గవర్నమెంట్ ఆసుపత్రులలో పేదలకు అందే వైద్యాన్ని పై వర్గాల వారికి దూరం చేయాలని ఉద్దేశ పూర్వకంగా చేస్తున్న కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను కోటి సంతకాల సేకరణ ద్వారా నిరసన తెలియజేయాలని నిర్ణయంలో భాగంగా 44 వార్డులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు కాకినాడ స్మార్ట్ సిటీ మాజీ చైర్మన్ అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాష్ట్ర బీసీ జేఏసీ కో కన్వీనర్ అల్లి రాజబాబు పాల్గొని కోటి సంతకాలు సేకరణ కార్యక్రమం లో పాల్గొన్నారు.



## విద్యార్థులకు చిత్ర లేఖన పోటీ

**-ఇన్నీస్ పేట శాఖ గ్రంథాలయంలో..**

**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** స్థానిక ఇన్నీస్ పేట శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలు రెండవ రోజు శనివారం ఓల్డ్ టౌన్ స్కూల్ హెచ్ఎం చిత్ర లేఖనం పోటీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీటీ కళాశాల ఎకనామిక్స్ లెక్చరర్ డాక్టర్ వై ప్రభాకర రావు మాట్లడుతూ గ్రంథాలయాల ప్రాముఖ్యత, వాటి ఉనికి తెలియజేయడమే గ్రంథాలయ వారోత్సవాల లక్ష్యం అని అన్నారు. విద్యార్థులకు విజ్ఞాన దాయక పోటీలు నిర్వహించడం చాలా ఆనందమన్నారు. వీటీ కళాశాల ఇంగ్లీషు లెక్చరర్ నల్లి రవి కుమార్ మాట్లాడుతూ గ్రంథాలయంలో కంప్యూటర్ సౌకర్యం ఉందని, ప్రతీ విద్యార్థి డిజిటల్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఓల్డ్ టౌన్ స్కూల్ హెచ్ఎం జయ సూర్య మాట్లాడుతూ గ్రంథాలయంలో మెంబర్ షిప్ తీసుకుని పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని తెలిపారు. తదనంతరం బాల సాహిత్యానికి సంబంధించి పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేశారు. జూనియర్స్ కు పండుగలు, సీనియర్స్ కి ఆపరేషన్ సింధూర్ చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. భాష్యం, ఓల్డ్ టౌన్, మహావీర్, వీటీ కాలేజీ, మెగా కాలేజీ విద్యార్థులు 70 మంది పాల్గొన్నారు. ఇన్నీసు పేట శాఖా గ్రంథాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వానపల్లి శ్రీ రామ చంద్రమూర్తి, పాలవలస బాబ్జీ, రాజమహేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు శిరిపురపు రమేష్, సెంట్రల్ బ్యాంకు విశ్రాంత ఉద్యోగులు ఎన్ సీతాపతి, సీహెచ్ దేవశ్రీ, ఐ సుబ్రహ్మణ్యం, లైబ్రేరియన్ శ్రేదేవి తదితరులు, వివిధ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ట్రస్టు నిర్వాహకులు విద్యార్థులకు స్నాక్స్ పంచిపెట్టారు.

## స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ కార్యక్రమం లో పాల్గొన్న కలెక్టరేట్ అధికారి ఎఓఎస్ రామ్మోహన్ రావు





**కాకినాడ( మనసులో మాట) నవంబర్ 15..** రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ కార్యక్రమం శనివారం ఉదయం కాకినాడ కలెక్టరేట్ లో జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు పౌరసరఫరాల వయోజన విద్య వికాస శాఖ సంబంధించి ఉద్యోగులు పాల్గొని కార్యాలయ పరిసరాలను మరుగుదొడ్లను శుభ్రం చేశారు. నవంబర్ నెల మూడో శనివారం ఇతివృత్తం అయిన వ్యక్తిగత సమాజ, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ఏవో ఎస్ రామ్మోహన్ రావు అందరిచేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వికాస పీడీ కె. లచ్చరావు, పౌరసరఫరాల, వయోజన విద్య అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.


## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణ చేపట్టాలి

**- ఛలో కలెక్టరేట్ పోస్టర్ విడుదల -**



**ఏలేశ్వరం( మనసులో మాట )నవంబర్ 15..** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునఃరుద్ధరణ చేస్తామని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ శనివారం స్థానిక లారీ వర్కర్స్ కార్యాలయం వద్ద నవంబర్ 20 ఛలో కలెక్టరేట్ పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగాఎ.పి బిల్డింగ్ %డ%అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కార్యదర్శి రొంగల ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికులకు తీరని అన్యాయం జరిగిందని సంక్షేమ బోర్డు పథకాలు నిలుపుదల చేస్తూ 1214 మెమోని తీసుకొచ్చి భవన కార్మికులకు తీరని అన్యాయం చేశారని ఈ సందర్భంగా అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే సంక్షేమ బోర్డు పథకాలు పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని ప్రభుత్వం వచ్చి సంవత్సరం ఆరు నెలలు పూర్తవుతున్న సంక్షేమ బోర్డు పథకాలు ఊసే లేదని పలుసార్లు మంత్రులను కలిసిన ఎటువంటి స్పందన లేదని ఈ సందర్భంగా అన్నారు తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్ క్లైములు విడుదల చేసి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని అలాగే భవన నిర్మాణ కార్మిక కార్మికులు 50 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని,ఇళ్ళు కట్టుకొనే లబ్ధిదారులకు లోన్లు విడుదల చేసి భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలని కోరుతూ జరిగే రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా కలెక్టరేట్ వద్ద ధర్నా కు జిల్లాలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల వర్కింగ్ కమిటీ కో-కన్వీనర్ ఉప్పలపు విజయకుమార్ రాజు,పాకలపాటి సోమరాజు పిల్ల రాంబాబు లింగంపల్లి నాగేశ్వరరావు జి.చక్రం బి.వీరబాబు సిహెచ్.రాజులమ్మ జి.లక్ష్మి జి.అప్పలరాజు లక్ష్మి వి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




## వృద్ధులను ప్రతీ ఒక్కరు గౌరవించాలి

### సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

**రామచంద్రపురం (మనసులో మాట) నవంబరు 15..** సమాజంలోని వృద్యాప్యంలో ఉన్నవారిని ప్రతీ ఒక్కరూ గౌరవించాలని, కన్న తల్లిదండ్రులను కళ్ళల్లో పెట్టుకుని చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక పాత బస్టాండ్ వద్ద శనివారం మండల లీగల్ సర్వీసెస్ కమిటీ ఆధ్వర్యంలో సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాగిరెడ్డి వెంకన్న అధ్యక్షతన న్యాయ అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా సీనియర్ సవిల్ జడ్జి వెంకటేశ్వరరావు విచ్చేసి మాట్లాడుతూ సీనియర్ సిటిజన్ యాక్ట్ పై అవగాహన కల్పించారు.. సీనియర్ సిటిజన్స్ హక్కులపై వారికి అర్థమైంది రీతిలో వివరించార. నిరాదరణకు గురైన సీనియర్ సిటిజన్స్ పిల్లలు తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనుకుంటే వారంతా చట్టం సహాయంతో తమ పిల్లలకు అన్యాక్రాంతం చేసిన ఆస్తులను సైతం తిరిగి పొందవచ్చన్నారు. సీనియర్ సిటిజన్స్ కోసం చట్టం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, నిరాదరణకు గురవుతున్న వృద్ధులంతా చట్టం సహాయం తీసుకుని న్యాయ సలహాలు పొందవచ్చునన్నారు. అనంతరం జడ్జి వెంకటేశ్వరరావు పాత బస్టాండ్ లో ఉన్న సుఖీభవ చారిటబుల్ ట్రస్ట్ ను సందర్శించారు. ఆ ట్రస్ట్ ప్రతిరోజు వృద్ధులకు, దివ్యాంగులకు భోజనం పెట్టడం వంటి సేవా కార్యక్రమాలను ప్రత్యక్షంగా వీక్షించిన సీనియర్ సివిల్ జడ్జి హర్షం వ్యక్తం చేశారు. ఈ ట్రస్ట్ కు ప్రభుత్వపరంగా చేయూతను అందించవలసిన అవశ్యకత ఉందని ఆయన వ్యాఖ్యానించారు. జడ్జి వెంకటేశ్వరరావును ట్రస్ట్ చైర్మన్ వెంకన్న ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్, మీడియేషన్ అడ్వకేట్స్ డి. సత్యనారాయణ, ఎన్వీ శేష్ కుమార్ బండి శ్రీనివాసరావు, మాగాపు అమ్మి రాజు, న్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### గొల్లప్రోలు – అన్నవరం మహా పాదయాత్ర

## రేపు ప్రారంభం

- సత్యనారాయణ స్వామి దర్శనార్థం పాదయాత్ర
- భక్తులకు ప్రత్యేక సేవలు




**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 15:** గొల్లప్రోలు పట్టణ పాత బస్టాండ్ సమీపంలోని వెలసినటువంటి శ్రీ విజయదుర్గ ఆలయం నుండి అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయం వరకు 4వ సంవత్సర మహా పాదయాత్ర కార్యక్రమం ఆదివారం ఉదయం 5:30 గంటలకు ప్రారంభమవుతుందని ఆలయ మహా పాదయాత్ర కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ మహా పాదయాత్ర ను భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ పుణ్యయాత్రను విజయవంతం చేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ మహా పాదయాత్ర కమిటీ సభ్యులు మాట్లాడుతూ...
కార్తీకమాసం సందర్భంగా లోకక్షేమం, రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, పంటలు పుష్కలంగా పండాలని ఆకాంక్షిస్తూ పిఠాపురం నియోజకవర్గ ప్రజలందరూ పాడిపంటలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఈ పాదయాత్ర ప్రతి యేటా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్టు నిర్వాహకులు తెలియజేశారు. అంతేకాకుండా మార్గమధ్యలో చేబ్రోలు వద్ద పాదయాత్రలో పాల్గొనే వారికి పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే జనసేన నాయకులు పెండెం దొరబాబు ఉదయం అల్పాహారాన్ని అందించనున్నారని తెలిపారు. అలాగే అన్నవరంలో మధ్యాహ్న భోజనాన్ని సాయిప్రియ సేవాసమితి అధ్యక్షులు, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారని, పాదయాత్ర అనంతరం అన్నవరం సత్యదేవుని ఆలయంలో భక్తులకు ప్రత్యేక దర్శనం సదుపాయం కల్పించనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు. దర్శనం అనంతరం అన్నవరం బస్టాండ్ నుండి భక్తులు తిరిగి గొల్లప్రోలు చేరుకునేందుకు ప్రత్యేక వాహనా సౌకర్యం కూడా కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి గంగధరరావు, మామిడాల సూరిబాబు, అక్కిరెడ్డి శ్రీనివాసు, గొల్లపల్లి చిన్న కొండలరావు, కీర్తి వెంకటరమణ, కూరాకుల చందర్రావు, తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయ పార్టీలకు అతీతంగా

## ఉభయ తెలుగు రాష్ట్రాల శెట్టిబలిజల వన సమారాధన

### - మంత్రి సుభాష్



**అమలాపురం (మనసులో మాట) నవంబరు 15..** శెట్టి బలిజ జాతి సమైక్యత నినాదంతో అమలాపురంలో కొంకాపల్లి సత్తెమ్మ తల్లి గుడి వద్ద నేడు జరిగే శెట్టిబలిజల 4వ కార్తీక వన సమారాధన ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి సుభాష్, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు, సంఘ పెద్దలు వాసంశెట్టి సత్యం, ఇతర సంఘ నాయకులతో కలిసి పరిశీలించారు. అనంతరం జరిగిన మీడియా ప్రతినిధుల సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలో ఈ వన సమారాధన నిర్వహిస్తున్నామని, ఇదే మా ఆహ్వానంగా భావించి ఉభయ తెలుగు రాష్ట్రాలకు సంబంధించిన శెట్టి బలిజ నాయకులు, సంఘీయులు ఆత్మీయ సమ్మేళనంకు హాజరుకావాలని కోరారు. కోనసీమ జిల్లా అల్లరి కేసులో అమాయకులను ఇరికించి నందుకు గాను ఈ వన సమారాధన కార్యక్రమం ఏర్పాటుకు నాంది పలికిందని అప్పట్లో శెట్టిబలిజ కులస్తుల యొక్క సంఘీభావం కోసం వన సమారాధన పెట్టడం జరిగిందన్నారు ఆరోజు పదివేల నుండి 20వేలు శెట్టిబలిజ కులస్తులు వస్తారని అంచనా వేస్తే 50,000 దాటి వచ్చారని ఒకరు మాట్లాడితే వాయిస్ అవుతుందని జన సమూహం మాట్లాడితే గర్జన అవుతుందని ఆ గర్జన విజయవాడ కు వినిపించి అమాయకులపై ఉన్న కేసులను ఎత్తివేయడం జరిగిందన్నారు. ఏడాదికి ఒకసారి నిర్వహించుకునే ఈ ఆత్మీయ సమ్మేళనానికి శెట్టిబలిజలు కుటుంబ సపరివార సమేతంగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. 2022 సంవత్సరంలో నిర్వహించిన వన సమారాధనకు 50 వేల మంది పైగా హాజరుకాగా, 2023 సంవత్సరంలో సుమారు లక్ష కు పైగా, 2024 లో లక్షా 50 వేలకు పైగా హాజరయ్యారన్నారు. ఈ ఏడాది సుమారుగా 2 లక్షలు మంది హాజరు అవుతారని అంచనా వేస్తున్నామన్నారు. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రతిష్టాత్మకంగా నిర్వహించుకునే ఈ కార్యక్రమానికి జాతి సంఘీయులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఆత్మీయ కలయికకు తెలుగు రెండు రాష్ట్రాల నుంచి సుమారు 300 బస్సులు, పెద్ద ఎత్తున కార్లలో తరలివస్తున్నట్లు చెప్పారు. శెట్టిబలిజ సంఘీయుల ఉద్ధరణ కోసం శెట్టిబలిజ యాక్షన్ ఫోర్స్(%బాూఖీ%) స్థాపించడం జరిగిందన్నారు. అట్టడుగున ఉన్న సంఘాలను ఆదుకునేందుకు మంత్రి సుభాష్ కోటి రూపాయల భూరి విరాళం ప్రకటించారని, వచ్చే సోమవారం నాటికి ఎస్ఏఎఫ్ అకౌంట్లో జమ చేస్తామన్నారు. అదే రోజున రక్తదానం నిర్వహిస్తామన్నారు. ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే ఈ ఆత్మీయ కలయిక జాతిలో ఐకమత్యం, స్నేహం, సాన్నిహిత్యం, ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరంతో ముందుకు సాగేందుకు దోహద పడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతదేశంలో ఎక్కడ శెట్టిబలిజలు ఉన్న వారిని బీసీలుగా గుర్తించాలని ఆశయంతో మన సమారాధనలు నిర్వహిస్తున్నామన్నారు.
ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ, శాంతియుతంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని, అలాగే బైకుల సైలెన్సర్లు తీసి వాహనాల నడపకూడదని త్రిబుల్ రైడింగ్ అతివేగంగా వాహనాలు నడపకూడదని యువతకు మంత్రి సుభాష్ విజ్ఞప్తి చేశారు. ప్రశాంత వాతావరణంలో, క్రమశిక్షణతో ఈ ఆత్మీయ సమ్మేళనం జరుగుతుందని, ఇందుకు సహకరిస్తున్న పోలీసు అధికారులకు, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మంత్రి సుభాష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుత్తుల సాయి, వాసంశెట్టి చినబాబు, రాయుడు సత్య ఋషి, దొంగ శ్రీను, గుత్తుల నాగేశ్వరరావు, చొల్లంగి వెంకటరమణ, మామిడి శెట్టి శివ రామప్రసాద్, పలివల శ్రీనివాస్, వాసంశెట్టి జగదీష్, అనిశెట్టి శ్రీను, బొంతు సత్తిబాబు, దంగేటి శ్రీనివాస్, దొమ్మేటి రాధాకృష్ణ, దొంగ సింహాచలం ఆహ్వానంతదితరులు పాల్గొని వన సమారాధనకు ఆహ్వానం పలికారు.

### ఘనంగా జగ్గంపేట నియోజకవర్గ మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల

## ప్రమాణ స్వీకారోత్సవం





**జగ్గంపేట (మనసులోమాట) నవంబర్ 15..** పదవి ఒక అలంకారం కాదని దాన్ని బాధ్యతగా తీసుకుని తెలుగుదేశం పార్టీ ఆశయాలకు, పవిత్ర లక్ష్యాలకు, ప్రజాసేవా భావంతో క్రమశిక్షణతో పార్టీ నాయకులు, కార్యకర్తలు ముందుకు వెళ్లాలని జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యుడు జ్యోతుల నెహ్రూ పేర్కొన్నారు. గండేపల్లి మండలం జెడ్ రాగంపేట పంచాయతీలో గల పరిణయ ఫంక్షన్ హాల్ లో శనివారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన నిర్వహించిన నియోజకవర్గ%శీ% మండల, క్లస్టర్, యూనిట్, డివిజన్, బూత్ కమిటీల 2632 మంది సభ్యుల చేత ప్రమాణ స్వీకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ఎమ్మెల్సీ పి రాజశేఖర్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్, నియోజకవర్గ పరిశీలకుడు ఎస్ వెంకటేశ్వరరావుహాజరయ్యారు.
ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ, నవీన్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రతిష్టను పరిరక్షించేందుకు ప్రతి నాయకుడు,కార్యకర్త నిరంతరం కష్టపడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు. నిత్య చైతన్యంతో పార్టీ భవిష్యత్తు కోసం కష్టపడిన వారికి తగిన విధంగా గుర్తింపు ఇస్తామన్నారు. పార్టీ బలం కార్యకర్తలేనని, గత పాలకులు ఎన్ని బెదిరింపులకు దౌర్జన్యాలకు గురిచేసినా కష్టసుఖాలను ఎదుర్కొని పార్టీ కోసం నిరంతరం శ్రమించిన కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ గుర్తింపు ఇచ్చి ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. గడిచిన 17 నెలల కాలంలో నియోజవర్గాన్ని200 కోట్లతో అభివృద్ధి, సంక్షేమం చేశామన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ ప్రజల సంక్షేమం దిశగా దూసుకుపోతుందన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని, కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఇస్తామన్నారు. అలాగే మహిళలకు కూడా తగు ప్రాధాన్యత ఇచ్చి ప్రోత్సహిస్తామన్నారు. నవీన్ మాట్లాడుతూ నూతనంగా బాధ్యతలు తీసుకున్న మండల అధ్యక్షులు, అన్ని విభాగాల వారు ఐక్యంగా అందరినీ కలుపుకుని ముందుకు సాగాలన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజారిటీ గ్రామాల్లో ఏకగ్రీవం అయ్యేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ గౌరవం కల్పిస్తుందని, నిస్వార్థంగా, దీక్ష దక్షతలతో, అంకితభావంతో, పని చేసే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పండగ వాతావరణంలో నియోజకవర్గం మండల, క్లస్టర్, యూనిట్,బూత్ డివిజన్ కమిటీ చేత ప్రమాణస్వీకారం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం ముందు స్థానికరావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ మెయిన్ రోడ్డు మీదుగా పరిణయ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. అనంతరం తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే నెహ్రూ ఆవిష్కరించారు. ఆయా మండలాలకు ఎన్నికైన అధ్యక్షులకు భవిష్యత్తులో తీసుకోవాల్సిన కర్తవ్యాలపై నిర్దేశించారు. అనంతరం కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలో గల గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు నాయకులు అందరూ పాల్గొన్నారు.

### ప్రతీ నెలా 9 న శంఖవరం, రౌతులపూడిలో

## గర్భిణీలకు అన్నదానం చేద్దాం



**రౌతులపూడి, (మనసులో మాట) నవంబర్ 15:** కత్తిపూడిలోని "శ్రీ రాజా వత్సవాయి బుచ్చి సీతాయమ్మ బహదూర్ మహారాణి ధర్మ సత్రం" తాజా పాలకవర్గం తొలి సమావేశం శుక్రవారం ఉదయం జరిగింది. ఈ నెల 22 న సీతాయమ్మ 190 వర్ధంతి వేడుక నిర్వహణకు సమాలోచన చేసేందుకు పాలకవర్గం అధ్యక్షుడు సోమరౌతు చంద్రమౌళి అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి మిగతా సభ్యులు గజ్జి వరలక్ష్మి, ఉమ్మి వనలక్ష్మి, చిట్రా శివభవాని, గవిరెడ్డి నాగలక్ష్మి, కామారెడ్డి కాశీ, దేవులపల్లి ఎన్వీఎస్ ప్రకాష్, పక్కుర్తి సతీష్, పెండ్యాల బేబీ హాజరు అయ్యారు. ప్రతీ ఏటా మాదిరిగానే ఈ దఫా వర్ధంతికి కూడా నిరుపేదలు, పేదలు, బాటసారులు, వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, అనాథలకు అన్నదానం, వస్త్రదానం చేసే షరా మామూలుగా ఏటేటా పాటించే పాత సంప్రదాయాన్నే యధావిధిగా కొనసాగించాలని కొత్త పాలకవర్గం కూడా తాజాగా తీర్మానించారు. ఐతే దీనికి మించి కూడా అధ్యక్షుడు చంద్రమౌళి సరికొత్త ఆలోచన, ప్రతిపాదన చేసారు. ధర్మసత్రంలో వారంలో ఒక మంగళవారం రోజు నిర్వహించే అన్నదానానికి అదనంగా, భిన్నంగా ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పథకంలో ప్రతీ నెలా 9 వ తేదీన శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ను, రౌతులపూడిలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోనూ గర్భిణీ స్త్రీలకు నిర్వహించే ప్రత్యేక వైద్య శిబిరాల్లో ఆరోగ్య పరీక్షలను చేయించుకున్న మహిళలకు మధ్యాహ్నం పూట ఉచిత భోజన సౌకర్యాన్ని కల్పించాలని అధ్యక్షుడు సోమరౌతు చంద్రమౌళి ఓ సరికొత్త ప్రతిపాదన చేసారు. సత్రం ఆశ యాలకు అనుగుణమైన ఆలోచన ప్రతిపాదన కావడంతో మిగిలిన సభ్యులు అందరూ అందుకు హర్షం, మోదాలను తెలిపారు. దీనికి ధర్మసత్రం కార్యనిర్వహణ అధికారి యర్రా వెంకటేశ్వర్రావు ప్రతిస్పందిస్తూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ అనుమతికి లేఖ రాస్తామని, అనుమతి వచ్చాక, టెండర్లను పిలిచి తక్కువ ఖర్చుతో భోజనాలు వండి పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అవకాశం కల్పించి అమలు చేస్తామని పాలకవర్గానికి బదులు ఇచ్చారు. ఈ కార్యక్రమం ప్రారంభంలో సీతాయమ్మ చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నూతన పాలకవర్గం అధ్యక్షుడు సోమరౌతు చంద్రమౌళిని పూల మాలాలంకృతులను చేసి, శాలువాలు కప్పి ఘనంగా పౌర సన్మానం నిర్వహించారు.



## జాతీయ రహదారిపై బ్లాక్ స్పాట్లను పరిశీలిస్తున్న జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ సిబ్బంది

**ఏలేశ్వరం( మనసులో మాట )నవంబర్ 15..** కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ నేషనల్ హైవే లో ఎన్ హెచ్ 16 మీద రోడ్డు ప్రమాదాల నివారణకు ఎటువంటి మరిన్ని జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు అనే అంశం మీద పరిశీలించి నివారణ చర్యలు చేపట్టడానికి గాను తీసుకోవాల్సిన చర్యల గురించి తెలియజేయాలని కాకినాడ జిల్లా ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్ శ్రీనివాస రావుకి ఆదేశాలు జారీ చేసారు. కాకినాడ జిల్లా ఎ ఆర్ అడిషనల్ ఎస్పీ ఎస్. శ్రీనివాసరావు జగ్గంపేట సి. ఐ వై ఆర్ కే శ్రీనివాస్ హైవే మొబైల్ సిబ్బంది నేషనల్ హైవే 16 మీద సోమవరం గ్రామం నుండి మురారి గ్రామం శివారు వరకు ఉన్నటు వంటి సుమారు 27.2 కిలోమీటర్ల ఎన్.హెచ్ 16 లో ఉన్న 20 బ్లాక్ స్పాట్స్ ను రోడ్డు ప్రమాదాల నివారణ చర్యల కోణంలో పరిశీలించడం జరిగింది. ఎక్కడెక్కడ రోడ్డు ప్రమాదాల జరుగుతున్నాయి. ఎక్కడెక్కడ ఏమేమి జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది లేదా ఎటువంటి చర్యలు తీసుకోవాలని దాని మీద పరిశీలించడం జరిగింది త్వరలో కార్యాచరణకు దిగటం జరుగుతుందని జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు.

## సుంకరపాలెం టు శబరిమల

- కాలినడకన బయలుదేరిన అయ్యప్ప స్వాములు...
- రెండు నెలల పాటు సాగనున్న పాదయాత్ర



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 15:** ఆరుగురు అయ్యప్ప మాలదారులు కాలినడకన శబరిమల వెళ్లేందుకు శనివారం సుంకరపాలెంలో బయలుదేరారు. మండల పరిధిలోని సుంకరపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరగల వెంకన్నబాబు స్వామి, కనకాల వీరబాబు స్వామి, యర్రంశెట్టి నానీ, బొర్రా రామ్ చరణ్, ఉంగరాల దుర్గాప్రసాద్, శ్రీను స్వాములు శరణు ఘోషల మధ్య శబరిమలకు పాదయాత్రను ప్రారంభించారు. సుమారు రెండునెలల పాటు కాలి నడకన ప్రయాణించి, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శనాలు చేసుకుంటూ చివరకు శబరిమల అయ్యప్పస్వామి సన్నిధి చేరుకోనున్నామని వారు తెలిపారు. స్థానిక భక్తులు, గ్రామ ప్రజలు ఈ సందర్భంగా పాదయాత్రికులకు పూలమాలలు వేసి ఘనంగా సాగనంపారు. పాదయాత్రికులు ప్రయాణిస్తున్న మార్గంలో అనేక దేవాలయాలు, పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు తెలియజేశారు. యాత్ర ముగిసే వరకు సంకల్పదీక్షతో, ఉపవాస దీక్షలు, మందిర సేవలు కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తజనులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని శబరిమల యాత్ర విజయవంతం కావాలని, అయ్యప్ప స్వామి కటాక్షం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## ఆధ్యాత్మిక పీఠంలో కార్తీకమాస బోధనలు



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 15:** పవిత్ర కార్తీక మాసం సందర్భంగా శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం తాళ్లరేవు శాఖ కార్యాలయంలో కార్తీకమాస బోధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆన్లైన్ ఆరాధన కార్యక్రమంలో ప్రముఖ గురువు ఉమర్ ఆలీషా భక్తులకు పలు బోధనలు చేసారు. ముఖ్యంగా ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని, ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక బాటలో పయనించాలని సూచించారు. అందరూ కలిసి ఒకచోటకు చేరి సామూహిక సహపంక్తి భోజనాలు చేసారు. పీఠం కన్వీనర్ సాగి జ్యోతికుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పీఠం ప్రతినిధులు గుబ్బల సత్యన్నారాయణ, సీనియర్ ఆడిటర్ గుబ్బల ఉమామహేశ్వరరావు, దొంగ రామకృష్ణ, నాయకులు గంజా సూరిబాబు, వాసంశెట్టి శ్రీనివాసరావు, బొంతు మోహన్, బిళ్లకుర్తి శ్రీనివాసరెడ్డి, కొల్లు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించాలి

### కోరంగిలో స్వచ్ఛంద- స్వర్ణాంధ్ర ర్యాలీ



**తాళ్లరేవు (మనసులో మాట), నవంబరు 15:** ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించవచ్చని కోరంగి సర్పంచ్ పెయ్యల మంగేష్ అన్నారు. శనివారం కోరంగి పంచాయతీ పరిధిలోని చినబొడ్డు వెంకటాయపాలెం జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి విజెవి రమణ గ్రామస్థులు. విద్యార్థులచే పరిశుభ్రత పాటించాలంటూ ప్రతిజ్ఞ చేయించారు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో మలమూత్ర విసర్జన నిషేధంపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ కె.దత్తాత్రేయ. స్కూలు సిబ్బంది. పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్నారి శస్త్రచికిత్సకు రూ.1.7 లక్షలు ఆర్థిక సహాయం

**అనపర్తి (మనసులో మాట) నవంబర్ 15 :** నియోజకవర్గంలోని రంగంపేట మండలం ఈలకొలను గ్రామానికి చెందిన చిన్నారి గుండె శస్త్ర చికిత్స నిమిత్తం, ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆర్థిక సాయం అందజేశారు. అనపర్తి మండలం రామవరం లో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ. 1.70 లక్షలు విలువ గల చెక్కును ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి చిన్నారి తల్లిదండ్రులకు అందజేశారు. పేదలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉందని ఎమ్మెల్యే అన్నారు.

## తణుకు మాజీ ఎమ్మెల్యే వై.టి రాజా 6వ వర్ధంతి కార్యక్రమం



తణుకు (మనసులో మాట) నవంబర్15.. తణుకు మాజీ శాసనసభ్యులు వైటి రాజా 6 వ.వర్ధంతి సందర్భంగా కన్స్యూమర్స్ కోపరేటివ్ స్టోర్స్ నందు వై.టి.ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కలగర వెంకట కృష్ణ,మున్సిపల్ మాజీ చైర్మన్ పరిమి వెంకన్న బాబు. రేరా నెంబర్ మంత్రిరావు వెంకటరత్నం, గమిని రాంబాబు. కోడూరి ఆంజనేయులు. తణుకు చిట్టూరి హరినాథ్ .స్టోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## పుస్తక పఠనంతో నైతికతతో కూడిన విద్యను అలవర్చుకోవాలి



**రామచంద్రపురం(మనసులో మాట) నవంబరు 15..** విద్యార్థులు ప్రతీఒక్కరూ పుస్తకపఠనం అలవర్చుకోవాలని తద్వారా నైతికతతో కూడిన విద్యను పెంపొందించుకోవాలని మున్సిపల్ కమీషనర్ కేవీఆర్ఆర్‌రాజు విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయములో శనివారం 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శనను ఏర్పాటు చే శారు. ఈ పుస్తక పుస్తక ప్రదర్శనను కమీషనర్ రాజు, కమిషనరు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజలందరికి ఉపయోగపడే దేవాలయాలన్నారు. కావలసిన పుస్తకాలను కంప్యూటర్ ద్వారా చదవడం కన్నా గ్రంథాలయానికి వచ్చి మనకు నచ్చిన పుస్తకం నేరుగా చదవడం వల్ల ఎంతో మానసిక వికాసం వస్తుందన్నారు. ఎంఈవో వి.నాగేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులందరూ ప్రతి రోజూ కాకపోయిన వారానికి ఒక సారి అయినా గ్రంథాలయానికి రావాడం, పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలన్నా రు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఉద్యోగులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, పాఠకులు మరియు వివిధ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల విద్యార్థులకు సీనియర్స్, జూనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో సుమారు 94 మంది విద్యార్థులు పాల్లొన్నారు.

## ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన



**యూ కొత్తపల్లి (పిఠాపురం), మనసులో మాట, నవంబరు 15:** పిఠాపురం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో గల ఉప్పాడ శాఖ గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వారోత్సవాలు రెండవ రోజు శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ పుస్తక ప్రదర్శనలో గ్రంథాలయంలో గల వివిధ రకాల ఎంతో విలువైన పుస్తకాలను పాఠకుల కోసం ప్రదర్శించారు. ఈ పుస్తక ప్రదర్శనను వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ పుస్తక ప్రదర్శనలో ఎం రాశి అనే విద్యార్థిని చెప్పిన 'నీతి కథ' ఆకట్టుకుంది. అనంతరం వీ సత్యశ్రీ అనే మరొక విద్యార్థిని పేదరాశి పెద్దమ్మ కథను చదివి వినిపించింది. గ్రంథాలయ అధికారి తుమ్మల జయకృష్ణ మాట్లాడుతూ పుస్తక పఠనం యొక్క ప్రాముఖ్యత, కథలు చదవడం వలన లాభాలను గురించి విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు.

# భరత్ దోపిడీ బాగోతం అంతా ఇంతా కాదు..

- త్వరలోనే అన్నీ బయటపెడతాం - మేము చెప్పింది తక్కువే
- అతని ప్రాణ స్నేహితుడు రామశర్మ చెప్పిన వాటిలో వాస్తవం లేదంటారా?
- లేదంటే నిరూపించుకోవాల్సిన బాధ్యత భరత్ రామ్‌పై ఉంది
- టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు
- రామశర్మ చెప్పింది నూటికి నూరు శాతం నిజమే
- భరత్ రామ్ దారుణాలు మాటల్లో చెప్పలేనివి: యిన్నమూరి దీపు




**రాజమహేంద్రవరం (మనసులో మాట), నవంబరు 15:** మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ దోపిడీల చిట్టా ఒక్కొక్కటిగా వింటుంటే చాలా ఆశ్చర్యం వేస్తోందని, దోసేసినోడి కళ్ళకు అందరూ దోచినట్లే కనిపిస్తారనే చందంగా మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ వ్యవహారం ఉందని తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు, మార్కండేయ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, 23వ డివిజన్ టీడీపీ ఇన్‌ఛార్జ్ యిన్నమూరి దీపు వ్యాఖ్యానించారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. మజ్జి రాంబాబు మాట్లాడుతూ రాజమహేంద్రవరం నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా ప్రజల కోరికకు అనుగుణంగా అభివృద్ధి చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటున్న తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుపై నిరాధార ఆరోపణలు చేయడం దారుణమన్నారు. లేనిపోని అవినీతి ఆరోపణలు అంటగడుతున్న భరత్ నిజ స్వరూపం గురించి ఒక్కొక్కరూ ఒక్కో విధంగా చెబుతుంటే ఆశ్చర్యం వేస్తోందన్నారు. రెండు రోజుల క్రిందట ఆయన ప్రాణ స్నేహితుడు రామశర్మ చెప్పిన మాటలు విన్నాక భరత్ ఇంత అవినీతిపరుడా అని ఆశ్చర్యం వేసిందన్నారు. ఇసుక నుంచి 20 లక్షలు, గ్రావెల్ నుంచి 30 లక్షలు ఇలా చెప్పుకుంటూ పోతే ఒక వ్యక్తి దగ్గర నుంచి నెలకు 60 నుంచి 70 లక్షల చొప్పున ఏడాదికి 7 కోట్లు వసూలు చేశారని, మరి ఐదేళ్లలో 35 కోట్లు కేవలం ఒక వ్యక్తి ద్వారా దోచేస్తే, మిగిలిన ఆరు నియోజక వర్గాల్లో మైన్స్ వంటివి కూడా ఉన్నందున ఇంకెంత దోచేశాడో అని లెక్కలు వేస్తే ఎవరికైనా ఆశ్చర్యం కలగక మానదన్నారు. అధికారంలో ఉండగా అవినీతి చక్రవర్తిలా రాజా ఆఫ్ కరప్షన్ మాదిరిగా పార్లమెంట్ పరిధిలో ఇష్టారాజ్యంగా దోచేసుకుని ఇంకా నీతి కబుర్లేంటి భరత్ రామ్ అంటూ నిలదీశారు. ఎన్నికల ముందు భరత్ రామ్ భాగోతం తెల్సి 25 శాతం కమీషను చొప్పున దోచేశారని తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, తాము అంటుంటే భరత్ ఉలిక్కిపడిపోయి ఆధారాలతో నిరూపించాలని ఛాలెంజ్ లు చేసిన విషయాన్ని మజ్జి రాంబాబు గుర్తు చేశారు. ఇప్పుడు భరత్ రామ్ ప్రాణస్నేహితుడు రామశర్మ విప్పిన అవినీతి చిట్టా చూస్తుంటే, 25 శాతం కాదు, 50 శాతం దోచేసినట్లు అర్థం అవుతోందన్నారు. ఆధారాలు లెక్కలతో సహా రామశర్మ ఆరోపణలు చేస్తే ఖండించే స్థాయిలో కూడా భరత్ రామ్ లేదన్నారు. నీతిపరుడు అన్నట్టు భరత్ రామ్ ఇచ్చిన ఫోజులు, బిల్డప్ లు ఆహా ఓహో అన్నట్టు ఉండేవని, ఇప్పుడు అవినీతి చిట్టా చూశాకా అబ్బో ఆమ్మో అని జనం వాపోతున్నారన్నారు. ఇంకా ఎవర్ని నమ్మించాలని చూస్తున్నారండి భరత్ రామ్ అంటూ ప్రశ్నించారు. అవినీతి చక్రవర్తి భరత్ రామా... తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును విమర్శించేది అని నిలదీశారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పారదర్శకంగా పనిచేస్తూ, అధికారంలో ఉండగా భరత్ రామ్ చేసిన నిర్వాకాన్ని సరిదిద్దుతూ ప్రజలకు ఎక్కడ ఏది అవసరమో గుర్తించి అభివృద్ధి చేస్తున్నారని, అది చూసి ఓర్వలేకపోతున్న భరత్ రామ్ ఏం మాట్లాడుతున్నారో కూడా అతనికే తెలియడం లేదన్నారు. భరత్ రామ్‌ను చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. యిన్నమూరి దీపు మాట్లాడుతూ మీడియా సాక్షిగా భరత్ రామ్ గురించి రామశర్మ చెప్పింది నూటికి నూరు శాతం నిజమన్నారు. తానంటే అన్నీ భరించి పోనిలే అని ఊరుకున్నానని, ఇప్పుడు రామశర్మ చెప్పింది విన్నాక ఇంత దారుణంగా స్నేహితులను వాడుకున్నారా అనిపిస్తోందన్నారు. తాను వైసీపీలోకి రాను.. మొదటి నుంచి టీడీపీయే అని చెబితే, అధికారులతో దాడులు జరిపిస్తా, మీ వ్యాపారాల సంగతి చూస్తా అంటూ బెదిరించి వైసీపీలోకి బలవంతంగా చేరేలా చేసిన భరత్ ఎన్ని రకాలుగా తనని ఇబ్బంది పెట్టాలో అని రకాలుగా ఇబ్బంది పెట్టారని యిన్నమూరి దీపు వివరించారు. అయితే అన్నీ భరించి చివరకు బయటకు వచ్చేసి తన సొంత గూటికి చేరితే ఎమ్మెల్యే వాసు తనను దగ్గరకు తీసుకుని ఎంతో గౌరవంగా చూస్తున్నారన్నారు. స్నేహితుడు అయి వుండి కూడా భరత్ దారుణంగా వ్యవహరించాడని మండిపడ్డారు. ఇప్పుడు రామశర్మ చెప్పిన తర్వాత ఇంకా మారలేదా అనిపిస్తోందన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావును ముసలోడు అంటూ దుర్భాషలాడారని, ఇటీవల ఎమ్మెల్సీ సోము వీర్రాజు చెప్పినదాన్ని బట్టి చూస్తే ఆయన్ని కూడా లెక్కచేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించారని, పెద్దలంటే భరత్ రామ్‌కు కనీస గౌరవం కూడా లేదన్నారు. ఇప్పుడు రామశర్మ ఇంటికి రౌడీలను పంపించి జుగుప్సకరంగా వ్యవహరించడం చూస్తుంటే అసలు పెద్దవాళ్ళంటే ఎందుకు భరత్ కి అంతటి కక్ష అనిపిస్తోందన్నారు. ఇలా స్నేహితుడి తల్లిదండ్రుల మీదికి రౌడీలను పంపడం న్యాయమా అని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం ఏ పన్నెనా, ఎలాగైనా చేయడానికి వెనుకాడని తీరు భరత్ రామ్‌దని, రాజకీయాలను స్వచ్ఛంద సేవగా భావించి పనిచేసే మనస్తత్వం తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌దని అన్నారు. అది నిస్వార్థపరుడైన తమ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్‌కు, దోపిడీలు, దాడులు చేసి అవినీతి చక్రవర్తి మార్గాని భరత్‌రామ్‌కు ఉన్న తేడా అని యిన్నమూరి దీపు అన్నారు. ఇప్పటికైనా భరత్ రామ్ తీరు మార్చుకోకపోతే అతని అవినీతి చిట్టా అంతా ఆధారాలతో బయటపెడతామని హెచ్చరించారు. మీడియా సమావేశంలో టీడీపీ నాయకులు ఉప్పులూరి జానకి రామయ్య, కంటిపూడి శ్రీనివాస్, శెట్టి జగదీష్, కదలి రామకృష్ణ, పిల్లి శ్యామ్, ముత్యం సత్తిబాబు, ముద్రగడ జయరామ్, షేక్ బషీర్, చాపల చిన్న రాజు, మదినా సాహెబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## చలమలశెట్టి సునీల్ ను పరామర్శించిన జగ్గంపేట నియోజకవర్గ నాయకులు



**జగ్గంపేట (మనసులో మాట) నవంబరు 15..** ప్రముఖ పారిశ్రామికవేత్త చలమలశెట్టి సునీల్ తండ్రి,ప్రసిద్ధ వైద్యులు డాక్టర్ చలమలశెట్టి సురేంద్రనాథ్ ఇటీవల కన్నుమూశారు.ఈ సందర్భంగా మాజీ కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబీ, జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ జగ్గంపేట వైసీపీ ఇంచార్జ్ తోట నరసింహం శనివారం మచిలీపట్నంలో సురేంద్రనాథ్ సంతాప సభకు హాజరై ఘన నివాళులర్పించి,వారి కుమారులు చలమలశెట్టి సునీల్,చలమలశెట్టి అనిల్, చలమలశెట్టి వెంకటేశ్ లను పరామర్శించి కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ సురేంద్రనాథ్ వైద్య వృత్తిని కేవలం ఉపాధిగా కాకుండా సమాజ సేవగా భావించి ఎన్నో సంవత్సరాలు ప్రజలకు అంకితభావంతో సేవలందించారన్నారు. ఆయన చూపిన మానవతా దృక్పథం, ప్రజల పట్ల చూపిన మమకారం ఎప్పటికీ మరువలేనివన్నారు. ఆయన సేవలు ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలుస్తాయన్నారు.వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జగ్గంపేట నియోజకవర్గం పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తరచూ ఆకస్మిక తనిఖీలు చేస్తా...

## పర్యవేక్షణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకుంటా





**ఏలూరు, నవంబర్, 15 (మనసులో మాట)..** ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ఉపాధ్యాయులు పరిశీలించిన తరవాతే విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విద్యాశాఖాధికారులను ఆదేశించారు. స్థానిక అశోక్ నగర్ లోని కె.పి. డి టి హైస్కూల్ ని శనివారం కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యత , విద్యా బోధనల స్థాయిలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి కలెక్టర్, డీఈఓ సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఏజెన్సీ వారు, ఉపాధ్యాయులు ఎటువంటి రాజీ పడవద్దన్నారు. విద్యార్థులు, వారి తల్లితండ్రుల సూచనలు, అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకోవాలని, మధ్యాహ్న భోజనం రుచి, శుచి తప్పనిసరిగా ఉండేలా ఉపాధ్యాయులు బాధ్యత వహించాలన్నారు.కె.పి. డి టి హైస్కూల్ లో భోజనం నాణ్యతను విద్యార్థులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొంతమంది విద్యార్థులు ఇంటివద్దనుండి బాక్స్ లలో భోజనాన్ని తీసుకురావడంపై కలెక్టర్ వారిని పిలిచి అందుకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ విద్యార్థులతో కలిసి భోజనం చేసి, నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులను సమస్యలను గురించి కలెక్టర్ అడుగగా, పాఠశాలలో ఫ్యాన్లు తక్కువగా ఉన్నాయని, విద్యార్థుల సంఖ్య కు అనుగుణంగా ఫ్యాన్లు ఏర్పాటుచేయాలని విద్యార్థులు కోరారు. ఈ విషయంపై వెంటనే చర్యలు తీసుకోవాలని డీఈఓ ను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, అంగన్వాడీ లలో అందించే మధ్యాహ్న భోజనం పూర్తి నాణ్యతతో ఉండాలని, ఎంఈఓ లు, సంబంధిత ప్రతీరోజు భోజనాన్ని తనిఖీ చేయడం, పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, భోజనం నాణ్యతను పర్యవేక్షించడం తమ పర్యటన లో ఒక భాగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు.పాఠశాల తనిఖీలో భాగంగా 8వ తరగతిలో విద్యార్థినులను కలెక్టర్ కొన్ని ప్రశ్నలు వేశారు. ఇంగ్లీష్ పాఠ్యాంశాన్ని చదవవలసిందిగా కలెక్టర్ విద్యార్థినులను కోరగా, చదవలేకపోవడం, ఉపాధ్యాయులను ప్రశ్నించ గా వారు కూడా సక్రమంగా జవాబు ఇవ్వకపోవడంపై కలెక్టర్ ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులను వారి చదివే తరగతి కి తగ్గట్టుగా విద్యా సామర్థ్యాలను కలిగి ఉండాలని, వారికి ఆవిధంగా విద్యా బోధన అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మరింత పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధన చేయాలని కలెక్టర్ హితవు పలికారు.జిల్లా విద్యాశాఖాధికారి వెంకటలక్ష్మమ్మ, ఎంఈఓ వి. అరుణ్ కుమార్, పాఠశాల ఇంచార్జ్ ప్రధానోధ్యాయుడు నాగమునేశ్వరరావు, ఉపాధ్యాయులు, ప్రభృతులు పాల్గొన్నారు.



## కనకాలపేటలో కార్తీక వన సమారాధన

**యానాం (మనసులో మాట), నవంబర్ 15:** పవిత్ర కార్తీకమాసం సందర్భంగా కేంద్ర పాలిత ప్రాంతమైన యానాం శివారు కనకాలపేట గ్రామంలో శనివారం కార్తీక వనసమారాధ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక కనకదుర్గాదేవి ఆలయం వద్ద మహిళలు పెద్ద ఎత్తున ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించారు. అనంతరం పిండివంటలతో ఉసిరి చెట్టు ఆవరణలో భోజనాలు చేసి ఆటపాటలతో ఉల్లాసంగా గడిపారు. గత ఐదు సంవత్సరాల నుండి నిర్విరామంగా కార్తీక మాసంలో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనకాల కృష్ణ, పోలిశెట్టి చిట్టినాయుడు, గొర్రెల శ్రీను, మల్లిపూడి గోవిందు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## నేదునూరులో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన చైర్మన్ శ్రీనివాస్



**అయినవిల్లి (మనసులో మాట) నవంబరు 15:** అయినవిల్లి మండలం నేదునూరు సొసైటీ వద్ద శనివారం చైర్మన్ వర్రే శ్రీ నివాస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించుకోవాలని రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని శ్రీనివాస్ పేర్కొన్నారు. దాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలకు డబ్బులు జమవుతాయని శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతులు దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం అమ్ముకోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యంకొనుగోలు కేంద్రం ద్వారానే విక్రయించుకొని మద్దతు ధరను పొందాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కల్లేపల్లి సుబ్బరాజు అగ్రికల్చర్ ఏఓ శోభ సొసైటీ త్రిసభ్య కమిటీ మెంబర్లు సొసైటీ సిబ్బంది రైతు భరోసా కేంద్ర సహాయకులు పాల్గొన్నారు.

## అన్ని వసతులతో ఆసుపత్రి నిర్మాణం

### - ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి




**అనపర్తి(మనసులో మాట)నవంబరు 15:** నియోజకవర్గ ప్రజలను అందుబాటులో ఉండే విధంగా అన్ని వసతులతో అనపర్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాణాలను చేస్తున్నట్లు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. ఆసుప్రతిలో శనివారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ముఖ్యతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అభివృద్ధి పనుల పురోగతి వసతుల కల్పన గురించి, ఏపిఎంఐడిసి అధికారులతో ఆయన చర్చించారు. ప్రస్తుతం ఆసుపత్రిలో 56 వేల చదరపు అడుగులు భవనాల నిర్మాణం జరుగుతోందని , నిబంధనల ప్రకారం 86వేల చదరపు అడుగులు భవన నిర్మాణాలు ఏర్పాటు చేయాలన్నారు. మిగిలిన భవననిర్మాణాలు పూర్తి చేయడం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. అధికారులు ప్రతిపాదనలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి అదనపు భవనాల నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు.

## పొలం రీ సర్వే కు ధరఖాస్తు చేసుకోండి

### ఆర్ డి ఓ అఖిల




**కపిలేశ్వరపురం (మనసులో మాట) నవంబర్ 15..** కపిలేశ్వరపురం మండలం టేకి గ్రామ పంచాయతీ వద్ద రీ సర్వే ప్రాజెక్ట్ కార్యక్రమ గ్రామ సభ శనివారం నిర్వహించారు .ఈ సభకు ఆర్ డివో డి. అఖిల హాజరయ్యారు. వ్యవసాయ క్షేత్రాల్లో రీ సర్వే పూర్తి చేసిన తర్వాత భూమి యొక్క కొలతలు ల్లో హెచ్చు, తగ్గులు ఉంటే తగిన దస్తావేజులు తో, వ్రాత పూర్వకంగా గ్రీవెన్స్ దరఖాస్తు చేస్తే సరిచేస్తామని రామచంద్రపురం రెవెన్యూ డివిజనల్ అధికారి డి. అఖిల రైతులకు ఈ సందర్బంగా విజ్ఞప్తి చేశారు. రీ సర్వే ప్రకారం తయారు చేసిన భూములు వివరాలుతో కూడిన వన్ బి రికార్డ్ టేకి గ్రామం పంచాయతీ వద్ద నోటీసు బోర్డు లో పెడతామని రైతులు చూసుకొని భూముల కొలతలు లో హెచ్చు తగ్గులు ఉంటే తెలియ పరచాలని రీ సర్వే డిప్యూటీ తహసిల్దార్ గౌరీ రైతులకు సూచించారు. కొలతలు లో తేడాలు వున్న రైతులు రెవెన్యూ అధికారులు కు తెలియ పరిస్తే సరిచేస్తామని డిప్యూటీ తహసిల్దార్ గౌరీ తెలిపారు. రీ సర్వే లో ఆధునిక సాంకేతికను ఉపయోగించి డ్రోన్ కెమెరా తో భూమి సరిహద్దులు ఫోటోలు తీసి, ప్రత్యేక సాఫ్ట్ వేర్ ద్వారా సరిహద్దులు గుర్తింపు జరుగుతుందని డివిజనల్ సర్వేయర్ శ్రీనివాస్ వివరించారు. గత ప్రభుత్వంలో జరిగిన రీ సర్వే లో పొరబాట్లు జరిగాయని వాటిని సరిదిద్దాలని రైతులు అధికారుల కు విన్నవించారు.ఈ గ్రామ సభలో టేకి పి ఏ సి ఎస్ చైర్మన్ ఎమ్. శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, ఆర్ ఐ అర్జమ్మ, వైస్ ప్రెసిడెంట్ పుట్ట రాంబాబు, వి ఆర్ ఓ లు నాగమణి, ఎస్.సత్య నారాయణ, బెజవాడ వెంకటేశ్వర రావు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలు సందర్భంగా ఈ నెల 17న

# 5 కే పాద యాత్ర

## కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి

**కాకినాడ (మనసులో మాట) నవంబర్ 15..** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాల సందర్భంగా భారత ప్రభుత్వం చేపట్టిన రాష్ట్రీయ ఏక్తా దివాస్ వేడుకలను అక్టోబర్ 2025 నుంచి అక్టోబర్ 2026 వరకు సంవత్సరం అంతా కాకినాడ జిల్లాలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

రాష్ట్రీయ ఏక్తా దివాస్ కార్యక్రమాల్లో 15-29 సంవత్సరాల వయసు కలిగిన యువతులను భాగస్వామ్యం చేస్తూ ఈ నెల 17 వ తేది న 5 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబర్ 17 తేది సోమవారం ఉదయం 10 గంటలకు కాకినాడ భానుగుడి జంక్షన్ నుంచి ఈ పాదయాత్ర ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటల వరకు సాంబమూర్తి నగర్ లోని ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల వరకు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పాదయాత్ర సజావుగా జరిగేందుకు పోలీస్ అధికారులు అవసరమైన బందోబస్తు ట్రాఫిక్ నియంత్రణ చేపట్టాలని ఆయన ఆదేశించారు. పాదయాత్రలో పాల్గొనే యువత ఎటువంటి ఇబ్బందులు పడకుండా అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలన్నారు. కాకినాడ నగర పలక సంస్థ అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. దేశ సమైక్యతను చాటుతూ ఈ పాదయాత్రలో పెద్ద ఎత్తున యువత పాల్గొవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్సగిలి పిలుపునిచ్చారు.

# విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టిన కారు ఆరుగురికి స్వల్ప గాయాలు



**కాజులూరు (మనసులో మాట) నవంబరు 15..** జగన్నాథగిరి గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరుగురు గాయపడ్డారు. స్థానికులు గొల్లపాలెం పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం ఖమ్మం జిల్లా కు చెందిన ఆరుగురు కుటుంబ సభ్యులు తీర్థయాత్రలో భాగంగా అన్నవరం వెళ్లి అక్కడ నుండి దాక్షారామ వెళు తుండగా మార్గమదిలో జగన్నాథగిరి వచ్చేటప్పటికి డ్రైవర్ కు రెప్పపడడంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నాడనీ తెలిపారు. కారులో ప్రయాణిస్తున్న బొడ్డు నాగేంద్ర ,రాజేశ్వరి ,శివ ,సంధ్య, చిన్నారులు శరణ్య , వికాస్ స్వల్ప గాయాలు కావడంతో ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదంలో విద్యుత్ స్తంభం విరిగిపోగా కారుకు నష్టమాటిలింది. పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరిపించుకున్నారు వెంటనే స్థానికులు రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించారు.

# ఏరియా ఆసుపత్రిలో సామూహిక సీమంతాలు



**అనపర్తి(మనసులో మాట)నవంబరు 15:** స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పరంజ్యోతి సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం 50 మంది గర్భిణీలకు, సామూహిక సీమంతాల కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, డి సి హెచ్ ఎస్ పద్మ పాల్గొని గర్భిణీలకు చీర,పసుపు, కుంకుమ,గాజులను అందజేశారు. ఈ సందర్భంగా పరంజ్యోతి సేవాసమితి అధ్యక్షురాలు విజయలక్ష్మి సేవలను కొనియాడారు. గర్భిణీలకు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యం ఉండాలన్నారు.

ఫైవ్ మాన్ కమిటీ నుండి

# మర్రెడ్డి శ్రీనివాస్ తొలగింపు?

- పలుమార్లు ఇన్చార్జ్ తీరు పై పవన్ కు ఫిర్యాదు చేసిన స్థానిక నాయకత్వం.
- కలుపుగోలుతనం, నేర్పరి తనం ఉన్నప్పటికీ పిఠాపురం రాజకీయాలలో ఇమడలేకపోయిన జనసేన ఇన్చార్జ్ మర్రెడ్డి.
- తాజా పరిణామాలపై సర్వత్ర ఆసక్తి.



**పిఠాపురం, మనసులో మాట నవంబరు 15:** ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శాసనసభ్యుడిగా ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ జిల్లా పిఠాపురంలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. పిఠాపురం జనసేన లో కొంతకాలంగా వర్గ పోరు విభేదాలు తలెత్తుతున్నాయి. దీంతో అధిష్టానం వద్దకు ఫిర్యాదులు వెళుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీని ప్రక్షాళన చేయాలని పవన్ కళ్యాణ్ నిర్ణయించుకున్నట్లు తెలుస్తుంది. పిఠాపురం జనసేన పార్టీ ఇన్చార్జిగా గత రెండేళ్ల నుండి కొనసాగుతున్న మర్రెడ్డి శ్రీనివాస్ ను ఐదుగురు సభ్యుల కమిటీ నుండి తొలగిస్తారన్న వార్తలు జోరుగా వినిపిస్తున్నాయి. పార్టీ కార్యకలాపాల నిర్వహణకు ఇంచార్జ్ వ్యవస్థకు ప్రత్యామ్నాయం గా ఐదుగురు సభ్యుల కమిటీ ను పవన్ కళ్యాణ్ నియమించారు. ఇటీవల కాలంలో ఐదుగురు సభ్యులకు ఒకరైన మర్రెడ్డి శ్రీనివాస్ పై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఆయనను ఫైవ్ మాన్ కమిటీ నుండి తొలగించనున్నట్లు ఆ స్థానంలో పిఠాపురం నియోజకవర్గ జనసేన కార్యాలయ భవన యజమాని కుమారుడైన ఓదూరి కిషోర్ ను నియమించినట్లు సమాచారం. కలుపుగోలుతనం, నేర్పరితనం తోపాటు నియోజకవర్గం లో జనసేన శ్రేణులకు నిత్యం అందుబాటులో ఉండేందుకు కృషిచేసిన మర్రెడ్డి తొలగింపుపై పై పలువురు మర్రెడ్డి శ్రీనివాస్ అభిమానులు భంగపడ్డారు. అయితే ఇవన్నీ సామాజిక మాధ్యమాలలోనూ రాజకీయ వర్గాలలోను రెండు రోజుల నుండి జరుగుతున్న చర్చలు మాత్రమే అధికారకంగా జనసేన నుండి గాని పవన్ కళ్యాణ్ కార్యాలయం నుండి గాని ఎటువంటి ప్రకటన వెలువడ లేదు.

# రాష్ట్ర రాజధానిలో లక్ష మందితో బీసీ గర్జన

- ▸▸ బీసీల రాజ్యాధికార సాధనే లక్ష్యంగా యునైటెడ్ బీసీ ఫ్రంట్ ఏర్పాటు
- ▸▸ 'మేమెంతో మాకు అంత ' ఇదే యునైటెడ్ బిసి ఫ్రంట్ నినాదం
- ▸▸ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు పావులూరు హనుమంతరావు



**విజయవాడ: నవంబర్ 15 (మనసులో మాట ) :** రాష్ట్రంలో ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత లేని ప్రతి కులానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించడంతో పాటు బీసీలకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా యునైటెడ్ బీసీ ఫ్రంట్ గా ఏర్పాటు చేయడం జరిగిందని యునైటెడ్ బిసి ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షులు పావులూరు హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం విజయవాడలో జరిగిన విలేకరుల సమావేశానికి బీసీ ఐక్యవేదిక నాయకులు ఇంటూరి బాబ్జి నంద అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఇంటూరి బాబ్జి నంద మాట్లాడుతూ బీసీలలో ఇప్పటివరకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేని కులాలను అసెంబ్లీ, పార్లమెంట్ లోకి తీసుకొని పోవటానికి ప్రతి బీసీని చైతన్యం చేస్తామని తెలియజేశారు. ముఖ్యంగా ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోని అనేక బీసీ కులాలకు రాజ్యాధికారం అందించడమే లక్ష్యంగా చట్టసభలో వారి సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై పనిచేసేందుకు కలిసికట్టుగా ముందుకు సాగుతామని తెలిపారు. బీసీ వేదిక నాయకులు అందరూ కలిసి యునైటెడ్ బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులుగా నాగిడి సాంబశివరావు, రాష్ట్ర ప్రధానకార్యదర్శి గా గొల్లపల్లి లలిత్ ప్రజాపతి, ఎన్నుకోవటం జరిగింది. ఈ సందర్భంగా యునైటెడ్ బిసి ఫ్రంట్ గౌరవ అధ్యక్షులు పావులూరి హనుమంతరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు మూడు బీసీ కులాలకే రాజకీయ ప్రాధాన్యత ఉందని, ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాధాన్యత కోసం యునైటెడ్ బీసీ ఫ్రంట్ కృషి చేస్తుందని తెలియజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా రెండు నెలల్లో 10 లక్షల సభ్యత్వాలు నమోదు చేసుకొని రాష్ట్ర రాజధానిలో లక్ష మందితో బీసీ గర్జన ఏర్పాటు చేస్తామని అన్నారు. ముఖ్యంగా బీసీలకు రాజ్యాధికారం అందించడమే యునైటెడ్ బీసీ ఫ్రంట్ లక్ష్యమని ముఖ్యంగా బీసీల ప్రధాన సమస్యలైన జనాభా దామాషా ప్రకారం రాజకీయ ప్రాధాన్యత కల్పించడం, బీసీలకు బీసీ రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయడం, ఇప్పటివరకు రాజకీయ ప్రాధాన్యత నోచుకోని కులాలకు రాజ్య రాజకీయ ప్రాధాన్యత కల్పించి వారికి రాజ్యాధికారం అందించడం, మేమెంతో మాకు అంత అనే నినాదంతో బీసీలకు రాజ్యాధికారం అందించడమే అంతిమ లక్ష్యంగా అన్ని బిసి కులాలను కలుపుకొని ఐక్యతతో రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతుందని తెలిపారు. అనంతరం యునైటెడ్ బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు నాగిడి సాంబశివరావు మాట్లాడుతూ ఇప్పటివరకు రెండు మూడు బీసీ కులాలకే రాజకీయ ప్రాధాన్యత ఉందని, ప్రతి బీసీ కులానికి రాజకీయ ప్రాధాన్యత కోసం యునైటెడ్ బీసీ ఫ్రంట్ కృషి చేస్తుందని, రాష్ట్రంలోని పార్టీలు బీసీలకు అన్ని విధాల అన్యాయం చేస్తున్నాయని, ప్రతి పార్టీ ఎన్నికలకు ముందు బీసీ కులాలకు వరాలు ఇవ్వటం ఎన్నికల్లో గెలిచిన తరువాత మరిచిపోవటం పరిపాటి అయ్యిందని ఇకనుండి ఓట్లు మావి సీట్లు కూడా మావే అనే నినాదంతో యునైటెడ్ బీసీ ఫ్రంట్ పనిచేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి లలిత్ ప్రజాపతి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోనే బీసీల రిజర్వేషన్స్ సరిగా జరగలేదని దళితులకు జనాభా ప్రాతిపదికిన విద్యా, ఉద్యోగాలు మరియు రాజకీయాలలో రిజర్వేషన్స్ కల్పిస్తే బీసీలకు మాత్రమే క్రిమిలేయర్ పెట్టటం మరియు రాజకీయ రిజర్వేషన్స్ కల్పించకపోవటం వలననే బీసీలకు కల్పించిన రిజర్వేషన్స్ ఉపయోగపడటం లేదని బీసీలకు రాజ్యాధికారం దక్కితేనే వారి హక్కులు సాధించుకోగలుగుతారని అన్నారు. దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కుల గణన కూడా చేపట్టాలని బీసీల జనాభా దామాషా ప్రకారం బీసీలకు విద్యా, ఉద్యోగాలు, రాజకీయ రిజర్వేషన్స్ కల్పించి భారత రాజ్యాంగం లోని 9వ షెడ్యూల్ లో పెడితేనే బీసీల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రామకృష్ణ, మణికంఠ రాంప్రసాద్, వివిధ బీసీకుల సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

# అంగర గ్రామం లో స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర...



**కపిలేశ్వరపురం (మనసులో మాట) నవంబర్ 15..**మండలం లోని అంగర గ్రామం లో మూడవ శనివారం కార్యక్రమంలో భాగంగా నవంబర్ నెల థీమ్ "వ్యక్తిగత పరిశుభ్రత, సమాజ పరిశుభ్రత" పై అంగర గ్రామ పంచాయతీ వద్ద గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల స్థాయి అధికారులు, గ్రామ పంచాయతీ,విద్య, వైద్య తదితర సిబ్బంది ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ వద్ద ప్రతిజ్ఞ, మానవహారం నిర్వహించడమైనది. అంగర హై స్కూల్ వద్ద విద్యార్థులకి వ్యక్తిగత మరియు సమాజపరిశు భ్రతపై అవగాహన కల్పించడం అయినది . హై స్కూల్ విద్యార్థులకి హ్యాండ్ వాష్ ఎలా చేయాలి అనేది 7 విధాలు శుభ్రత ల గుర్చి వివరించడం జరిగింది. బహిరంగ మలమూత్రం విసర్జనను నిరోధించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం మండల ప్రత్యేక అధికారిని శ్రీమతి పి. వి విజయలక్ష్మి , ఎంపీడీఓ భానోజీ రావు డిప్యూటీ ఎంపీడీఓ బి. వర ప్రసాద్ , పంచాయతీ అభివృద్ధి అధికారి అర్..మోహన్, ఎంపీహెఓ జె. మల్లికార్జునుడు డిప్యూటీ.హెల్త్ ఎడ్యుకేటర్ బి.రామారావు హెల్త్ అసిస్టెంట్ వెన్నెటి వెంకటేశ్వర్లు,, సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది, డ్వాక్రా యానిమేటర్లు, అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, హై స్కూల్ టీచర్లు, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తంటికొండ వెంకన్న ను దర్శించుకున్న జగ్గంపేట ఆత్మ కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 15 :** జగ్గంపేట నియోజవర్గ ఆత్మ (జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన పైడిపాల సూరిబాబు మొదటగా గోకవరం మండలం తంటికొండ గ్రామంలోని కలియుగ దైవంగా అవతరించిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కార్తీకమాసం నాలుగో శనివారం పురస్కరించుకొని టిడిపి నాయకులతో ఆయన వెంకన్న మొక్కు చెల్లించుకున్నారు. తంటికొండ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్న దొర , ఆలయ అధికారులు సూరిబాబుకు సాదరంగా ఆహ్వానం పలికారు. వేదమంత్రోచనాల మధ్య వేద పండితులు స్వామివారికి పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. కార్తీకమాసం చివరి శనివారం కావడంతో వేలాదిగా వెంకన్న భక్తులు కొండకు పోటెత్తారు. భక్తులందరికీ చైర్మన్ అచ్చన్న దొర ,కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు సౌకర్యాలు అందించారు, ఎంతో ప్రసిద్ధిగాంచిన వెంకన్న దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పైడిపాల సూరిబాబు తెలిపారు. గోకవరం మండల అధ్యక్షులు పిల్లా అర్జున సారధి(చంటిబాబు), మండల ప్రధాన కార్యదర్శి గునిపే భరత్, దేవస్థానం డైరెక్టర్ బొట్టా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# తణుకు శాఖా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శన



**తణుకు (మనసులో మాట)నవంబర్ 15..** పుస్తకాలు మన నేస్తాలనీ, పుస్తక పాఠం మనసుకు ఎంతో ఆనందాన్ని కలుగజేస్తుందనీ, విద్యార్థినీ విద్యార్థులు పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని ప్రముఖ న్యాయవాది గుడిమెట్ల వీర్రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు.గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా, శనివారం స్థానిక పురుషుల శాఖా గ్రంథాలయంలో ఏర్పాటుచేసిన "పుస్తక ప్రదర్శన"ను గుడిమెట్ల వీర్రెడ్డి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.తొలుత గ్రంథాలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి, తణుకు లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాసరావు స్వాగతం పలికారు. సభకు గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది కౌరు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ఈ సభలో వేదికను అలంకరించిన మరొక అతిధి, రిటైర్డ్ ఆంగ్ల భాష అధ్యాపకులు, టీవీ మరియు సినీ క్యారెక్టర్ ఆర్టిస్ట్ కోట రామ ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు మంచి భవిష్యత్తు కోసం నిరంతరం గ్రంథాలయం సందర్శించి దిన, వార, మాస పత్రికలతో బాటు, రిఫరెన్స్ పుస్తకాలు అధ్యయనం చేసి, పోటీ పరీక్షలు ఎదుర్కొని, విజయం సాధించి, మంచి ఉద్యోగాలు సంపాదించాలని హితవు పలికారు. సభలో చివరిగా, సభకి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది గుడిమెట్ల వీర్రెడ్డి ని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ప్రధాన కార్యదర్శి కౌరు వెంకటేశ్వర్లు, కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు లు దుశ్శాలువాతో సత్కరించారు.ఈ సభలో ప్రముఖ జర్నలిస్టు బెల్లంకొండ బుచ్చిబాబు, గ్రంథాలయ అధికారి గుత్తికొండ కృష్ణారావు, గుత్తికొండ స్రవంతి, సినీ గేయ రచయిత్రి పప్పొప్పు విజయలక్ష్మి, ఇంపల్స్ జూనియర్ కళాశాల అధ్యాపకులు బి.విష్ణు, ప్రముఖ కవి వి.ఎస్.వి.ప్రసాద్, గ్రంథాలయ రికార్డు అసిస్టెంట్ రాగాల పృథ్వీ నారాయణ, చదువరులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



రైతు బజార్లో అధిక ధరలు అమ్మితే

# కఠిన చర్యలు

- జిల్లా పౌర సరఫరాల అధికారి

**అమలాపురం (మనసులో మాట) నవంబరు 15:** రైతు బజార్లలో బోర్డుపై ప్రదర్శించిన ధరల కన్నా ఎక్కువ ధరలకు రైతులు వినియోగదారులకు విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా పౌర సరఫరాల అధికారి అడపా ఉదయ భాస్కర్ హెచ్చరించారు. ఇటీవల పలు ప్రచార మాధ్యమాలలో వస్తున్న ఫిర్యాదుల మేరకు శనివారం స్థానిక రైతు బజార్ నందు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు తనిఖీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన రైతులు, వినియోగదారులతో మా ట్లాడుతూ ఫిర్యాదుల పట్ల నిత్యవసర ధరలు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదేవిధంగా దుకాణదారులు నిబంధనలు విరుద్ధంగా ధరలు పెంచితే చట్టపరంగా చర్యలు గైకొనడం జరుగుతుందన్నారు ప్రధానంగా రైతుల హక్కులను కాపా డడానికి, వినియోగదారులకు తాజా కూరగాయలు అందించేలా కనీస మద్దతు ధరలకు విక్రయించాలన్న ఆశయంతోనే రైతు బజార్లు ఆవిర్భవించాయన్నారు. ప్రభు త్వం వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర వ్యవస్థను అమలు చేస్తోందని. ఇది రైతుకు కనీస హామీ ధర గా సహాయం అందిస్తుందన్నా రు. కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధరకు అమ్మడం చట్ట రీత్యా నేరమన్నారు రైతు బజార్లలో నిర్ణయిం చిన లేదా ప్రదర్శించిన ధరలకు మాత్రమే విని యోగ దారులకు విక్రయించాలని ఆయన స్పష్టం చేశారు. అధిక ధరలకు అమ్మే రైతులు వ్యాపారులపై సంబంధిత అధికారులు లైసెన్సులు రద్దు చేయడం, జరిమానా విధించడం వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు రైతులకు నష్టాలు కలిగించే, ధరల లోపభూ యి ష్టత సృష్టించే మధ్యవర్తులు, దళారులపై నోటీసులు, జారీ చేస్తూ చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రైతు బజార్లలో ధరల పర్యవేక్షణ, డిస్ప్లేబోర్డులు, స్మార్ట్ యాప్‌లు ద్వారా ధరల సమాచారాన్ని రైతులకు వినియోగదారు లకు అందు బాటులో ఉంచాలని అదే ధరకు రైతులు వినియోగదా రులకు విక్ర యించాలని ఆయన స్పష్టం చేశారు. రైతు బజార్లలో ధరల వ్యవస్థ మార్కెట్ యార్డ్ రెగ్యులేషన్ వ్యవస్థ ప్రకారం నియంత్రితమవుతుందనీ, ఇందుకు వ్యతిరే కంగా వ్యవ హరించే వ్యక్తులపై లైసెన్స్ రద్దు, జరిమా నాలు విధించబడతా యన్నారు. ధరలు మారినట్లయితే వెంటనే బోర్డులపై అప్డేట్ చేయాలని ఎస్టేట్ అధికారిని ఆదేశించారు.

# ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రవీణ్



**పల్నాడు, నవంబర్ 15, (మనసులో మాట):** క్రోసూరు ప్రజా దర్బార్ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.ప్రజల నుండి వచ్చిన అర్జీలను నేరుగా తీసుకుని వారితో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ప్రతి సమస్యను సత్వరమే పరిష్కరించేలా అధికారులను ఆయన ఆదేశించారు.ప్రజా దర్బార్ లో వచ్చిన ప్రతి అర్జికి జవాబుదారితనంగా ఉండాలన్నారు.అధికారులంతా అవినీతికి పాల్పడకుండా మానవత్వంతో సత్వరమే సమస్యను పరిష్కరించాలని ఒక్క అధికారి అవినీతికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే హెచ్చరించారు. అందుబాటులో ఉంటూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కృషిచేస్తున్నామన్నారు.

# పిఠాపురం జనసేనలో నేతృత్వ మార్పుల చర్చ

- అధికారిక ప్రకటన కోసం కార్యకర్తల నిరీక్షణ
- పిఠాపురం ఫైవ్ మాన్ కమిటీలో ఓదురి కిషోర్ కి చోటు గా ప్రచారం



**గొల్లప్రోలు (మనసులో మాట) నవంబరు 15:** పవన్ కళ్యాణ్ నియోజకవర్గమైన పిఠాపురంలో జనసేనలో కీలక మార్పులపై రాజకీయ వర్గాల్లో చర్చ కొనసాగుతోంది. ఇటీవల పార్టీ అంతర్గత వ్యవహారాల్లో జరిగిన మార్పులతో జిల్లా, నియోజకవర్గ స్థాయిలో పలు ప్రచారాలు వినిపిస్తున్నాయి.ప్రస్తుత పార్టీ ఇన్‌చార్జ్‌గా ఉన్న మర్రెడ్డి శ్రీనివాస్‌ను ఫైవ్ మాన్ కమిటీ నుండి తప్పించారనే వార్తలు వేగంగా వైరల్ అవుతున్నాయి. పవన్ కళ్యాణ్ స్వయంగా కొన్ని నెలల క్రితం ప్రకటించిన ఆ ఫైవ్ మాన్ కమిటీలో మర్రెడ్డి కూడా ఉండాలని అప్పట్లో స్పష్టంగా తెలిపారు. అయితే ప్రస్తుతం ఆయన స్థానంలో చేబ్రోలు పవన్ కళ్యాణ్ కార్యాలయం యజమాని ఓదూరి కిషోర్‌కు బాధ్యతలిచ్చారనే ప్రచారం బాగా హాట్ టాపిక్ అయింది.నియోజకవర్గంలో ఈ మార్పులపై పార్టీ వర్గాలు, కార్యకర్తలు పెద్దఎత్తున చర్చించుకుంటున్నారు. అయితే పార్టీ అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. దీనిపై స్పష్టత కోసం పార్టీ అభిమానులు, నాయకులు ఎదురు చూస్తున్నారు.ఇందుకు సంబంధించి స్పష్టమైన సమాచారాన్ని జనసేన కేంద్ర నాయకత్వం విడుదల చేసే వరకు ఈ ప్రచారం ఊహాగానాలుగానే మిగిలే అవకాశం ఉంది.

# కృష్ణునిపాలెం శివాలయం వద్ద అన్నసమారాధన

## అన్నసమారాధన కు కంబాల 20 వేలు విరాళం



**గోకవరం (మనసులో మాట), నవంబర్ 15 :** గోకవరం మండలం కృష్ణపాలెం గ్రామంలోని శ్రీ పార్వతి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం వద్ద శనివారం నిర్వహించిన అన్నసమారాధన కార్యక్రమంలో విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలయంలో స్వామివారిని దర్శించుకుని, అన్నసమారాధన కార్యక్రమంలో పాల్గొని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అన్న సమారాధన కార్యక్రమానికి కంబాల శ్రీనివాసరావు 20,000 రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల మాట్లాడుతూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆలయాల అభివృద్ధికి, పేద ప్రజల సంక్షేమానికి కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. సొంత ఖర్చుతో నిరుపేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, దాసరి ధర్మరాజు, పెద్దాడ వెంకన్న దొర తదితరులు పాల్గొన్నారు

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం

## - ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్



**పెనుమూరు, నవంబర్ 15 ( మనసులో మాట):** పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందామని గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్ పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన శ్రీరంగరాజపురం ఎంపీడీవో కార్యాలయంలో గ్రీన్ అంబాసిడర్లతో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తోందన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నపుడే మనం కూడా ఆరోగ్యంగా ఉంటామని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప

ఆదివారం 16 నవంబర్ 2025






# కార్తీక దీపోత్సవం..

### సీతారామాంజనేయ స్వామి ఆలయ చెలిమి జీర్ణోద్దరణ సంఘం

**ధర్మవరం (మనసులో మాట) నవంబర్ 15..** పట్టణములోని చెలిమిరోడ్డు లోగల శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఈనెల 17వ తేదీ సోమవారం సాయంత్రం ఐదు గంటలకు భక్త ఆంజనేయస్వామి వారి సన్నిధిన కార్తీక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ చెరిమి జీర్ణోధారణ సంఘం వారు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అర్చకులు మోహనా స్వామి, చంద్రమౌళి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని తెలిపారు. గణపతి పూజ గంగా పూజ శివ పూజ గంగాభవాని విశేష పూజా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సాయంత్రము 6 నుండి రాత్రి 8 వరకు కార్తీక దీపోత్సవ కార్యక్రమం కూడా నిర్వహిస్తామని తెలిపారు. కావున భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

### మైనార్టీలకు మంచి చేసింది.. చేసేది

# కూటమి ప్రభుత్వమే

- ▸▸ ఇమామ్, మౌజన్లకు వేతనాలు చెల్లింపు సందర్భంగా పరిటాల శ్రీరామ్
- ▸▸ ధర్మవరం నియోజకవర్గంలో 58మసీదులకు 1కోటి 4లక్షలు మంజూరు
- ▸▸ ముస్లింలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన శ్రీరామ్
- ▸▸ శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటి అయిన దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షరీఫ్



**ధర్మవరం (మనసులో మాట) నవంబర్ 15..** ముస్లిం, మైనార్టీలకు మంచి చేసింది.. చేసేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రాష్ట్రంలో ఇమామ్, మౌజన్ లకు వేతనాలు చెల్లింపుపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఒకే సారి 2వ విడుతలో 90కోట్లు విడుదల చేసిన సందర్భంగా ముస్లిం, మైనార్టీలతో కలిసి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతపురం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలు మసీదులకు సంబంధించిన ఇమామ్ లు, మౌజన్ లు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఇమామ్ కు 10వేలు, మౌజన్ కు 5వేలు చెప్పున ఒక్కొక్క మజీద్ కి 15వేల రూపాయలు ప్రభుత్వం అందిస్తోంది. ఇందులో 12 నెలలకు ఒక్క మసీదుకు లక్షా 80వేలు చొప్పున.. ధర్మవరం పట్టణంలోని 32 మసీదులకు 57లక్షల 60వేలు అందింది. నియోజకవర్గంలో ఉన్న 58 మసీదులకు గాను కోటి 4లక్షల రూపాయలు అందింది. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో తొలి విడుతలో ఇమామ్, మౌజన్లకు 45కోట్లు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. ముస్లిం మైనారిటీలకు హామీ ఇచ్చిన 24 గంటల్లోపే మాట నిలబెట్టుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు 2వ విడుతలో 90కోట్లు విడుదల చేశారన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ముస్లింలను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే చూసిందన్నారు. మైనార్టీల సంక్షేమాన్ని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా.. ప్రజల సంక్షేమానికి ఏమాత్రం లోటు చేయడం లేదన్నారు. మరోవైపు దుదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షరీఫ్ పరిటాల శ్రీరామ్ తో మర్యాదపూర్వకంగా భేటి అయ్యారు. ఇటీవల కార్పొరేషన్ డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా శ్రీరామ్ ను కలిశారు. దూదేకుల్లో చాలా మంది నిరుపేదలు ఉన్నారని.. అలాంటి వారిని గుర్తించి వారికి ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అందేలా చూడాలన్నారు. దూదేకుల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నా వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శ్రీరామ్ అన్నారు.



### గ్రంథాలయములో

# పుస్తక ప్రదర్శన ఏర్పాటు..

### గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి

**ధర్మవరం (మనసులో మాట) నవంబర్ 15..** పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌర శాఖ గ్రంథాలయంలో రెండవ రోజు గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ అధికారిని అంజలి సౌభాగ్యవతి పాటకుల నడుమ ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెడ్మాస్టర్లు మహాలక్ష్మి, కవిత హాజరు కావడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గ్రంథాలయాలు విద్యార్థులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు కావున తమ విలువైన సమయాన్ని వృథా చేయకుండా గ్రంథాలయములో లభించు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని, పుస్తక ప్రదర్శనలు కూడా తిలకించినప్పుడే సరైన విజ్ఞానం పెంపొందించుకోవాలని తెలిపారు. ఈ పుస్తక ప్రదర్శనకు పాఠకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని మంచి స్పందన రావడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. గ్రంథాలయ సిబ్బంది రాము, రమణా నాయక్ ,సరస్వతమ్మ, ముకుందా, గంగాధర్ 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచితంగా విద్యార్థులకు ఎన్ఎంఎస్ ఎస్ పుస్తకాలు పంపిణీ



**ధర్మవరం (మనసులో మాట) నవంబర్ 15..** జన విజ్ఞాన వేదిక ,యుటిఎఫ్ ప్రచురించిన ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉపయోగపడే మెంటల్ ఎబిలిటీ మెటీరియల్ పుస్తకాలను ధర్మవరం పట్టణ యుటిఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ధర్మవరం మున్సిపాలిటీ ఉన్నత పాఠశాలలో ఎన్ఎంఎంఎస్ పరీక్ష రాసే విద్యార్థులకు ఉపయోగపడే మెంటల్ ఎబిలిటీ మెటీరియల్ పుస్తకాలను ఉచితంగా రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణ నాయక్ పంపిణీ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ బిఎస్సార్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలు,

శాంతినగర్ ,శివానగర్, సుందరయ్య నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఈ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు ఈ పరీక్షల్లో విజయం సాధిస్తే కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరానికి 12,000 చొప్పున నాలుగు సంవత్సరాలు పాటు విద్యార్థులకు ఉపకార వేతనం ఇస్తుందన్నారు. విద్యార్థులకు ఉపయోగపడే ఇలాంటి మంచి పుస్తకాన్ని జనవిజ్ఞాన వేదిక యుటిఎఫ్ లు విద్యార్థులకు ఉచితంగా ఇవ్వడం అభినందనీయమని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బృందం జ్యోతిలక్ష్మి, మేరీ వర కుమారి , రాజేశ్వరరావు, ఉమాపతి, వారికి ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి లోకేష్ , ఓకేనా ధర్మవరం యూటీఎఫ్ పట్టణ శాఖ నాయకులు నాగిరెడ్డి, హెచ్ రామాంజనేయులు ,సాయి గణేష్, నాగేంద్రమ్మ , తదితరులు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై ఇష్టానుసారం మాట్లాడితే

# తీవ్ర పరిణామాలు

### జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి



ధర్మవరం నవంబర్ 15 (మనసులో మాట) ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ఇష్టానుసారం నోరు పారేసుకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ రిజిస్ట్రేషన్ పత్రములో 45.80 ఎకరాల భూమి ఉండేది అని, అది వెబ్లాండ్ లో 77.54 ఎకరాలకు ఏ విధంగా పెరిగిందో అక్కడే మీ అవినీతి కబ్జాల బాగోతం బయటపడిందని తెలిపారు. సర్వేనెంబర్ 295, 296 లో ఏ విధంగా భూమి పెరిగిందో ప్రజలకు తెలియజెప్పాలని పెద్దిరెడ్డికి సవాల్ విసిరారు. పెద్దిరెడ్డిలో నిజాయితీ ఉంటే మీరు దోషులు కాకపోతే మీరే సి.బి.ఐ ఎంక్వైరీని కోరి మీ నిజాయితీని నిరూపించుకోవాలని వారు సవాల్ విసిరారు. నేటి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిస్వార్థ నాయకుడని దేశంలో ఎక్కడా లేనివిధంగా స్వయంగా అటవీశాఖ మంత్రి పర్యటించి మీ దోపిడిని భూ భాగోతాన్ని ప్రజల దృష్టికి తీసుకొని రావడం జరిగిందని తెలిపారు. అటవీశాఖ భూములు పెద్దిరెడ్డి కబ్జా చేసేది వాస్తవమేనని వారు తెలిపారు. అనవసరంగా రాజకీయం చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లపై విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని హితవు పలికారు. పెద్దిరెడ్డి భూభాగోతం కూడా పవన్ కళ్యాణ్ హెలికాప్టర్లో షూట్ చేసి ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. ఇకనైనా పెద్దిరెడ్డి బుద్ధి తెచ్చుకొని నోరు అదుపులో పెట్టుకొని తిరుమల కల్తీ నెయ్యి విషయములో వైసీపీ నాయకుల తప్పు, అవినీతి బాగోతం బయటపడుతుందని విచారణ ఎదుర్కొంటున్న సీఐను సీట్ అధికారుల ముందు హాజరవుతున్న క్రమంలో ట్రైన్ లో వస్తున్న సిఐని హత్య కావించారని ప్రజలు కూడా అనుకుంటున్నారని, సీఐ అనుమానస్పద మృతి పై నిజ నిజాలు బయటకు తీయాలని వారు తెలిపారు.

# అతి త్వరలో రాయలపేట రోడ్డు విస్తరణ

### నిర్వాసితులకు ఆందోళన వద్దు - అభిప్రాయ సేకరణ అనంతరమే రోడ్డు ఏర్పాటు.. ఎమ్మెల్యే అమర్



**పలమనేరు నవంబర్ 15( మనసులో మాట)..** పెద్దపంజాణి మండలం రాయలపేటలోని రోడ్డు విస్తరణ పనులు అతి త్వరలో చేపట్టనున్నట్లు పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా ఇక్కడ ఇరుకైన రోడ్లతో రాకపోకలకు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతొంది. ఇలా ఉండగా ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో ఈ రోడ్డును విస్తరించేందుకు ప్రభుత్వం ద్వారా రూ. 4.4 కోట్ల దాకా మంజూరు చేయించారు. అయితే కొంతమంది అభ్యంతరాల మేరకు రోడ్డు విస్తరణ జరగకపోవడంతో ఊరికి వెలుపల బైపాస్ నిర్మాణాన్ని చేపట్టదలిచారు. ఈ విషయం తెలుసుకున్న మెజారిటీ గ్రామాల ప్రజలు రాయలపేట మీదుగానే రోడ్డును ఏర్పాటు చేయాలని ఈమధ్య ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో రోడ్డును ఏర్పాటుకు అధికారులు మార్కింగ్ ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించడంతో రెండు రోజులుగా అధికారులు ఆ పనులను చేపడుతున్నారు. అయితే గతంతో పోలిస్తే ఇప్పుడు ఎక్కువ భాగం రోడ్డు విస్తరణకు వెళ్లే అవకాశం ఉందని పలువురు ఆందోళనకు గురయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శనివారం రాయల్ పేట గ్రామంలో పర్యటించి మార్కింగ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎక్కడెక్కడ ఇబ్బంది తలెత్తుతుందో స్థానికులు అడిగి తెలుసుకున్నారు. దీనిపై ఎవరికి ఎటువంటి ఆందోళన వద్దని అధికారులు గ్రామస్తుల తో సమీక్ష నిర్వహించి అందరి అభిప్రాయ సేకరణ అనంతరమే పనులు చేపడతామని వారికి ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# స్వచ్ఛంద్రా - స్వర్ణాంధ్ర ర్యాలీని ప్రారంభించి పిలుపు నిచ్చిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి



**పలమనేరు నవంబర్ 15 ( మనసులో మాట):** పరిశుభ్ర పలమనేరు సాధించే సంకల్పానికి నియోజకవర్గ ప్రజలం దరూ కట్టుబడి ఉందామని పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛ ఆంధ్ర -స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన వ్యక్తిగత, సామూహిక పరిశుభ్రత కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆయన అధికారులు ప్రజలచే స్వచ్ఛంద ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలన్నారు. ప్రభుత్వ లక్ష్యం మేరకు ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుద్ధ ఆంధ్రప్రదేశ్ సాధించటానికి సహకరించా లన్నారు. ప్రతి ఒక్కరూ సామూహిక పరిశుభ్రత, ఆరోగ్యం పై అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్. వి.రమణారెడ్డి, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ మునిరాజు, కౌన్సిలర్లు సునీతా నాగరాజు, కిరణ్, బిఆర్సి కుమార్, టీడీపీ నాయకులు ఆర్ బి సి కుట్టి, ఖాజా, లోకేష్, చిన్ని,రమేష్, సుదర్శన్ బాలాజీ, భాస్కర్, వెంకటరమణ, మహిళా నాయకులురాళ్లు ప్రమీలమ్మ, మురాదు లతో పాటు పలమనేరు పరిరక్షణ సమితి నాయకులు నరసింహులు, సీతారామయ్య, నారాయణ తదితరులున్నారు.

### ఘనంగా జరిగిన భగవాన్ బీర్స ముండా 150 వ జయంతి వేడుకలు



**ధర్మవరం (మనసులో మాట) నవంబర్ 15...** ఆదివాసీలు గిరిజనుల ఆరాధ్య దైవం కీర్తిశేషులు భగవాన్ బీర్సా ముండా 150వ జయంతి వేడుకలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దేవరకొండ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతు నవంబర్ 15 -1875 లొ జార?ఒడ్లా, ఉలిహాటు అనే గ్రామంలో జన్మించి, ఆదివాసి - గిరిజనులలొ పోరాట భావాలను పాదుకొల్పిన మొట్ట మొదటి వ్యక్తి అని తెలిపారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా స్వయం పాలన కోసం సమర సంఖారావం పూరించిన తొలి బాణం భగవాన్ బీర్స ముండా అని, ఆదివాసి , గిరిజనుల హక్కులకొసం గొంతు విప్పి గర్జించిన సింహం జమిందారి విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన అడవి బిడ్డ అని తెలిపారు. బ్రిటిష్ వారి పాలనపై తిరుగుబాటు జెండా ఎగురవేసిన ధీరుడు - స్వాతంత్ర్య సమరయోధుడు, 22 సంవత్సరాలకె బ్రిటిషర్ల పై యుద్ధ ప్రకటన చేసి కుంతి తామర్ - బసియా - రాంచి ప్రాంతాలలో ఉద్యమాన్ని నడిపారని తెలిపారు. ఆదివాసీ గిరిజనులందరు చదువు కోవాలని ఆరాటపడే వారు అని తెలిపారు. ఎం - చౌడప్ప, కునుతూరు గోపాల్, వెంకటరమణ స్వామి, గుజ్జల నాగరాజు, సాకే కిరణ్, కిష్టయ్య, వీర పాల్గొన్నారు.

### మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇంచార్జ్ హరీష్ బాబు పై

## వైసీపీ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన ధర్మవరం బీజేపీ నాయకులు




**ధర్మవరం నవంబర్ 15 (మనసులో మాట)..** మంత్రి సత్యకుమార్ యాదవ్ , ధర్మవరం బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు పై వైయస్సార్సీపి నాయకులు చేసిన అసత్య, దారితప్పించిన, అనుచిత వ్యాఖ్యలను ధర్మవరం బీజేపీ నాయకులు స్థానిక ఎన్డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు పోతుకుంట రాజు, రమేష్, బిల్లే శ్రీనివాసులు, పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ, రాధమ్మ, నారప్ప, వరలక్ష్మి, తదితరులు మాట్లాడుతూ, మంత్రి సత్యకుమార్ యాదవ్ గాని, హరీష్ బాబు గాని అవినీతి జీవితంలో చేయని నాయకులు, వారిపై ఆరోపణలు చేస్తే దానికి ఆధారాలు చూపే దమ్ము వైసీపీ నాయకులకు ఉంటే నిరూపించాలని సవాల్ విసిరారు. నిరూపిస్తే వారే ప్రజల ముందు నిలబడి బేషరతుగా క్షమాపణ చెప్పి గుండు గీయించుకుంటామని, లేదంటే వైసీపీ చేసిన ఆరోపణలకు వారు ఎదుర్కొవాల్సిన పరిణామాలు తీవ్రమై ఉంటాయని హెచ్చరించారు. వైసీపీలో కొత్త బిచ్చగాళ్లుగా చేరిన కొందరు నాయకులు మంత్రి సత్యకుమార్ యాదవ్, హరీష్ బాబులపై చేయి దాటేలా మాట్లాడితే ఇక భరించేది లేదని వారు స్పష్టం చేశారు. ఇక చందమూరి నారాయ ణరెడ్డి ఒక మగ్గంతో, రోజూ బతుకుదెరువు చూసుకునే స్థితి నుంచి అకస్మాత్తుగా కోట్లాది రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయో? ధర్మవరం ప్రజలకు తెలియదనుకుంటున్నావా? నీవు కట్టిన పెద్ద భవంతి కబ్జా భూమి కాదా? మాస్టర్ ప్లాన్ రోడ్ల పేరుతో ప్రజలను బెదిరించి తక్కువ ధరల్లో భూములు దోచుకున్న నీ భూ దందాలు ప్రజలకు తెలియవా? బత్తలపల్లి ఆర్డిటి ఆస్పత్రి పరిసరాల్లో, పోతుకుంట ప్రాంతంలో జరిగిన అక్రమాలకు నీవే కేంద్రబిందువు అన్న సంగతి బయటకి రాకుండా చూసుకో అంటూ వారు గట్టి హెచ్చరిక జారీ చేశారు. ఒరేయ్ మీరెంత మీ బతుకెంత ఓ చోట కార్యకర్తలు మీరు కాబోయే సీఎం సాయి వ్యక్తి సత్య కుమార్ యాదవ్ అటువంటి వ్యక్తిని విమర్శించే స్థాయి మీదా అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీకు దమ్ముంటే మంత్రి సత్య కుమార్ యాదవ్, హరీష్ బాబులు ఇక్కడే కాదు రాష్ట్రంలో ఎక్కడైనా సరే అవినీతి చేస్తున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. మంత్రి సత్యకుమార ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి సత్యకుమార్ యాదవ్, హరీష్ బాబులను వీడు వాడు అని సంబోధిస్తే ప్రజలే గుడ్డలూడదీసి కొట్టే స్థితి వస్తుందని వారు హెచ్చరించారు. రాజకీయం పూర్తిగా జీరో చేయడమే 3.0 లక్ష్యం అని, 30 రోజుల్లోనే కేతిరెడ్డి రాజకీయ చక్రాన్ని తిప్పేసిన విషయం ప్రజలందరికీ తెలిసిందే అని గుర్తు చేశారు. ఇకపై మంత్రి సత్యకుమార్ యాదవ్, ఇన్చార్జ్ హరీష్ బాబు ఎవరైనాఅసత్య ఆరోపణలు చేసినా ధర్మవరం బీజేపీ తీవ్రస్థాయిలో ప్రత్యుత్తరం ఇస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## గంగవరం విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపిక




పలమనేరు నవంబర్ 15( మనసులో మాట): అండర్ 17 బాస్కెట్బాల్ క్రీడల్లో రాష్ట్రస్థాయికి జడ్పీహెచ్ఎస్ గంగవరం కు చెందిన విద్యార్థులు ఎం మోహన్, ఎస్ ఆయిషా, రాఘవి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు ఎంపిక అవ్వడం జరిగింది. మీరు ఈ నెల 21,22,23 తేదీలలో ఏలూరు జిల్లా నూజివీడులో జరుగు రాష్ట్రస్థాయి అండర్ 17 బాస్కెట్బాల్ టోర్నమెంట్లో పాల్గొనబోతున్నారు. వీరిని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

## గ్రంథాలయంలోపుస్తక ప్రదర్శన



పలమనేరు నవంబర్ 15 ( మనసులో మాట):స్థానిక గ్రంథాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమం జరిగింది. గ్రంథాల అధికారి హేమ కుమార్ మాట్లాడుతూ.... గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు ఈ విజ్ఞాన భాండాగారాలను విద్యార్థులు ఉపయోగించుకోవలసినదిగా విద్యార్థులకు పిలుపునిచ్చారు.ఈ ప్రదర్శనలో జనరల్ నాలెడ్జ్, నిఘంటువులు, పురాణాలు ,ఇతిహాసాలు ,చిన్న పిల్లలకు నీతి కథలు పుస్తకాలు ,పోటీ పరీక్షలకు సంబంధించిన వివిధ రకాల పుస్తకాలు ప్రదర్శనలు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు,పుర ప్రజలు పుస్తకాలను చదువుకోవడం జరిగింది.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక

తెలంగాణ

| హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ |
| --- | --- | --- | --- | --- |
| నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం |

ఆదివారం 16 నవంబర్ 2025


# సీఎంతో విన్ గ్రూప్ ఆసియా సీఈవో భేటీ

- తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటుకు ఆసక్తి



**హైదరాబాద్,నవంబర్15 (మనసులో మాట):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో విన్ గ్రూప్ ఆసియా సీఈవో సమావేశమయ్యారు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉండగా, దేశ రాజధానిలో ముఖ్యమంత్రితో సీఈవో భేటీ అయ్యారు. తెలంగాణలో పరిశ్రమ ఏర్పాటు చేయడానికి విన్ గ్రూప్ ఆసక్తి కనబరిచింది. ఈవీలు, బ్యాటరీ స్టోరేజీ యూనిట్లను ఏర్పాటు చేయనున్నట్లు విన్ గ్రూప్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. డిసెంబరు 8, 9 తేదీల్లో జరిగే తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరుకావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారిని ఆహ్వానించారు. ఇదిలా ఉండగా, అంతకుముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, టీపీసీసీ ఉపాధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్‌తో పాటు పలువురు నేతలు శనివారం ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు.

# రాహుల్ గాంధీని కలిసిన సీఎం రేవంత్ బృందం

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం గురించి వివరణ



**హైదరాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించిన వేళ సీఎం రేవంత్ రెడ్డి సహా ఆ పార్టీ కీలక నేతలు ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిసి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ఫలితం గురించి వివరించారు. ఇంతటి ఘనవిజయానికి కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరినీ రాహుల్ అభినందించారు.మరోవైపు ముఖ్యమంత్రి బృందంతో పాటు వెళ్లిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్, రాహుల్ గాంధీని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నవీన్ యాదవ్‌కు రాహుల్ గాంధీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జీ మీనాక్షి నటరాజన్?? తదితరులు పాల్గొన్నారు. ఈ భేటీలో రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చకు వచ్చినట్లుగా తెలుస్తోంది.



# అనుమతి ఉన్నదనుకొని ప్రచారం చేశా

- సినీ నటుడు దగ్గుబాటి రాణా
- బెట్టింగ్ యాప్ లకు ప్రచారం కేసులో సిట్ విచారణకు హాజరు

**హైదరాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

హైదరాబాద్‌లోని సీఐడీ కార్యాలయంలో సినీ నటుడు రానా దగ్గుబాటి సిట్ విచారణకు హాజరయ్యారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం చేసిన కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణ చేసింది. ఇవాళ సీఐడీ సిట్ విచారణకు యాంకర్ విష్ణుప్రియ సైతం వచ్చారు. బెట్టింగ్ యాప్ ప్రచారానికి సంబంధించి విష్ణుప్రియను సిట్ అధికారులు ప్రశ్నించారు.బెట్టింగ్ యాప్‌లకు ప్రచారం కేసులో రానాను దాదాపు గంటన్నర పాటు సీఐడీ అధికారులు పలు కోణాల్లో ప్రశ్నించినట్లు ప్రశ్నించారు. అనుమతి ఉన్న యాప్ అని తెలిశాకే ప్రచారం చేశానట్లు రానా అధికారులకు చెప్పినట్లు తెలిపారు. ఆ యాప్ గురించి తన న్యాయ బృందం విచారణ చేసిందని వెల్లడించారు. దీనిపై సీఐడీ అధికారులకు పూర్తిగా వివరించినట్లు పేర్కొన్నారు. బెట్టింగ్ యాప్‌లకు ప్రముఖ సినీతారలు, సెలబ్రిటీలు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించడంతో పలువురు య-ువకులు వాటికి బానిసలై ప్రాణాలు పోగొట్టుకున్నారంటూ పలు కేసులు నమోదయ్యాయి. దీంతో వాటి విచారణకు తెలంగాణ సీఐడీ అదనపు డీజీపీ నేతృత్వంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని(సిట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఆయా కేసుల్లో విజయ్ దేవరకొండతో పాటు సినీ నటులు రానా దగ్గుబాటి, ప్రకాశ్‌రాజ్, మంచు లక్ష్మి, విష్ణుప్రియ, సిరి హనుమంత్ సహా మొత్తం 29 మంది నిందితులుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు సెలబ్రెటీ లను సిట్ అధికారులు విచారణ చేశారు. అందులో విజయ్, ప్రకాశ్‌రాజ్‌ను సిట్ ప్రశ్నించిన సంగతి తెలిసిందే.



# తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్

- పోలీసులకు ఫిర్యాదు చేసిన రిజిస్ట్రార్
- సీపీ సజ్జనార్ ఫేస్‌బుక్ ఖాతా హ్యాక్

**హైదరాబాద్,నవంబర్15(మనసులో మాట):**

తెలంగాణ హైకోర్టు వెబ్‌సైట్‌ను సైబర్ నేరగాళ్లు హ్యాక్ చేశారు. ఆర్డర్ కాపీలు డౌన్‌లోడ్ చేస్తుండగా ఆన్‌లైన్ బెట్టింగ్ సైట్ తెరచుకుంది. వెబ్‌సైట్ హ్యాకింగ్‌పై హైకోర్టు రిజిస్ట్రార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పీడీఎఫ్ ఫైల్స్‌కు బదులుగా బీడీజీ స్లాట్ బెట్టింగ్ సైట్ వస్తోందని ఫిర్యాదులో పేర్కొన్నారు. హైకోర్టు వెబ్‌సైట్ హ్యాక్‌పై సైబర్‌క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. తన పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారని హైదరాబాద్ సీపీ సజ్జనార్ తెలిపారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారన్నారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దని సూచించారు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలని కోరారు. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ మోసాలపై 1930 ఫిర్యాదు చేయాలని సీపీ సజ్జనార్ సూచించారు. నా పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించారు. ఆపదలో ఉన్నానని, డబ్బు పంపాలని మెసేజ్‌లు పంపిస్తున్నారు. ఇప్పటికే ఒక స్నేహితుడు రూ.20 వేలు పంపి మోసపోయారు. డబ్బు పంపాలన్న మెసేజ్‌లు ఎవరూ నమ్మవద్దు. అనుమానాస్పద లింకులు, మెసేజ్‌లు, వీడియో కాల్స్ బ్లాక్ చేయాలి. ఆయా సైట్లు బ్లాక్ చేసి పోలీసులకు ఫిర్యాదు చేయాలని అన్నారు.

# 'ఏరో ఇంజిన్' రాజధానిగా తెలంగాణ

- -మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

2030 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని దేశ "ఏరో ఇంజిన్ రాజధాని"గా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఇందుకోసం ప్రపంచంతో పోటీపడేలా దిగ్గజ పరిశ్రమలు, ప్రముఖ విద్యాసంస్థల భాగస్వామ్యంతో "ఏరోస్పేస్, డిఫెన్స్ ఎకోసిస్టమ్"ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు కాంప్రెహెన్సివ్ రోడ్డు మ్యాప్‌ను రూపొందిస్తున్నామని తెలిపారు. కాలేజ్ ఆఫ్ డిఫెన్స్ మేనేజ్‌మెంట్, ఐఎస్‌బీ, ముంజాల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ సంయుక్తాధ్వర్యంలో శనివారం గచ్చిబౌలిలోని ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్‌బీ)లో నిర్వహించిన 'ఎంపవరింగ్ ఆత్మనిర్భర్ భారత్: ఇండియాస్ ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ మ్యానుఫ్యాక్చరింగ్ సమ్మిట్'కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కీలకోపన్యాసం (కీ నోట్ అడ్రస్) చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... 'ఎండ్ టూ ఎండ్ ఎకోసిస్టమ్' కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వేసిన పునాదులే ప్రస్తుతం తెలంగాణను దేశ స్ట్రాటెజిక్ డిఫెన్స్ హబ్‌గా మార్చాయని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్ రంగంలో నమోదవుతున్న వేగవంతమైన వృద్ధిని మనకు అనుకూలంగా మార్చుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్న పరిణామాల వల్ల గ్లోబల్ సప్లై చెయిన్ ఒత్తిడికి గురవుతుందని, ఈ తరుణంలో విశ్వసనీయమైన సరఫరాదారుల కోసం ప్రపంచం ముఖ్యంగా భారత్ లాంటి దేశాలవైపు చూస్తోందన్నారు. రాష్ట్ర ఏరోస్పేస్ ఎగుమతుల విలువ 2023-24లో రూ. 15,900 కోట్లు కాగా, 2024-25లో కేవలం మొదటి తొమ్మిది నెలల్లోనే రూ. 30,742 కోట్లకు పెరగడం రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు నిలువెత్తు సాక్ష్యమన్నారు. గతేడాది దేశ రక్షణ రంగ ఉత్పత్తుల విలువ రికార్డు స్థాయిలో రూ. 1.5 లక్షల కోట్ల మార్కును దాటిందని, రక్షణ రంగ ఎగుమతుల్లో 12 శాతం వృద్ధి రేటు నమోదు కావడం ఈ రంగ పురోగతికి నిదర్శనమన్నారు. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే లక్ష్య సాధనలో 'ఏరోస్పేస్ అండ్ డిఫెన్స్' రంగం కీలక పాత్ర పోషించేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 25కు పైగా అంతర్జాతీయ, జాతీయ దిగ్గజ %ూడణ% సంస్థలు, సుమారు 1500కు పైగా ఎంఎస్ఎంఈలు 'తెలంగాణ బ్రాండ్'ను విశ్వవ్యాప్తం చేస్తున్నాయని తెలిపారు. ఆదిభట్లలో రూ. 425 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు చేసిన 'టాటా%-%సాఫ్రాన్' ఫెసిలిటీ ఇటీవల అందుబాటులోకి వచ్చిందన్నారు. త్వరలోనే రూ. 800 కోట్లతో జేఎస్డబ్ల్యూ డిఫెన్స్ 'యూఏవీ మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్', రూ. 500 కోట్లతో ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ డిఫెన్స్ ఫెసిలిటీ కూడా రాష్ట్రానికి రానున్నాయని తెలిపారు. ఈ తరహాలోనే మరికొన్ని దిగ్గజ సంస్థలు కూడా పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ కార్యక్రమంలో హీరో ఎంటర్‌ప్రైజెస్ ఛైర్మన్ సునీల్ కాంత్ ముంజాల్, ఐఎస్‌బీ డీన్ ప్రొఫెసర్ పి. మదన్, ప్రొఫెసర్ చందన్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# రూ. 1000 కోట్లు కావాలి

- ఓయూను ప్రపంచస్థాయి యూనివర్సిటీగా మార్చడానికి అవససరం
- హైపవర్ కమిటీ సూచన

**హైదరాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని (ఓయూ) ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయంగా మార్చడానికి, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన హై-పవర్ కమిటీ శనివారం సమావేశమైంది. ఈ సమావేశం ప్రభుత్వ సలహాదారు శ్రీ కేశవరావు మార్గదర్శకత్వంలో జరిగింది. ఈ అభివృద్ధి పనుల కోసం రూ. 1000 కోట్ల అంచనా వ్యయాన్ని కేటాయించాలని ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు. ఓయూ అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులతో పాటు విద్యా శాఖ సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఐఎస్‌బీ మరియు ఐఐటీ హైదరాబాద్ వంటి ప్రముఖ సంస్థలకు కమిటీ చేసిన క్షేత్ర పర్యటనల ఫలితంగా ఈ సమావేశం నిర్వహించారు. మొదటి ముసాయిదా ప్రతిపాదనలు: ఉస్మానియా విశ్వవిద్యాలయంలో విద్యార్థి ఆధారిత మౌలిక సదు-పాయాల అభివృద్ధిని అందించే మొదటి ముసాయిదా ప్రతిపాదనలపై చర్చించారు. విద్యా పరిశోధన మరియు వినోద సౌకర్యాలతో కూడిన స్థిరమైన క్యాంపస్‌ను సృష్టించడం ఈ ప్రణాళికల లక్ష్యం. తెలంగాణ జనరల్ ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్, బృందం ప్రతిపాదించిన ప్రాథమిక లేఅవుట్‌లు మరియు నిర్మాణాలపై ప్రదర్శనలు ఇచ్చారు. ప్రణాళికల యొక్క మరింత చక్కటి వివరాల కోసం కమిటీ ఒక వారం వ్యవధిలో తిరిగి సమావేశం కానుంది.

# విజయం తలకెక్కి రెచ్చిపోతున్నారు

## బీఆర్ఎస్ కార్యకర్తపై కాంగ్రెస్ గూండాల దాడి

- మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

విజయం తలకెక్కి విచ్చలవిడిగా కాంగ్రెస్ గూండాలు రెచ్చిపోతున్నారు. గెలిచి ఒక రోజు కూడా కాకముందే ప్రత్యర్థి బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తపై దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన మాజీ మంత్రి కేటీఆర్ కాంగ్రెస్ గూండాలకు వార్నింగ్ ఇచ్చారు. దాడికి గురయిన కార్యకర్త కుటుంబాన్ని కేటీఆర్ పరామర్శించారు. కాంగ్రెస్ చేస్తున్న రౌడీయిజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ప్రకటించారు. గులాబీ కార్యకర్తపై జరిగిన దాడికి కాంగ్రెస్ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్‌నగర్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాకేశ్‌పై కాంగ్రెస్ గూండాలు దాడి చేయడంతో శనివారం కార్యకర్తను పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌తో కలిసి మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గూండాయిజంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యకర్తపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. దొంగ ఓట్లు, గూండా గిరి చేసి, డబ్బులు పంచి కాంగ్రెస్ గెలిచిందని కేటీఆర్ పునరుద్ఘాటించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.తాను అహంకారం తగ్గించుకోవాలన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. 'ఎవరిదీ అహంకారమో ప్రజలు గమనిస్తున్నారు. విజయ గర్వంతో నిన్న ఊరేగింపు తీశారు. మేము ఎన్నో ఎన్నికలు గెలిచాము. పార్టీ గుర్తును గాడిదకి ఎక్కించి ఊరేగింపు చేశామా?' అని ప్రశ్నించారు. ఒక్క ఎన్నికలో గెలిస్తేనే ఇంత మీడిసిపడితే.. గతంలో తాము ఎన్నో ఎన్నికలు గెలిచామని.. కానీ ఏనాడూ ఇలా వికృతంగా చేయలేదని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఓటమిపై మంగళవారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తామని.. ఓటమిపై కారణాలు విశ్లేషిస్తామని మాజీ మంత్రి కేటీఆర్ తెలిపారు. రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ గుండాయిజం మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## పరామర్శలు, శుభాకాంక్షలు

**కరీంనగర్ జిల్లా కేంద్రంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన**



**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన పలు కుటుంబాలను పరామర్శించి, వివాహ వేడుకలకు హాజరయ్యారు. అనంతరం తన చిన్ననాటి స్నేహితులను కలుసుకుని వారితో గడిపారు. ఇటీవల వివాహం చేసుకున్న పలువురు నూతన వధూవరులను ఆశీర్వదించారు కోతిరాంపూర్‌లోని మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కార్యదర్శి పడిశెట్టి భూమయ్య కుమారుడు సాయి చరణ్-రమ్య వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. తన క్లాస్ మేట్ విద్యామారి రాంగోపాల్ కుమారుడు, ఐఏఎస్ అధికారి (మణిపూర్) శ్రీధర్‌ను, ఆయన భార్యను కలిసి ఆశీర్వదించారు. ముస్కు శ్యామ్ సుందర్ రెడ్డి కుమారుడు అభిలాష్ రెడ్డి వివాహం ఇటీవల జరగగా, ఈరోజు కరీంనగర్‌లోని వారి నివాసంలో నూతన దంపతులను ఆశీర్వదించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ తండ్రి ఇటీవల మరణించడంతో, కరీంనగర్‌లోని వారి నివాసంలో వారి కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. అలాగే, ఇటీవల మృతి చెందిన కోడూరి శైలేష్ నివాసానికి వెళ్ళి, వారి చిత్రపటానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ తన చిన్ననాటి స్నేహితులైన ఇవి కిరణ్, వేణు తదితరుల నివాసాలకు వెళ్లి వారితో ఆప్యాయంగా పలకరించారు. వారి కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పిల్లలు ఉన్నత చదువులు చదివి జీవితంలో మంచి ప్రయోజకులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

**పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



**పటాన్ చెరు, నవంబర్ 15 (మనసులో మాట):**

ఆర్యవైశ్యుల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధిలోని ఐనోలు గ్రామంలో పటాన్ చెరు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా వనభోజనాల కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆర్యవైశ్య సమాజ నాయకులు, కుటుంబాల మధ్య సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గ పరిధిలో ఆర్యవైశ్యుల అభివృద్ధికి ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందజేస్తామని హామీ ఇచ్చారు. సమాజ అభ్యున్నతికి అవసరమైన సదుపాయాలు, కార్యక్రమాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే గుర్తుచేశారు. కార్తీక మాసంలోని వనభోజనాలు ఐక్యత, ఆధ్యాత్మికత, సామాజిక స్ఫూర్తిని పెంపొందించే సంప్రదాయ కార్యక్రమాలని ఆయన పేర్కొన్నారు. సమాజ సభ్యులందరూ కలిసి నిర్వహించిన ఈ వనభోజనాలు ఉత్సాహంగా సాగాయి. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు సీఐ వినాయక్ రెడ్డి, సీనియర్ నాయకులు అంతిరెడ్డి, బండి శంకర్, ఆర్యవైశ్య సంఘం పటాన్ చెరు అధ్యక్షులు రామ్మోహన్, సంఘ ప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేదవాడి కల నెరవేర్చిన ఇందిరమ్మ రాజ్యం

**జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్**



**జిన్నారం, నవంబర్ 15 (మనసులో మాట):**

పేదవాడికల నెరవేర్చిన ప్రభుత్వం ఇందిరామరాజ్యమని జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని సోలక్పల్లి , ఇమామ్‌నగర్ గ్రామాల్లో నిర్మితమైన ఇందిరమ్మ గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ పేదలు స్వంత ఇంటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు గృహాలు అందించడం ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలకు నిదర్శనంగా నిలుస్తోంది. పేదల పక్షపాతిగా నిలిచిన కాంగ్రెస్ గవర్నమెంట్ చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల స్థానిక ప్రజల్లో ఆనందం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిన్నారం మండల తహసిల్దార్ దేవదాస్, జిన్నారం మున్సిపల్ కమిషనర్ తిరుపతి, జిన్నారం ఎస్ఐ హనుమంత్ , ఇందిరమ్మ హౌసింగ్ డిప్టీ వసుధ, %రాజు% సజ్జల హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ జిన్నారం మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి , మండల నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్థానిక ప్రజలకు ఇంద్రమ్మ గృహాలు అందుబాటులోకి రావడంతో గ్రామాల్లో ఉత్సాహం నెలకొంది.

# రూ. 20 లక్షల సొత్తు స్వాధీనం

- **15 కేసుల మిస్టరీ ఛేదన.. ఆరుగురు అరెస్టు**




**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

కరీంనగర్ జిల్లా గ్రామీణ ప్రాంత పరిధిలో గత కొన్ని నెలలుగా రైతులు మరియు పౌరుల ఆస్తులకు నష్టం కలిగించిన దొంగతనాల కేసులను జిల్లా పోలీసులు విజయవంతంగా ఛేదించారు. ముఖ్యంగా 12 కాపర్, కరెంట్ మోటార్ వైర్ దొంగతనాలు, మరియు 3 పశువులు, పందులు, గొర్రెలు-మేకల దొంగతనాల కేసులు సహా మొత్తం 15 కేసుల మిస్టరీని ఛేదించి, ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుల ఛేదనలో కృషి చేసిన ఏసీపీ జి. విజయ కుమార్ ఆధ్వర్యంలోని పోలీస్ బృందాన్ని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ఐపీఎస్ అభినందించారు. శనివారం చొప్పదండిలోని గుమ్లాపూర్ చౌరస్తా వద్ద పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీలలో అనుమానాస్పదంగా వెళ్తున్న ఒక బోలెరో క్యాంపర్ మరియు ఒక అశోక లేల్యాండ్ వాహనాలను ఆపి తనిఖీ చేయగా, ఈ దొంగతనాలలో పాల్గొన్న నిందితులు పట్టుబడ్డారు.

**అరెస్టులు, సొత్తు స్వాధీనం**

పట్టుబడిన నిందితులలో దొంగల ముఠా సభ్యులు మరియు దొంగిలించిన సొత్తును కొనుగోలు చేసిన స్క్రాప్ వ్యాపారి (రిసీవర్) కూడా ఉన్నారు. దర్యాప్తులో, పట్టుబడిన వారు గతంలో పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన 15 కేసుల్లో పాల్గొన్నట్లు తేలింది. నిందితుల్లో ప్రధానమైన మనుపాటి శేఖర్ దొంగిలించిన సొమ్మును వాహనాల కిస్తీలు కట్టుటకు మరియు జల్సాలకు ఖర్చు చేసినట్లు అంగీకరించాడు. అరెస్టు అయిన ఇతర నిందితులు మనుపాటి సంజీవ్, ఉండాటి మహేశ్, బోదాసు కుమార్, సాగర్ల రంజీత్ మరియు రిసీవర్ బొడిగే సంపత్ (స్క్రాప్ వ్యాపారి) ఉన్నారు. వీరి నుండి స్వాధీనం చేసుకున్న ఆస్తుల మొత్తం విలువ సుమారు రూ. 20,00,000 గా అంచనా వేశారు. స్వాధీనం చేసుకున్న వాటిలో ఒక బోలెరో వాహనం, ఒక అశోక లేల్యాండ్ వాహనం, ఒక మోటార్ సైకిల్ మరియు 3 క్వింటాళ్ల కాపర్ వైరు (స్క్రాప్ వ్యాపారి వద్ద నుండి స్వాధీనం) ఉన్నాయి.

**పోలీసు బృందానికి ప్రశంసలు**

పోలీసు కమిషనర్ గౌస్ ఆలం ఆదేశాల మేరకు, ఏసీపీ కరీంనగర్ రూరల్ జి. విజయ కుమార్ నేతృత్వంలో ఈ కేసులను ఛేదించారు. ఈ బృందంలో సీఐ చొప్పదండి ఏ. ప్రదీప్ కుమార్, ఇన్‌స్పెక్టర్ మానకొండూర్ సంజీవ్, ఎస్ఐలు నరేష్ రెడ్డి, వంశీ కృష్ణ (చొప్పదండి) మరియు సిబ్బంది అనిల్, రాజ్ నాయక్, హేమసుందర్, శ్రీనివాస్, హసనోద్దీన్, రవీందర్ సీసీఎస్, సృజన్ తదితరులు ఉన్నారు. వారి కఠోర శ్రమను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. పట్టుబడిన నిందితులపై సంబంధిత సెక్షన్ల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుని రిమాండ్‌కు తరలించనున్నామని సీపీ తెలిపారు. కాగా, ఈ కేసులలో పరారీలో ఉన్న మిగిలిన 8 మంది నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని ఆయన వివరించారు.

# బీఆర్ఎస్ ఓటమికి హరీష్ రావు కుట్రలు

- **జాగృతి అధ్యక్షురాలు కవిత**



**హైదరాబాద్,నవంబర్15(మనసులో మాట):**

ఇటీవల జూబ్లిహిల్స్ బై పోల్స్ లో బీఆర్ ఓటమి చెందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో దీనిపై కల్వకుంట్ల కవిత మ-రోసారి రియాక్ట్ అయ్యారు. ఇప్పటికే ఈ ఎన్నికలపై కర్మ ఎవరిని వదలొదు అంటూ.. తన సోషల్ మీడియా అకౌంట్ లో కవిత ట్వీట్ పెట్టిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా.. మ-రోసారి కల్వకుంట్ల కవిత మెదక్ పర్యటనలో బీఆర్ఎస్ ఓటమికి మాజీ మంత్రి హరీష్ రావు కుట్రలు చేశారని సంచలన వ్యాఖ్యలుచేశారు. జూబ్లిహిల్స్ బై పోల్స్ వేళ.. కొంత మంది ఇండిపెండెంట్ లు తన దగ్గరకు వచ్చి ఎవరికి మద్దతు ఇవ్వాలో అడిగారన్నారు. దీనికి తాను.. మీ ఇష్టమని వారికే వదిలేశానని చెప్పారు. అదే విధంగా.. వారంతా మరల హరీష్ రావును కలిసినా అదే మాట చెప్పారని తనకు తెలిసిందన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటూ.. బీఆర్ఎస్ ను మోసం చేశాడన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించి 12 ఏళ్లు అయినా మెదక్ జిల్లా ప్రజల బతుకులు మారలేదన్నారు మెదక్ జిల్లాలో జరిగే అరాచకాలు కేసీఆర్‌కు ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా.. గ్రూప్ వన్ ఉద్యోగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు లతో సహా పలువురు బీఆర్ఎస్ (%దీ=వా%) నాయకులపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాను వదిలేసి ప్రజల్లోకి వెళ్లి వారి బాధలను, సమస్యల్ని తెలుసుకోవాలన్నారు. బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రచారంను నమ్ముకుని ఈ రోజు జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో ఓడిపోయిందన్నారు. అదే విధంగా.. బీఆర్ఎస్ నేతలు జగదీశ్‌రెడ్డి, మదన్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, నిరంజన్ రెడ్డిలు గతంలో ఎలా ఉండేవారని.. ఇప్పుడు వందల కోట్లు ఎలా సంపాదించారని ఏకీపారేశారు. బీఆర్ఎస్ నేతలు ఆస్తులు పెంచుకున్నారే కానీ... కేడర్‌ను మాత్రం పెంచుకోలేదని విమర్శలు గుప్పించారు. మరోవైపు.. హరీష్ రావు..రైతుల్ని కూడా బలిపశువును చేస్తున్నారని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు ఫాంహౌజ్ ఆ సమీపంలో రీజినల్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్ ను మార్చారని ఎద్దేవా చేశారు. వీళ్లు చేసే అరాచకాల వల్లే బీఆర్ఎస్ కు ఈ గతి పట్టిందని కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. హరీష్ రావు తప్పిదాల వల్ల.. కొల్చారం, పాపన్నపేట మండలాల్లోని పలు గ్రామాల్లో భూములు బీడు బారిపోతున్నాయన్నారు. మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో కలపాలని, మెదక్‌లో ఎలాంటి సౌకర్యాలు లేవని మెడికల్ సీట్లను సీఎం రేవంత్‌రెడ్డి తన స్వగ్రామం కొడంగల్‌కు తీసుకెళ్లారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో మెదక్ జిల్లారైతులకు చుక్క నీరుకూడా లభించలేదన్నారు. హరీశ్‌రావు బినామీలు, వారి కంపెనీలతో సీఎం రేవంత్‌రెడ్డికు సంబంధాలు ఉన్నాయని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణలో ప్రశ్నించే శక్తిగా జాగృతి పనిచేస్తునే ఉంటుందని కల్వకుంట్ల కవిత తెల్చి చెప్పారు.

# గెలిచింది రేవంత్ కాదు.. నవీన్ యాదవ్

- **జూబ్లీహిల్స్ లో రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ కు బలం లేదు**
- **ఒవైసీ కాళ్లు మొక్కి బండి సంజయ్ తో కుమ్మక్కై గెలిచారు**
- **బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్**



**హైదరాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి పలు సర్వేల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ బలం కంటే నవీన్ యాదవ్ ప్రాబల్యం ఎక్కువని తేలిందని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకే బలం ఉంటే అజారుద్దీన్‌కు తిరిగి టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. గతంలో మజ్లిస్ పార్టీ నుంచి పోటీ చేసి ఓడిపోయిన నవీన్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వడం ద్వారా, మీకు గెలుస్తామనే విశ్వాసం లేదని స్పష్టమవుతోందని అన్నారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కూడా బీజేపీకి చెందిన గణేశ్‌ను తీసుకువచ్చి టిక్కెట్ ఇచ్చారని, కానీ గద్దర్ కుమార్తెకు మాత్రం టిక్కెట్ ఇవ్వలేదని విమర్శించారు. సొంత పార్టీలో ఉన్నవారిని విస్మరిస్తూ బీజేపీ, మజ్లిస్ పార్టీల నుంచి వచ్చిన వారికి టిక్కెట్ ఇచ్చారని ఆరోపించారు. జూబ్లీహిల్స్‌లో రేవంత్ రెడ్డి గెలవలేదని, నవీన్ యాదవ్ గెలిచారని ఆయన అన్నారు. తాను అమలు చేసిన పథకాల వల్లే గెలిచానని రేవంత్ రెడ్డి భావిస్తే అది పొరపాటు అని అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉందని, గెలుపోటములు సహజమని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులపై రేవంత్ రెడ్డి వ్యక్తిగతంగా దాడి చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాను కూడా బెదిరింపులకు గురిచేశారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి కొడంగల్‌లో ఓడిపోయారని, ఆయన గతంలో ఎంపీగా గెలిచిన మల్కాజ్‌గిరిలో ఎందరు కార్పొరేటర్లను గెలిపించారని ప్రశ్నించారు. ఈ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అసదుద్దీన్ ఒవైసీ కాళ్లు మొక్కి, బండి సంజయ్‌తో కుమ్మక్కై మజ్లిస్ ఓట్లతో పాటు బీజేపీ ఓట్లను బదిలీ చేసుకోవడం ద్వారా గెలిచారని ఆయన విమర్శించారు.

## కొరివి దెయ్యంలా దాపురించిన కవిత

**మెదక్ బీఆర్ఎస్ నేతల విమర్శలు**




**మెదక్, నవంబర్ 15 (మనసులో మాట):**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయంను సాధించింది. ఈ క్రమంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. మరోవైపు.. గెలుస్తామని భావించిన జూబ్లిహిల్స్ ఉపఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమిపై శ్రేణులు అంతర్గతంగా దీనిపై ఎక్కడ మిస్టేక్ చేశామో.. అన్నదానిపై పోస్ట్ మార్టం ప్రారంభించారు. మరోవైపు పుండు మీద కారం అన్నట్లు కవిత ట్వీట్లు, తన వ్యాఖ్యలతో బీఆర్ఎస్ ను ముప్పుతిప్పలు పెడుతుంది. ఈ క్రమంలో మెదక్ పర్యటించిన కవిత.. హరీష్ రావు, కేటీఆర్ లపై మరోసారి సెటైర్లు వేసి సంచలన వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ పార్టీ ఓటమికి హరీష్ రావు కుట్రలు చేశారని, కేటీఆర్ సోషల్ మీడియా నుంచి బైటకు రావాలని ప్రజల్ని కలుసుకుని వారి సమస్యల్ని తెలుసుకొవాలని సూచించారు. మరోవైపు కవిత.. హరీష్ రావు, కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీపై చేసి ఆరోపణల్ని మెదక్ బీఆర్ఎస్ నేతలు ఖండించారు. మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మీడియా సమావేశంలో కవితను ఏకీపారేశారు. అక్రమ సంపాదనలతో లిక్కర్ దందాలు చేసి ..బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోవడానికి కారణం అయింది కవిత కాదా?.. అంటూ ఏకీపారేశారు. సీఎం రేవంత్ రెడ్డి మెప్పు కోసం కవిత ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతా అంటే.. ఇక నుండి ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. గురుకుల పాఠశాలలను బాగు చేయాలని కవిత ప్రభుత్వాన్ని రిక్వెస్ట్ చేస్తున్నా అని అంటున్నారని.. ప్రభుత్వ అసమర్థతలను, తప్పిదాలను ఎత్తి చూపి, గురుకులాలను బాగు చేయాలని డిమాండ్ చేయాలి కానీ రిక్వెస్ట్ చేయడం ఏంటని.. దీనితోనే కవిత.. కాంగ్రెస్ తో కుమ్మక్కైయిందని స్పష్టంగా తెలుస్తొందన్నారు. అదే విధంగా.. కవిత పోరాటం ఎవరి మీద అని..ఏకీపారేశారు. అదే విధంగా.. తిన్నింటి వాసాలు లెక్క పెడుతుందని, మీకు పదవులు ఇచ్చిన కన్నతల్లి లాంటి పార్టీ మీద, కన్న తండ్రిపై విమర్శలా? అంటూ మెదక్ నేతలు కవితపై ఫైర్ అయ్యారు. ఇంత దిగజారుడుతనం అవసరమా.. అంటూ ఏకీపారేశారు.

# గిరిజన యోధుడు బిర్సాముండా

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి
- ఘనంగా జన్ జాతీయ గౌరవ దివస్



**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ఒక ప్రముఖ వ్యక్తిగా, ఆదివాసీ స్వాతంత్ర్య సమరయోధుడిగా బిర్సా ముండా చిరస్మరణీయంగా నిలిచిపోయారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బీజేపీ ఎస్టీ మోర్చా జిల్లా శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన బిర్సా ముండా జయంతి, జన్ జాతీయ గౌరవ దివస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, పట్టుమని పాతికేళ్ళు కూడా నిండకముందే ఆంగ్లేయులపై పిడికిలి బిగించి వీరోచిత పోరాటం చేసిన గిరిజన యోధుడు బిర్సా ముండా అని తెలిపారు. ముఖ్యంగా నాటి బీహార్, జార□ండ్ అటవీ ప్రాంతాల్లో బ్రిటిష్ కాలంలో జరిగిన మిలి నేరియన్ ఉద్యమానికి ఆయన సారథ్యం వహించి, యుద్ధం ప్రకటించారన్నారు. కనీసం పాతికేళ్ల వయసు నిండకుండానే ఆయన బ్రిటీషర్లపై చేసిన వీరోచిత పోరాటాల వల్ల ఈ ఘనత సాధ్యమైందని, బ్రిటిష్ వలసవాదంపై తిరుగుబాటుగా సాగిన భారత స్వతంత్ర పోరాటంలో పాల్గొన్న యోధునిగా బిర్సా ముండా చరిత్ర పుటలో నిలిచిపోయారని కృష్ణారెడ్డి ప్రశంసించారు. బిర్సా ముండా ధైర్యసాహసాలను స్మరించుకుంటూనే, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నవంబర్ 15వ తేదీని (బిర్సా ముండా జయంతి) జన్ జాతీయ గౌరవ దివస్‌గా ప్రకటించిందని ఆయన గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం బిర్సా ముండా స్ఫూర్తితోనే ముందుకు కొనసాగుతుందని తెలిపారు. మోదీ ప్రభుత్వ దశాబ్ద పాలనలో గిరిజన సాధికారతలో నూతన అధ్యాయం ప్రారంభమైందని, గిరిజనుల బలమైన భవిష్యత్తు కోసం బాటలు వేసిందన్నారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం సమగ్ర విధానం తెచ్చి గణనీయమైన మార్పులను తీసుకువచ్చిందని గంగాడి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు కట్ట రాజకుమార్ సహా పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు..



## బిర్సా ఆశయాలు తరతరాలకు మార్గదర్శం

కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

ధర్తీ ఆబా (భూమిపిత) భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జన జాతీయ గౌరవ్ దివాస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా పాల్గొన్నారు. ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ సమీపంలోని బిర్సా ముండా విగ్రహానికి పూలమాలలు సమర్పించి కలెక్టర్ నివాళులు అర్పించారు. అనంతరం అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ రోజును జనజాతి గౌరవ దినోత్సవంగా ప్రకటించటం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. ఆదివాసీల హక్కులు, ఆత్మగౌరవం కోసం పోరాడిన మహానాయకుడు బిర్సా ముండా ఆశయాలు తరతరాలకు మార్గదర్శకమని అన్నారు. బ్రిటిష్ పాలన కాలంలోనే జల్-జంగల్-జమీన్ కోసం ఆదివాసీల హక్కులను కాపాడేందుకు ఆయన చేసిన పోరాటం అపూర్వమని గుర్తుచేశారు. ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొంటూ, బిర్సా ముండా ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్రను నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. అధికారికంగా బిర్సా ముండా జయంతి వేడుకలు నిర్వహించడం జిల్లా పరిపాలనకు గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజేశ్వర్, గిరిజన నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## కుక్క కరిచిన కేసుల్లో ప్రత్యేక పర్యవేక్షణ అవసరం

జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

కుక్క, కోతి కరిచిన వారికి చికిత్స పట్ల ప్రత్యేక పర్యవేక్షణ అవసరమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం సందర్శించారు. చికిత్స కోసం వచ్చిన పలువురు వృద్ధులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. బిపి, షుగర్ వంటి వ్యాధులకు కావలసిన మందులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇస్తారని వారికి సూచించారు. వృద్ధురాలికి అవసరమైన మాత్రలను అందజేశారు. 40 సంవత్సరాలు దాటిన మహిళలకు విటమిన్, ఐరన్, కాల్షియం మాత్రలను పంపిణీ చేయాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. కుక్క, కోతి కరిచిన వారిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలని, క్రమం తప్పకుండా చికిత్స అందిస్తూ కోర్సు పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షణ ఉంచాలని ఆదేశించారు. చిన్నారుల నెలవారి టీకాలు, గర్భిణీల నాలుగు ఆరోగ్య పరీక్షలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలు, ఇతర వైద్య సేవలను సూచించే బోర్డులను ఏర్పాటు చేయాలని తెలిపారు.

### విటమిన్ గార్డెన్ పై దృష్టి పెట్టాలి

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విటమిన్ గార్డెన్లపై బయోసైన్స్ ఉపాధ్యాయులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. పాఠశాలల్లో విటమిన్ గార్డెన్లను ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడమే కాకుండా పండిస్తున్న కూరగాయలు, ఆకుకూరల్లో ఏ రకమైన విటమిన్లు, మినరల్స్ ఉన్నాయో విద్యార్థులకు తెలిసేలా ప్రదర్శన బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తీసుకునే ఆహార పదార్థాల ద్వారా శరీరానికి ఏ రకమైన విటమిన్లు అందుతాయో తెలియజేయడమే విటమిన్ గార్డెన్ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రతి పాఠశాలలో స్నేహిత బోర్డులు, విద్యార్థుల కెరియర్ చార్ట్ తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ సనా, విద్యాశాఖ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి ఉన్నారు.

## బాలల హక్కుల రక్షణకు 'లిసెన్ టు చిల్డ్రన్'

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

జిల్లాలో ఈ నెల 20న అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా యూనిసెఫ్ సహకారంతో ప్రయోగాత్మకంగా 'లిసెన్ టు చిల్డ్రన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులకు, మండల విద్యా శాఖ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, టీచర్లు, మహిళా, శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్లు, సీడీపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, కార్మిక శాఖ అధికారులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, బాలలకు హక్కులు ఉంటాయని, బాలల నుండి వినడం ద్వారా వారి అభిప్రాయాలను, ఎదురయ్యే సమస్యలను గుర్తించి, క్రోడీకరించి, విశ్లేషణ చేస్తామని తెలిపారు. మహిళా, శిశు, సంక్షేమ శాఖ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖ, విద్యా శాఖ, పంచాయతీ, ఇతర శాఖల సమన్వయంతో ఆ సమస్యలను పరిష్కరించి, బాలల హక్కుల రక్షణ, వేధింపుల నుండి రక్షణ, అన్ని విధాలుగా వారి సమగ్ర అభివృద్ధికి కృషి చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో 17 మండలాలు, మూడు మున్సిపాలిటీల్లో 20 చోట్ల ఈ నెల 20న 'లిసెన్ టు చిల్డ్రన్' కార్యక్రమాన్ని నిర్వహించడానికి మహిళా శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ, పంచాయతీ శాఖ ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి మండలం, మున్సిపాలిటీలో వయస్సు ఆధారంగా 60 మంది పిల్లలతో గ్రూపులు ఏర్పాటు చేయాలని, 12 నుండి 15 సంవత్సరాల వయస్సు గల బాలురు 15 మంది ఒక గ్రూప్, బాలికలు 15 మంది ఒక గ్రూప్ ఉండాలన్నారు. 16 నుండి 18 సంవత్సరాల వయస్సు గల బాలురు 15 మంది ఒక గ్రూప్, బాలికలు 15 మంది ఒక గ్రూప్ ఉండాలన్నారు. మొత్తం 4 గ్రూపులు ఏర్పాటు చేయాలని సూచించారు. బడిలో లేని పిల్లలు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలు, అనాథలు, వలస పిల్లలు వంటి అన్ని రకాల పిల్లలతో గ్రూపులను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి గ్రూపుకు ముగ్గురు టీచర్లు సంధాన కర్తలుగా వ్యవహరిస్తారని, పంచాయతీ కార్యదర్శులు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, మండలంలోని ఇతర శాఖల అధికారులు కూడా పాల్గొంటారని తెలిపారు. సంధాన కర్తలు పిల్లలతో స్నేహపూర్వకంగా మాట్లాడి ప్రశ్నల రూపంలో వారి అభిప్రాయాలు, సూచనలు, సమస్యలు వినాలని సూచించారు. ఇందులో మహిళా శిశు, సంక్షేమ శాఖ, విద్యా శాఖ, పంచాయతీ శాఖలు కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు.

### యూనిసెఫ్ కన్సల్టెంట్ వివరణ

'లిసెన్ టు చిల్డ్రన్' కార్యక్రమంపై యూనిసెఫ్ కన్సల్టెంట్ డా. ఫిలిప్స్ మాట్లాడుతూ, ఇది కేవలం కార్యక్రమం కాదని, దృక్పథం అని అన్నారు. పిల్లలు కూడా వ్యక్తులేనని, వారి అభిప్రాయాలు స్వీకరించే ప్రక్రియ, పిల్లలు ఇచ్చే సమాచారం అమూల్యమైనదని తెలిపారు. కార్యక్రమం నిర్వహణ, స్నేహపూర్వక వాతావరణంలో వారి నుండి మంచి, చెడు పరిస్థితులు, ఏమి కోరుకుంటున్నారు వంటి విషయాలు ఎలా స్వీకరించాలనే దానిపై ఆయన అవగాహన కల్పించారు. మహబూబ్ నగర్ జిల్లాలో ఈ కార్యక్రమం తర్వాత పిల్లల కేంద్రిత పరిపాలనకు నాంది పలుకుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, జిల్లా మహిళ, శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా, జిల్లా విద్యా శాఖ అధికారి ప్రవీణ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి నిఖిల తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ హక్కుల సాధనలో అగ్రగామి బిర్సా ముండా

అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, నవంబర్ 15 (మనసులో మాట):**

బిర్సా ముండా ఆదివాసీల హక్కుల సాధనలో అగ్రగామిగా నిలిచారని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మంలోని గొల్లగూడెం ఏజీహెచ్ఎస్ లో బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్, బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, బిర్సా ముండా 19వ శతాబ్దపు చివరిలో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఉల్గులాన్ ఉద్యమానికి నాయకత్వం వహించారని గుర్తు చేశారు. 1875 నవంబర్ 15న జార□ండ్ రాష్ట్రంలోని ఉలిహతు గ్రామంలో జన్మించిన ఆయన, ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని అన్నారు. బిర్సా ముండా ఉద్యమ చరిత్రలో స్ఫూర్తిదాయకమైన నాయకుడని, ఆయన ధైర్యం, త్యాగం కారణంగా ఆదివాసీలు ఆయనను ఆరాధిస్తున్నారని చెప్పారు. ఆయన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం నవంబర్ 15న 'జన్ జాతీయ గౌరవ్ దివస్'గా ప్రకటించడం గర్వకారణమని అదనపు కలెక్టర్ వివరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డీడీ విజయలక్ష్మి, ఖమ్మం, వైరా ఏటీడీఓలు, ఏసీఎంఓ, ఎస్‌సీఆర్‌పీ, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయ బృందం, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిర్సాముండా జయంతి



**పూడూర్ మండలం, నవంబర్ 15 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లా పూడూరు మండలం తిర్మలాపూర్ గ్రామంలో శనివారం గిరిజన యోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పూడూరు మండల తహసీల్దార్ విజయ్ కుమార్ పాల్గొని, భగవాన్ బిర్సా ముండా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పలు సంఘాల నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పీఎం ప్రసంగం వీక్షించిన విద్యార్థులు

'జన్ జాతీయ గౌరవ్ దివస్' వేడుకలు



**మహబూబ్ నగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

మహబూబ్ నగర్ జిల్లాలోని గిరిజన వసతి గృహాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అలాగే గిరిజన యూత్ ట్రైనింగ్ సెంటర్ (బోయపల్లి రోడ్) సిబ్బంది శనివారం "జన్ జాతీయ గౌరవ్ దివస్" పురస్కరించుకొని ఆదివాసీ ప్రజా నాయకుడు భగవాన్ బిర్సా ముండా జయంతి ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన ఆన్‌లైన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీరంతా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు భగవాన్ బిర్సా ముండా చేసిన త్యాగాలు, పోరాటాలను తెలుసుకున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రసంగిస్తూ... పీఎం జన్ మన్ మరియు దర్తీ ఆభా కార్యక్రమాల ద్వారా గిరిజనుల అభివృద్ధి కోసం కోట్లాది రూపాయలు విడుదల చేయడం జరిగిందని తెలిపారు. గిరిజనులకు విద్య, ఆరోగ్యం, త్రాగునీరు, ఉపాధి అవకాశాలు, విద్యుత్, నివాస గృహాలు, రహదారులు, వ్యవసాయం మొదలగు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇక ముందు కూడా గిరిజనుల అభివృద్ధి కొరకు కావలసిన నిధులు ఖర్చు చేయడం జరుగుతుందని ప్రధానమంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కె. జనార్ధన్, జిల్లా ప్రభారి ప్రదీప్ సింగ్, సీనియర్ అసిస్టెంట్ జమీల్, ఏటీడీఓ ఆర్. చిన్యనాయక్, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్ జలాశయ ముంపు రైతులకు రూ. 23.50 కోట్ల పరిహారం

**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మా):**

శ్రీపాద సాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్-2లో భాగంగా గంగాధర మండలం పరిధిలోని నారాయణపూర్ జలాశయం మరియు కెనాల్ ముంపు భూములను కోల్పోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం విడుదల చేసింది. ఈ మేరకు రూ. 23 కోట్ల 50 లక్షల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శ్రీపాద సాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్-2 ద్వారా నారాయణపూర్, స్తంభంపల్లి చెరువుల విస్తరణ మరియు నారాయణపూర్ నుండి వేములవాడ, స్తంభంపల్లి చెరువులకు గ్రావిటీ కెనాల్ నిర్మాణం కోసం ఈ భూములను సేకరించారు. భూములు కోల్పోయిన వారికి పరిహారం చెల్లించేందుకు ఈ నిధులు మంజూరు అయ్యాయి. పరిహారం చెల్లింపు కోసం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రత్యేక కృషి చేయడంతోనే ఈ నిధులు విడుదలైనట్లు తెలుస్తోంది.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

## జకోటియా కవర్ ఫ్యాక్టరీ సందర్శన



**పెద్దపల్లి, నవంబర్ 15 (మనసులో మాట):**

గాయత్రి విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థులు జకోటియా కవర్ ఫ్యాక్టరీని సందర్శించి, పరిశ్రమలకు అవసరమైన కవర్ల తయారీ విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేశారు. ఈ విద్యా యాత్రలో భాగంగా అల్ట్రాటెక్ వంటి పెద్ద సంస్థల కోసం తయారు చేసే కవర్లు, రైస్ బ్యాగులు, అలాగే వివిధ రకాల ఇండస్ట్రియల్ కవర్లు ఎలా రూపుదిద్దుకుంటాయో విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. పరిశ్రమ దర్శనంలో భాగంగా, విద్యార్థులు ముడి పదార్థాల వాడకం, కటింగ్, ప్రింటింగ్, స్టిచింగ్, లామినేషన్, చివరి దశ ప్యాకింగ్ వంటి మొత్తం తయారీ ప్రక్రియను నిశితంగా గమనించారు. ఫ్యాక్టరీ సిబ్బంది వారికి యంత్రాల పని విధానం మరియు ఉత్పత్తి నాణ్యత నియంత్రణ గురించి వివరంగా వివరించారు. ఈ సందర్శనం ద్వారా విద్యార్థులు పాఠ్యపుస్తకాలకతీతంగా ప్రాయోగిక జ్ఞానాన్ని పొందారని, పరిశ్రమల పనితీరు, ఉత్పత్తి దశలు, మరియు ఉద్యోగ అవకాశాలపై అవగాహన పెంపొందించుకోవడంలో ఈ ట్రిప్ ఎంతో ఉపయోగపడిందని ఉపాధ్యాయులు తెలిపారు. గాయత్రి విద్యానికేతన్ స్కూల్ నిర్వహించిన ఈ విద్యా యాత్ర విద్యార్థుల్లో పరిశ్రమలపై ఆసక్తిని పెంచింది.

## కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఐఎస్ఓ సర్టిఫికెట్



**కొడంగల్, నవంబర్ 15 (మనసులో మాట):**

వికారాబాద్ జిల్లాలోని కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణ సంస్థ నుండి ఐఎస్ఓ 21001:2018 సర్టిఫికెట్‌ను అందుకుంది. శనివారం నాడు అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాల సంస్థ ప్రతినిధి శివయ్య కళాశాలకు హాజరయ్యారు. ఆయన కళాశాలలో ఉన్న వివిధ వసతులు, బోధన, పరిపాలన, ప్రయోగశాలల్లో పాటిస్తున్న నాణ్యతా ప్రమాణాలను భౌతికంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్‌కు 2025-26 సంవత్సరానికి గాను ఐ. ఎస్. ఓ 21001:2018 నాణ్యతా ప్రమాణ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశాలమైన తరగతి గదులు, ఆధునిక ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, లైబ్రరీ, ఎన్. ఎస్. ఎస్, ఇ-గవర్నెన్స్, విద్యార్థి కేంద్ర మరియు నైపుణ్యం ఆధారిత విద్య, అనుభవజ్ఞులైన బోధన సిబ్బందితో వికారాబాద్ జిల్లాలోని మారుమూల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోందని తెలిపారు. తనిఖీ సభ్యులు సూచించిన సూచనలను పాటిస్తూ, కళాశాల అభ్యున్నతికి కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫియా ఖానం, ఐ.క్యూ.ఎ.సి. కోఆర్డినేటర్ టి. రాంబాబు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ

### లొంగిపోయిన కీలక నేత ఆజాద్!



**హైదరాబాద్,నవంబర్15 (మనసులో మాట):**

మావోయిస్టు పార్టీకి తెలంగాణలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ కీలక నేత, భద్రాద్రి కొత్తగూడెం ఏరియా కమిటీ కార్యదర్శి ఆజాద్ అలియాస్ సాంబయ్య పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఆయనతో పాటు మరికొంతమంది కేడర్ కూడా జనజీవన స్రవంతిలో కలిసినట్లు సమాచారం. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మావోయిస్టులకు ఓ పిలుపునిచ్చారు. చర్చలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, పౌర సమాజంలో కలిసిపోవాలని ఆయన కోరారు. ఈ నేపథ్యంలోనే ఆజాద్ లొంగుబాటు నిర్ణయం తీసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, ఈ విషయాన్ని పోలీసులు ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం మొద్దులగూడెం గ్రామానికి చెందిన సాంబయ్య, 1995లో అజ్ఞాతంలోకి వెళ్లారు. గతంలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా కూడా పనిచేశారు. ఆయన తలపై ప్రభుత్వం రూ. 20 లక్షల రివార్డును ప్రకటించింది. ఆజాద్ లొంగుబాటుకు సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడయ్యే అవకాశం ఉంది.

## పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్,నవంబర్15 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలోని పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏసీబీ అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో సుమారు రూ. 2.51 లక్షలు మేర లెక్కల్లో చూపని నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా, 289 రిజిస్ట్రేషన్ పత్రాలు ప్రజలకు చేరకుండా కార్యాలయాల్లోనే ఉండిపోయినట్లు గుర్తించారు. అధికారుల అనుమతి లేకుండానే 19 మంది ప్రైవేటు వ్యక్తులు, అలాగే 60 మంది డాక్యుమెంట్ రైటర్లు కార్యాలయాల్లో సంచరిస్తున్నట్లు గుర్తించారు. పలు కార్యాలయాల్లో సీసీటీవీ కెమెరాలు పనిచేయడం లేదని కూడా అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా 13 మంది సబ్ రిజిస్ట్రార్ అధికారుల నివాసాల్లో కూడా ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. వారి ఇళ్లలో పెద్ద మొత్తంలో నగదు, బంగారు ఆభరణాలు, ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

# నవభారత నిర్మాత సర్దార్ పటేల్

- కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 15 (మనసులో మాట):**

నవభారత నిర్మాణం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్ అని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పయనించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. అలాగే, ఈరోజు జన్ జాతీయ గౌరవ దివస్ మరియు బిర్సా ముండా జయంతి జరుపుకోవడం కూడా గొప్ప విషయమని కలెక్టర్ పేర్కొన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా రైల్వే స్టేషన్ ఆవరణంలో కేంద్ర యువజన సర్వీసులు, క్రీడా వ్యవహారాల మంత్రిత్వ శాఖ, మేరా యువ భారత్ ఖమ్మం సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన సర్దార్ వల్లభాయ్ పటేల్, భరతమాత చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం ఐక్యత పాదయాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, సర్దార్ పటేల్ భారతదేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడినా, ఎన్ని ప్రాంతాలు ఉన్నా మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో ఆయన కృషి అనన్యసామాన్యమని కొనియాడారు. భారత దేశ ప్రజలను చైతన్యపరచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని, ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశాన్ని స్వయం సమృద్ధిగా మార్చడానికి ప్రతి పౌరుడు దేశీయ ఉత్పత్తులను ఉపయోగించుకోవాలని, దేశానికి సహకరించాలని కోరుతూ ఈ సందర్భంగా ప్రతి ఒక్కరిచే ఐక్యత (ఆత్మ నిర్భర్ భారత్) ప్రతిజ్ఞ చేయించారు.

### మేరా యువ భారత్

మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా అకౌంట్స్ అధికారి కె. భాను చందర్ మాట్లాడుతూ... యువజన వ్యవహారాల, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మేరా యువ భారత్'లో భాగంగా, యూనిటీ మార్చ్ 2025 అనేది సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించబడుతున్న కార్యక్రమమని తెలిపారు. ఈ మార్చ్, ఏక్ భారత్-శ్రేష్ఠ భారత్ స్ఫూర్తిని జరుపుకుంటూ దేశ ఐక్యతను చాటి చెబుతుందని, దీనిలో భాగంగానే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఈరోజు కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ షేక్ అబ్దుల్ రెహ్మాన్, డీవైఎస్ఓ పరంధామ రెడ్డి, ఎన్‌సీసీ నాయిబ్ సుబేదార్ లక్ష్మణ్, జిల్లా ఎన్ఎస్ఎస్ కన్వీనర్ డా. వేముల కామేశ్వరరావు, ఈడీ కాలేజీ ప్రిన్సిపాల్ పి. పద్మ, మేరా యువభారత్ ఖమ్మం జిల్లా ఎకౌంట్స్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ కె. భాను చందర్, కన్వీనర్ పి. భిక్షపతి, కో-కన్వీనర్ బి. గోపికృష్ణ, బి. ప్రభాకర్ రెడ్డి, జాగృతి యూత్ అసోసియేషన్ సయ్యద్ షారుక్ ఇమ్రాన్, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1000 మందికి పైగా విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతుల పనులు వేగవంతం

### కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

పాఠశాలల్లో త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ వంటి మౌలిక వసతుల పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో పాఠశాలల మౌలిక సదుపాయాల పై కలెక్టర్ విద్యాశాఖతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పాఠశాలల మౌలిక సదుపాయాల పనుల్లో ఏ మాత్రం ఆలస్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి పనికి స్పష్టమైన టైమ్‌లైన్ ఖరారు చేసి నిర్దిష్ట గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటీవలి దశల వారీ సమావేశాల్లో ప్రధానోపాధ్యాయులు, ఏంఈఓలు సూచించిన సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అన్నారు. అలాగే, ఖాన్ అకాడమీ విధానం ఉపాధ్యాయులకు బోధనను మరింత సులభతరం చేస్తుందని, దీనిపై పూర్తి అవగాహనతో తరగతుల్లో అమలు చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లులు పెండింగ్‌లో ఉన్న చోట్ల వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్ర స్థాయి పీఎం శ్రీ సమీక్షలో భాగంగా ఈ నెల 21న ఉన్నతాధికారులు జిల్లాకు రానున్న నేపథ్యంలో, బోథ్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో అవసరమైన ఏర్పాట్లను అత్యంత ప్రాధాన్యంగా చేపట్టాలని సూచించారు. పాఠశాల స్వచ్ఛత, భద్రత, మౌలిక వసతుల స్థితిపై సమగ్ర పరిశీలన చేసి ముందుగానే నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, జిల్లా విద్యాధికారి రాజేశ్వర్, సెక్టోరల్ అధికారులు, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.




## ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు తప్పనిసరి

### కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

జిల్లాలోని రహదారులపై ప్రమాదాల నివారణకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో ఆమె ఎస్పీ డి. జానకితో కలిసి పోలీస్, రవాణా, జాతీయ రహదారులు, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. జిల్లాలోని ప్రమాదాలు జరిగే రాష్ట్ర, జాతీయ రహదారులపై నివారణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేకంగా రాష్ట్ర రహదారులు, నేషనల్ హైవే 167, 44 లపై ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించి సంబంధిత శాఖలు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రహదారులపై అవసరమైన అన్ని చోట్ల వేగాన్ని నియంత్రించే రంబుల్ స్ట్రిప్‌లు, స్పీడ్ బ్రేక్‌లు, వేగానికి సంబంధించిన సైన్ బోర్డులను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. బ్రిడ్జిల వద్ద బ్రిడ్జి గోడకు స్టిక్కర్లు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. సర్వీస్ రోడ్లలో లైట్లు ఏర్పాటు చేయాలని, రోడ్ల రిపేర్లు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. బాలానగర్, మూసాపేట బ్రిడ్జి పనులు జరుగుతున్న నేపథ్యంలో వాహనదారులకు సర్వీస్ రోడ్లలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నేషనల్ హైవే అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నేషనల్ హైవే 44, 167 లపై మీడియన్ ప్లాంటేషన్‌కు రకరకాల పూల మొక్కలను పెంచాలని సూచించారు. బాలానగర్, మూసాపేట, దివిటిపల్లి వద్ద కొనసాగుతున్న రోడ్డు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఉన్న ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ రోడ్లను కూడా మ-రమత్తులు చేయాలని, జిల్లాలో ఎక్కడ రోడ్డు వల్ల ప్రమాదాలు, ప్రాణనష్టం జరగకుండా గుర్తించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అడిషనల్ ఎస్పీ రత్నం, డీఎస్పీ వెంకటేశ్వర్లు, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, ట్రాన్స్‌పోర్ట్, ఆర్టీసీ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## అమెరికాలో తెలంగాణ కనెక్ట్స్

### రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యంగా ముందుకు..

**హైదరాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రానికి పెట్టుబడులు తేవడమే లక్ష్యంగా పరిశ్రమశాఖ ఆధ్వర్యంలో అమెరికాలోని పలు నగరాల్లో తెలంగాణ కనెక్ట్స్ 2025 కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీన్ని లక్ష్యం విదేశాలలో ఉన్న పెద్ద పెట్టుబడిదారులను, అక్కడ స్థిరపడిన తెలుగు ఎన్నారైలను తెలంగాణంలో పెట్టుబడులు పెట్టడానికి ఆహ్వానించడమే. తెలంగాణ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతోంది, ఇక్కడ పెట్టుబడులు పెడితే ఎంత లాభం ఉంటుందో ఈ కార్యక్రమాల్లో వివరిస్తున్నారు. ఈ కార్యక్రమం అమెరికాలోని న్యూ మెక్సికో, న్యూజెర్సీ, వర్జీనియా, నార్త్ కరోలినా నగరాలలో జరుగుతుంది. నవంబర్ 21 న్యూ మెక్సికో, నవంబర్ 25న న్యూజెర్సీ, నవంబర్ 29న వర్జీనియా, డిసెంబర్ 2 నార్త్ కరోలినాలో ఈ కార్యక్రమం నిర్వహించనున్నారు. డిసెంబర్ 6న అట్లాంటాలో పెద్ద సదస్సు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్, జార్జియాలోని భారత కాన్సుల్ జనరల్ రమేష్ బాబు లక్ష్మణన్ హాజరుకానున్నారు. డాక్టర్ ఖాన్ తమ ప్రసంగంలో తెలంగాణలో ఉన్న పెట్టుబడిదారులకు అనుకూలమైన వాతావరణాన్ని వివరిస్తారు. రాష్ట్రంలో వేగంగా విస్తరిస్తున్న పారిశ్రామిక, ఆర్థిక రంగాలతో లోతైన సహకారాన్ని పెంచేందుకు ఆయన ప్రోత్సహిస్తారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలోనే అత్యంత ప్రగతిశీల, వేగంగా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలలో తెలంగాణ ఒకటిగా అవతరించిందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్రం పెట్టుబడిదారులకు ముఖ్యమైన ప్రయోజనాలను అందిస్తోంది.

## ఘనంగా మంత్రి తుమ్మల జన్మదిన వేడుకలు



**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

కరీంనగర్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి మంత్రి, వ్యవసాయ శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర్ రావు జన్మదిన వేడుకలు నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నగర కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుదీర్ఘ రాజకీయ నాయకుడిగా పలు శాఖలకు మంత్రిగా కొనసాగుతూ నిరంతరం ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకులు తుమ్మల నాగేశ్వర్ రావు అని కొనియాడారు. వారు మున్ముందు కూడా ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎండి తాజ్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, లాయక్, దండి రవీందర్, అబ్దుల్ రహమాన్, షబానా మహమ్మద్, అస్థాపురం రమేష్, నాగుల సతీష్, మిరాజ్, మాసుంఖాన్, ఆంజనేయులు, భారీ, బషీర్, లీల్, నదీమ్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్లు, బదిలీలు వెంటనే విరమించుకోవాలి

- సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కె రాజయ్య
- శ్రీరామ్ క్లోరో కేం పరిశ్రమ వద్ద సీఐటీయూ ధర్నా
- పరిశ్రమ మొండి వైఖరి విడనాడాలని డిమాండ్



**పటాన్ చెరు, నవంబర్ 15 (మనసులో మాట):**

పరిశ్రమలో కార్మికులపై అన్యాయంగా అమలు చేస్తున్న సస్పెన్షన్లు మరియు బదిలీలను వెంటనే విరమించుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు కె రాజయ్య అన్నారు. సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని కాజిపల్లి గ్రామంలో గల శ్రీరామ్ క్లోరో కేం పరిశ్రమ వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. పరిశ్రమలో కార్మికులపై అన్యాయంగా అమలు చేస్తున్న సస్పెన్షన్లు మరియు బదిలీలను వెంటనే విరమించుకోవాలని, పరిశ్రమ మొండి వైఖరి విడనాడాలని డిమాండ్ చేస్తూ ఈ ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే. రాజయ్య మాట్లాడుతూ, యూనియన్ ఏర్పాటు చేశారన్న కారణంతోనే కార్మికులపై లేనిపోని ఆరోపణలు చేసి వేధింపులు, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత పది నెలలుగా యజమాన్యం కార్మిక వ్యతిరేక ధోరణి కొనసాగిస్తోందని, వెంటనే తన వైఖరి మార్చుకోవాలని రాజయ్య స్పష్టం చేశారు. కొద్దిమంది కార్మికులను సస్పెండ్ చేయడం, మరికొందరిని విశాఖపట్నం ప్లాంట్‌కు బదిలీ చేయడం దుర్మార్గమని ఆయన అన్నారు. ఈ నిర్ణయాలను యాజమాన్యం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పరిశ్రమ పరిస్థితి బాగాలేదన్న యజమాన్యం వాదనలు కేవలం సాకులేనని, అవి ఒక్క యూనియన్‌కే ఎందుకు వర్తిస్తాయో ప్రశ్నించారు. పది నెలలుగా వేతన ఒప్పందం చేయకపోవడం కూడా కార్మికులపై అన్యాయమని రాజయ్య విమర్శించారు. వెంటనే వేతన ఒప్పందం కుదుర్చాలని, కార్మిక చట్టాలను తప్పకుండా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. యాజమాన్యం మాట ఇచ్చి మాట నిలబెట్టుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు విద్యా సామాగ్రి

## హెచ్‌ఎం నరసింహారావు ఉదారత



**మంథని, నవంబర్ 15 (మనసులో మాట):**

మంథని మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల–ఆరెంద విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈదులపల్లి నరసింహారావు తమ తల్లి కీర్తిశేషులు ఈదులపల్లి విజయలక్ష్మి స్మారకార్థం అపూర్వమైన సహాయం అందించారు. ప్రధానోపాధ్యాయులు నరసింహారావు విద్యార్థులకు టై, బెల్ట్, ఐడి కార్డులు, హౌస్ రిప్రెజెంటేషన్ బ్యాడ్జ్‌లు, స్పోర్ట్స్ టీషర్టులు, మరియు ప్యాంట్లను వితరణ చేశారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు సహాయం అందించడం తనకు ఎంతో సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. గతంలో కూడా తన తండ్రి కీర్తిశేషులు ఈదులపల్లి సత్యనారాయణ రావు జ్ఞాపకార్థం చిల్లపల్లి పాఠశాలలో ఇదే విధమైన సామాగ్రిని వితరణ చేసినట్లు ఆయన తెలిపారు. ఆరెంద పాఠశాల విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు చేసిన ఈ సహాయం అనేకమందికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఈ ఉదారతకు మెచ్చి సిఆర్‌పి మల్లయ్య, ఉపాధ్యాయులు, గ్రామస్తులు మరియు విద్యార్థులు నరసింహారావును ఈ సందర్భంగా కొనియాడారు.

# అభివృద్ధి పనులను పర్యవేక్షించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, నవంబర్ 15 (మనసులో మాట):**

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసే విధంగా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో పాఠశాలల పర్యవేక్షణ, ప్రభుత్వ బ్యాంక్ ఖాతాల నిర్వహణపై జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక వసతుల పనులను డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. కలెక్టరేట్ నుండి దాదాపు రూ.30 కోట్ల నిధులు మంజూరు చేసి పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన పనులు చేపడుతున్నామని తెలియజేశారు. ప్రతి జిల్లా అధికారికి రెండు ప్రభుత్వ పాఠశాలలు కేటాయించబడ్డాయని, ఈ అధికారులు కేటాయించిన పాఠశాలలను తనిఖీ చేసి, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించాలన్నారు. రాబోయే 5 సంవత్సరాలకు సంబంధించి పాఠశాలలో అవసరమైన మేర అభివృద్ధి పనులు జరిగేలా చూడాలని, ఇంకా ఏమైనా పనులు చేపట్టాల్సి ఉంటే ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన నిధులు మంజూరు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలలో వినియోగించని (నిరుపయోగంగా ఉన్న) బ్యాంక్ ఖాతాలలో జమ చేసి ఉన్న నిధులను ఆర్‌బీఐ నుంచి వెనక్కి తీసుకునేందుకు సంబంధిత శాఖలు కేవైసీ వివరాలు, రిక్వెస్ట్ లెటర్ తప్పనిసరిగా అందించాలని కలెక్టర్ ఆదేశించారు. నవంబర్ 22వ తేదీ నాటికి పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ శాఖల పరిధిలో ఉపయోగించని బ్యాంక్ ఖాతాల నుంచి ఆర్‌బీఐ ఫ్రీజ్ చేసిన డబ్బులు వెనక్కి తీసుకునేందుకు కార్యచరణ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.



# కూరగాయల సాగుకు ప్రోత్సాహం

- కొత్తగా 10 వేల ఎకరాల్లో సాగు
- రైతులపై రూ.9,600 నేరుగా సబ్సిడీ
- రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగులు!

**హైదరాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

రైతులకు ఇది నిజంగా గుడ్ న్యూస్ అని చెప్పాలి. రాష్ట్రంలో కూరగాయల కొరతను తగ్గిస్తూ స్థానిక అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా 2025–26 ఆర్థిక సంవత్సరానికి కొత్తగా 10 వేల ఎకరాల్లో కూరగాయల సాగును ప్రోత్సహించేందుకు నిర్ణయం తీసుకుంది. రైతులపై భారం తగ్గించేందుకు ఎకరాకు రూ. 9,600 సబ్సిడీని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 1.35 లక్షల ఎకరాల్లో 14.64 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి జరుగుతోంది. అయితే రాష్ట్రంలో దాదాపు 26 లక్షల టన్నుల కూరగాయల ఉత్పత్తి అవసరముంది. వ్యవసాయ విశ్వవిద్యాలయ సర్వే ప్రకారం.. 12.68 లక్షల టన్నుల లోటు ఉత్పత్తి ఉందని, ఈ లోటును పూడ్చేందుకు ప్రతి ఏడాది 10 వేల ఎకరాల్లో అదనపు సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యానశాఖ అంచనా ప్రకారం ఎకరానికి విత్తనాలు, నారు, ఎరువులు, పురుగుమందులు, పోషక యాజమాన్యం వంటి ఖర్చులు కలిపి రూ. 24,000 వరకూ ఉంటాయి. అందులో 40% సబ్సిడీగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడంతో రైతులకు రూ. 9,600 మద్దతు లభిస్తుంది. ఒక్కో రైతు గరిష్ఠంగా 2.5 ఎకరాల వరకు ఈ సబ్సిడీ పొందవచ్చు. టమాట, వంకాయ, బెండకాయ, క్యాబేజీ, కాలీఫ్లవర్, మిర్చి, బీర, క్యాప్సికం, చిక్కుడు, కాకర, దొండ, సొరకాయ వంటి పంటలు వేసే రైతులు స్థానిక ఉద్యానశాఖ అధికారుల వద్ద దరఖాస్తు చేసుకోవాలి. ఎంపికైన తర్వాత సాగు ప్రారంభించిన వెంటనే ఉద్యానశాఖ గుర్తించిన నర్సరీల నుంచి నారు%–%విత్తనాలు కొనుగోలు చేస్తే, వారికి సబ్సిడీ మొత్తాన్ని నేరుగా ఖాతాలో జమ చేస్తారు. సిద్దిపేట ములుగు, హైదరాబాద్ జీడిమెట్లలో ఉన్న సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నర్సరీలు ఈ ప్రాజెక్ట్ కోసం నాట్లు సిద్ధం చేస్తున్నాయి. రైతులకు అవసరమైన విత్తనాలను కూడా ప్రభుత్వం తక్కువ ధరకు అందిస్తుంది. రాష్ట్రంలో కూరగాయల ఉత్పత్తి పెంచి మార్కెట్లలో ధరలను స్థిరంగా ఉంచేందుకు ఈ ప్రోత్సాహక పథకం కీలకమవుతుందని వ్యవసాయశాఖ అంచనా.

# పారమిత వరల్డ్ స్కూల్‌లో డిజిటల్ లిటరసీ అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్




**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా అల్గునూర్‌లోని పారమిత వరల్డ్ స్కూల్‌లో రెండు రోజుల పాటు డిజిటల్ లిటరసీ అండ్ ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను అత్యంత విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో సుమారు 200 మంది విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ స్వతంత్ర ప్రతిభతో ఈ ఎగ్జిబిషన్‌లో పాలుపంచుకున్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ మీడియా వంటి ఆధునిక అంశాలను మోడల్స్, పోస్టర్ల రూపంలో ఆకర్షణీయంగా ఆవిష్కరించారు. అదేవిధంగా, విద్యార్థుల కళాత్మక చాతుర్యాన్ని ప్రతిఫలించే వివిధ రకాల చిత్రాలు, చిత్రకళా కృతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, తల్లిదండ్రులను, సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు, విద్యార్థుల అద్భుతమైన ప్రతిభను అభినందిస్తూ వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ప్రసూన, వి.యు.ఎం. ప్రసాద్, ప్రిన్సిపాల్ ఎం. శ్రీకర్, ఆర్ట్ టీచర్ చిరంజీవి చారి, కంప్యూటర్ ఉపాధ్యాయులు ఎ. సతీష్ తో పాటు ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లో నిత్యావసర వస్తువుల పంపిణీ




**భద్రాచలం, నవంబర్ 15 (మనసులో మాట):**

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు, జిల్లా పోలీసులు మానవతా దృక్పథంతో మావోయిస్టు ప్రభావిత గ్రామాల్లోని ప్రజలకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర సరిహద్దులోని చర్ల మండలంలోని ఆరు కీలక గ్రామాలకు చెందిన 250 కుటుంబాలకు ఈ సహాయాన్ని అందించారు. బక్కచింతలపాడు, కిష్టారంపాడు, వీరాపురం, రాళ్ళపురం, తిమ్మిరిగూడెం, కమలాపురం గ్రామాల ప్రజల కోసం తిమ్మిరిగూడెంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ (ఓఎస్డి) మరియు భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ హాజరయ్యారు. వారితో పాటు సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓఎస్డీ నరేందర్ మాట్లాడుతూ, మావోయిస్టు ప్రాంతాల ఆదివాసీ ప్రజల సంక్షేమం, అభివృద్ధే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ గారి సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని హామీ ఇచ్చారు. మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య, వైద్యం, రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఈ మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకు వచ్చిన నెస్లే కంపెనీకి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్ మాట్లాడుతూ, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని పునరుద్ఘాటించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలు తమ ఆరోగ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల వలన డెంగీ, మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అంతేకాక, అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని ఆయన కోరారు. ప్రత్యక్షంగానైనా, పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే, అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు, స్థానిక ప్రజల మధ్య మరింత సఖ్యత, విశ్వాసం పెరిగే అవకాశం ఉంది.

# మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన

**పరిగి, నవంబర్ 15 (మనసులో మాట):**

మహిళల భద్రత, ఆన్‌లైన్ మోసాలు, మరియు యాంటీ డ్రగ్స్ పై పాఠశాల విద్యార్థులకు పరిగి సబ్ డివిజన్ "షీ" టీమ్ ఇంచార్జ్ నర్సిములు అవగాహన కల్పించారు. వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నస్కల్ గ్రామం జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, పరిగి డీఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. పరిగి సబ్ డివిజన్ షీ టీమ్ ఇంచార్జ్ నర్సిములు మాట్లాడుతూ... షీ టీమ్ మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్‌లు, ప్రధాన చౌరస్తాలు, జన సమీకరణ ప్రాంతాలు, కాలేజీల వద్ద నిరంతరంగా పని చేస్తుందని అన్నారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు, విద్యార్థులు భయపడకుండా 181, 100 నంబర్లకు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. మహిళలు, బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ శాఖ ద్వారా ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్లు 100, 181 ను సంప్రదించాలని సూచించారు. అత్యాశకు పోయి సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, లోన్ యాప్‌లకు గురవకుండా ఉండాలని హెచ్చరించారు. ఎవరైనా ఆన్‌లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నెంబర్ 1930 కి వెంటనే సమాచారం ఇవ్వాలని తెలిపారు. మొబైల్ వాడకం దారులు అనుకోని పరిస్థితుల్లో సైబర్ క్రైమ్‌లో మోసపోయినట్లు గుర్తిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు తగిన సమాచారాన్ని అందించాలన్నారు. మహిళలపై జరుగుతున్న నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. యాప్‌లు: మహిళలు, బాలికలు అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడే టి–సేఫ్ యాప్‌ను ప్లే స్టోర్ ద్వారా యాక్టివేట్ చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు, బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం వంటి అంశాల గురించి వివరించారు. యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ యాక్ట్, రోడ్డు సేఫ్టీ, ట్రాఫిక్ సేఫ్టీ తదితర అంశాల గురించి కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. షీ టీమ్ బృందం పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్లు, చౌరస్తాలు వంటి ప్రాంతాలలో నిఘా పెడుతుందని తెలిపారు. భద్రతపరంగా ఇబ్బందులకు గురైన వారు ఫిర్యాదు చేసినా, వారి వివరాలు ప్రకటించకుండానే సమస్యను పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నస్కల్ పాఠశాల హెడ్మాస్టర్ అంజయ్య, ఉపాధ్యాయులు, షీ టీమ్ సభ్యులు బి. సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# పుట్టపాకలో వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన



**మంథని, నవంబర్ 15 (మనసులో మాట):**

మంథని మండలం పుట్టపాక గ్రామంలో అన్నదాత ఫెర్టిలైజర్స్ అండ్ సీడ్స్ వారి ఆధ్వర్యంలో జీనెక్స్ కంపెనీ ఆధ్వర్యంలో రైతు క్షేత్ర ప్రదర్శన విజయవంతంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు చాట్లపల్లి రాజయ్య తన ఎనిమిది ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో జీనెక్స్ కంపెనీకి చెందిన 'అయాన్ 2025' వరి రకాన్ని సాగు చేశారు. శనివారం, ఈ క్షేత్రాన్ని ఇతర రైతులతో కలిసి జీనెక్స్ ప్రతినిధులు సందర్శించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సాగు చేసిన రైతు చాట్లపల్లి రాజయ్య మాట్లాడుతూ.. "అయాన్ 2025 రకాన్ని సాగు చేయడం ద్వారా ఎటువంటి పురుగుమందులు వాడకుండానే చాలా మంచి దిగుబడి సాధించగలిగాను. ఇది నాకు ఎంతో సంతోషాన్నిచ్చింది" అని తెలిపారు. జీనెక్స్ కంపెనీ ప్రతినిధి రాజశేఖర్ మాట్లాడుతూ.. తమ కంపెనీ లక్ష్యం రైతులకు అధిక దిగుబడినిచ్చే నాణ్యమైన వరి రకాలను అందించడమేనని పునరుద్ఘాటించారు. రాబోవు వేసంగి లో జినెక్స్ సీడ్స్ వారి దొడ్డు రకాలైన రాజా, తోప్ సింగ్ రకాలకు అన్నదాతలు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ క్షేత్ర ప్రదర్శనలో స్థానిక రైతులు పెద్ద ఎత్తున పాల్గొని కొత్త వంగడంపై ఆసక్తి చూపారు.

# బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా రాజ్ కుమార్



**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మాట):**

బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా కరీంనగర్ జిల్లాకు చెందిన వాయిల రాజ్ కుమార్ నియమితులయ్యారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ శనివారం రోజున ఆయనకు నియామక పత్రం అందజేశారు. ఈ నియామకానికి సహకరించిన బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల నాయకులకు వాయిల రాజ్ కుమార్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వాయిల రాజ్ కుమార్ మాట్లాడుతూ, బీసీ సంక్షేమ సంఘం అభివృద్ధికి, బీసీల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని హామీ ఇచ్చారు. బీసీ పథకాలు ఎలా అమలు చేసుకోవాలి అనే దానిపై ప్రజలకు తెలియజేస్తూ అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు. బీసీ రిజర్వేషన్లపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి చేస్తూ పోరాటాలకు సంసిద్ధంగా ఉన్నామని ఆయన స్పష్టం చేశారు.

# విస్తృత పఠనంతో జ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**ఏఎమ్ఓ డాక్టర్ పి.ఎం. షేక్**



**పెద్దపల్లి, నవంబర్ 15 (మనసులో మాట):**

పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు రెండవ రోజుకు చేరుకున్నాయి. వారోత్సవాల్లో భాగంగా శనివారం పుస్తక ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏఎమ్ఓ) డాక్టర్ పి.ఎం. షేక్ ముఖ్య అతిథిగా హాజరై, పుస్తక ప్రదర్శనను లాంఛనంగా ప్రారంభించారు. గ్రంథాలయంలో అందుబాటులో ఉన్న అరుదైన పుస్తకాలు, వివిధ ప్రచురణలను పాఠకులు మరియు వివిధ పాఠశాలల విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డాక్టర్ పి.ఎం. షేక్ మాట్లాడుతూ... విద్యార్థులు కేవలం తమ పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా, విస్తృత పఠనం చేయడం ద్వారా తమ జ్ఞానాన్ని, అవగాహనను పెంపొందించుకోవాలని తెలియజేశారు. అలాగే, ప్రతి విద్యార్థి తమ పాఠశాలలో ఉన్న లైబ్రరీ పుస్తకాలను కూడా తప్పనిసరిగా చదివి, వారి విజ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి హుస్సేన్, గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ గఫార్, సిబ్బంది యూనుస్ ఖాద్రీ, వై. మౌళి, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాం పరిశీలన

**ఆదిలాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**




జిల్లా కేంద్రం శాంతినగర్‌లోని ఈవీఎం గోదాంను జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం నెలసరి తనిఖీ లో భాగంగా పరిశీలించారు. గోదాంలో భద్రపరిచిన యంత్రాల స్థితి, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరా వ్యవస్థ, బ్యారికేడింగ్ వంటి అంశాలను ఆయన సమగ్రంగా పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం, వీవీ ప్యాట్ల భద్రతపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ ఉండకూడదని, ప్రతీ నెలా నిర్వహణ పద్ధతులను కచ్చితంగా పర్యవేక్షించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు పంచాపూల, భద్రతా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంటమార్పిడితో భూములు సారవంతం

- ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి కనబర్చాలి
- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**సుల్తానాబాద్, నవంబర్ 15 (మనసులో మాట):**

రైతులు పంట మార్పిడిని పాటించడం ద్వారా భూములు సారవంతంగా మారుతాయని, సేంద్రీయ ఎరువులకు ప్రాధాన్యతనివ్వాలని పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సూచించారు. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 72వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జిల్లా ఉద్యాన, వ్యవసాయ, జిల్లా సహకార, ప్యాక్ మరియు తిరుమల ఆయిల్ కం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సులో పాల్గొని ఎమ్మెల్యే విజయరమణ రావు రైతులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా ప్రారంభించారు.

**ఆరుతడి పంటలు, ఆయిల్ పామ్ సాగుపై...**

ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, రైతులు నిత్యం వరి మాత్రమే వేయకుండా ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, వాటి ద్వారా అధిక లాభాలు పొందవచ్చని పేర్కొన్నారు. నిత్యం వరి వేయడం వల్ల భూమిలో సారవంతం పూర్తిగా పోయి, భూములు సౌడు భూములుగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సేంద్రీయ ఎరువుల ద్వారా భూములు సారవంతంగా మారే అవకాశాలు ఉన్నాయని, అధిక యూరియా వాడకం వల్ల దిగుబడులు సైతం తగ్గుతున్నాయని పేర్కొన్నారు. రైతులు తమ భూములలో కొంత భాగం ఇతర పంటలకు మార్చుకోవాలని సూచించారు. వ్యవసాయ అధికారులు, శాస్త్రజ్ఞుల సూచనల మేరకు ఆయిల్ ఫామ్ సాగు చేయాలని, దీనికి ఖర్చు తక్కువగా ఉండి, ఆదాయం ఎక్కువగా వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు ద్వారా 35 సంవత్సరాల వరకు లాభాలు అర్జించవచ్చని, ఒక్క ఎకరాకు ఒక లక్ష రూపాయల ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మొక్కలను ఉచితంగా అందిస్తున్నాయని, 90 శాతం సబ్సిడీపై డిప్ ఇరిగేషన్ అందిస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ సాగుకు చీడ పీడల బెడద ఉండదని, తుఫాను లాంటి వాటిని సైతం తట్టుకుంటుందని, మొదటి మూడు సంవత్సరాలు అంతర పంటలు కూడా వేసుకోవచ్చని సూచించారు. అతిపెద్ద భారతదేశంలో 150 కోట్ల రైతంగం ఉన్నప్పటికీ, ఫామ్ ఆయిల్ను పక్క దేశాల నుండి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, ఈ నేపథ్యంలో ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అలాగే, రైతులు నానో యూరియాను వినియోగించాలని, దీని ద్వారా సత్ఫలితాలు ఉంటాయని తెలిపారు. వాతావరణానికి అనుగుణంగా అనురాధ కార్తిలోనే నార్లు పోయాలని, అలుకుడు ద్వారా దిగుబడి ఎక్కువ వస్తుందని రైతులకు సూచించారు.

**పట్టించుకోని గత పాలకులు**

గతంలో పాలించిన పాలకులు రైతులను పట్టించుకోలేదని, ప్రస్తుతం రైతుల వద్దకు వచ్చి కపట ప్రేమ, మొసలి కన్నీరు కారుస్తున్నారని, అలాంటి వారిని ప్రజలు ఎవరూ నమ్మే పరిస్థితిలో లేరని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మోహన్ రావు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# చేప పిల్లల పెంపకంతో మత్స్యకారులకు ఆదాయం

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**ఇల్లంతకుంట, నవంబర్ 15 (మనసులో మాట):**

చేప పిల్లల పెంపకం ద్వారా మత్స్యకారులు తమ ఆదాయాన్ని గణనీయంగా చుకోవచ్చని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శనివారం ఇల్లంతకుంట మండలం అనంతగిరి రిజర్వాయర్లో ఆయన మత్స్య శాఖ అధికారులతో కలిసి చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, మత్స్యకారుల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వమే ఉచితంగా రిజర్వాయర్లు, చెరువుల్లో చేప పిల్లలను అందించి, పెంపకాలను ప్రోత్సహిస్తున్నదని చెప్పారు. దళారులకు చెరువులను అప్పగించకుండా మత్స్యకారులే స్వయంగా చేప పిల్లల పెంపకం చేపట్టి, అవి పెరిగి పెద్ద అయిన తర్వాత విక్రయాల ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సహిస్తూ వారి సంపాదన శక్తిని పెంచడానికి వివిధ పథకాలను అమలు చేస్తోందని ఆయన తెలిపారు. చేపల వేట వృత్తిగా జీవిస్తున్న కుటుంబాల సంక్షేమం, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

**భవన నిర్మాణాలు, మౌలిక వసతులు**

ఇల్లంతకుంట మండలం అనంతగిరి గ్రామంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ భూమి పూజ చేశారు. అంగన్వాడీ కేంద్రాలను ఆధునీకరించాలనే ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా సొంత భవనాలు నిర్మిస్తున్నట్లు, అందులో అనంతగిరి కేంద్రం ఒకటని ఆయన వివరించారు. అదేవిధంగా, ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు కూడా ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరుస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి, పార్టీ నాయకులు, వివిధ శాఖల అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ ఆశయాలను సాధించాలి

**ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం, నవంబర్ 15 (మనసులో మాట):**

సత్యం, అహింస గురించి కేవలం ప్రవచించడమే కాకుండా, వాటిని ఆచరణ ద్వారా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ, ఆ తరువాత దేశంలో మత సామ-రస్యం కోసం పాటు పడుతూ తన ప్రాణాలనే త్యాగం చేసిన మహాత్మా గాంధీ ఆశయ సాధనకు అందరూ, ముఖ్యంగా యువత ముందుకు రావాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నాడు స్థానిక భక్త రామదాస్ కళాక్షేత్రంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మరియు యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'వందేమాతరం 150' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షుడు సంజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో మహాత్మా గాంధీకి సంబంధించిన 1156 విగ్రహాలను మరియు 156 చరకాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీ విజేతలను సత్కరించారు. భారతదేశ స్వాతంత్ర్యం, వందేమాతర గీతం విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్, వైరా నియోజకవర్గ నాయకురాలు విజయబాయి, మహిళా సభ్యురాలు శ్రీ లక్ష్మీ, గాంధీ సంస్థల చైర్మన్ దున్న రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కన్వీనర్ గాంధారి ప్రభాకర్, ఆర్గనైజేషన్ సెక్రటరీ మెరుగు మధు, ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, పాలేరు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ కిరణ్ కుమార్, వైరా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గరిడేపల్లి కిషోర్, సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుమర్తి విశ్వనాథ్, యూత్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు షేక్ అప్సర్, స్టేట్ సెక్రటరీ మదన్మోహన్, ప్రచారం కమిటీ చైర్మన్ మాజిద్ ఖాన్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ మహిళా అధ్యక్షురాలు బొమ్మ ప్రవళిక, ఉపాధ్యక్షులు వెరమా రెడ్డి, సంతోష్ రెడ్డి, అడ్వైజర్ దయాకర్ రెడ్డి, అనిపర్తి శ్రీకాంత్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# బోనస్ ఇవ్వకుండా రైతులకు మోసం

**బీజేపీ నాయకుడు సంపత్ రావు**

**కరీంనగర్, నవంబర్ 15 (మనసులో మాట):**



రైతులు పండించిన ధాన్యం (వడ్లు) కొనుగోలుపై క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని చెప్పి, గత రబీ సీజన్‌లో రైతుల నుంచి వడ్లను కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ ఆ బోనస్ చెల్లించకుండా రైతులను మోసం చేసిందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు తీవ్రంగా ఆరోపించారు. మళ్ళీ రబీ సీజన్ ప్రారంభమవుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం గత బోనస్ డబ్బుల గురించి మాట్లాడకపోవడం దుర్మార్గమని సంపత్ రావు మండిపడ్డారు. బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధర ఉన్నప్పటికీ, 500 బోనస్ వస్తుందని చెప్పడంతో రైతులు ప్రభుత్వానికి ధాన్యం అమ్ముకున్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేసిందని ఆయన ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకు రుణమాఫీ చేస్తామని చెప్పి, కేవలం 50 శాతం మంది రైతులకు మాత్రమే రుణమాఫీ చేసి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆయన చురకంటించారు. రైతులకు సరైన సమయంలో ఎరువులను సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని సంపత్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రిపై: "రైతు ప్రభుత్వం మాది" అని చెప్పుకునే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సమస్యలపై స్పందించకపోవడం దుర్మార్గమని, రైతు ప్రభుత్వం అంటే రైతులను మోసం చేయడమేనా అని సంపత్ రావు ప్రశ్నించారు. వెంటనే గత రబీ పంటకు సంబంధించిన బోనస్ డబ్బులను రైతులకు చెల్లించాలని సంపత్ రావు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. లేనట్లయితే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల ఆగ్రహానికి గురి కావలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

# రెండో ఇన్నింగ్స్‌లో కుప్పకూలిన దక్షిణాఫ్రికా

### జడేజా స్పిన్ మాయాజాలం

### భారత్‌పై 63 పరుగుల స్వల్ప ఆధిక్యం

### భారత్ 189 పరుగులకు ఆలౌట్

### రసవత్తరంగా సాగుతున్న తొలి టెస్టు




దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో టీమిండియా ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా తన స్పిన్‌తో అద్భుతం చేశాడు. పెవిలియన్ ఎండ్ నుంచి సుడులు తిరిగే బంతులు విసిరి సఫారీ బ్యాటింగ్ లైనప్‌ను అతలాకుతలం చేశాడు. జడేజా ధాటికి రెండో రోజు ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా తమ రెండో ఇన్నింగ్స్‌లో 35 ఓవర్లలో 93 పరుగులకే 7 వికెట్లు కోల్పోయింది. కేవలం 63 పరుగుల ఆధిక్యంలో ఉన్న దక్షిణాఫ్రికా ఓటమి అంచున నిలిచింది. ఈ మ్యాచ్ మూడో రోజే ముగిసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. శనివారం ఉదయం తొలి ఇన్నింగ్స్ కొనసాగించిన భారత్ 189 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో భారత్‌కు 30 పరుగుల స్వల్ప ఆధిక్యం లభించింది. కేఎల్ రాహుల్ (39), వాషింగ్టన్ సుందర్ (29) రాణించారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో సైమన్ హార్మర్ 4 వికెట్లు, మార్కో యన్సెన్ 3 వికెట్లతో ఆకట్టుకున్నారు. స్వల్ప ఆధిక్యం మాత్రమే కావడంతో మ్యాచ్ సమంగా ఉందని అంతా భావించారు. దీనికి తోడు మెడ నొప్పితో శుభ్‌మన్ గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరగడం భారత్‌కు ఇబ్బందిగా మారింది. కానీ, భారత స్పిన్నర్లు రంగంలోకి దిగాక మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. ముఖ్యంగా రవీంద్ర జడేజా తన స్పిన్‌తో దక్షిణాఫ్రికా బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. ఈడెన్ గార్డెన్స్ పిచ్ రెండో రోజు స్పిన్నర్లకు స్వర్గధామంగా మారింది. పిచ్ పై పగుళ్ల కారణంగా బంతి అనూహ్యంగా బౌన్స్ అవుతూ, షార్ప్ గా టర్న్ అవ్వడంతో బ్యాటింగ్ చేయడం కష్టసాధ్యంగా మారింది. ఈ అవకాశాన్ని జడేజా అద్భుతంగా సద్వినియోగం చేసుకున్నాడు. ఐడెన్ మార్క్రమ్‌ను స్వీప్ షాట్ ఆడేలా ప్రేరేపించి, షార్ట్ లెగ్‌లో ధ్రువ్ జురెల్ చేతికి చిక్కేలా చేశాడు. ఆ తర్వాత కాసేపటికే వియాన్ ముల్డర్‌ను బోల్తా కొట్టించి స్టాండిన్ కెప్టెన్ రిషబ్ పంత్‌కు క్యాచ్ ఇచ్చేలా చేశాడు. అదే ఓవర్‌లో టోనీ డి జోర్జిని కూడా పెవిలియన్‌కు పంపాడు. ట్రిస్టన్ స్టబ్స్‌ను ఒక అద్భుతమైన బంతితో క్లీన్ బౌల్డ్ చేసి సఫారీల పతనాన్ని శాసించాడు. ఒక ఎండ్‌లో కెప్టెన్ టెంబా బవుమా (29 నాటౌట్) నిలకడగా ఆడుతున్నా, మరో ఎండ్‌లో వికెట్లు టపటపా రాలిపోయాయి. కైల్ వెర్రెయిన్ భారీ షాట్‌కు ప్రయత్నించి అక్షర్ పటేల్ బౌలింగ్‌లో మిడిల్ స్టంప్‌ను పోగొట్టుకున్నాడు. ఆట ముగిసే కొద్ది నిమిషాల ముందు కుల్దీప్ యాదవ్ కూడా తన ఖాతాలో వికెట్ వేసుకున్నాడు. మార్కో యన్సెన్ కొట్టిన బంతిని స్లిప్‌లో ఉన్న కేఎల్ రాహుల్ రెండు ప్రయత్నాల్లో పట్టుకుని దక్షిణాఫ్రికాను మరింత కష్టాల్లోకి నెట్టాడు. ప్రస్తుతం దక్షిణాఫ్రికా 63 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఈ పిచ్‌పై 125 పరుగుల లక్ష్యం కూడా ఛేదించడం కష్టమే. అయితే ఆ లక్ష్యాన్ని నిర్దేశించాలంటే సఫారీలు తమ ప్రస్తుత స్కోరును దాదాపు రెట్టింపు చేయాల్సి ఉంటుంది. చేతిలో కేవలం 3 వికెట్లు మాత్రమే ఉన్నందున అది దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది. దీంతో ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో భారత్ విజయం దాదాపు ఖాయమైనట్లే. మూడో రోజు తొలి సెషన్‌లోనే మ్యాచ్ ఫలితం తేలిపోయే అవకాశాలున్నాయి.



## టెస్టుల్లో పంత్ సరికొత్త చరిత్ర..

టీమిండియా వైస్ కెప్టెన్, వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ టెస్ట్ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించాడు. భారత మాజీ డ్యాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ పేరిట ఉన్న అత్యధిక సిక్సర్ల రికార్డును పంత్ అధిగమించాడు. దక్షిణాఫ్రికాతో కోల్‌కతా వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో కేశవ్ మహారాజ్ బౌలింగ్‌లో లాంగ్-ఆన్ మీదుగా భారీ సిక్సర్ బాదిన పంత్, ఈ ఫార్మాట్‌లో 92వ సిక్సర్‌ను నమోదు చేశాడు. దీంతో 91 సిక్సర్లతో ఉన్న సెహ్వాగ్ రికార్డు బద్దలైంది. ఇదే మ్యాచ్‌లో టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ గాయంతో మైదానాన్ని వీడాడు. కేవలం మూడు బంతులు ఆడిన తర్వాత మెడ నొప్పితో ఇబ్బంది పడటంతో అతడు రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు.




## రవీంద్ర జడేజా అరుదైన ఘనత..

భారత స్టార్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా టెస్ట్ క్రికెట్‌లో ఓ అరుదైన మైలురాయిని అందుకున్నాడు. 4000 పరుగులు, 300 వికెట్లు సాధించిన దిగ్గజాల జాబితాలో చోటు దక్కించుకున్నాడు. దక్షిణాఫ్రికాతో ఈడెన్ గార్డెన్స్‌లో జరుగుతున్న తొలి టెస్టు రెండో రోజు ఆటలో ఈ ఘనతను సాధించాడు. తన ఇన్నింగ్స్‌లో 10వ పరుగు పూర్తి చేసిన జడేజా, టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటాడు. దీంతో టెస్ట్ క్రికెట్ చరిత్రలో 4000 పరుగులు, 300కు పైగా వికెట్లు తీసిన నాలుగో ఆటగాడిగా జడేజా నిలిచాడు. ఇంతకు ముందు ఈ జాబితాలో దిగ్గజాలు ఇయాన్ బోథమ్, కపిల్ దేవ్, డానియల్ వెటోరి మాత్రమే ఉన్నారు. కేవలం 87 టెస్టుల్లోనే జడేజా ఈ ఘనత సాధించడం విశేషం. అత్యంత వేగంగా ఈ మైలురాయిని అందుకున్న ఆటగాళ్ల జాబితాలో ఇయాన్ బోథమ్ (72 టెస్టులు) తర్వాత రెండో స్థానంలో నిలిచాడు. జడేజా తన టెస్ట్ కెరీర్‌లో ఇప్పటివరకు 6 సెంచరీలు, 27 అర్ధ సెంచరీలతో పాటు 331 వికెట్లు పడగొట్టాడు. ఇదే మ్యాచ్‌లో మరో ఇద్దరు భారత ఆటగాళ్లు కూడా కీలక మైలురాళ్లు అందుకున్నారు. కేఎల్ రాహుల్ టెస్టుల్లో 4000 పరుగుల మార్కును దాటి, ఈ ఘనత సాధించిన 18వ భారత బ్యాటర్‌గా నిలిచాడు. మరోవైపు వికెట్ కీపర్ రిషభ్ పంత్ ఓ అద్భుతమైన రికార్డు సృష్టించాడు. టెస్టుల్లో అత్యధిక సిక్సర్లు (91) బాదిన భారత ఆటగాడిగా వీరేంద్ర సెహ్వాగ్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరాడు.

## శుభ్‌మన్ గిల్‌కు గాయం!



సౌతాఫ్రికాతో జరుగుతున్న తొలి టెస్ట్‌లో టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో మైదానం వీడాడు. వాషింగ్టన్ సుందర్(29) ఔటైన వెంటనే నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన శుభ్‌మన్ గిల్ మూడు బంతులకే పెవిలియన్ బాట పట్టాడు. తొలి రెండు బంతులను డాట్ చేసిన గిల్.. మూడో బంతిని స్లాగ్ స్వీప్ షాట్‌తో బ్యాక్‌వార్డ్ స్క్వేర్ దిశగా బౌండరీ బాదాడు. అయితే ఈ షాట్ ఆడిన అనంతరం అతను మెడ నొప్పితో బాధపడ్డాడు. ఫిజియోలు వచ్చి మాట్లాడగా.. బ్యాటింగ్ చేయలేనని చెప్పాడు. దాంతో రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాడు. అయితే శుభ్‌మన్ గిల్‌కు నిద్రలో మెడ పట్టేసినట్లు తెలుస్తుంది. అయినా జట్టు కోసం అతను బ్యాటింగ్ చేసేందుకు ప్రయత్నించాడు. కానీ తన వల్ల కాకపోవడంతో రిటైర్డ్ హర్ట్‌గా బరిలోకి దిగాడు. మెడ నొప్పి కాస్త తగ్గిన తర్వాత శుభ్‌మన్ గిల్ మళ్లీ బ్యాటింగ్‌కు దిగే ఛాన్స్ ఉంది. శుభ్‌మన్ గిల్ వెనుదిరగడంతో రిషభ్ పంత్ బ్యాటింగ్‌కు వచ్చాడు.తనదైన బ్యాటింగ్‌తో దూకుడుగా ఆడిన అతన్ని కార్బిన్ బోష్ తెలవైన బంతితో కీపర్ క్యాచ్‌గా పెవిలియన్ చేర్చాడు. దాంతో రెండో రోజు ఆట లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 45 ఓవర్లలో 4 వికెట్లకు 138 పరుగులు చేసింది. భారత్ ఇంకా 21 పరుగుల వెనుకంజలో ఉంది. క్రీజులో జడేజా(11 బ్యాటింగ్)తో పాటు ధ్రువ్ జురెల్(5 బ్యాటింగ్) ఉన్నాడు.

# 10 ఫ్రాంచైజీల రిటెన్షన్ లిస్టు విడుదల

ఐపీఎల్ 2026 సీజన్ మినీ వేలం నేపథ్యంలో 10 ఫ్రాంచైజీలు తమ రిటెన్షన్ జాబితాలను ప్రకటించాయి. ఈ వివరాలను అధికార బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్ వేదికగా వెల్లడించారు. పది జట్లు తమకు అవసరమైన ఆటగాళ్లను రిటైన్ చేసుకొని భారంగా మారిన ప్లేయర్లను వేలంలోకి వదిలేసాయి.అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది. అత్యధికంగా కేకేఆర్ 10 మంది ఆటగాళ్లను వదిలేయగా.. అత్యల్పంగా పంజాబ్ కింగ్స్ ఐదుగురు ఆటగాళ్లను మాత్రమే రిలీజ్ చేసింది. దాంతో డిసెంబర్ 16న అబుదాబి వేదికగా జరగనున్న వేలంలో కేకేఆర్ అత్యధికంగా రూ.64.3 కోట్ల పర్స్ మనీతో బరిలోకి దిగనుంది.

**2. చెన్నై సూపర్ కింగ్స్**

రిలీజ్ లిస్ట్: రాహుల్ త్రిపాఠి, వాన్ష్ బేడీ, ఆండ్రూ సిద్దార్థ్, రచిన్ రవీంద్ర, సామ్ కరణ్, దీపక్ హుడా, విజయ్ శంకర్, షేక్ రషీద్, కమలేష్ నాగర్‌కోటి, మతీష పతీరణ.

రిటైన్ లిస్ట్: రుతురాజ్ గైక్వాడ్(కెప్టెన్), ఆయుష్ మాత్రే, డెవాల్డ్ బ్రెవిస్, మహేంద్ర సింగ్ ధోనీ, ఉర్విల్ పటేల్, సంజూ శాంసన్(ట్రేడ్ ఇన్), డేవాన్ కాన్వే, రవీంద్ర జడేజా, శివమ్ దూబే, జేమీ ఓవర్టన్, రామకృష్ణ ఘోష్, నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కంబోజ్, గుర్జన్‌ప్రీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, శ్రేయస్ గోపాల్, ముఖేష్ చౌదరి.

**3. సన్‌రైజర్స్ హైదరాబాద్**

రిలీజ్ లిస్ట్: అభినవ్ మనోహర్, అథర్వ టైడ్, సచిన్ బేబీ, వియాన్ మల్డర్, మహమ్మద్ షమీ, సిమర్జిత్ సింగ్, రాహుల్ చాహర్, ఆడమ్ జంపాలను

రిటైన్ లిస్ట్: ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, ఆర్ సమరన్, ఇషాన్ కిషన్, హెన్రీచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, కామిందు మెండీస్, హర్షల్ పటేల్, బ్రైడన్ కార్స్, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్, ఇషాన్ మలింగా, జీషన్ అన్సారీ.

**4. లక్నో సూపర్ జెయింట్స్**

రిలీజ్ లిస్ట్: ఆర్యన్ జుయల్, డేవిడ్ మిల్లర్, యువరాజ్ చౌదరీ, రాజ్‌వర్ధన్ హంగార్గేకర్, శార్దూల్ ఠాకూర్(ట్రేడ్ ఔట్), ఆకాష్ దీప్, రవి బిష్ణోయ్, షమర్ జోసెఫ్

రిటైన్ లిస్ట్: అబ్దుల్ సమద్, ఆయుష్ బదోని, ఎయిడెన్ మార్క్రమ్, మాథ్యూ బ్రిట్జ్‌కే, హిమ్మత్ సింగ్, రిషభ్ పంత్, నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్, షెహ్‌బాజ్ అహ్మద్, అర్షిన్ కులకర్ణి, మహమ్మద్ షమీ(ట్రేడ్ ఇన్), మయాంక్ యాదవ్, ఆవేష్ ఖాన్, ఎమ్ సిద్దార్థ్, దిగ్వేష్ రతి, ప్రిన్స్ యాదవ్, ఆకాష్ సింగ్.

**5. ఢిల్లీ క్యాపిటల్స్**

రిలీజ్ లిస్ట్: ఫాఫ్ డుప్లెసిస్, జాక్ ఫ్రెజర్ మెక్‌గర్క్, డోనావన్ ఫెర్రెరా(ట్రేడ్ ఔట్), సెదిఖుల్లా అటల్, మానవ్ కుమార్, మోహిత్ శర్మ, దర్షన్ నల్కండే

రిటైన్ లిస్ట్: ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ, కరుణ్ నాయర్, కేఎల్ రాహుల్, అభిషేక్ పోరెల్, అక్షర్ పటేల్, అషుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, మాదవ్ తివారి, త్రిపుర విజయ్, అజయ్ మండల్, కుల్దీప్ యాదవ్, మిచెల్ స్టార్క్, టీ నటరాజన్, ముఖేష్ కుమార్, దుష్మంత్ చమీరా

**6. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు**

రిలీజ్ లిస్ట్: స్వస్తిక్ చికరా, మయాంక్ అగర్వాల్, టీమ్ సిఫెర్ట్, లియామ్ లివింగ్ స్టోన్, మనోజ్ భాండగే, లుంగి ఎంగిడి, బ్లెస్సింగ్ ముజర్బానీ, మోహిత్ రతీ

రిటైన్ లిస్ట్:రజత్ పటీదార్(కెప్టెన్), విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, ఫిల్ సాల్ట్, జితేశ్ శర్మ, కృనాల్ పాండ్యా, స్వప్నిల్ సింగ్, టీమ్ డేవిడ్, రొమారియో షెఫర్డ్, జాకోబ్ బెతెల్, జోష్ హాజెల్ వుడ్, యశ్ దయాల్, భువనేశ్వర్ కుమార్, నువాన్ తుషార, రసిక్ సలామ్, అభినందన్ సింగ్, సుయాశ్ శర్మ

**7. రాజస్థాన్ రాయల్స్**

రిలీజ్ లిస్ట్: కృనాల్ సింగ్ రాథోడ్, నితీష్ రాణా(ట్రేడ్ ఔట్), సంజూ శాంసన్(ట్రేడ్ ఔట్), వానిందు హసరంగా, మహీష్ తీక్షణ, ఫజలక్ ఫరూఖీ, ఆకాశ్ మద్వాల్, అశోక్ శర్మ, కుమార్ కార్తికేయ

రిటైన్ లిస్ట్: యశస్వి జైస్వాల్, షిమ్రాన్ హెట్‌మైర్, వైభవ్ సూర్యవంశీ, శుభమ్ దూబే, లుహన్ డ్రీ ప్రిటోరియస్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్, రవీంద్ర జడేజా(ట్రేడ్ ఇన్), సామ్ కరణ్(ట్రేడ్ ఇన్), డీ ఫెర్రెరియా(ట్రేడ్ ఇన్), జోఫ్రా ఆర్చర్, తుషార్ దేశ్‌పాండే, సందీప్ శర్మ, యుధ్‌వీర్ శర్మ, క్వేన్ మఫకా, నండ్రే బర్గర్.

**9. పంజాబ్ కింగ్స్**

రిలీజ్ లిస్ట్: జోష్ ఇంగ్లీస్, ఆరోన్ హర్డీ, గ్లెన్ మ్యాక్స్‌వెల్, కుల్దీప్ సేన్, ప్రవీణ్ దూబే

రిటైన్ లిస్ట్: శ్రేయస్ అయ్యర్, నెహాల్ వధేరా, ప్రియాన్ష్ ఆర్య, శశాంక్ సింగ్, పైలా అవినాష్, హర్నూర్ పన్ను, ముషీర్ ఖాన్, ప్రభ్‌సిమ్రాన్ సింగ్, విష్ణు వినోద్, మార్కస్ స్టోయినీస్, మార్కో జాన్సెన్, అజ్మతుల్లా ఒమర్జాయ్, సర్యాన్ష్ షెగ్డే, మిచెల్ ఓవెన్, అర్ష్‌దీప్ సింగ్, వైశాఖ్ విజయ్‌కుమార్, యశ్ ఠాకూర్, గ్జేవియర్ బార్ట్‌లెట్, లాకీ ఫెర్గూసన్, యుజ్వేంద్ర చాహల్, హర్‌ప్రీత్ బ్రార్.




**10. ముంబై ఇండియన్స్**

రిలీజ్ లిస్ట్: సత్య నారయణ రాజు, రీస్ టాప్లీ, కేఎల్ శ్రీజిత్, కర్ణ్ శర్మ, అర్జున్ టెండూల్కర్(ట్రేడ్ ఔట్), బెవాన్ జేకబ్స్, ముజీబ్ ఉర్ రెహ్మాన్, లిజాడ్ విలియమ్స్, విఘ్నేష్ పుత్తూర్

రిటైన్ లిస్ట్: హార్దిక్ పాండ్యా, రోహిత్ శర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, నమన్ ధీర్, ట్రెంట్ బౌల్ట్, ర్యాన్ రికెల్టన్, దీపక్ చాహర్, విల్ జాక్స్, అశ్వని కుమార్, మిచెల్ సాంట్నర్, రాజ్ బవా, రాబిన్ మింజ్, షెర్ఫేన్ రూథర్‌ఫోర్డ్(ట్రేడ్ ఇన్), శార్దూల్ ఠాకూర్(ట్రేడ్ ఇన్), మయాంక్ మార్కండే(ట్రేడ్ ఇన్)

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక




# 'గ్లోబ్ ట్రోటర్' ఈవెంట్ కోసం 6817 కి.మీ ప్రయాణం

రాజమౌళి-మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మూవీ గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై ప్రపంచవ్యాప్తంగా హైప్ నెలకొంది. ఈవెంట్ కోసం ఆస్ట్రేలియాలోని పెర్త్‌కు చెందిన అభిమాని సునీల్ ఆవుల ఏకంగా 6817 కిలోమీటర్లు దాటి హైదరాబాద్ చేరుకోవడం సంచలనం సృష్టించింది. 12 గంటల విమాన ప్రయాణం చేసి రామోజీ ఫిల్మ్ సిటీలోని ఈవెంట్‌కు చేరుకున్న అతన్ని నెటిజన్లు అభినందిస్తున్నారు. కార్తికేయ కూడా "ఒక్క తెలుగోడు మాత్రమే ఫీల్ అయ్యే ఎమోషన్" అంటూ స్పందించాడు. టాలీవుడ్ మాత్రమే కాదు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్ దృష్టి ఇప్పుడు ఒక్క చోటే ఉంది. అదే గ్లోబ్ ట్రోటర్ ఈవెంట్. రాజమౌళి మహేశ్‌బాబు కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ఎస్ఎస్ఎంబీ29 (వర్కింగ్ టైటిల్) సినిమా కారణంగా ఈవెంట్‌పై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. బాహుబలి, ఆర్‌ఆర్‌ఆర్‌తో గ్లోబల్ మార్కెట్‌లో దుమ్ముదులిపిన రాజమౌళి ఈసారి మహేశ్‌తో కలిసి హాలీవుడ్ రేంజ్‌లో సినిమా చేస్తున్నాడన్న టాక్ నెట్టింట మార్మోగుతోంది. ఈరోజు రామోజీ ఫిల్మ్ సిటీలో సాయంత్రం జరగనున్న ఈవెంట్‌లో టైటిల్, స్పెషల్ విజువల్స్, మహేశ్ లుక్ రిలీజ్ కానుండటంతో అభిమానుల్లో భారీ ఎక్సైట్మెంట్ కనిపిస్తోంది. ఈ ఈవెంట్ కోసం అభిమానులు ఎంతగా ఎదురుచూస్తున్నారో చెప్పడానికి ఒక ఉదాహరణ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆస్ట్రేలియాలోని పెర్త్ నగరంలో ఉండే సునీల్ ఆవుల అనే మహేశ్ అభిమాని ఏకంగా 6817 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ చేరుకున్నాడు. 12 గంటల సుదీర్ఘ విమాన ప్రయాణం తర్వాత రామోజీ ఫిల్మ్ సిటీకి వచ్చిన సునీల్ తన ప్రయాణాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ హ్యాష్‌ట్యాగ్‌లను జతచేసాడు. గ్లోబల్ ఫ్యాన్ డెడికేషన్‌ను ఈ ఘటన నిరూపిస్తోంది. సునీల్ చేసిన ఈ ప్రయాణం చూసి నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. రాజమౌళి కుమారుడు కార్తికేయ కూడా దీనికి స్పందిస్తూ "ఒక్క తెలుగోడు మాత్రమే అర్థం చేసుకునే అసలైన ఎమోషన్ ఆకాశం కూడా హద్దు కాదు" అంటూ ట్వీట్ చేశాడు. తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఒక అభిమాని ఇలా విదేశం నుంచి స్పెషల్‌గా రావడం చాలా అరుదైన సంఘటనగా నెటిజన్లు భావిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగే తెలుగు సినిమా ఈవెంట్ కోసం ఓ అభిమాని ఇలా ఖండాంతరాలు దాటి రావడం మొట్టమొదటి సారని, రాజమౌళి సినిమాలకి మాత్రమే లాంటి అరుదైన సంఘటనలు జరుగుతాయని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌పై అంచనాలు పీక్‌కి చేరాయి. మహేశ్‌బాబు లుక్ ఎలా ఉంటుందో? టైటిల్ ఏంటో?, రాజమౌళి ఏ స్థాయి విజువల్స్ చూపించబోతున్నాడో? అన్నదానికి సమాధానాలు మరికొన్ని గంటల్లోనే బయటకు రానున్నాయి. ఈ ఈవెంట్ జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. టైటిల్, మహేశ్ ఫస్ట్ లుక్ రివీల్ చేసిన తర్వాత ఆ వీడియోను సోషల్‌మీడియాలో పోస్ట్ చేస్తామని రాజమౌళి తాజాగా ట్వీట్ చేయడం సినీ ప్రియుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది.

# బలవంతంగా సీన్స్ చేయించారు



టాలీవుడ్ నటి చాందిని చౌదరి కెరీర్ ప్రారంభంలో ఒక సినిమా యూనిట్ తనపై ఇంటిమేట్ సీన్ చేయాలని బలవంతం చేసిన అనుభవాన్ని బయట పెట్టింది. కథ చెప్పేటప్పుడు కిస్ సీన్ చెప్పలేదని, షూటింగ్‌కు వెళ్లాక ఒక్కసారిగా ఒత్తిడి తెచ్చారని ఆమె తెలిపింది. 'అర్జున్ రెడ్డి' హిట్ కావడంతో అలాంటి సీన్ పెడితే సినిమాకు హైప్ వస్తుందని టీమ్ చెప్పిందట. చేయకపోతే అన్‌ప్రొఫెషనల్‌గా భావిస్తారనే భయం కూడా పెట్టారట. అదృష్టంగా హీరో ఆ సీన్ చేయనని ముందే చెప్పడంతో తనకు రిలీఫ్ దొరికిందని చెప్పింది. నటి కన్సెంట్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని నెటిజన్లు ఆమెకు మద్దతు ఇస్తున్నారు. షార్ట్ ఫిల్మ్స్ ద్వారా ఫేమ్ తెచ్చుకుని సినీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది అచ్చ తెలుగు అమ్మాయి చాందినీ చౌదరి . 2013లో వచ్చిన 'మధురం' షార్ట్ ఫిల్మ్‌లో ఆమె నటన చూసిన ముళ్లపూడి వరా, కె.రాఘవేంద్రరావు 'కుందనపు బొమ్మ' అనే మూవీలో అవకావమిచ్చారు. కొన్ని కారణాల వల్ల ఆ సినిమా ఆలస్యమై 2015 జనవరిలో ప్రారంభమైంది. దీంతో అదే ఏడాది 'కేటుగాడు' చిత్రంతో టాలీవుడ్‌కి హీరోయిన్‌గా పరిచయమైంది. అంతకుముందు ఆమె లైఫ్ ఈజ్ బ్యూటిఫుల్, ప్రేమ ఇష్క్ కాదల్ సినిమాల్లో చిన్న పాత్రలు పోషించింది. ఆ తరువాత బ్రహ్మోత్సవం, శమంతకమణి సినిమాల్లో కూడా నటించింది. 2020లో సుహాస్ సరసన 'కలర్ ఫోటో' సినిమాలో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సమ్మతమే, గామి, మ్యూజిక్ షాప్ మూర్తి, యేవమ్, డాకు మహరాజ్ చిత్రాల్లోనూ నటించి మెప్పించింది. తాజాగా 'సంతాన ప్రాప్తిరస్తు' మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఓ సినిమా షూటింగ్ సందర్భంగా ఇంటిమేట్ సీన్స్ చేయాలని తనను ఎలా బలవంతం చేశారో చెప్పుకొచ్చింది. "నాకు కథ చెప్పినప్పుడు ఎక్కడా రొమాన్స్ సీన్స్ గురించి చెప్పలేదు. అది నాకు రెండో సినిమా మాత్రమే. కథ నచ్చి ఓకే చేశా. కానీ షూటింగ్‌కి వెళ్లాక కిస్ సీన్ చేయాలని చెప్పడంతో షాకయ్యా. ఆ టైమ్‌లో అర్జున్ రెడ్డి బ్లాక్‌బస్టర్ అవడంతో మా టీమ్‌కి కూడా అలాంటి సీన్స్ పెడితే మూవీకి హైప్ వస్తుందని అనిపించింది. 'ఇది ట్రెండ్%ౕ% ఇలా చేస్తే సినిమా బాగా వర్కౌట్ అవుతుంది' అంటూ నన్ను ఒత్తిడి చేయడం మొదలుపెట్టారు. చెప్పినట్లు చేయకపోతే కొత్త అమ్మాయి మాట వినడం లేదన్న ప్రచారం జరిగి కెరీర్‌కి ఇబ్బంద కలుగుతుందని భయపెట్టారు. ఆ సమయంలో ఎంతో మానసిక ఒత్తిడి అనుభవించా. సినిమా ఇండస్ట్రీలోకి అప్పుడే కొత్తగా రావడంతో నా పేరు చెడిపోతుందేమోననిచాలా టెన్షన్ పడ్డా".అయితే కెరీర్ గురించి ఆలోచించుకుని నేను ఆ సీన్ చేయాలా? వద్దా? అన్న సందిగ్ధంలో ఉండగా ఆ హీరో నా కంఫర్ట్‌ని ఆలోచించుకుని తానే ఆ సీన చేయనని చెప్పేశాడు. అసలు తాను అలా చెబుతాడని నేను అనుకోలేదు. అతడి మాటతో నేను ఊపిరి పీల్చుకున్నాను. హీరో ఆ నిర్ణయం తీసుకోకపోతే నేను బలవంతంగా అయినా ఆ సీన్ చేయాల్సి వచ్చేది" అని చాందిని భావోద్వేగంతో చెప్పింది. ఆ అనుభవం తర్వాత తాను ఏ సినిమా చేయడానికైనా ముందు ప్రతి సీన్ గురించి వివరంగా అడుగుతానని, షూటింగ్ సమయంలో సీన్ మార్చి చెబితే నో చెప్పేస్తానని వెల్లడించింది. ప్రేక్షకులు ఎప్పుడూ కంటెంట్‌ని చూస్తారు. కేవలం కిస్ సీన్లు, రొమాన్స్ సీన్లు ఉంటేనే సినిమా హిట్ అవుతుంది అనుకోవడం కరెక్ట్ కాదు' అని చాందిని స్టేట్‌మెంట్ ఇచ్చింది. చాందిని కామెంట్స్ సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# ప్రేమ్ రక్షిత్ దర్శకత్వంలో నటించనున్న ప్రభాస్

పాన్ ఇండియా హీరోలు ఒక సమయంలో ఒక సినిమా చేయడానికే కిందా మీద పడుతూ రెండు మూడేళ్లు తీసుకుంటున్న ట్రెండ్ లో పానీపూరిలు తిన్నంత ఈజీగా ప్రభాస్ దర్శకులకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అంతు చిక్కడం లేదు. తాజాగా డాన్స్ మాస్టర్ ప్రేమ్ రక్షిత్ కథకు ఇంప్రెస్ అయిన డార్లింగ్ ఓకే చెప్పేశాడట. ఆర్‌ఆర్‌ఆర్ నాటు నాటుకి కొరియోగ్రఫీ సమకూర్చడం ద్వారా ఆస్కార్ స్టేజి ఎక్కిన ఈ నృత్య దర్శకుడికి ఇది పెద్ద ప్రమోషన్. ఎందుకంటే టయర్ 2 హీరో దొరికితే అదే గొప్పనే పరిస్థితిలో ఏకంగా ప్రభాస్ తో మూవీ అంటే చేతిలో రెండు వేల కోట్ల ప్రాజెక్టు ఉన్నట్టే. ఇంతకన్నా ఏం కావాలి. దీని గురించిన అధికారిక ప్రకటన రాలేదు కానీ దాదాపు కన్ఫర్మ్ అన్నది విశ్వసనీయ వర్గాల సమాచారం. నిర్మాణ సంస్థ తదితర వివరాలు తెలియాల్సి ఉంది. ఇతర సోర్స్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇదో యానిమేషన్ మూవీ అని, ప్రభాస్ లైవ్ గా నటించకపోవచ్చని, కేవలం తన పాత్రకు డబ్బింగ్ మాత్రమే చెబుతారని అంటున్నారు. ఇదింకా నిర్ధారణ కావాల్సి ఉంది. డాన్స్ మాస్టర్లు డైరెక్టర్లు కావడం కొత్త కాదు. లారెన్స్ రాఘవేంద్ర, ప్రభుదేవా బ్లాక్ బస్టర్లు సాధించారు. అమ్మ రాజశేఖర్ ఖాతాలోనూ సూపర్ హిట్ ఉంది. ప్రేమ్ రక్షిత్ కి వీళ్ళ నుంచి స్ఫూర్తి తీసుకుని ఉండొచ్చు. జనవరిలో రాజా సాబ్ విడుదల కాగానే ప్రభాస్ స్పిరిట్ లో బిజీ అయిపోతాడు. ఆ తర్వాత ఫౌజీ వేసవి లేదా దసరా పండక్కు ఉంటుంది. అటుపై కల్కి 2, సలార్ 2 శౌర్యంగపర్వం లైన్ లో ఉన్నాయి. ఇవి కాకుండా ప్రశాంత్ వర్మతో చేయాల్సిన సినిమా ఇంకా ఫైనల్ కావాలి. టాలీవుడ్ టాప్ స్టార్లలో ఎవరూ ఇన్నేసి సినిమాలతో బిజీగా లేరన్నది వాస్తవం. ఈ కాంబోకి పునాది రాజా సాబ్ షూటింగ్ లో పడిందట. గ్యాప్ లో ప్రేమ్ రక్షిత్ ఇచ్చిన నెరేషన్ ప్రభాస్ కి విపరీతంగా నచ్చేయడంతో ఎస్ చెప్పాడట. అభిమానులు మాత్రం టెన్షన్ పడుతున్నారు. ఈ టైంలో కొత్త దర్శకుడితో అంటే రిస్క్ అని వాళ్ళ ఫీలింగ్. హీరోనా కాదానేది తేలాల్సి ఉంది.






# మాస్ ఈజ్ బ్యాక్

మరికొన్ని రోజుల్లో బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న "అఖండ 2" నుంచి మొదటి ఆడియో సింగిల్ రిలీజ్ కానుంది. ఇప్పటికే ఈ సినిమాపై ఫ్యాన్స్‌లో ఎక్సైట్మెంట్ ఎక్కడికో వెళ్లిపోయింది. అయితే ఇప్పటిదాకా యూనిట్ నుంచి పెద్దగా ప్రమోషనల్ కంటెంట్ రాలేదు. ఇప్పుడు ఆ నిశ్శబ్దాన్ని చెరిపేసే సాంగ్ వస్తోందట. మ్యూజిక్ డైరెక్టర్ తమన్ ఈ సాంగ్ గురించి తెగ ఊరిస్తున్నాడు. "శంకర్ మహదేవన్, కైలాష్ ఖేర్ కలిసి పాడిన ఈ పాటను వింటే నిద్రపట్టదట, ఆ ఎనర్జీ మనలో ప్రవహిస్తుందట. ఇది సాధారణ గీతం కాదు – ఇది శివుడి తాండవం!" అంటూ సోషల్ మీడియాలో ఫైర్ లెవెల్ హైప్ క్రియేట్ చేస్తున్నాడు. తమన్ నుంచి ఇలా వస్తే ఫ్యాన్స్ అంచనాలు ఆకాశాన్నంటడం సహజమే. ఇకపోతే, రిలీజ్ డేట్‌కు కేవలం మూడువారాలు (23 రోజులు) మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ తక్కువ టైమ్‌లోనే అఖండ 2 టీమ్ అన్నీ ఫినిష్ చేసి ప్రమోషన్స్‌ను రాకెట్ స్పీడ్‌లో పూర్తి చేయాల్సి ఉంది. ఎందుకంటే ఇది ప్యాన్ ఇండియా రిలీజ్. కేవలం తెలుగు కాకుండా హిందీ, తమిళం, కన్నడ, మలయాళం మార్కెట్లలో కూడా భారీగా బజ్ క్రియేట్ చేయాల్సిన అవసరం ఉంది. సోషల్ మీడియాలో సినిమా గ్యాప్‌ను "చికిరి చికిరి" సాంగ్ తీర్చేసింది. ఆ పాటకు చరణ్ డాన్స్, ఏఆర్ రెహమాన్ వైబ్స్ కలిసిపోవడంతో నార్త్ నుంచి సౌత్ దాకా వైరల్ అయిపోయింది. ఇప్పుడు ఆ స్థాయిని అఖండ 2 తాండవం సాంగ్ అందుకోవాలి. తమన్ మాటల ప్రకారం పాట ఎక్స్‌ట్రా ఆర్డినరీగా ఉంటే, ఈ సినిమా ప్రమోషన్‌కు అదే స్టార్ట్‌పాయింట్ అవుతుంది. ఇక యూనిట్ లోపల టాక్ ప్రకారం – "సినిమా అవుట్‌పుట్ అద్భుతంగా వచ్చింది" అంటున్నారు. కానీ ఆ ఎమోషన్ పబ్లిక్ కి రీచ్ కావాలంటే, సరైన ఆల్బమ్, టీజర్, ట్రైలర్ చాలా కీలకం. అందుకే రాబోయే మూడు వారాల్లో బోయపాటి, బాలయ్య, తమన్ త్రయం అగ్నిదేవుడి వేగంతో పరిగెత్తబోతున్నారని టాక్. అదే సమయంలో బాలయ్య ఫ్యాన్స్ కూడా సోషల్ మీడియాలో గట్టిగా ఫుల్ స్వింగ్‌లో ఉన్నారు. "మాస్ ఈజ్ బ్యాక్" అంటూ పోస్టులు షేర్ చేస్తున్నారు. 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్ టీమ్ కూడా రిలీజ్ ముందురోజు ప్రీమియర్స్ ప్లాన్ చేస్తోందట. "ఓజీ" తరహాలో స్పెషల్ షోలు వేస్తే హైప్ ఇంకా రెట్టింపు అవుతుందని బోయపాటి టీమ్ భావిస్తోంది. కేజీఎఫ్, పుష్ప, బాహుబలి, కాంతార తరహాలో సీక్వెల్ మొదటి పార్ట్‌ను మించిపోయేలా హిట్టవ్వాలని ఫ్యాన్స్ ఆశలు పెట్టుకున్నారు. "అఖండ 2" అదే స్థాయిలో తాండవం చేస్తే, అది బాలయ్య కెరీర్‌లో కొత్త యుగం అవుతుంది!

CHIEF EDITOR BY **KANCHARLA ATCHUTA RAO** PUBLISHED AND OWNED BY KANCHARLA UPENDRA. D.NO. 1-86-3/LIG-230/5, SECTOR 5, MVP COLONY, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 530017. RNI.Title.Code:-APTEL/25/42169.
PRINTED BY **CHAITANYAVARADHI** PRINTERS D.NO. 3-39, BHARNIKAM VILLAGE & POST, PARAVADA MANDAL, VISAKHAPATNAM, ANDHRA PRADESH - 531021. E-MAIL: kancharlamediaprint@gmail.com CELL: 8374758861